
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
★★★★★★
అమరావతి కృష్ణా
శుక్రవారం 4 ఆగస్టు 2017



20

నీటిపై తేలినట్టుందే..!



- పవిత్ర సంగమానికి సరికొత్త శోభ
- కృష్ణానదిలో ఫ్లోట్ అండ్ లివ్, ఫ్లోట్ అండ్ డైన్ !
- డబుల్ బెడ్‌రూమ్స్ సదుపాయం
- ప్రాథమికంగా ఆరు ఏర్పాటు
- సింపుల్ సంస్థ పనులు
- ఈ నెలలో ప్రారంభించనున్న సీఎం

6 లో

మురుగుకు చెక్

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుకు కసరత్తు



పొన్నవరంలో ఏర్పాటుచేసిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులైను

- పారిశుధ్య లోపం లేని గ్రామాలుగా తీర్చదిద్దడానికి కృషి
- రెండేళ్లలో 1,347 గ్రామాల్లో ఏర్పాటు
- మోడల్‌గా పొన్నవరం
- కేంద్రం ఆమోదం రాగానే పనులు ప్రారంభం

మురుగు సమస్యకు శాశ్వతంగా చెక్ పెట్టి, పారిశుధ్య లోపం లేని ఆకర్షణీయమైన గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ అడుగులు వేస్తున్నారు. ఓపెన్ డ్రైనేజీకి స్వస్తి పలికి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయటంతో పాటుగా ఆదర్శగ్రామంగా రూపొందిన వీరులపాడు మండలం పొన్నవరం గ్రామాన్ని అధికారులు మోడల్‌గా తీసుకున్నారు. ఈ రెండేళ్లలో 13 వందలకు పైగా గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు కేంద్రానికి ప్రతిపాదనలు పంపారు. గ్రీన్ సిగ్నల్ రాగానే పనులు ప్రారంభించనున్నారు.

19 లో

బాధితులకు సంపూర్ణ న్యాయమే లక్ష్యం



విజిలెన్స్, మానిటరింగ్ సమావేశంలో కలెక్టర్

- వివరాలు 19లో

గురి తప్పని బాణం



- జ్యోతి సురేఖ పేరు అర్జున అవార్డుకు సిఫార్సు
- ఆనందం వెలిబుచ్చుతున్న తల్లిదండ్రులు, క్రీడాభిమానులు

7

మామిడిపై శీతకన్ను

- నిరుపయోగంగా మామిడి పరిశోధనా కేంద్రం
- రైతులకు అందని అవగాహన
- కార్బైడ్ దెబ్బకు కుదేలు
- బీమాతో కలగని ధీమా

3

మామిడిపై ప్రభుత్వం శీతకన్ను వేయడంతో హార్టికల్చర్‌శాఖ నుంచి మామిడి రైతుకు ఎలాంటి అవగాహన కార్యక్రమాలు అందడం లేదు. నూజివీడులో పేరుకు మామిడి పరిశోధనా కేంద్రం వున్నా అది రైతుకు ఉపయోగం లేకుండా ఉంది. మామిడి యాజమాన్య పద్ధతులపై ఈ సంస్థ నుంచి రైతులకు ఏ మాత్రం సాంకేతిక సహకారం లభించడం లేదు. ధర గిట్టుబాటు కాక తోటలను నరికివేస్తూ ప్రత్యామ్నాయ పంటలవైపు అడుగు వేస్తున్నాడు మామిడి రైతు. నిబంధనలను సరళతరం చేసి రైతులకు డ్రిప్ అందుబాటులోకి తెస్తే మామిడితోటల పచ్చదనాన్ని కాపాడటమే కాక రైతులకు మేలు జరుగుతుంది.



లైట్ మెట్రో కు డీపీఆర్ !

- ఇంటర్నేషనల్ కంపెనీకి అప్పగించాలని నిర్ణయం



- వారంలో టెండర్లు పిలిచే అవకాశం
- కేఫ్‌డబ్ల్యూ సంస్థతో సంప్రదింపులు
- లైట్ మెట్రోకు రుణ కీలక సంస్థగా కేఫ్‌డబ్ల్యూ
- పీపీపీ విధానంలో లైట్ మెట్రో

6



స్వర్గీయ డాక్టర్ కె ఎల్ రావు

సాగర్@61

- ఆసియాలోనే అతి పెద్ద డ్యామ్
- అత్యధిక పొడవైన కాల్వలున్న ప్రాజెక్టు
- అత్యధిక కూలీలు పాల్గొని నిర్మించిన కట్టడాల్లో మూడోది

జవహర్‌లాల్ నెహ్రూ నాగార్జున సాగర్‌ను 'ఆధునిక దేవాలయం'తో పోల్చారు. 'వస్తోంది నందికొండ... నాగార్జున సాగరమొస్తోంది'.. అని జనం పాటలు పాడారు. అలా దేశానికి స్వాతంత్య్రం వచ్చిన తొలినాళ్లలో నిర్మించిన అతి పెద్ద ప్రాజెక్టు నాగార్జున సాగర్ నిర్మించి నేటికి 61 సంవత్సరాలైంది. ఈ ప్రాజెక్టుకు లక్షల ఎకరాల భూమిని పచ్చగా ఉంచేందుకు నిత్యం పన్నీటి జల్లులు కురిపిస్తోంది. సాగర్ జల ధారలతో లక్షలాది మంది రైతులు తమ భూముల్లో బంగారు పంటలు పండించుకుం టున్నారు. రైతు ఇంట సిరులు కురిపిస్తున్న నాగార్జున సాగర్ పూర్తయ్యి 61 సంవత్సరాలు నిండిన సందర్భంగా ప్రత్యేక కథనం...

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

నాగార్జున సాగర్ ఆసియాలోనే పెద్ద డ్యామ్. నల్గొండ, ప్రకాశం, ఖమ్మం, గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని భూములను సారవంతం చేయడంలో సాగర్ జలాలు ఎంతో కీలకమైనవి. దీనికి 2,15,00 చదరపు మీటర్ల పరివాహక ప్రాంతం ఉంది. 1960లో డ్యామ్ నిర్మాణం ప్రారంభమైంది.1969లో పూర్తి చేశారు. కిలో మీటర్ పొడవు, 124 మీటర్ల ఎత్తులో డ్యామ్‌ను వేలాది మంది కూలీలు నిర్మించారు. డ్యామ్‌కు 26 క్రస్ట్ గేట్లను అమర్చారు. 11,472 మిలియన్ క్యూబిక్ మీటర్ల నీటిని రిజర్వాయర్‌లో నిల్వ ఉంచడానికి వీలుగా డ్యామ్‌ను నిర్మించారు. డ్యామ్‌ను ప్రారంభించిన దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ దీనిని ఆధునిక దేవాలయంగా అభివర్ణించారు. వాస్తవంగా డ్యామ్ నిర్మాణానికి 1956లోనే శ్రీకారం చుట్టారు. ఆరోజుల్లో ఆధునిక యంత్రాలు లేకపోవడంతో కూలీలతోనే రాళ్లెత్తించారు. ఇది పూర్తిగా రాయితో కట్టిన డ్యామ్‌గా ఇప్పటికే ప్రసిద్ధం నిర్మాణానికి అవసరమైన సిమెంట్ కోసం డ్యామ్ నిర్మాణ స్థలానికి 24 కిలో మీటర్ల దూరంలోని మాచర్లలో సిమెంట్ ఫ్యాక్టరీని నిర్మించారు. డ్యామ్‌కు-సిమెంట్ ఫ్యాక్టరీకి మధ్య రైల్వేట్రాక్‌ను ఏర్పాటు చేశారు. సుంకేశుల క్వారీ నుంచి రాయి తెప్పించారు. హాలియా, రాయవరం నది నుంచి ఇసుక తెప్పించారు. ఇలా నిర్మాణమైన సాగర్ డ్యామ్‌నుంచి వచ్చే జలాలు 1972 నుంచి పూర్తి వినియోగంలోకి వచ్చాయి

ఖర్చు తక్కువే...

సాగర్ డ్యామ్ నిర్మాణంలో సుమారు 70 వేల మంది కూలీలు పాల్గొన్నారు. అయితే ప్రమాదాల్లో 174 మంది చనిపోయారు. 52 గ్రామాలకు చెందిన 24వేల మందిని తరలించారు. వీరందరికీ కూడా 1967లోనే పునరావాసం కల్పించారు. మొత్తంగా నిర్వహణ వ్యయంతో కూడా రూ. 1300 కోట్లు మాత్రమే వ్యయమయిందని అంచనా. ప్రపంచంలోనే 'లార్జెస్ట్ కెనాల్ నెట్ వర్క్' కలిగిన ప్రాజెక్టుగా సాగర్‌కు గుర్తింపు ఉంది. అలాగే 'లార్జెస్ట్ మాన్‌మేడ్ థర్డ్ ప్రాజెక్ట్'గా కూడా పేరుంది. ఇరిగేషన్, హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్ట్‌లను చాలా త్వరగా పూర్తి చేశారు.

కె ఎల్ రావు వెలిగించిన దీపమే...

నాగార్జున సాగర్ నిర్మాణం వెనుక ఎంతో కధనం నడిచింది. సాగర్ నిర్మాణంలో ప్రఖ్యాత ఇంజనీర్, విజయవాడ హ్యాట్రిక్ ఎంపీగా పనిచేసి కేంద్ర మంత్రిగా కూడా పనిచేసిన కె ఎల్ రావు పాత్ర ప్రధానంగా చెప్పదగినది. ఈ ప్రాజెక్ట్‌ను నెహ్రూ, ఇంగ్లండ్ ప్రధాని ఫిలిప్‌లు సందర్శించినపుడు కె ఎల్ రావుతో అక్కడి ప్రజలు మీరు వెలిగించిన దీపమేనని అన్నారు...

డాక్టర్ కె.ఎల్.రావు ఆత్మకథలో సాగర్‌పై రాసిన వివరాలు..

కృష్ణాబేసిన్ అభివృద్ధిపై అధ్యయనం చేయడం నాకు హాబీ. అప్పర్ కృష్ణాలోని అనేక ప్రాజెక్టులను ప్రఖ్యాత ఇంజనీర్ నవాబ్‌ఆలీ నవాజ్ జంగ్ పరిశీలించాడు. దిగువ కృష్ణా బేసిన్‌లో పులిచింతలను బ్రిటీష్ ఇంజనీర్లు క్షుణ్ణంగా పరిశీలించారు. విజయవాడలో కృష్ణానదిపై ఉన్న ఆనకట్ట,డెల్టా కింద ఉన్న కాలువలు నాకు పరిచయం ఉన్నవే. నీరు తగ్గినపుడు ఎగువన నీటిని స్టోరేజ్ చేయాలని సర్‌ఆర్థర్‌కాటన్ భావించాడు. లోయర్ కృష్ణా ప్రాజెక్ట్, నందికొండ ప్రాజెక్టులు అప్పట్లో ప్రస్తావనకు వచ్చాయి. అయితే లాభాలు తక్కువ అని, కేవలం రెండు లక్షల హెక్టార్లు మాత్రమే సాగుకు వస్తుందని భావించారు. మద్రాసు ప్రభుత్వం అప్పట్లో దీనికి పూనుకోలేదు. భారీ ప్రాజెక్టు కట్టడం అనవసరమని తేల్చారు. దీంతో నేను కృష్ణనది వద్ద సాయంత్రం అధ్యయనం చేసేవాడిని. ఏడుదాటితే అక్కడ దెయ్యాలు తిరుగుతాయనేవారు. కృష్ణానదిపై డ్యామ్‌లు కట్టడానికి అనువైన ప్రదేశాలు వెదకడం కష్టమైన పనిగానే ఉండేది. ఇరిగేషన్‌కు విస్తారమైన ఏరియా కావాలి. నదికి ఎడమపక్కన నందికొండ డ్యామ్ బాగా ప్రయోజనకరంగా ఉంటుందని భావించాను. కాలువను మునేరు, లేదా తమ్మిలేరు వరకు కూడా పొడిగించ వచ్చునని గుర్తించాను, నదికి సమాంతరంగా, ఇంకా పులిచింతల వరకు సాగు కావాల్సిన భూములు ఉన్నాయి. రైట్‌బ్యాక్ ఎలైన్‌మెంట్ కోసం పరిశీలిస్తే నకిరేకల్ వద్ద విశాలమైన భూమి కనిపించింది.

ఆతరువాత ముక్త్యాలరాజ, నేను కలిసి నకిరేకల్ వెళ్లి అక్కడ సరిహద్దులను చూశాం. ఎలైన్‌మెంట్‌కు చాలా బాగా సరిపోతుందని, లాభసాటిగా ఉంటుందని సంతృప్తి చెందాం. ఎంతగానో వీలున్న ఈ ప్రదేశం ప్రపంచంలోనే అరుదుగా ఉంటుందని గుర్తించాం. నీరు ఉండాలే గాని గ్రావిటీ ఫ్లో ద్వారా లక్షలాది హెక్టార్లకు నీరు అందించవచ్చున్నది నా భావన. తరువాత డ్యామ్ కట్టే ప్రాంతాన్ని కూడా పరిశీలించాను. అంతా అయ్యాక ఎన్నో మలుపులు తిరిగాక అప్పటి ఆర్థిక మంత్రి రూ. 88.50 కోట్లు కేటాయిస్తూ, దీనికి వడ్డీ కూడా ఉండాలని, వడ్డీతో సహాతీర్చే పాలసీ రావాలని సూచించారు. ఈలోపల ప్లానింగ్ కమిషన్ నందికొండ ప్రాజెక్ట్‌ను మంజూరు చేసింది. అయితే రెండువేల సంవత్సరాల నాటి బౌద్ధ అవశేషాలకు ఇబ్బంది కలుగుతుందని, చరిత్రకు, సంస్కృతికి సంబంధించిన అనవాళ్ల ముప్పు వాటిలుతుందని అనుకున్నాం. అయితే ప్రధాని నెహ్రూ ఎటువంటి భయమక్కర్లేదని, బౌద్ధ అవశేషాలను కొండపైకి తరలిస్తామని, దానికోసం ప్రాజెక్ట్‌ను అపక్కర్లేదన్నారు. దీంతో ప్రాజెక్టు నిర్మాణానికి అటంకాలు లేకుండా పోయాయి. 1963లో నేను సైట్‌ను చూసేందుకు వెళ్లినపుడు అక్కడికి వచ్చిన వేలాది మంది 'ఇది మీరు వెలిగించిన దీపమే'నని అనడం జరిగింది. అప్పుడు ప్రధాని నెహ్రూ, ఇంగ్లండ్ ప్రధాని ప్రిన్స్ పిలిప్స్‌తో వచ్చారు. నాతో నెహ్రూ మాట్లాడుతూ, ప్రాజెక్టును బుట్టదాఖలు చేయకుండా పనులు కొనసాగిస్తున్నామని చెప్పలేదేమని వ్యాఖ్యానించారు. నాగార్జున విశ్వ విద్యాలయానికి, అక్కడి బుద్ధుని అవశేషాలకు సంబంధించిన ప్రదేశం గనుక దానికి నాగార్జున సాగర్ అని పేరు పెట్టారు.

ఆ ముగ్గురికి, వేలాది మంది కూలీలకు జాతి రుణ పడి ఉంది

సాగర్ నిర్మాణంలో ఎంతో మంది కూలీలు తమ రెక్కల కష్టం చేశారు. దాదాపు 70 వేల మంది దాకా చీమల బారుల్లా తిరుగుతూ, డ్యామ్‌కు రాళ్లు ఎత్తారు. వారి సేవలను మరువలేనివి. వీరితో పాటు ముగ్గురు ఇంజనీర్లు కీలక పాత్ర పోషించారు. పునాది నుంచి క్రస్ట్ లెవల్ వరకు జాఫర్ ఆలీ పనిచేశారు. ఆయనకు అప్పటికే ప్రముఖ ఇంజనీర్‌గా పేరుంది. చాలా శాంతస్వభావి. మరో అసిస్టెంట్ ఇంజనీర్ గోపాలరావు. ఈయన డ్యామ్‌సైట్‌కు రోడ్లు వేయించారు. చెట్లు నాటించారు. కష్టతరమైన కాలువ పనులలో ప్రముఖ ఇంజనీర్ నరసింహారావు తన నిపుణతను ప్రదర్శించారు.

ఎక్కడి నుంచి ఎక్కడి వరకు...

సాగర్ డ్యామ్ రిజర్వాయర్ స్టోరేజీ సామర్థ్యం 590 అడుగులు. ఎగువన ఏడు ప్రాజెక్టులు నిండితేనేగాని సాగర్‌కు నీరు రాని పరిస్థితి నెలకొంది. కృష్ణానది ఎగువన శ్రీరామసాగర్, జైక్వాడ్, అల్మట్టి, నారాయణపూర్, జూరాల, తుంగ భద్ర, శ్రీశైలం, నాగార్జున సాగర్, ఉజ్జయిని, పులిచింతల, ఏలేరు, సోమశిల, కండలేరు, వెలిగోడుబ్యాలెన్సింగ్, చిత్రావతి బ్యాలెన్సింగ్‌లకు వరుసగా నీరు చేరుతుంది.

సాగర్ ఒక వరం



సాగర్ జలాలతో కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో భూములు సాగవుతున్నాయి. కృష్ణా జిల్లా మెట్ట ప్రాంతాలకు ఇది వరం. రెండు, మూడు జోన్ల కింద సాగర్ కాలువల నీటి ద్వారా పంటలు పండుతున్నాయి, 3,60,000 ఎకరాలు సాగర్ కింద సాగవుతోంది. ఆరు తడి పంటలు బంగారంగా పండుతున్నాయి.

జలవనరుల శాఖ అఫెక్స్ కమిటీ సభ్యుడు
ఆళ్ల గోపాలకృష్ణ

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : ఆగస్టు 12 నుంచి నుంచి సెప్టెంబర్ 21 వరకు అందుబాటులో ఉన్నాయి.


కాటేజీలు : సెప్టెంబర్ 12 నుంచి అందుబాటులో ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

ఆర్జితం : సెప్టెంబర్ 23 నుంచి అక్టోబర్ ఒకటి వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాల కారణంగా ఎటువంటి సేవా టికెట్లు దర్శనాలు, జారీచేయబడవు.

గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

● రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొంద వచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు




- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

మామిడిపై శీతకన్ను

● నిరుపయోగంగా మామిడి పరిశోధనా కేంద్రం ● రైతులకు అందని అవగాహన

నూజివీడు : నూజివీడులో ఉన్న మామిడి పరిశోధనా కేంద్రం నిరుపయోగంగా మారింది. మామాడి రైతుకు ప్రభుత్వం నుంచి ఎటువంటి అవగాహన కార్యక్రమాలు అందడం లేదు. మార్కెట్లో రైతులకు అందుతున్న పురుగుమందులు అసలువా? నకిలీవా? అనే విషయంపైనా ప్రభుత్వ అధికార నియంత్రణ లేదు. నాసిరకం మందులవల్ల మామిడితోటలకు ఆశించిన పురుగులు అదుపులోకి రాక దిగుబడి తగ్గుతూ రైతుకు నష్టం జరుగుతోంది. వర్షాభావ పరిస్థితుల వల్ల అధికశాతం మామిడి తోటలకు సరైన నీటిసౌకర్యం అందక జనవరి నెలకే తోటలు ఎండుముఖం పడుతున్నాయి. దీంతో మామాడి రైతులు తోటలను నరికివేస్తూ ప్రత్యామ్నాయ పంటలవైపు అడుగులు వేస్తున్నారు.


డ్రిప్ ఇరిగేషన్ విధానాన్ని వివరిస్తున్న మ్యాప్


మామిడిలో అమల్లోవున్న డ్రిప్ ఇరిగేషన్ విధానం

డ్రిప్ నిబంధనలు సరళతరం చేయాలి

మామిడి తోటలకు ఏపీఎంఐపీ (ఏపీ మైక్రోఇరిగేషన్ ప్రాజెక్టు) ద్వారా డ్రిప్ నీటి సౌకర్యాన్ని విస్తృతస్థాయిలో రైతాంగానికి అందుబాటులోకి తేవచ్చు. ప్రస్తుతం డ్రిప్ సౌకర్యం పొందాలంటే ఉన్న నిబంధనల వల్ల రైతులకు అంతగా మేలు జరగటం లేదు. ఈ నిబంధనలను సరళతరం చేసి రైతులకు డ్రిప్ అందుబాటులోకి తెస్తే మామిడితోటల పచ్చదనాన్ని కాపాడటమే కాక రైతులకు మేలు జరుగుతుంది. ప్రభుత్వం వనభారత్ ఉద్దేశానికి ఇది ఎంతో సహాయపడుతుంది. వనభారత్ పథకం కింద వృక్షాలు పెంచటానికి ప్రభుత్వం ఏటా కోట్లాది రూపాయలు వెచ్చిస్తోంది. మామిడి మొక్కకాదు, అది వృక్షం. ఉన్న మామిడితోటలను పరిరక్షించుకోకుంటే, మామిడి వృక్షాలు ఏటేటా తరిగిపోవడం ఖాయం. మామిడితోటలకే కాకుండా ఫలవృక్షాలు అన్నింటికీ డ్రిప్ సౌకర్యం పొందేవిధంగా నిబంధనలు సరళతరం చేసి అందరికీ ఒకే రీతిన డ్రిప్ సౌకర్యం కల్పిస్తే ఫలవృక్షాలు పరిరక్షించుకోవచ్చు. గ్రీనరీ కోసం కోట్లు వెచ్చిస్తున్న ప్రభుత్వానికి ఉన్న గ్రీనరీని కాపాడాల్సిన బాధ్యత కూడా ఉంది.

కార్బైడ్ దెబ్బకు కుదేలు

కార్బైడ్ నిషేధం వల్ల మామిడి వ్యాపారులు పంట కొనుగోలుకు ముందుకు రాకపోవడంతో మామిడి రైతులకు పంట మార్కెట్ అయ్యే అవకాశం తగ్గిపోయింది. మార్కెట్లో ఇతర కూరగాయలు, పండ్లు మీద లేని రసాయన నిషేధ నిబంధనలు, కేవలం ఒక్క మామిడి పండ్ల మీదే విధించి దాడులకు దిగడంతో రైతులకు తీవ్రనష్టం జరిగింది. కార్బైడ్ ప్రజల ఆరోగ్యానికి హానికరం అనుకున్నప్పుడు, ప్రత్యామ్నాయ పద్ధతుల్లో మామిడిని 'పండ' వేయటానికి గల అవకాశాలను రైతులకు ప్రభుత్వం కల్పించి ఉంటే బాగుండేది. ప్రభుత్వం మార్కెట్‌యార్డుల సహకారంతో 'రైపనింగ్ చాంబర్స్' ను నిర్మించి, రైతులకు ఉచితంగా మామిడిపంటను పండించే సౌకర్యం కల్పించాలని మాజీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్, ప్రముఖ మామిడి రైతు లావు నాగవరప్రసాద్ అభిప్రాయం వ్యక్తం చేశారు.


మాజీ డీసీ ఛైర్మన్ లావు నాగవరప్రసాద్

బీమాతో కలగని ధీమా

మామిడి రైతు పంట రుణం తీసుకున్నప్పుడు బ్యాంకుల వారు ఆ రుణం నుంచి చెట్టుకు ఇంత అని వసూలుచేసి బీమా కంపెనీ వారికి నేరుగా చెల్లిస్తున్నారు. అయితే ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడినప్పుడు, తోటలకు తెగులు సోకినప్పుడు రైతులకు ఈ బీమా వల్ల ఎలాంటి మేలు జరగటం లేదు. బ్యాంకువారు రైతు నుంచి బీమా కోసమని వసూలు చేసిన మొత్తాన్ని ఏ కంపెనీకి చెల్లించారో రైతులకు తెలియని పరిస్థితి. దీనివల్ల రైతుకు పంట నష్టం జరిగినప్పుడు బీమా కోసం ఎవరికి క్లెయిమ్ చేయాలో తెలియని పరిస్థితివల్ల రైతులు నష్టపోతున్నారు. బీమా పథకాన్ని వ్యక్తిగతంగా చూడాలితప్ప మండలం లేదా గ్రామం యూనిట్‌గా చూడటం వల్ల రైతాంగానికి ఈ బీమా వల్ల ఉపయోగకరంగా ఉండటం లేదు. ఈ ఇన్సూరెన్స్ విధానంలో నిబంధనలు మార్పుచేసి రైతులకు వ్యక్తిగతంగా పంట నష్టం జరిగినప్పుడు బీమా అన్వయించేలా ప్రభుత్వం చూడాలని మామిడి రైతాంగం కోరుతోంది.

ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయంలో ఈఈ విచారణ


నందిగామ ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో విచారణ నిర్వహిస్తున్న ఈఈ సాయినాథ్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నందిగామ: నందిగామ ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయంలో సిబ్బంది మధ్య తలెత్తిన వివాదం, డీఈ దిగువ సిబ్బంది విధులను అడ్డగించిన ఘటనపై ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి ఉన్నతాధికారులు స్పందించారు. గురువారం ఎస్‌ఈ ఆదేశాల మేరకు ఈఈ డి.సాయినాథ్ నందిగామ ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయానికి చేరుకుని విచారణ చేపట్టారు. వివాదానికి కారకులైన డీఈ రామారావును, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌ను విడివిడిగా విచారించారు. సీనియర్ అసిస్టెంట్ బీరువాకు తాళాలు వేయడంపై డీఈ నుంచి వివరణ తీసుకున్నారు. అనంతరం ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ, డీఈ, సీనియర్ అసిస్టెంట్‌ల వాదనలు నమోదు చేసుకున్నానని, విషయాన్ని ఎస్‌ఈ దృష్టికి తీసుకువెళతానని చెప్పారు.

మానవతావాది 'మండలి'

● జయంతి నేడు

అవనిగడ్డ: మానవతావాది మండలి వెంకటకృష్ణారావు జయంతిని ఈ నెల 4న స్థానిక గాంధీక్షేత్రంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. తెలుగుభాషలో సౌరభాలు అంతర్జాతీయంగా గుబాళింపచేసిన వెంకట కృష్ణారావు 1926 ఆగస్టు 4న జన్మించారు. 1975లో తెలుగు మహాసభలను విజయవం తంగా నిర్వహించి శంకరంబాడీ సుందరాచారి రచించిన 'మా తెలుగు తల్లికి మల్లెపూదండ' అన్న గీతాన్ని రాష్ట్రగీతంగా రూపొందించి దానికి బహుళ ప్రచారం గావించిన మండలి 1977 నవంబర్ 19న దివిసీమలో ఉప్పెన సమయంలో చేసిన సేవలు అనిర్వచనీయం. గాంధేయవాదిగా, రాజకీయ దురంధరుడిగా పేరొందిన ఆయన 25 సంవత్సరాల వయస్సులోనే 1957లో మచిలీపట్నం లోక్‌సభకు ఎన్నికయ్యారు. దివిసీమను దివ్య సీమగా మార్చటమే ప్రధాన ఆశయంగా, దివిసీమ వైజ్ఞానిక, సాంఘిక సేవా సమితిని ఏర్పాటు చేశారు. వినోబాబావే స్ఫూర్తితో తనకున్న ఏడున్నర ఎకరాల భూమిలో ఐదెకరాల పంట భూమిని పది మంది నిరుపేదలకు పంపిణీ చేసి ఆదర్శనీయుడిగా నిలిచారు. 1972లో జై ఆంధ్ర, ప్రతేక్యాంధ్ర ఉద్యమంలో సమైక్యాంధ్రపు రథసారథిగా నిలిచి నాటి ఉద్యమకారుల చేతుల్లో అనేక అవమానాలు ఎదుర్కొని సమైక్యాంధ్రవాదిగా నిలిచిన ఘనత మండలిదే.


మండలి వెంకట కృష్ణారావు (ఫైల్ ఫొటో)

పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని తుదిశ్వాస విడిచేవరకు శ్రమించిన మండలి 1997 సెప్టెంబర్ 27న పరమపదిం చారు. దివిసీమ ఉప్పెన సమయంలో విశేష సేవలందించిన ఫాదర్ అమల్‌రాజ్‌కు మండలి వెంకటకృష్ణారావు స్మారక సేవా పురస్కారాన్ని ప్రభుత్వ సలహాదారుడు పరకాల ప్రభాకర్ చేతులమీదుగా శుక్రవారం అందించనున్నారు.

ఉచిత వైద్యశిబిరం ..

డాక్టర్ వై.లక్ష్మణస్వామి (సంజీవని హాస్పటల్-గుంటూ రు) ఆధ్వర్యంలో ఎముకలు, కీళ్లనొప్పుల వైద్యశిబిరం, డాక్టర్ శ్రీధర్ ఓరల్ హెల్త్ ఫౌండేషన్ నేతృత్వంలో ఉచిత దంత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు.

సినిమాలు

చల్లపల్లి: సాగర్:పిచ్చా, కోమల: నక్షత్రం, **కమల్:** ఏజెంట్ భైరవ, **అవనిగడ్డ:** వెంకటేశ్వర: పిచ్చా, **రామకృష్ణ:** గౌతమ్‌నంద

గ్యాస్ సమాచారం

అవనిగడ్డ: విజయకృష్ణ గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 272381- సరఫరా తేదీ: ఆగస్టు 7 లోపు, **చల్లపల్లి:** శ్రీ సత్యసాయి గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 223911 -సరఫరా తేదీ: ఆగస్టు 5న

(ఆగస్టు 4వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి)

రెవెన్యూ సమస్యల పరిష్కారానికే గ్రామసభలు



పట్టాదారు పాస్ పుస్తకం అందజేస్తున్న తహసీల్దార్ నరసింహారావు

నాగాయలంక: భూసమస్యల సత్వర పరిష్కారానికే మీ ఇంటికి మీభూమి గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఎస్.నరసింహారావు అన్నారు. గురువారం మర్రిపాలెం, రేమాలవారిపాలెంలో జరిగిన గ్రామసభల్లో తహసీల్దార్ మాట్లాడారు. మర్రిపాలెంలో ఇరువురు రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలను ఆయన అందజేశారు. మర్రిపాలెంలో 11 అర్జీలు, రేమాలవారిపాలెంలో 3 అర్జీలను వీఆర్వో ఎం.శ్రీనివాసరావు స్వీకరించారు. సర్పంచ్‌లు నల్లగొండ్ల చంద్రశేఖర్, దోనే భవాని, ఎంపీటీసీ సభ్యురాలు కనగాల రాజమ్మ, బండ్రెడ్డి బోసు, ఎమ్మార్ఐ బి.మంజూషా, కిరణ్‌కుమార్, హౌసింగ్ ఏఈ జిలాని, దేవాదాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

పీఎంఏవై గృహాలు పూర్తి చేయండి

కె.కొత్తపాలెం (మోపిదేవి): మీ ఇంటికి మీభూమి గ్రామసభలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ విమలకుమారి విజ్ఞప్తి చేశారు. గురువారం కె.కొత్తపాలెంలో గ్రామసభ జరిగింది. పీఎంఏవై పథకంలో భాగంగా మంజూరైన గృహాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని, కొద్దిరోజుల్లో రెండవ విడత గృహాలు మంజూరు కానున్నట్లు హౌసింగ్ ఏఈ వి.ఎన్.భాస్కరరావు ఈ సందర్భంగా తెలిపారు. రైతుల నుంచి 22 అర్జీలను రెవెన్యూ అధికారులు స్వీకరించారు. సర్పంచ్ చందన సుబ్బారావు, ఎంపీడీవో స్వర్ణభారతి, ఈవోఆర్డీ వి.దిలీప్‌కుమార్, ఆర్ఐ పి.శ్రీనివాస్, సర్వేయర్ అప్పారావు, గోపికృష్ణ, సాంబశివరావు, ఏవో వి.శివనాగరాణి తదితరులు పాల్గొన్నారు.

హక్కుపత్రాల్లో లోపాల సవరణకు అర్జీలు..

గోగినేనిపాలెం(ఘంటసాల):అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికై మీ ఇంటికి మీభూమి గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు బందరు ఆర్డీవో పి.సాయిబాబు పేర్కొన్నారు. గోగినేనిపాలెం, తెలుగురావుపాలెం గ్రామాల్లో గురువారం జరిగిన గ్రామసభల్లో ఆర్డీవో మాట్లాడుతూ, పెరిగిపోతున్న రెవెన్యూ సమస్యలను తక్షణం పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. భూయజమానికి సంబంధించిన హక్కుపత్రాల్లో లోపాలను సవరించుకునేందుకు మీసేవ ద్వారా అర్జీ దాఖలు పర్చాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. గోగినేనిపాలెంలో 25 అర్జీలు, తెలుగురావుపాలెం 23 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ రామకృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తుమ్మల చౌదరిబాబు, జడ్పీటీసీ సభ్యురాలు తుమ్మల వరలక్ష్మి, సర్పంచ్‌లు గుంటుపల్లి సుజాత, ఆరుంబాక రవి, ప్రత్యేకాధికారి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కండిషనల్ పట్టాల

రిజిస్ట్రేషన్‌కు అనుమతులివ్వండి

విశ్వనాథపల్లి (కోడూరు): ప్రభుత్వం పంపిణీ చేసిన పట్టాలకు (కండిషనల్ పట్టాలు) రిజిస్ట్రేషన్ సౌకర్యం లేకపోవటంతో రైతులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు మాజీ డీసీ చైర్మన్ కాశీభొట్ల సూర్యనారాయణ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. గురువారం విశ్వనాథపల్లిలో మీ ఇంటికి మీ భూమి గ్రామసభ జరిగింది. ప్రభుత్వం కొద్దిపాటి పొలాలను పేద, బడుగు, బలహీనవర్గాలకు పంపిణీ చేయగా, వాటిని తమ కుటుంబసభ్యులకు ఇవ్వాలన్నా ప్రభుత్వం రిజిస్ట్రేషన్లు నిలిపివేయటంతో రైతులు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఈ సందర్భంగా సూర్యనారాయణ అధికారులకు వివరించారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కండిషనల్ పట్టాల రిజిస్ట్రేషన్‌కు అనుమతులివ్వాలని విజ్ఞప్తి చేశారు. అడంగల్స్, సర్వే నెంబర్ల వంటి లోపాలను సరిచేయాలని తహసీల్దార్ నారాయణరెడ్డి, మండల ప్రత్యేకాధికారి, డీఎల్‌పీవో సత్యనారాయణలకు 25 మంది అర్జీలు అందించారు. ఈ సందర్భంగా డీఎల్‌పీవో మాట్లాడుతూ, రైతు సమస్యల పరిష్కారానికే గ్రామసభలు నిర్వహిస్తున్నామన్నారు. ఆర్ఐ నాగవల్లి, వీఆర్వో శ్రీనివాసరావు, హౌసింగ్ ఏఈ నాయక్ పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న సీఐ మూర్తి

మాదకద్రవ్యాల జోలికి పోవద్దు

రామచంద్రపురం (అవనిగడ్డ రూరల్): మాదకద్రవ్యాలకు అలవాటు పడరాదని అవనిగడ్డ సీఐ మూర్తి విద్యార్థులకు సూచించారు. గురువారం రామచంద్రపురం శివారు వలందపాలెంలో మొక్కలు నాటే కార్యక్రమానికి విచ్చేసిన ఆయన పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఇటీవల యువత డ్రగ్స్‌ను ఎక్కువగా వినియోగిస్తున్నట్లు తేలుతున్నందున డ్రగ్స్, మత్తుపదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. తమపై తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టాలన్నారు. ఎస్సై మణికుమార్ పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షిద్దాం

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీఐ మూర్తి విజ్ఞప్తి చేశారు. రామచంద్రపురంలో చెరువు.. ప్రధాన రహదారి వెంబడి మొక్కలు నాటే కార్యక్రమాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, మొక్కలు నాటడంతోపాటు వాటి సంరక్షణకు చర్యలు తీసుకున్ననాడే ప్రభుత్వ సంకల్పం నెరవేరుతుందన్నారు. వలందపాలెంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టిన సర్పంచ్ జిన్నాబత్తిన అన్నమ్మ, ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు నారాయణరావును ఆయన అభినందించారు. జడ్పీటీసీ సభ్యుడు కె.వెంకటేశ్వరరావు, పంచాయతీ ప్రత్యేకాధికారి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యనందించండి

కోడూరు: ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఎంఈవో టి.వి.ఎం.రామదాసు అన్నారు. గురువారం ఉల్లిపాలెం, హంసలదీవి, పాలకాయితిప్ప, స్వతంత్రపురం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల హాజరుశాతం, మధ్యాహ్న భోజనం, తాగునీటి వసతులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన పాఠ్యపుస్తకాలు సక్రమంగా అందించారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలని కుక్కింగ్ ఏజన్సీ నిర్వాహకులకు సూచించారు. విద్యార్థులకు వారానికొకరోజు రాత పరీక్షలు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలన్నారు. మన్నె ప్రేమ్‌చంద్, మోహనరావు, కాశీభొట్ల నాగభూషణం పాల్గొన్నారు.

తల్లిపాలతో శిశువుకు ఎన్నో ప్రయోజనాలు

శ్రీకాకుళం (ఘంటసాల): తల్లిపాలతో శిశువుకు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు జి.రమాదేవి పేర్కొన్నారు. శ్రీకాకుళం పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం తల్లిపాల వారోత్సవాలు జరిగాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన రమాదేవి మాట్లాడుతూ, గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు పట్టించాలన్నారు. సర్పంచ్ తిరుమలశెట్టి భవాని, ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

వేకనూరుకు 366 ఎన్టీఆర్ గృహాలు

వేకనూరు (అవనిగడ్డ రూరల్): అర్హులైన లబ్ధిదారులకు పక్కాగృహాలు కేటాయించటానికి గురువారం వేకనూరు పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ చాట్రగడ్డ నాంచారమ్మ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఏఈ అయ్యప్పనాయుడు మాట్లాడుతూ, వేకనూరుకు 366 ఎన్టీఆర్ గృహాలు మంజూరయ్యాయన్నారు. క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు ఆయన చెప్పారు. మండల ప్రత్యేకాధికారి టి.మోహనరావు, ఎంపీడీవో సునీతాశర్మ, ఉపసర్పంచ్ తుంగల మురళీకృష్ణ, ఎంఈవో ఎస్.శివశంకరరావు పాల్గొన్నారు.

వరలక్ష్మీ వ్రతం నేడు

అవనిగడ్డ: శ్రవణ నక్షత్రంలో కూడిన పూర్ణిమ ఉండే మాసం శ్రావణమాసం. ఈ మాసంలో రెండో శుక్రవారం మహిళలు సుమంగళీత్వం కోసం వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహిస్తారు. నవవధువు మొదలు వృద్ధపుణ్యాంగన వరకు కులాలకతీతంగా అందరూ నోచుకునేదే వరలక్ష్మీ నోము. ఈ వ్రతం సందర్భంగా శుక్రవారం వివిధ దేవాలయాల్లో అమ్మవారికి ప్రీతికరమైన తామరపూలతో అర్చనలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పలు దేవాలయాల్లో లలితాసహస్ర నామపారాయణ నిర్వహించనున్నారు. ఈ వ్రతానికి కావాల్సిన పండ్లు, పూలు ప్రస్తుతం మార్కెట్‌లో అధిక ధరలతో ఉండటంతో సామాన్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ తప్పక వేయాలి

నాగాయలంక: పొంగు, తట్టు వ్యాధులను దూరం చేసేందుకు విద్యార్థులకు తప్పక ఎంఆర్ వ్యాక్సిన్లు ఇప్పించాలని ఎంఈవో పద్యాల వెంకట నాగేశ్వరరావు తల్లిదండ్రులకు సూచించారు. స్థానిక జడ్పీ పాఠశాలలో గురువారం వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆరోగ్య కార్యకర్తలు పి.అరుణకుమారి, కె.అరుణకుమారి, బి.విజయలు 618 మంది విద్యార్థులకు ఎం.ఆర్ వ్యాక్సిన్లు వేశారు. కె.సుమతి, ఎం.లీల పర్యవేక్షించారు. అంగన్‌వాడీ, ఆశాకార్యకర్తలు సేవలందించారు.

సద్వినియోగం చేసుకోవాలి

అవనిగడ్డ: స్థానిక ఆర్‌సీఎం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎం.ఆర్ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం హస్సమ్మ వర్గీస్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏఎన్ఎంలు పద్మ, వాణి, హెల్త్‌సూపర్‌వైజర్ సుబ్రహ్మణ్యం,ఆశావర్కర్లు పాల్గొన్నారు.

సమర్థంగా నిర్వహించండి

కె.కొత్తపాలెం (మోపిదేవి): ఎం.ఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని రావివారిపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారి పర్వేజ్ హైదర్ విజ్ఞప్తి చేశారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు వయసు గల చిన్నారులకు ఎం.ఆర్ వ్యాక్సిన్ వేయాలన్నారు. కె.కొత్తపాలెంలో పాఠశాలలు, అంగన్‌వాడీలలో ఆరోగ్య సిబ్బంది సేవలను పరిశీలించారు. వ్యాక్సినేషన్ వల్ల కలిగే ప్రయోజనాలను గ్రామస్తులకు వివరించారు. పీహెచ్‌సీ పరిధిలో 589 మందికి వ్యాక్సిన్ వేసినట్లు ఆయన చెప్పారు. ఎంపీహెచ్ఈవో ఎ.ఎస్.ఎస్.ఎస్.మూర్తి, పీహెచ్ఎన్ ధనలక్ష్మి, సీహెచ్‌వో ఎ.వి.రమణ పాల్గొన్నారు.



వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న ఎంఈవో పద్యాల

ప్రజామన్ననే నాయకులకు గుర్తింపు

● మండలస్థాయి కార్యకర్తల సమావేశంలో బుద్ధప్రసాద్

మోపిదేవి: కార్యకర్తలకు అండగా ఉంటూ, ప్రజల సమస్యలు పరిష్కరించి వారి మన్ననలు పొందటం ద్వారానే నాయకులకు మంచి గుర్తింపు లభిస్తుందని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం మోపిదేవిలో టీడీపీ మండల స్థాయి కార్యకర్తల విస్తృత సమావేశం జరిగింది. పార్టీ మండల అధ్యక్షుడు నడకుదుటి జనార్దనరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, కార్యకర్తలకు బీమా కల్పించి వారికి అండగా నిలవాలన్నదే పార్టీ ముఖ్యోద్దేశంగా చంద్రబాబు ఉన్నారన్నారు. పారదర్శకతతో సంస్థాగత ఎన్నికలు నిర్వహించి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారికి పదవులిచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదేనన్నారు. త్వరలో బూత్‌స్థాయి కమిటీలను పూర్తి చేసి నివేదికలు అందజేయాలన్నారు.

దూరదృష్టితో పట్టిసీమ ప్రాజెక్టును నిర్మించి డెల్టా ప్రజలు సుఖసంతోషాలతో ఉండేలా చేసిన ఘనత చంద్రబాబుదన్నారు. రాబోయే కాలాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సిందిగా నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షునిగా ఎన్నికైన జనార్దనరావును పూలమాల, దుశ్శాలువాలతో సత్కరించారు. గ్రామ కమిటీ అధ్యక్షులకు పార్టీ మినిట్స్ పుస్తకాలను అందజేశారు. ఉపాధ్యక్షుడు కొండేటి నరసింహారావు, కార్యదర్శి కోనేరు వెంకట బసవసుబ్బారావు, తెలుగుయువత మండల అధ్యక్షుడు విస్సంశెట్టి రాజా, ఎంపీపీ మోర్ల జయలక్ష్మి, జడ్పీటీసీ మెడబలిమి మల్లికార్జునరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావి నాగేశ్వరరావు, సర్పంచ్ కె.పూర్ణచంద్రరావు, ఎంపీటీసీ సభ్యులు ఎం.సురేష్, రావి రత్నగిరి, శీలం శ్రీరాములు, రావి ప్రభుదాసు, కంఠమనేని శివశంకర్, కాపూరి రామకృష్ణ, నాదెళ్ల శరత్‌చంద్రబాబు, అరజా నరసింహారావు, పోలిమెట్ల ఏసుబాబు, మత్తి శ్రీనివాసరావు, బచ్చు భారతి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బుద్ధప్రసాద్

బెల్టుషాపులు నిర్వహిస్తే చర్యలు: ఎక్సైజ్ సీఐ

మోదుమూడి (అవనిగడ్డ రూరల్): నిబంధనలకు విరుద్ధంగా బెల్టుషాపులు నిర్వహిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవటంతోపాటు వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అవనిగడ్డ ఎక్సైజ్ సీఐ ఎస్.కె.రమేష్ హెచ్చరించారు. మోదుమూడి పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడుతూ, బెల్టుషాపులు నిర్వహించేవారిపై ఇప్పటికే బైండోవర్ చేసి తహసీల్దార్ ఎదుట ప్రవేశపెట్టామన్నారు. బెల్టుషాపులు నిర్వహిస్తే రేషన్‌కార్డులను కూడా రద్దు చేస్తారన్నారు. కార్యదర్శి పాలేశ్వరరావు పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించండి

మూడో రోజుకు రైతుల దీక్షలు

నాగాయలంక: గుల్లలమోదలో డీఆర్‌డీవో ప్రాజెక్టు నిర్మాణానికి తీసుకున్న భూములకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్ట పరిహారం ఇవ్వాలంటూ ఏపీ మత్స్యకారులు, మత్స్యకార్మికుల సంఘం అధ్యక్షుడు కొల్లాటి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సెంటర్‌లోని ఏకలవ్య విగ్రహం వద్ద రైతులకు నిబంధనల మేర పరిహారం ఇవ్వాలని రైతులు చేపట్టిన దీక్షలు గురువారానికి మూడో రోజుకి చేరాయి. అనంతరం కొల్లాటి మాట్లాడుతూ గుల్లలమోదలోని డీఆర్‌డీవోకు కేటాయించిన భూముల్లో 45 మంది సాగుదారులున్నారని, వారికి కూడా ప్రభుత్వం పరిహారం చెల్లించాలని కోరారు. దీక్షాపరులకు జనసేన నాయకుడు రాయపూడి వేణుగోపాల్ సంఘీభావం తెలిపారు.

రెయిన్‌గన్స్‌కు దరఖాస్తుల ఆహ్వానం

తుంగలవారిపాలెం (అవనిగడ్డ రూరల్): సాగునీటి కొరత ఉన్న ప్రాంతాల్లో రెయిన్‌గన్స్ ద్వారా సాగునీటి సమస్యను తీర్చడానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని, రైతులు రెయిన్‌గన్స్ కోసం దరఖాస్తు చేయాలని జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు టి.మోహనరావు అన్నారు. గురువారం తుంగలవారిపాలెంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, సాగునీటి కొరత ఉన్న ప్రాంతాల్లో రెయిన్ గన్స్ ఏర్పాటు చేయటంతోపాటు ఆయిల్ ఇంజన్లను సబ్సిడీపై సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

క్రీడాసామాగ్రి అందజేత

కోడూరు: మండలంలోని 52 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు రూ.2.60 లక్షల విలువ గల క్రీడాసామాగ్రిని గురువారం ఉపాధ్యాయులకు అందజేశారు. స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంఈవో రామదాసు మాట్లాడుతూ, ఒక్కో పాఠశాలకు రూ.5 వేల విలువైన క్రీడాసామాగ్రిని జిల్లా సర్వశిక్షా అభియాన్ అధికారులు పంపినట్లు తెలిపారు. క్రీడాసామాగ్రిని ప్రధానోపాధ్యాయులకు అందించినట్లు తెలిపారు.

ఎస్సైకు ఘన సన్మానం

చల్లపల్లి : స్థానిక పీఎస్‌లో ఏఎస్సైగా విధులు నిర్వర్తించి, పదోన్నతిపై అవనిగడ్డ -2 ఎస్సైగా నియమితులైన నాగేంద్ర రావును బుధవారం రాత్రి సిబ్బంది ఘనంగా సన్మానించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డీఎస్పీ ఎస్.ఖాదర్‌బాషా మాట్లాడుతూ నాగేంద్రరావు వివాదాలకు తావులేకుండా, ఎలాంటి క్లిష్టమైన పరిస్థితులనైనా సులువుగా పరిష్కరించే నేర్పరి అని ప్రశంసించారు. నాగేంద్రరావును ఆదర్శంగా తీసుకుంటే మంచి పేరు తెచ్చుకోవచ్చని సూచించారు. అవనిగడ్డ, చల్లపల్లి సీఐలు మూర్తి, జనార్ధన్, ఎస్సైలు అనిల్, సత్యనారాయణ, చంద్రశేఖర్, మణికుమార్, సుధాకర్ పాల్గొన్నారు.

రహదారులను పరిశుభ్రంగా ఉంచండి



సమావేశంలో మాట్లాడుతున్న డీఎల్‌పీవో సత్యనారాయణ

కోడూరు: గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు పరిశుభ్రపర్చటానికి చర్యలు తీసుకోవాలని డీఎల్‌పీవో జె.సత్యనారాయణ సిబ్బందిని ఆదేశించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రతిరోజు రహదారుల వెంబడి మురుగునీరు నిల్వ ఉండకుండా బ్లీచింగ్ చల్లాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలకుండా వైద్యఆరోగ్య సిబ్బంది ఇంటింటి ప్రచారాలు నిర్వహించి ప్రతి ఒక్కరికీ తగు సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో యలవర్తి సుబ్రహ్మణ్యేశ్వరరావు, వై.తాతారావు, డేగల ఝాన్సీలక్ష్మి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఆదిలక్ష్మి, ఏపీవో రవికుమార్, ఏపీఎం చంద్రమౌళి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించకపోతే చర్యలు

సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని డీఎల్‌పీవో, మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ అధికారులను హెచ్చరించారు. స్మార్ట్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని పిట్టల్లంక, విశ్వనాథపల్లి, సాలెంపాలెం గ్రామాల్లోని అంగన్‌వాడీ, పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో రికార్డులు, హాజరుశాతాన్ని, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ నారాయణరెడ్డి, ఇన్‌చార్జ్ ఈవోపీఆర్‌డీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ప్రముఖులు

మోపిదేవి: ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. మోపిదేవి జడ్పీ పాఠశాలలో పనిచేసి బదిలీ అయిన 13 మంది ఉపాధ్యాయులు, నూతనంగా చేరిన 17 మందికి పూర్వవిద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘన సన్మానం జరిగింది. ప్రధానోపాధ్యాయుడు పరిశె వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ, వివిధ ప్రాంతాల నుంచి వృత్తిరీత్యా మోపిదేవి విచ్చేసినప్పటికీ

గురువులకు ఘన సన్మానం

సొంత ఇల్లు కంటే ఎక్కువగా భావించి పాఠశాల అభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు. ఏ కార్యక్రమం తలపెట్టినా మేమున్నామంటూ విజయవంతం చేశారన్నారు. పాఠశాలలో నూరుశాతం పదో తరగతి ఫలితాలు సాధించటం.. ఎంతో మంది పేద విద్యార్థులకు ఉదయం, సాయంత్రం.. సెలవుదినాల్లో అదనపు తరగతులు నిర్వహించిన ఘనత ఉపాధ్యాయులకే దక్కిందన్నారు. వారి బాటలోనే పయనించి పాఠశాలకు కీర్తి సాధించాల్సిందిగా నూతన ఉపాధ్యాయులను వారు కోరారు. పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు, దుశ్శాలువాలతో ఉపాధ్యాయులను సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

ఎంపీపీ మోర్ల జయలక్ష్మి, ఇన్‌చార్జ్ సర్పంచ్ కె.పూర్ణచంద్రరావు, జడ్పీటీసీ సభ్యుడు ఎం.మల్లికార్జునరావు, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు రావి ప్రభుదాసు, పాఠశాల అభివృద్ధి కమిటీ కార్యదర్శి రావి వెంకటేశ్వరరావు, కోశాధికారి రావి నాగేశ్వరరావు, ఎంఈవో రాజ్‌కుమార్, ఎంపీటీసీ రావి రత్నగిరి, ఉపాధ్యాయుల సంఘం కార్యదర్శి ఎ.నాగచింతయ్య ఉపాధ్యాయులను సత్కరించిన వారిలో ఉన్నారు.

శిథిలావస్థకు చేరిన సొసైటీ భవనాన్ని స్వాధీనం చేసుకోవాలి

ఉన్నతాధికారులకు తలగడదీవి గ్రామస్థుల వినతి

తలగడదీవి (నాగాయలంక): తలగడదీవిలో శిథిలావస్థకు చేరిన పీఏసీఎస్ భవనాన్ని స్వాధీనం చేసుకుని సంరక్షించాలని గ్రామ ప్రముఖులు, గణపేశ్వరం ఆలయం ట్రస్టు చైర్మన్ మండల శ్రీరామచంద్రమూర్తి ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. గ్రామానికి చెందిన మండల మధుసూదనరావు, ఆయన సోదరులు పీఏసీఎస్‌కి స్థలాన్ని వితరణ చేయగా, 1985లో ప్రభుత్వం భవనాన్ని నిర్మించిందన్నారు. 2006లో తలగడదీవి సహకార సంఘాన్ని నాగాయలంకలో విలీనం చేయడంతో సొసైటీ కార్యాలయాన్ని మూసివేశారన్నారు. ప్రస్తుతం శిథిలావస్థకు చేరిన ఈ భవనం నేడోరేపో కూలిపోయే పరిస్థితిలో ఉందని, ఆ భవనాన్ని స్వాధీనం చేసుకొని ప్రజలకు ఉపయోగపడేలా పునర్నిర్మించాలని శ్రీరామచంద్రమూర్తి కోరారు.

10 గ్రామాలను 'ఓడీఎఫ్'గా తీర్చిదిద్దేందుకు చర్యలు

నాగాయలంక: మండలంలో మిగిలిన 10 పంచాయతీలను సంపూర్ణ పారిశుధ్య గ్రామాలుగా (ఓడీఎఫ్) తీర్చిదిద్దేందుకు అధికారులతో సమీక్షిస్తున్నట్లు ఎంపీడీవో ఎ.ఎల్.ఆర్. కె.ప్రసాద్ అన్నారు. గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, మండలంలో 22 గ్రామాలకు గాను 12 గ్రామాలను ఓడీఎఫ్‌గా అధికారులు ప్రకటించార న్నారు. మిగిలిన గ్రామాలకు 2576 మరుగు దొడ్లు మంజూర య్యాయని, వాటిలో 1539 దొడ్లు పూర్తికాగా, 239 వివిధ దశల్లో ఉన్నాయన్నారు. మిగిలిన 807 దొడ్లను పూర్తిచేసేందుకు ఆర్‌డబ్ల్యూఎస్, ఉపాధిపథకం ఏపీవో, కార్యదర్శులు, అధికారులతో సమీక్షిస్తున్నట్లు తెలిపారు. ఉపాధి పనులలో నాణ్యతా ప్రమాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు.

డొంకరోడ్ల అభివృద్ధికి రూ.63.34 లక్షలు

● జడ్పీటీసీ సభ్యురాలు కృష్ణకుమారి

చల్లపల్లి: డొంకరోడ్ల అభివృద్ధికి రూ.63.34 లక్షలు జడ్పీ నిధులు మంజూరైనట్లు జడ్పీటీసీ సభ్యురాలు పైడిపాముల కృష్ణకుమారి తెలిపారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, లక్ష్మీపురం - చింతలమడకు రూ.3.30 లక్షలు,



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యురాలు కృష్ణకుమారి, చిత్రంలో ఎంపీపీ లంకబాబు

లక్ష్మీపురం - భోగిరెడ్డిపల్లికి రూ.12.45 లక్షలు, పాగోలు - మేకావారిపాలెంకు రూ.1.65 లక్షలు, పురిటిగడ్డ - వేములమడకు రూ.7.50 లక్షలు, యార్లగడ్డ - లక్ష్మీపురం రూ.5.76 లక్షలు, లక్ష్మీపురం - అన్నవరం రూ.3 లక్షలు, నడకుదురు ప్రధాన రహదారి నుంచి పాగోలుకు రూ.2.40 లక్షలు, లక్ష్మీపురం - చింతలమడకు రూ.2.40 లక్షలు, మంగళాపురం - భోగిరెడ్డిపల్లికి రూ.3.90 లక్షలు, నడకుదురు - రామానగరం 2.85 లక్షలు, లక్ష్మీపురం - మంగళాపురంకు రూ.2.70 లక్షలు మంజూరైనట్లు వివరించారు. రూ.15.43 లక్షలతో నిమ్మగడ్డ - వక్కలగడ్డ, నడకుదురు - లంకతోట, పురిటిగడ్డ - నిమ్మగడ్డ, పచ్చార్లంక అప్రోచ్ రోడ్డు, మాజేరు - చిన్నాపురం, రామానగరం - నూకలవారిపాలెం, నడకుదురు - శ్రీకాకుళం ప్రధాన రహదారి నుంచి వెలివోలు - యార్లగడ్డ ప్రధాన రహదారి వరకు డొంకరోడ్డు, పాతమాజేరు - పూషడం, జడ్పీ రోడ్డు నుంచి బళ్లపడవలకోడు వరకు డొంకరోడ్లను మెటల్ రోడ్లుగా అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. చింతలమడ - బిరుదుగడ్డ రోడ్లు డబ్ల్యుఎంబీ రోడ్డుగా మార్చనున్నట్లు జడ్పీటీసీ తెలిపారు. సమావేశంలో ఎంపీపీ యార్లగడ్డ లంకబాబు పాల్గొన్నారు.

జడ్పీ పాఠశాల హెచ్‌ఎంగా హరిరామబ్రహ్మం



వేకనూరు (అవనిగడ్డ రూరల్): వేకనూరు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా హరిరామబ్రహ్మం గురువారం బాధ్యతలు స్వీకరించారు. కోడూరు మండలం బడేవారిపాలెం నుంచి ఆయన ఇక్కడకు బదిలీ అయ్యారు. పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి నూటికి నూరుశాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా హరిరామబ్రహ్మం చెప్పారు.

నవజాత శిశువులకు తల్లిపాలు శ్రేష్ఠం

నాగాయలంక: నవజాత శిశువులకు తల్లిపాలు అత్యంత శ్రేష్ఠమని పలువురు వక్తలు అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం జరిగింది. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అపరంజి జ్యోత్స్న మాట్లాడుతూ, పిల్లలు పుట్టిన గంటలోగా బిడ్డకు ముర్రుపాలను ఇవ్వాలన్నారు. తల్లిపాలలో వ్యాధి నిరోధకశక్తి ఉంటుందన్నారు. తల్లిపాలను రెండు సంవత్సరాలు వరకు ఇవ్వాలని ఏటిమొగ సెక్టార్ సూపర్‌వైజర్ అబ్దుల్ సలీమున్నీసా సూచించారు. అనంతరం 10 నెలల వయస్సు నిండిన చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. 10 మంది చిన్నారులకు ఎండీవో ఎ.ఎల్.ఆర్.కే.ప్రసాద్, జడ్పీటీసీ సభ్యుడు కన్నా నాగరాజు, ఎంపీటీసీ సభ్యుడు మోకా బుచ్చిబాబు, తలశిల స్వర్ణలతలు బహుమతులు అందజేశారు. వారం రోజులపాటు జరిగే తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

పవిత్ర సంగమానికి సరికొత్త శోభ



- పర్యాటకులను ఆకర్షించేందుకు వినూత్న ప్రయోగం
- విదేశీతరహాలో నదిలో లగ్జరీ బోటింగ్-స్పీడ్ బోట్ రైడింగ్
- నీటిపై తేలియాడే రెస్టారెంట్లు
- నది మధ్యలో క్యాండిల్ డిన్నర్‌లు

పవిత్రసంగమం(ఇబ్రహీంపట్నం): పవిత్ర సంగమం సరికొత్త శోభ సంతరించుకుంటుంది. మేక్ ఇన్ ఇండియా స్ఫూర్తితో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సహంతో ఎన్‌ఆర్‌ఐ గుమ్మడపు పాపారావు చేపట్టిన వినూత్న ప్రయోగానికి పవిత్ర సంగమం వేదికగా మారింది. వాటర్ స్పోర్ట్స్ సింపుల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌తో కలసి చేపట్టిన లగ్జరీ బోటింగ్ ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఇలాంటి లగ్జరీ బోటింగ్ రాష్ట్ర వ్యాప్తంగా ఏడు ప్రాంతాల్లో ఉన్నప్పటికి ఇంకా పెద్దగా ప్రాచుర్యం లభించలేదు. ఇటీవల జరిగిన సమావేశాల్లో పర్యాటకులను ఆకర్షించేందుకు ప్రాజెక్టులు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు ప్రత్యేకమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఎన్‌ఆర్‌ఐ గుమ్మడపు పాపారావు విదేశాల్లో నదీతీర ప్రాంతాల్లో పర్యాటకులు లగ్జరీ బోటింగ్, బైక్ రైడింగ్ వాటిపై ఆసక్తిని గమనించి ఇక్కడ కూడ ప్రారంభించాలని తలచి ప్రభుత్వాన్ని సంప్రదించటంతో గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. దీనికోసం అమెరికా నుంచి ప్రత్యేకంగా లగ్జరీ బోట్స్, కియాస్కి బోట్స్, బంపర్ బోట్స్‌ను దిగుమతి చేసుకుని పవిత్ర సంగమంనకు తీసుకువచ్చారు. ఈనెల రెండవ వారంలో పనులు పూర్తి చేసి ముఖ్యమంత్రిచే ప్రారంభించే విధంగా నిర్వాహకులు నిమగ్నమయ్యారు.

లగ్జరీ, స్పీడ్ బోటింగ్

పర్యాటకులు హాయిగా నదిలో విహారించేందుకు



పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం


సుమారు నాలుగు లగ్జరీ బోట్లను నిర్వహకులు ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కొక్క బోటులో సుమారు 8మంది కుటుంబసభ్యులు వాటిపై విహరించనున్నారు. యువతీ యువకులు స్పీడ్ బోటింగ్ చేసేందుకు అనువైన కియాస్కి బోట్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు.

ప్రత్యేకతలు ఇవీ..

- పర్యాటకులను ఆకర్షించేందుకు నది మధ్య రెస్టారెంట్లు ఏర్పాట్లు చేస్తున్నారు. మరి కొన్ని ఫ్లోటింగ్ రెస్టారెంట్లు, క్యాండిల్ డిన్నర్ లాంటివి ఏర్పాటు చేస్తున్నారు.
- ఉదయం టికెట్ తీసుకుని నదిలోకి వెళ్లిన జంట రాత్రి కూడ అక్కడే బస చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అల్పాహారం, వివిధ రకాల చైనీస్ ఐటెమ్స్, స్నాక్స్ బార్, నూతన దంపతులు ఏకాంతంగా గడిపే విధంగా నీటిపైనే అన్ని వసతులతో కూడిన గదులు నిర్మాణం చేస్తున్నారు.
- నది ఒడ్డున ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన మెరినా ఫిష్ అక్వేరియంను ఏర్పాటు చేస్తున్నారు. చిన్న పిల్లలను ఆకర్షించే విధంగా క్వాడ్ బైక్‌లు ఏర్పాటు చేస్తున్నారు.



స్పీడ్ బోట్



మెరినా ఫిష్ అక్వేరియం



క్వాడ్ బైక్ రైడింగ్

పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం..

జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

జిల్లాను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దనున్నట్లు జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం తెలిపారు. పవిత్ర సంగమంలో వాటర్స్ స్పోర్ట్స్ సింపుల్ ఇండియా, ఎన్‌ఆర్‌ఐ గుమ్మడపు పాపారావు నేతృత్వంలో రూపుదిద్దుకుంటున్న లగ్జరీ బోటింగ్ పనులను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి అభివృద్ధి కార్పొరేషన్ ఆధ్వర్యంలో కాలువల సుందరీకరణ, రైల్వే స్టేషన్, బస్ స్టాండ్‌లలో ఫుడ్ ప్లాజాలు, షాపింగ్ మాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పవిత్ర సంగమంనకు వచ్చే పర్యాటకులను ఆకర్షించేందుకు లగ్జరీ బోటింగ్, చిన్న పిల్లలకు ట్రంప్ పోలింగ్, క్యాండిల్ లైట్ డిన్నర్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సంగమంను మరింత పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపోందించనున్నట్లు తెలిపారు.



సంస్థ ప్రతినిధులతో మాట్లాడుతున్న కృష్ణా జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం

'లైట్ మెట్రో'కు డీపీఆర్ !

- ఇంటర్నేషనల్ కంపెనీకి అప్పగించాలని నిర్ణయం
- వారంలో టెండర్లు పిలిచే అవకాశం
- కేఎఫ్‌డబ్ల్యూ సంస్థతో సంప్రదింపులు
- లైట్ మెట్రోకు రుణ కీలక సంస్థగా.. కేఎఫ్‌డబ్ల్యూ
- పీపీపీ విధానంలో లైట్ మెట్రో

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

లైట్ మెట్రో రైల్ ప్రాజెక్టు దిశగా ముందుకెళ్లటానికి అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ (ఏఎంఆర్‌సీ) రంగం సిద్ధం చేస్తోంది. లైట్ మెట్రో రైల్ ప్రాజెక్టును ప్రస్తుత మెట్రో కారిడార్‌లో సాకారం చేయటానికి ముందుగా డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టు (డీపీఆర్)కు రూపకల్పన చేయాల్సి ఉంది. డీపీఆర్ రూపకల్పన జరిగిన తర్వాతే ప్రాజెక్టును ఎలా ముందుకు తీసుకెళ్లాలో, వ్యయంపై పూర్తి స్పష్టత వ స్తుంది. సత్వరం డీపీఆర్ ప్రక్రియకు వెళ్లాలన్న ఆలోచనలో ఏఎం ఆర్‌సీ ఉంది. త్వరగా ప్రాజెక్టును సాకారం చేయాలంటే డీపీఆర్‌ను కూడా అంతే త్వరగా పూర్తి చేయించాల్సి ఉందన్న విషయాన్ని ఏఎంఆర్‌సీ గుర్తించింది. దీనిని దృష్టిలో ఉంచుకుని అంతర్జాతీయ కన్సల్టెన్సీ సంస్థకు బాధ్యతలు అప్పగించాలని భావిస్తోంది. అంతర్జా తీయంగా కన్సల్టెన్సీ ఎంపిక చేసేందుకు టెండర్లు పిలవనుంది. సమగ్ర ప్రాజె క్టు నివేదిక (డీపీఆర్)ను నెల రోజుల్లోనే రూపకల్పన చేసి అప్పగించేందుకు వీలుగా మార్గదర్శనం చేయనున్నట్లు తెలుస్తోంది. టెండర్లు పిలిచే ముందు జర్మనీ దేశానికి చెందిన రుణసంస్థ 'కేఎఫ్‌డబ్ల్యూ' సంస్థతో సంప్రదింపులు చేయాలని ఏఎంఆర్‌సీ భావిస్తోంది. సరైన ప్రత్యామ్నాయం అధ్యయనం చేయించటం లోనూ, లైట్ మెట్రో రైల్ ప్రాజెక్టు ఫీజుబిలిటీపై అధ్యయనానికి అంతర్జాతీయ నిపుణుడైన డాట్సన్‌ను కూడా రాష్ట్ర ప్రభుత్వానికి అందించింది. డాట్సన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం లైట్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు ఆమోద ముద్ర వేసింది. 'కేఎఫ్‌డబ్ల్యూ' సూచనల మేరకు ముందుకెళ్లాలన్న ఉద్దేశంతో ఉన్న ఏఎంఆర్‌సీ డీపీ ఆర్ రూపకల్పనకు కన్సల్టెన్సీ సంస్థ కోసం టెండర్లు పిలిచే ముందు ఆ సంస్థ ఉన్నతాధికారులతో భేటీ కావాలని నిర్ణయించటం విశేషం.

పీపీపీ విధానంలోనే లైట్ మెట్రో

లైట్ మెట్రో రైల్ ప్రాజెక్టును పీపీపీ విధానంలో టెండర్లు పిల వాలన్న ఆలోచనలో అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ (ఏఎం ఆర్‌సీ) ఉంది. అయితే ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఎంత వర కు ఆమోదిస్తుందన్నది కూడా ప్రశ్నార్థకంగా ఉంది. మెట్రో ప్రాజెక్టును లైట్ మెట్రో రైల్‌గా మార్చుకున్న దాఖలాలు అయితే దేశ వ్యాప్తంగా ఒకటి ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఏపీకి కూడా ఇవ్వవచ్చేమోనన్న ఆశ ఉంది. విభజన నేపథ్యంలో రాష్ట్రానికి మెట్రో రైల్ ప్రాజెక్టును కేంద్రం కేటాయించడంతో దీనికి కేంద్రం ఆమోదముద్ర వేస్తుందా? అన్నది కూడా ఆసక్తికరంగా ఉంది.

సోషల్ ఆడిట్ వేగవంతం చేయాలి

ఉపాధి హామీ రాష్ట్ర డైరెక్టర్ శ్రీకాంత్



ప్రసంగిస్తున్న సామాజిక తనిఖీల డైరెక్టర్ శ్రీకాంత్, వేదికపై సునీల్‌కుమార్ తదితరులు

ఆంధ్రజ్యోతి, గుంటూరు: కూలీల వలసలను అరికట్టి పేద వర్గాలకు మెరుగైన జీవనోపాధి కల్పించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సోషల్ ఆడిట్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆ విభాగం రాష్ట్ర డైరెక్టర్ జి.శ్రీకాంత్ ఆదేశించారు. గుంటూరు జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో గురువారం 13 జిల్లాల సామాజిక తనిఖీ విభాగం అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ కార్యక్రమానికి ప్రోగ్రామ్ మేనేజర్ ఎంఎన్ సునీల్‌కుమార్ అధ్యక్షత వహించారు.

డైరెక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ఆరు నెలలకు ఒకసారి ప్రతి గ్రామంలో పెన్షన్లు, ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీలు జరగాలన్నారు. క్షేత్ర స్థాయిలో అధికారుల నుంచి సమాచారం సేకరించి దానికి అనుగుణంగా పనులను పరిశీలించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్లు, ఉపాధి హామీ పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో ఉపాధి హామీ కార్యక్రమానికి నిధుల కొరత లేకుండా చేస్తున్నట్లు తెలిపారు. ఆయా జిల్లాల్లో సామాజిక తనిఖీల అధికారులు, ఉద్యోగులు నిర్ణీత సమయంలో గ్రామ, మండలాల్లో పర్యటించి గ్రామసభలు నిర్వహించాలన్నారు. తనిఖీల్లో వచ్చిన వివరాలను ప్రభుత్వానికి నివేదిక రూపంలో పంపాలన్నారు. సామాజిక తనిఖీలలో జాప్యం జరిగితే ప్రభుత్వ నిధులు సక్రమంగా ఖర్చు కావన్నారు. ప్రోగ్రాం రాష్ట్ర కో ఆర్డినేటర్లు సి.నాగరాజు, కె.ఆశాలత, ఎం.కోనయ్య, వై.గౌరయ్య, కె.సత్యనారాయణ, లోకేశ్వరరెడ్డిలు మాట్లాడుతూ అక్టోబర్ - మార్చి వరకు సామాజిక తనిఖీల ప్రతిపాదనలను వెంటనే అందజేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పెన్షన్ల పంపిణీలో అనేక లోపాలు జరుగుతున్నట్లు డైరెక్టర్ దృష్టికి తెచ్చారు. లోపాలను సవరించడానికి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. 13 జిల్లాల ఎస్ఆర్‌టిలు, ఇతర సిబ్బంది 2017 - 18 సామాజిక తనిఖీల ప్రణాళికలను రూపొందించారు.

నిశ్చితార్థ వేడుకకు ఆహ్వానం..

సీఎంకు అందించిన మంత్రి సునీత, తనయుడు శ్రీరామ్



తాడేపల్లి : రాష్ట్ర మంత్రి పరిటాల సునీత దివంగత నేత పరిటాల రవి కుమారుడు పరిటాల శ్రీరామ్ వివాహ నిశ్చితార్థం ఈ నెల 10న హైదారాబాదులో జరగనుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం మంత్రి సునీత, ఆమె తనయుడు శ్రీరామ్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నివాసానికి ఉండవల్లి విచ్చేసి నిశ్చితార్థ వేడుకకు రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు పరిటాల శ్రీరామ్‌కు స్వీట్ తినిపించి నిశ్చితార్థ వేడుకకు హాజరవుతానని చెప్పారు. వారి వెంట మరో మంత్రి కాలువ శ్రీనివాసులు ఉన్నారు.

జన్మభూమి రుణం తీర్చుకోవాలని..

ఇనిమెట్లలో అభివృద్ధి పనులు చేపట్టనున్న 'కొండ్రకుంట'



కొండ్రకుంట చలపతిరావు

రాజుపాలెం: ఎక్కడ ఉన్నా.. ఎలా జీవించినా.. జన్మించిన భూమి రుణం తీర్చుకోవాలనే తపనతోనే అభివృద్ధిలో తనవంతు కృషి చేయాలనుకుంటున్నారు కొండ్రకుంట చలపతిరావు. తానా పాలక మండలి అధ్యక్షుడిగా పదవీబాధ్యతలు చేపట్టిన మండలంలోని ఇనిమెట్ల గ్రామ నివాశి చలపతిరావు గ్రామాభివృద్ధే ధ్యేయంగా అడుగులు వేస్తున్నారు. నేడు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. మండలంలోని ఇనిమెట్ల, గణపవరం, రాజుపాలెం, అంచులవారిపాలెం తదితర గ్రామాల్లో ఉన్న మొత్తం పది పాఠశాలల్లో డిజిటల్ తరగతి గదులు ప్రారంభించేందుకు తనవంతు ఆర్థికసాయం అందజేయనున్నట్లు వెల్లడించారు. ఒక్కో తరగతి గదికి రూ.1.50లక్షలు ఖర్చు అవుతాయని వాటిలో రూ.45వేలు తన సొంత నిధులు ఇవ్వనున్నట్లు చెప్పారు. స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణ కార్యక్రమానికి తనవంతు ఆర్థికసహాయంగా రూ.5లక్షలు అందజేశానన్నారు. రాష్ట్రంలో తుపాను వచ్చిన సమయాల్లో ఆర్థికసాయం అందజేసినట్లు తెలిపారు. వీటితో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేయటం, రోగులకు ఉచితంగా మందుల పంపిణీ వంటి కార్యక్రమాలు చేసినట్లు చెప్పారు.

పీజీ పరీక్షలో సిబార్ విద్యార్థికి మొదటి ర్యాంక్

అభినందించిన యాజమాన్యం, అధ్యాపకులు

పెదకాకాని : ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఈ ఏడాది జూలైలో నిర్వహించిన పీజీ పరీక్షల్లో ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల్లో సిబార్ విద్యార్థి విశ్వ చైతన్య మొదటిర్యాంకు సాధించారు. రెండు తెలుగురాష్ట్రాల్లో హెల్త్ యూనివర్సిటీ పీజీ పరీక్షల్లో 82శాతం మార్కులు సాధించి మొదటి ర్యాంకును కైవసం చేసుకున్నారు. గురువారం తక్కెళ్లపాడు సిబార్ దంతవైద్య కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు ఆ విద్యార్థినిని అభినందించారు. డాక్టర్ విశ్వ చైతన్య బీడీఎస్ కోర్సును విష్ణు డెంటల్ కళాశాలలో చదివారు. ఎండీఎస్ (పీజీ) కోర్సు చదివేందుకు 2014లో సిబార్ కళాశాలలో చేరారు. తెనాలికి చెందిన నాగేశ్వరరావు, అనురాధ దంపతుల కుమారుడైన చైతన్య చదువులో ప్రథమస్థానంలో నిలుస్తూ వస్తున్నాడు. ఈ ఏడాది జూలై 4,5 తేదీల్లో ఆంధ్రాలో, 8,9 తేదీల్లో తెలంగాణాలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పీజీ విద్యార్థులకు ఫైనల్ పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ చైతన్యను సిబార్ దంత వైద్య కళాశాల డీన్ డాక్టర్ ఎల్ కృష్ణ ప్రసాద్, చీఫ్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎల్ సుబ్బారావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి కృష్ణ మోహన్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.



విశ్వచైతన్యను అభినందిస్తున్న యాజమాన్యం

నేడు కృష్ణానది పరిరక్షణ యాత్ర

తుళ్లూరు: కృష్ణానది పరిశీలన - పరిరక్షణ యాత్ర శుక్రవారం తుళ్ళూరు మండలంలో జరుగుతుందని రాజధాని ప్రాంత రైతు, రైతు కూలీ హక్కుల పరిరక్షణ సమితి కన్వీనర్ అనుమోలు గాంధీ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ యాత్రలో రామన్ మెగసెసె అవార్డు గ్రహీత రాజేంద్రసింగ్, నేచురల్ సిటీస్ రూపకర్త ప్రొఫెసర్ విక్రమ్ సోని, ఏక్తా పరిషత్ ఛైర్మన్ రాజగోపాల్, ఆర్థిక, సామాజిక, పట్టణ పరిశోధన నిపుణులు ప్రొఫెసర్ రామచంద్రయ్య, జలసాధన సమితి అధ్యక్షుడు దూశర్ల సత్యనారాయణ, పర్యావరణ పరిరక్షకుడు గోవిందాచార్యులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో అనేకమంది నదీ పరిరక్షణ కార్యకర్తలు పాల్గొంటారని పేర్కొన్నారు.

నాట్స్ సహకారంతో పెసర సాగు



పెసర పంట పరిశీలిస్తున్న మోహన్‌కృష్ణ

తెనాలి రూరల్ : తెనాలి ఎన్నార్టై అగ్రిటెక్, నాట్స్ సంయుక్తంగా నిర్వహిస్తున్న సామూహిక పెసరపంట సాగును గురువారం నార్త్ అమెరికన్ తెలుగు సొసైటీ అధ్యక్షుడు మోహనకృష్ణ మన్నవ, ఎన్నార్టై అగ్రిటెక్ వైస్ ప్రెసిడెంట్ ఎం.సాంబశివరావు తదితరులు పరిశీలించారు. అనంతరం మోహనకృష్ణ మాట్లాడుతూ రైతులను ఆర్థికంగా సహకారం అందించేందుకు వేసవిలో మూడో పంటగా పెసర సాగును ఎన్నార్టై అగ్రిటెక్‌తో కలిసి సాగు చేస్తున్నట్లు తెలిపారు. పంటకు అయ్యే ఖర్చు అంతా తామే భరించి వచ్చిన లాభంలో రైతుకు వాటా ఇస్తామన్నారు. ఎన్నార్టై అగ్రిటెక్ ఉపాధ్యక్షుడు ఎం.సాంబశివరావు మాట్లాడుతూ, పంట నష్టం వాటిల్లినా రైతుపై ఎటువంటి భారం ఉండదని పైగా పాడైపో యిన పంటను రైతులు పచ్చిరొట్ట ఎరువుగా వినియోగించుకోవచ్చని అన్నారు. ఈ ఏడాది కూడా ఈ పరిసర ప్రాంతంలో వేసిన 500 ఎకరాల్లో పంట బాగా పండిందని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రొఫెసర్ కె.నరసింహారావు, ఈదర అంకినీడు తదితరులు పాల్గొన్నారు.

గురి తప్పని బాణం



● జ్యోతి సురేఖ పేరు అర్జున అవార్డుకు సిఫార్సు

● ఆనందం వెలిబుచ్చుతున్న క్రీడాకారిణి జ్యోతి సురేఖ, తల్లిదండ్రులు

ఆంధ్రజ్యోతి, విజయవాడ: అర్జున అవార్డు.. క్రీడల్లో ఆ ఘనత అతి కొద్ది మందికే దక్కుతుంది. ఆ శిఖరాన్ని చేరుకోవాలంటే కఠోర శ్రమతోపాటు ఎంతో ఓర్పు, నేర్పు అవసరం. చిన్న వయసులోనే విజయవాడకు చెందిన విలువిద్య క్రీడాకారిణి వెన్నం జ్యోతి సురేఖకు ఆ ఘనత దక్కనుంది. ప్రస్తుతం ఆమె పేరును అధికారులు అర్జున అవార్డుకు సిఫార్సు చేశారు. ఎంపిక ఇక లాంఛనమే. దీంతో నగరంతోపాటు జ్యోతి ఇంట్లో కూడా సందడి వాతావరణం ఏర్పడింది. ఈ సందర్భంగా జ్యోతి సురేఖ, ఆమె తల్లిదండ్రులు 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. క్రీడలపై తమ కుటుంబానికి ఉన్న మక్కువ కొద్దీ ఆడపిల్ల అయినా.. క్రీడల్లో నిలదొక్కుకోగలదనే నమ్మకంతో ప్రోత్సహించామని తల్లిదండ్రులు సురేంద్రకుమార్, శ్రీ దుర్గాలు తెలిపారు. ఐదేళ్ల వయసులోనే కృష్ణానదిలో ఐదు కిలోమీటర్ల మేర ఈత కొట్టి రికార్డు సృష్టించిన తమ కుమార్తె భవిష్యత్తులో పేరు నిలబెడుతుందని ముందే ఊహించినట్లు తండ్రి సురేంద్ర వివరించారు. 2012లో సురేఖను రెండుసార్లు అమెరికాకు పంపించి శిక్షణ ఇప్పించామన్నారు. రాష్ట్రంలో క్రీడా ప్రతిభకు కొదవ లేదని, అవకాశాలు, సౌకర్యాలు కల్పిస్తే సత్తా చాటగలుగుతారని జ్యోతి తండ్రి తెలిపారు. తన కుమార్తెకు ఇంత పేరు వస్తున్నందుకు ఆనందపడాలో.. తమ రాష్ట్రం నుంచి ఆదరించనందుకు బాధపడాలో తెలియడంలేదని విచారం వ్యక్తం చేశారు. అధికారులు సకాలంలో స్పందించి సౌకర్యాలు కల్పిస్తే బాగుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విజయవాడలో శిక్షణ తీసుకుంటున్న సమయంలో గోకరాజు గంగరాజుకు చెందిన స్థలంలో ప్రాక్టీసు చేయాల్సిన పరిస్థితిని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఇండియాలో ఆర్చరీ తరఫున రికార్డుల్లో అధిక శాతం తన కుమార్తె పేరున ఉన్నందుకు ఆనందం వ్యక్తంచేశారు. దేశ రికార్డుల్లో ఒకటైన 720 గ్రేడుకు 699 మార్కులు సాధించి ఉత్తమ ర్యాంకును సొంతం చేసుకుందని, అలాగే వరల్డ్ వైడ్‌గా ఉత్తమ ర్యాంకు 12ను సాధించిన తన కుమార్తె కొన్ని పోటీల్లో పాల్గొనని కారణంగా ప్రస్తుతం 22వ ర్యాంకులో కొనసాగుతుందని చెప్పారు.

అమ్మా నాన్న ప్రోత్సాహమే...

జర్మనీలో జరగబోవు వరల్డ్ ఛాంపియన్‌షిప్ వెళ్లబోతున్న కారణంగా న్యూఢిల్లీలో ఉన్న జ్యోతి సురేఖతో 'ఆంధ్రజ్యోతి' ఫోన్లో సంభాషించింది. తన పేరును సిఫారసు చేయడంపై ఆనందం వ్యక్తం చేసింది. తనకు మొదట్నుంచి క్రీడల పట్ల ఆసక్తి ఎక్కువని, తన తల్లిదండ్రుల ప్రోత్సాహం అందుకు ఊతమిచ్చిందని తెలిపింది.

మురిసిన 'నడింపల్లి'

చెరుకుపల్లి: జ్యోతిసురేఖకు అధికారులు అర్జున అవార్డుకు సిఫారసు చేయడంతో ఆమె స్వగ్రామం చెరుకుపల్లి మండలం నడింపల్లిలో పండగ వాతావరణం కనిపించింది. జ్యోతిసురేఖ గ్రామస్థాయి నుంచి అంచలంచెలుగా ఎదిగి రాణిస్తూ ఆర్చరీ ఉమెన్స్ కాంపౌండ్ విభాగంలో అంతర్జాతీయ స్థాయిలో 12వ స్థానానికి చేరింది. తమ ప్రాంత క్రీడాకారిణి జ్యోతిసురేఖకు అర్జున అవార్డుకు సిఫారసు చేయడంపై రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, చెరుకుపల్లి ఎంపీపీ మొఖమాటం పార్వతి, జడ్పీటీసీ పిట్టు శ్రీనివాసరెడ్డి, ఏఎంసీ ఉపాధ్యక్షుడు అవ్వారు రామారావు, రేపల్లె మార్కెట్ యార్డు డైరెక్టర్ వెన్నం కిషోర్, తహశీల్దారు ఎ.శేషుకుమార్, ఎంపీడీవో సుబాని హర్షం వ్యక్తం చేశారు.

279 జీవోను రద్దు చేయాలి

విజయవాడ, సెంట్రల్: టీడీపీ అధికారంలోకి రాగానే 110 మున్సిపల్ కార్పొరేషన్లు, పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో పారిశుధ్య పనులను ప్రైవేటీకరించి ఆ కాంట్రాక్టర్లను పచ్చచొక్కా నేతలకు దారాదత్తం చేయడానికి 279 జీవోను తీసుకొచ్చిందని ఏఐటీ యూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఓబులేసు దుయ్యబట్టారు. హను మాన్‌పేట దాసరి భవన్‌లో ఏర్పాటు చేసిన ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశంలో ఓబులేసు మాట్లాడుతూ 279 జీవో సరిపోక ఇటీవల 159, 160 జీవోలను తీసుకవచ్చి సామూహికం గా సొంతపార్టీ కాంట్రాక్టర్ల చేతికి టెండర్లు వచ్చేలా రూపొందించారని విమర్శించారు. 279 జీవో రద్దు చేసి పారిశుధ్య కార్మికులకు చెందిన సొసైటీల హక్కులు కాపాడేందుకు సమ్మెకు సిద్ధమని హెచ్చరించారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు జి.రామచంద్రయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు కిల్లి కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి ఆసుల రంగ నాయకులు,సుబ్బారాయుడు, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఫొటోగ్రఫీ పోటీల ఎంట్రీ గడువు పెంపు

విజయవాడ: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని మరింత మంది ఫొటోగ్రాఫర్లకు అవకాశం కల్పించేందుకు ఎంట్రీ గడువు పొడిగించనున్నట్లు సమాచార పౌర సంబధాల శాఖ కమిషనర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫొటోగ్రఫీ విభాగంలో మూడు కేటగిరీల్లో రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు ఆఖరు తేది ఈనెల పది వరకు గడువు పొడిగించామన్నారు. ఈ పోటీల్లో కేటగిరీల వారిగా నిర్దేశించిన అంశాలు మొదటిగా పోలవరం, పట్టిసీమ, పొలం పిలుస్తుంది, ఇంకా రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయ పండుగలు, స్వచ్ఛాంధ్రప్రదేశ్, ఎన్టీఆర్ గృహ నిర్మాణం, చంద్రన్న చేయూత, ఉత్తమ వార్తా చిత్రాలు వంటి పలు కేటగిరీల్లో పాల్గొనవచ్చని తెలిపారు.

మరింత సమాచారం కోసం జిల్లా డిప్యూటీ డైరెక్టర్ అసిస్టెంట్ డైరెక్టర్, కమిషనర్ ఐఅండ్ పీఆర్ టెలిఫోన్‌లో సంప్రదించాలనుకునే వారు జి.శ్రీరామ్ 9849076758, ఎస్ రమేష్ 8977353470 నంబర్లను సంప్రదించాలని కోరారు.

మిర్చి అక్రమ రవాణా..!

- మింగుడు పడని యార్డు కొనుగోళ్లు
- మార్కెటింగ్ శాఖ కళ్లు గప్పుతున్న కోల్డ్ స్టోరేజీ యాజమాన్యాలు
- సెస్ చెల్లించకుండానే..

నందిగామ: మార్కెటింగ్ శాఖ అధికారుల కళ్లు గప్పి కోల్డ్ స్టోరేజీ యాజమాన్యాలు మిర్చిని అక్రమ రవాణా చేస్తున్నాయి. ఇటీవల పలు మార్లు దాడులు నిర్వహించి ఎనిమిది లారీలను పట్టుకున్న మార్కెటింగ్ అధికారులు సెస్ వసూలు చేశారు. పునరావృతమైతే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. కానీ వారి హెచ్చరికలు బేఖాతరు చేస్తూ స్టోరేజ్ యజమానులు నిర్భీతిగా సెస్ చెల్లించకుండా సరుకు రవాణా చేస్తున్నారు. బుధవారం కూడా అక్రమంగా మిర్చి తరలిస్తున్న లారీని పట్టుకున్న మార్కెటింగ్ సిబ్బంది వారి నుంచి సెస్ వసూలు చేశారు. గతంలో మార్కెటింగ్ సిబ్బంది కూడా స్టోరేజ్ యాజమాన్యాల అవినీతితో అంటకాగడం వల్ల వారి హెచ్చరికలు యాజమాన్యాలు లైట్ తీసుకుంటున్నాయి. నిన్న మొన్నటి వరకూ కోల్డ్ స్టోరేజ్‌ల వద్ద జరిగిన వ్యాపారానికి సంబంధించిన సెస్ చెల్లించకుండా లబ్ధి పొందిన స్టోరేజ్ యజమానులకు యార్డులో కొనుగోళ్లు చేపట్టడం మింగుడుపడని అంశంగా మారింది. సరుకు పూర్తిగా యార్డు ద్వారా రవాణా జరుగుతున్న నేపథ్యంలో అక్రమార్జనకు ఇటీవల కొంత కళ్లెం పడింది. అయినా వారి ప్రయత్నాలు మాత్రం మానలేదు. కొందరు బినామీలతో రెవెన్యూ సర్టిఫికెట్లు పుట్టించి వారిని రైతులుగా చిత్రీకరించి వారి ద్వారా సరుకు రవాణా చేసే ప్రయత్నాలు ప్రారంభించారు. ఇందుకు కొందరు మార్కెటింగ్ సిబ్బంది కూడా సహకారం అందిస్తున్నారు. రాత్రి వేళల్లో బినామీల పేరుతో సరుకు రాష్ట్రాలు దాటుతుంది. దీని వల్ల లక్షలాది రూపాయల మార్కెట్ సెస్ అక్రమార్కుల పాలవుతుంది. నందిగామ యార్డు పరిధిలోని పలు స్టోరేజ్‌లో సుమారు నాలుగున్నర లక్షల క్వింటాళ్ల మిర్చి నిల్వలు ఉన్నాయి. గత నెలలో యార్డు ద్వారా కేవలం 15 వేల క్వింటాళ్ల మిర్చి అమ్మకాలు జరిగితేనే సుమారు రూ. ఆరు లక్షల ఆదాయం యార్డుకు సమకూరింది. ఈమేరకు పూర్తి సరుకు యార్డు ద్వారా క్రయవిక్రయాలు జరిగితే కోట్లలో యార్డుకు ఆదాయం రానున్నది. ఎలాగైనా యార్డులో కొనుగోళ్లను దెబ్బతీసి మార్కెట్‌పై పట్టు సాధించేందుకు అవకాశం ఉన్న అన్ని దారులను యాజమాన్యాలు అన్వేషిస్తున్నాయి. ఇందుకు మార్కెట్ సిబ్బంది కూడా కొంత మేర సహకరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇంత వరకూ యార్డు పరిధిలోని స్టోరేజ్‌లలో మిర్చి నిల్వలు, రైతుల పేర్లు కూడా మార్కెట్ సిబ్బంది సేకరించకపోవడం అందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. వాస్తవానికి స్టోరేజ్‌లలోకి మిర్చి నిల్వ చేసే సమయంలోనే రైతు పేరు, ఎంత నిల్వ చేసింది సేకరించాల్సి ఉంది.

కానీ ఇంత వరకూ మార్కెటింగ్ సిబ్బంది ఆపని చేయలేదు. ఇప్పటికైనా మార్కెటింగ్ సిబ్బంది స్పందించి స్టోరేజ్‌ల రికార్డులను స్వాధీనం చేసుకొని క్రయ విక్రయాలు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

అక్రమాలకు పాల్పడితే సహించం

కోల్డ్ స్టోరేజ్‌ల అక్రమాలపై మార్కెటింగ్ జేడీ రామాంజనేయులను వివరణ కోరగా, ఇకపై సెస్ చెల్లించకుండా అక్రమ రవాణా చేస్తే సహించేది లేదన్నారు. నందిగామ యార్డులో కొనుగోళ్లు జరుగుతున్నందున యార్డు పరిధిలోని స్టోరేజ్‌లు బహిరంగ వ్యాపారం నిలిపివేయాలని ఆదేశించారు. తక్షణమే స్టోరేజ్‌ల రికార్డులు స్వాధీనం చేసుకొని రైతుల వివరాలు సేకరిస్తామని చెప్పారు. నిబంధనలు అతిక్రమిస్తే స్టోరేజ్‌లపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైతే విజిలెన్స్‌ను వినియోగిస్తామని చెప్పారు.

నోటీసులు ఇచ్చాం..

స్టోరేజ్‌లలో నిల్వలు, రైతుల వివరాలు తెలియజేయాలని ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్లు యార్డు కార్యదర్శి గోవిందు తెలిపారు. నోటీసులు ఇచ్చి ఐదు రోజులు దాటిందని, తక్షణమే రికార్డులు తీసుకురావాలని మరో మారు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. స్టోరేజ్‌లలో మిర్చి, రైతుల వివరాలు యార్డులో పొందు పరుస్తామని, బినామీల పేరుతో సరుకు రవాణా చేసే ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

మేమేం చేశాం ?

- సీసీఎల్ఏను ఆశ్రయించిన వీఆర్ఏలు
- వివరణ కోరిన సీసీఎల్ఏ

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

పదోన్నతులకు అర్హత ఉన్నా.. తాత్కాలికంగా విధుల్లోకి తీసుకున్నారన్న ఉద్దేశ్యంతో తమ అవకాశాలపై తహసీల్దార్ నీళ్ల చల్లారంటూ అర్బన్ రెవెన్యూ తహసీల్దార్ కార్యాలయ వీఆర్ఏలు ఆందోళన బాట పట్టారు. ఏకంగా రాష్ట్ర భూ పరిపాలనా కమిషనర్ (సీసీఎల్ఏ)కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుకు స్పందించిన సీసీఎల్ఏ, తక్షణం దీనిపై నివేదికను పంపించమంటూ అర్బన్ తహసీల్దార్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. వీఆర్ఏ పోస్టుల భర్తీకి సంబంధించి నిషేధం అమల్లో ఉండగా 2007, ఆ తర్వాత సంవత్సరాల్లో వరుసగా అప్పట్లో విజయవాడ రెవెన్యూ అవసరాలను దృష్టిలో ఉంచుకుని తాత్కాలికంగా వీఆర్ఏలను నియమించుకోవటం జరిగింది. 2007లో 11 మందిని, 2008లో ఇద్దరు, 2009లో ఇద్దరి చొప్పున నియమించుకోవటం జరిగింది. తాత్కాలికంగా తీసుకున్న వారిలో బాబూరావు, జోజిబాబు, శ్రీనివాసులు, నాగరాజు, ఎండీ నజీర్ అహ్మద్, ఇసాక్, బెంజిమన్, అరుణకుమారి, రవి, రమేష్‌బాబు , శేషగిరిరావు, పద్మావతిలు ఉన్నారు. అప్పటి తహసీల్దార్ ఆదేశాల మేరకు స్టేట్‌గెస్ట్ హౌస్, కలెక్టర్ బంగ్లా, సబ్ కలెక్టర్ బంగ్లాలలో పనిచేశారు. అవసరార్థం సేవలను ఉపయోగించుకుంటున్నారు. ఏడాది కిందట విధులను సక్రమంగా నిర్వహిస్తూ పదోన్నతికి అవకాశం ఉన్న వారి జాబితాలను జిల్లా హెడ్ క్వార్టర్ కోరింది. జిల్లా వ్యాప్తంగా అన్ని తహసీల్దార్ కార్యాలయాల నుంచి పదోన్నతులకు అర్హుల జాబితాలను పంపించటం జరిగింది. విజయ వాడ అర్బన్ కార్యాలయం పరిధిలో పనిచేసే తాత్కాలిక వీఆర్ఏలకు సంబంధించిన జాబితా మాత్రం వెళ్లలేదు. తాత్కాలికంగా గతంలో తీసుకున్నప్పటికీ అనేక సంవత్సరాల నుంచి వీరు వీఆర్ఏలుగా పని చేస్తున్నారు. ఆరు నెలల కాలానికి ముందుగా తీసుకున్నప్పటికీ ప్రతి సారి మరో ఆరు నెలల కాలానికి పొడిగిస్తున్నారు. దాదాపుగా ఏడు నుంచి పది సంవత్సరాలుగా వీరంతా పనిచేస్తున్నారు. ఏడాదికి మించి ఎవరైనా పనిచేస్తే ప్రభుత్వ రంగ సంస్థల్లో వారిని క్రమబద్ధీకరణ చేస్తారు. ఆర్టీసీ వంటి సంస్థల్లో కూడా క్రమబద్ధీకరణ ఉంటుంది. అలాంటిది ఒక ప్రభుత్వశాఖలో పనిచేసే వీఆర్ఏలు సంవత్సరాల కాలం నుంచి పనిచేస్తూ సీనియారిటీని సాధించినా.. పదోన్నతులకు దూరంగా ఉండాల్సి వస్తోంది. తాత్కాలికంగా తీసుకున్నారన్న పేరుతో వీరి పేర్లను పరిగణనలోకి తీసుకోకపోవటంతో వీఆర్ఏ లంతా ఆందోళన బాట పట్టారు. ప్రస్తుత తహసీల్దార్ శివరావు గెస్ట్‌హౌస్‌లో పనిచేయమని ఒత్తిడి చేస్తున్నారని ఫిర్యాదు చేశారు.

నిర్బంధ ఆంగ్ల మాధ్యమం దారుణం

ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు

గుడివాడ (రాజేంద్రనగర్) : రాష్ట్రంలోని మున్సిపల్ పాఠశాలల్లో నిర్బంధంగా ఆంగ్ల మాధ్యమాన్ని రుద్దుతూ నేటి వరకు తెలుగు మీడియం పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయకపోవడం దారుణమని కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు అన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య(ఫ్యాప్టో) ఆధ్వర్యంలో గురువారం ఆంగ్లమాధ్యమ విద్యకు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీలు ఎంతమంది మొర పెట్టుకున్నా మున్సిపల్ మంత్రి ఏకపక్ష వైఖరితో మున్సిపల్ పాఠశాలలను నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఏకపక్ష వైఖరితో మున్సిపల్ మంత్రి మున్సిపాలిటీల్లో కార్పొరేట్ విద్యపేరుతో తన ఇష్టారాజ్యంగా ప్రయోగాలు చేస్తున్నారన్నారు. ఇందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. జీవో నెం 14 ద్వారా తెలుగు మీడియంను పూర్తిగా ఎత్తివేస్తూ 2017 జనవరి రెండున ఉత్తర్వులు జారీ చేశారని, ఆనాడు ఆందోళనలకు తలొగ్గిన మున్సిపల్ శాఖ తెలుగు మీడియం పాఠ్యపుస్తకాలు ఇవ్వకుండా వేధిస్తుందన్నారు. దీంతో డ్రాప్‌ఔట్‌లకు కారణంగా మారిందన్నారు. సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో మిగిలిన ఉద్యోగుల్లాగా 010 పద్దు కింద జీతాలు పొందుతున్నప్పటికీ పీఎఫ్ ఖాతాల నిర్వహణకు ఖజానా శాఖ అంగీకరించినా పీఎఫ్ కల్పనలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. పండిట్ పీఈటీ పోస్టులు ఉన్నతీకరించి నెలలు గడిచినా పదోన్నతులు కల్పించడంలేదన్నారు. అనేక ఉపాధ్యాయ సమస్యలపై ఈనెల 17న అమరావతిలో పురపాలక శాఖ సంచాలకు కార్యాలయాన్ని ముట్టడి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీయూ, యూటీఎఫ్, ఏపీటీఎఫ్, డీటీఎఫ్, నాయకులు ప్రసాద్, పరసా శ్రీను, బి గోవర్ధనరావు, మీరా హుస్సేన్, భానుమతి పాల్గొన్నారు.



ధర్నాలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు

సాగునీటి వినియోగంలో పొదుపు పాటించాలి

కలెక్టర్ లక్ష్మీకాంతం

విజయవాడ: జిల్లా వ్యాప్తంగా ఆయ మండల గ్రామాల్లో పని చేస్తున్న నీటి యాజమాన్యాలు సాగునీరు వృథా కాకుండా పొదుపు చర్యలు తీసుకోవాలనికలెక్టర్ బి.లక్ష్మీకాంతం సభ్యులకు సూచించారు. క్యాంపు కార్యాలయంలో నీటి యాజమాన్య సంస్థల సభ్యులు, డిస్కం, జల వనరుల శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం నెలకొన్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో సాగునీరు పంట భూములకు మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రిజర్వాయర్ నీటి మట్టాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళిక ప్రకారం నీటి వినియోగం జరగాలన్నారు. జలసిరి పథకం అమలులో భాగంగా లబ్ధిదారులకు బోర్లకు విద్యుత్ కనెక్షన్లు సకాలంలో మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్టీఆర్ జలసిరి లబ్ధిదారులకు విద్యుత్ కనెక్షన్లు, బోర్లుకు సబ్సిడీ సక్రమంగా అందేలా చూడాలన్నారు.


సమావేశంలో సూచనలిస్తున్న కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

ఇంద్రకీలాద్రిపై అభివృద్ధి పనులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

ఇంద్రకీలాద్రిపై అభివృద్ధి పనులు సాగుతున్నాయి. ఘాట్ రోడ్డును సిమెంట్ రోడ్డుగా వేస్తున్నారు. ఆలయం రాజగోపురం ఎదుట ఇప్పుడిప్పుడే పనులు ప్రారంభమయ్యాయి. వచ్చేనెల మూడో వారంలో ప్రారంభం కానున్న దసరా ఉత్స వాల నాటికి ఘాట్‌రోడ్డును సిద్ధం చేయాలనుకుంటున్నారు.



కొత్తగా నిర్మిస్తున్న సిమెంట్ ఘాట్‌రోడ్డు

మల్లేశ్వరాలయంలో

మల్లేశ్వరాలయంలో ప్రత్యేక గ్రానైట్ స్టోన్ వర్క్ ఇంకా మొదలు కావాల్సి ఉంది,. చుట్టూ పనులు పూర్తయ్యేసరికి మరికొంత సమయం పట్టవచ్చునని చెబుతున్నారు. ఈ పనులు దసరాకు పూర్తయ్యేలా కనపించడం లేదు. గతంలో భవానీ దీక్షా మండపం ఉన్న ప్రాంతంలో కృత్రిమ జలపాతాన్ని ఏర్పాటు ఏర్పాటు చేయడానికి పనులు ప్రారంభించారు. మధ్యలో వానలు, ఇతర ఆటంకాలు రాకుంటే పనులు వేగంగా సాగుతాయని



పెర్గోలా ద్వారం

అ ధి కా ా ం ు లు చెబుతున్నారు.అర్జునవీధిలో నిలిపివేసిన పనులు ప్రారంభించారు. ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్ అధికారులు పెర్గోలాను నిర్మించవద్దని గతంలో నోటీసు ఇచ్చిన విషయం విధితమే. అయినా. దేవస్థానం అధి కారులు భక్తుల సౌకర్యం కోసం నిర్మిస్తామని బదులిచ్చారు.

> ఇంద్రకీలాద్రి ఘాట్‌రోడ్డును సిమెంట్ రోడ్డుగా వేస్తున్నారు. భవానీ దీక్షా మండపంలో కృత్రిమ జలపాతాన్ని ఏర్పాటు చేస్తు న్నారు. అర్జున వీధిలో నిలిపి వేసిన పనులు మరలా ప్రారంభించారు. మల్లేశ్వర ఆలయం లో పనులు దసరాకు పూర్తయ్యేలా లేవు. ఈ పనుల్లో కొన్ని అయినా పూర్తి చేయడానికి ప్రయ త్నాలు చేస్తున్నారు.

దుర్గగుడిలో మార్పులు చేర్పులు

ప్రస్తుతం అమ్మవారిని దర్శించుకుని బయటకు వచ్చిన వీఐపీలకు ఆలయానికి కుడివైపున ఉన్న ప్రదేశంలో ఆశీస్సులు అందజేసేవారు. ఇప్పుడు ఈ కార్యక్రమాన్ని మహామండపంలోకి తరలించారు. కుడివైపున ఉన్న ప్రదేశంలో వేదపండితులు, పురోహితులు జపం, పారాయణాలు చేసేందుకు సింహాసనాలను తయారు చేయించారు దసరా నాటికి కొన్ని పూర్తయ్యే అవకాశం ఉంది,



కొత్తగా రూపుదిద్దుకుంటున్న మల్లేశ్వర ఆలయం



దుర్గగుడిపై పార్కు



సింహాసనాలు



కృత్రిమ జలపాతం కోసం ఏర్పాట్లు

ఐటీఐలో రెండో విడత ప్రవేశాలకు
దరఖాస్తుల ఆహ్వానం
17,18న కౌన్సెలింగ్

పటమట : ఐటీఐలో 2017-18 విద్యా సంవత్సరానికి రెండో విడత ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.రాధాకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ నెల రెండో తేదీ నుంచి 15వ తేదీ వరకు దరఖాస్తులను అందజేయనున్నట్లు తెలిపారు. విజయవాడ, గుడివాడ, నూజివీడు ప్రభుత్వ ఐటీఐ కళాశాలల్లో ఈ దరఖాస్తులను అందిస్తున్నట్లు తెలిపారు. రూ 10 చెల్లించి వీటిని పొందాలన్నారు. 15వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోపు తాము చేరబోయే ఐటీఐ కళాశాలలో దరఖాస్తును అందజేయాలని సూచించారు. ఈ నెల 17న ప్రభుత్వ ఐటీఐలలో, 18న ప్రైవేటు ఐటీఐలలో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 0866 2475575 ఫోన్ నెంబరును సంప్రదించాలన్నారు.

ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం
క్రిషి విజయవాడ ఫీల్డ్ అధికారి సుబ్బారావు



యువత నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న యువజన సర్వీసుల శాఖ క్రిషి ఫీల్డ్ అధికారి సుబ్బారావు

మచిలీపట్నం-రూరల్ : గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయంగా పని చేస్తోందని యువజన సర్వీసు శాఖ క్రిషి విజయవాడ ఫీల్డ్ అధికారి సుబ్బారావు అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎయిర్ ఫోర్స్ ఉద్యోగాల కోసం ప్రీ సెలక్షన్స్‌లో భాగంగా నిరుద్యోగ యువకుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువకులు, శారీరక దారుఢ్యం, రోగ నిరోధక శక్తి వున్నా రాత పరీక్షలో విఫలం అవుతున్నారన్నారు. వీరికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అన్ని విభాగాల్లో శిక్షణ ఇచ్చి ఉద్యోగం పొందే అవకాశం కల్పించనున్నదని తెలిపారు. .యువజనులు, సర్వీసులశాఖ అధీనంలో ప్రీ సెలక్షన్ నిర్వహించి, రాత, ఫిజకల్ టెస్టులు యువత పాసయ్యే విధంగా నెల శిక్షణ కూడా ఇస్తుందన్నారు. ఈ ఉద్యోగాలకు 13 జనవరి 1998 నుంచి 27 జూన్ 2001 మధ్య జన్మించినవారై వుండాలని, విద్యార్హత ఇంటర్‌లో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఈ సదావకాశన్ని నిరుద్యోగు యువత ఉపయోగించుకొవాలన్నారు. ఈనెల తొమ్మిదో తేదీన డివిజన్ పరిధిలో మచిలీపట్నం హిందూ కళశాలలో జిల్లా యువజనోత్సవాలు నిర్వహించన్నుట్లు ఆయన తెలియజేశారు.

కేసీపీ చక్కెర కర్మాగారానికి బంగారు పతకం



సంజయ్ అవాస్టీ నుంచి బంగారు పతకం, పురస్కారం అందుకుంటున్న కేసీపీ సీవోవో వెంకటేశ్వరరావు

ఉయ్యూరు: కేసీపీ చక్కెరకర్మాగారానికి షుగర్‌టెక్నాలజీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నుంచి జాతీయ స్థాయిలో ఉత్తమ పురస్కారం లభించింది. శక్తిని పొదుపుచేసినందుకుగాను కేరళలోని కొచ్చిన్‌లో గురువారం జరిగిన ఒక సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు సంజయ్ అవాస్టీనుంచి బంగారుపతకం, జ్ఞాపిక కేసీపీ కర్మాగార సీవోవో జి.వెంకటేశ్వరరావు అందుకున్నారు. ఉద్యోగులు, కార్మికుల సమష్టి కృషితో పురస్కారం లభించిందని వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. చెరకు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు కృష్ణారావు, బాలసుబ్రహ్మణ్యం అభినందనలు తెలిపారు.

పరిశ్రమలు, విద్యా సంస్థలు
ఇస్రోతో కలిస్తే మరిన్ని విజయాలు

- ప్రజా సమస్యల పరిష్కారమే ఇస్రో లక్ష్యం
- పీవీపీలో ప్రారంభమైన సిస్టమ్స్ ఫర్ ఇంజనీరింగ్ రెండు రోజుల కార్యశాల
- విక్రమ్ సారాభాయి స్పేస్ సెంటర్ డైరెక్టర్ కె.శివన్



శివన్, కున్నికృష్ణన్‌లను సత్కరిస్తున్న సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు

ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్: పరిశ్రమలు, విద్యా సంస్థలు ఇస్రోతో కలసి పనిచేస్తే భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించగలమనడానికి ఏడేళ్లుగా అప్రహతిహతంగా సాగిస్తున్న అంతరిక్ష జైత్రయాత్ర నిదర్శనమని తిరువనంతపురంలోని విక్రం సారాభాయి స్పేస్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ కె. శివన్ అన్నారు. పీవీపీ సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో గురువారం ఇండియన్ సొసైటీ ఆఫ్ సిస్టమ్స్ ఫర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఐఎస్ఎస్ఈ) అమరావతి చాప్టర్, పీవీఎస్ఐటీల సంయుక్త ఆధ్వర్యాన ఫైనైట్ ఎలిమెంట్ అనాలసిస్ (పరిమిత మూలకణ విశ్లేషణ) ఆఫ్ స్ట్రక్చర్ (ఎఫ్.ఈ.ఏ.ఎస్.టి, ఫీస్ట్) సాఫ్ట్‌వేర్‌పై నిర్వహించనున్న రెండు రోజుల కార్యశాలను గురువారం ఆయన ప్రారంభించారు. ప్రస్తుతం మన శాటిలైట్ లాంచింగ్ వెహికల్స్ కేవలం నాలుగు టన్నుల పేలోడ్‌ను మాత్రమే తీసుకువెళ్లగలుగుతున్నాయని, దాన్ని ఆరు టన్నులకు చేర్చాలని లక్ష్యంగా నిర్ధారించుకున్నామని తెలిపారు. ఇండియన్ సొసైటీ ఆఫ్ సిస్టమ్స్ ఫర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ జాతీయ అధ్యక్షుడు, షార్ డైరెక్టర్ డాక్టర్ పి. కున్హికృష్ణన్ మాట్లాడుతూ జీఎస్ఎల్‌వీ మ్యాక్ 3తో ఈనెల 31న నావిగేషన్ శాటిలైట్‌ను కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నామని వెల్లడించారు. అక్టోబర్‌లో చండీఘర్‌లో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇస్రో శాస్త్రవేత్తలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ఐఎస్ఎస్ఈ సంస్థ అమరావతి చాప్టర్ అధ్యక్షుడు, ఎఫ్‌ట్రానిక్స్ అధినేత దాసరి రామకృష్ణ మాట్లాడుతూ విద్యా సంస్థలు, పరిశ్రమలు, ఇస్రో నడుమ దూరాన్ని తమ సంస్థ తగ్గిస్తుందని చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.శివాజీబాబు తదితరులు ప్రసంగించారు. డాక్టర్ కె.శివన్, డాక్టర్ పి.కున్హికృష్ణన్‌లు సదస్సు సావనీర్, ఇస్రో విజయాల సీడీలను ఆవిష్కరించారు. వీరిని సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు సత్కరించారు. ఐఎస్ఎస్ఈ అమరావతి చాప్టర్ కార్యదర్శి సిహెచ్.పద్మనాభరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం) ప్రభుత్వ పథకాలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగహన కల్పించాలని కలెక్టర్ లక్ష్మీకాంతం అన్నారు. ఆయా శాఖలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి, కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. గురువారం కలెక్టరేట్‌లో పౌరసరఫరాల శాఖ, డీఆర్‌డీఏ శాఖలు ముద్రించిన కరపత్రాలను కలెక్టర్ అవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో 3.75 లక్షల మందికి సామాజిక పింఛన్లు పంపిణీ చేస్తున్నామనీ, అలాగే 11 లక్షల కుటుంబాలు రేషన్ పొందుతున్నాయన్నారు. వీటికి సంబంధించి ప్రభుత్వం చేస్తున్న వ్యయం, అందిస్తున్న సబ్సిడీని కరపత్రాల ద్వారా ప్రజలకు తెలియజేయాలన్నారు.

టీడీపీ అనుబంధ సంఘాల ప్రమాణ స్వీకారం వాయిదా

విజయవాడ: టీడీపీ జిల్లా అనుబంధ సంఘాల ప్రమాణ స్వీకారం వాయిదా పడినట్లు టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రమాణ స్వీకారం శుక్రవారం జరగాల్సి వుంది. ప్రమాణస్వీకారం జరిగే తేదీ, వేదిక వివరాలు త్వరలో వెల్లడించనున్నట్లు చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు మార్పును గమనించాలని కోరారు.

గాల్లో సేద్యం... చేసేద్దాం...!

పెరిగిపోతున్న జనాభా కారణంగా వ్యవసాయ భూములు జనావాసాలుగా మారుతున్నాయి. సారవంతమైన సాగుభూములు తగ్గిపోతున్నాయి. జనం పెరిగి సేద్యం చేసే స్థలం లేక, నీళ్లు సరిపోక పోతే ఉత్పాదకతపై ప్రభావం పడుతుంది. ఆహార భద్రతకు ముప్పు రావచ్చు. ఇలా మనకేర్పడుతున్న, ఏర్పడబోయే సమస్యలకు పరిష్కారంగా భవిష్యత్తు కోసం తయారవుతున్న అత్యాధునిక వ్యవసాయ పద్ధతే ఏరోపోనిక్స్. దీనిలో వ్యవసాయానికి నేల అక్కర్లేదు. తోటలు పెంచేందుకు నీరు అవసరం లేదు. మందులు, ఎరువుల ఊసే రాదు. మరి మొక్కలు ఎలా పెరుగుతాయి. గాల్లోనా?! నిజమే ఇక మొక్కల్ని గాల్లోనూ పెంచవచ్చు. పెరిగిపోతున్న కూరగాయల ధరలకు కళ్లెం వేయవచ్చుంటున్నారు నిపుణులు. అదెలాగో తెలుసుకుందాం.

- ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్

శాస్త్రవేత్తల పర్యవేక్షణలో పరిశోధనలు



నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాల్సి ఉంది. శాస్త్రవేత్తల పర్యవేక్షణలో పరిశోధనలు చేయాలి. దాని ఫలితాలు అధ్యయనం చేసి క్షేత్రస్థాయికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. జనాభా ఆహార అవసరాలు తీర్చడంలో వర్టికల్ ఫార్మింగ్ మంచి ఆలోచన. దీంతో సత్ఫలితాలు వస్తాయి.

- బి.ప్రసాద్, పీడీ అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ(ఆత్మా), కృష్ణాజిల్లా

కూరగాయల తోటల్లో సత్ఫలితాలు



ఇంటి పెరటి, డాబాలపై కూరగాయల పెంపకానికి సబ్సిడీపై కిట్‌లు అందిస్తున్నాం. మూడేళ్లుగా కూరగాయలు, తోటల పెంపకం చేపట్టే వారు పెరుగుతున్నారు. ఒక్క విజయవాడలోనే 1,656 కిట్‌లు గతేడాది అందజేశాం. ఔత్సాహికులు ముందుకు వస్తే అందించడానికి సిద్ధంగా ఉన్నాం. ఎక్కువ నీరు అవసరం లేకుండా పురుగుమందులు, కృత్రిమ ఎరువులతో పనిలేకుండా కేవలం వేప కషాయంతోనే చీడపీడలు నివారణ ఈ పద్ధతిలోనే సాధ్యం.

- వి.సుజాత, ఏడీ, ఉద్యానవన శాఖ

ఆదా.. ఆరోగ్యం



గత ఏడాదిగా ఇంటిపై కూరగాయలు పెంచుతున్నాం. నలుగురు సభ్యులున్న మా కుటుంబానికి అవసరమైన కూరగాయలు పండుతున్నాయి. పురుగు మందులు వాడకుండా, వీటిని పెంచడంతో వ్యాధుల భయం తొలగింది. చీడపీడల మాటే తలెత్తడం లేదు. అన్ని రకాల కూరగాయలు పెంచుతున్నాం.

-బొబ్బిలి ఆల్ఫ్రెడ్స్, విజయనగర్ కాలనీ, గుణదల

పురుగుమందుల భయంతోనే డాబాపై సాగు



పది నెలలుగా కూరగాయల పెంపకం చేపట్టాను. ఆకుకూరలు బాగా పెరిగాయి, టమోటా, వంకాయలు పండించాం. మార్కెట్‌లో కొనాలంటే పురుగుమందుల భయం వెంటాడుతోంది. పెరటిలో స్థలంలో లేక డాబాపై పెంచుతున్నాం. పొట్ల, కాకర వంటి తీగ జాతి కూరలు కాస్తున్నాయి. ముగ్గురికి అవసరమైన కూరగాయల్లో 50 శాతం ఇంటిలోనే పండించుకుంటున్నాం.

-పి. విజయలక్ష్మి, న్యూపోస్టల్ కాలనీ, పటమట

హైడ్రోపోనిక్స్ పద్ధతిలో పశువుల మేత



పశువుల మేతను పెంచడానికి హైడ్రోపోనిక్స్ టెక్నాలజీ వాడేలా రైతులను ప్రోత్సహిస్తున్నాం. మంచి ఫలితాలు వచ్చాయి. పచ్చమేతను క్రేట్లలో పొడుగ్గా పెంచుతున్నారు. హైడ్రోపోనిక్స్ పరికరాలు వ్యయం ఎక్కువ కావడం సమస్యగా ఉంది. తక్కువ ఖర్చుతో వాటిని రూపొందిస్తే చాలు. దీనికికూడా ఇదే ఇబ్బంది ఎదురవుతుంది.

- సాయిగోపాల్, పశుసంవర్థక శాఖ

ఏరోపోనిక్స్ వస్తే చిరుధాన్యాలు కూడా పండిస్తాం



ఐదేళ్ల నుంచి కూరగాయలను టెర్రస్ (డాబా)పై తోటలో పెంచుతున్నాం. ప్రారంభంలో తక్కువ స్థాయిలో పెంచినా ఏడాదిగా కూరగాయలు, పండ్ల పెంపకం చేపట్టాను. ఆరోగ్యకరమైన ఆహారం అందుతోంది. మా కుటుంబంలో ఐదుగురికి అవసరమైన కూరగాయలు ఇంటిలోనే పండించుకుంటున్నామని ఆనందంగా ఉంది. ఏరోపోనిక్స్ సాంకేతికత అందుబాటులోకి వస్తే చిరు ధాన్యాలను కూడా పండించవచ్చు.

- కె.చాముండేశ్వరి, సీతారామపురం, విజయవాడ

నీటి తేమతోనే మొక్కలు పెంచే విధానం

కేవలం నీటి తేమతో గాల్లో మొక్కలను పెంచడాన్ని ఏరోపోనిక్స్ అంటారు.

ఏరోపోనిక్స్ అనే పదం గ్రీకు భాష నుంచి వచ్చింది. ఏరో అంటే గాలి, పోనిక్ అంటే శ్రమ లేదా పని అని అర్థం. ఈ పద్ధతిలో మొక్క కాండం ఒక ఉపరితలాన్ని ఆధారం చేసుకుని గాల్లో వేలాడుతూ ఉంటుంది. దాని వేరు భాగాన్ని మాత్రం వెలుతురు నుంచి కాపాడేందుకు పూర్తిగా మూసి ఉన్న, లేకపోతే సగం మూసి ఉన్న ఛాంబర్లలో ఉంచుతారు. వీటిలో మొక్కల వేళ్లకు ఒక పైపు ద్వారా నీటితుంపర్లను చల్లే స్ప్రింక్లర్లు ఉంటాయి. న్యూట్రియెంట్ వాటర్ పేరిట పోషకాలతో నిండిన నీళ్లను నిర్ణీత కాల వ్యవధుల్లో స్ప్రింక్లర్లు మొక్కలకు అందజేస్తుంటాయి. దీనిలో నైట్రోజన్, పొటాషియం, ఫాస్ఫరస్, మాంగనీసు, ఇనుము వంటి రకరకాల ఖనిజ లవణాలు పోషకాలు ఉంటాయి. కేవలం స్ప్రింక్లర్లు చిమ్మిన నీటిలోని తేమను పీల్చుకుని మొక్క పెరుగుతుంది. మిగిలిన నీటి బిందువులు మళ్లీ డ్రెయిన్ పైపు నుంచి రిజర్వాయర్‌లోకి చేరతాయి.



హైడ్రోపోనిక్స్ పద్ధతిలో పెంచిన పశువుల మేత

- ● నీటి కొరత, నేల కొరతలకు విరుగుడు
- ● పురుగు మందుల రహిత ఆహారానికి మార్గం
- ● నీటి తేమతో మొక్కలు పెరుగుతాయి
- ● రైతు ఆర్థికప్రగతి, పల్లె స్థితిగతిని మార్చే ఏరోపోనిక్స్



విజయలక్ష్మి డాబాపై విరగకాసిన పొట్లకాయలు, ఇతర కూరగాయలు

తక్కువ స్థలంలో ఎక్కువ దిగుబడులు




డాబా తోట పనిలో సేద తీరుతున్న విశ్రాంత ఉద్యోగి ఆల్ఫ్రెడ్

ఈ విధానంలో సేద్యం చేస్తే 98 శాతం నీరు ఆదా అవుతుందని నాసా ఒక పరిశోధనలో తేల్చింది. ఈ పద్ధతిలో మొక్కలు పెంచితే 60 శాతం తక్కువ ఎరువుల వాడకం, 100 శాతం పురుగు మందుల వినియోగాన్ని తగ్గించుకోవచ్చు. నాసా అధ్యయనం ప్రకారం ఈ విధానంలో మామూలు కన్నా మూడు రెట్లు త్వరగా మొక్కలు పెరుగుతాయి. మిసిసిపీ విశ్వవిద్యాలయం సాధారణ పంట దిగుబడులకూ, ఈ పద్ధతిలో ఉత్పత్తికి నడుమ పోలికలతో అధ్యయనం చేయగా పలు ఆసక్తికరమైన ఫలితాలు వెలుగు చూశాయి. ఏరోపోనిక్‌లో సగటున 30 శాతం అధిక రాబడి వచ్చినట్లు తేలింది. అందులో తులసి వంటి పంటలు 19 శాతం అధిక దిగుబడిని ఇస్తే చెర్రీ, టమోటాలు 35 శాతం, దోసకాయలు 7 శాతం, గుమ్మడి కాయలు 50 శాతం, క్యాప్సికమ్ 53 శాతం అధిక దిగుబడి సాధించాయని తేలింది. ఇలా ఏడాది పొడవునా సేద్యం చేయవచ్చు. ఈ విధానంలో తెగుళ్లు అరుదుగా సోకుతాయి.

వర్టికల్ టవర్స్, వర్టికల్ ఫార్మింగ్(నిట్టనిలువుగా పెంచే తోటలు)తో సేద్యాన్ని చేపట్టవచ్చు. దీనివల్ల పంట మొత్తానికి అవసరమైన స్థలంలో కంటే పది శాతం చోటులోనే చేయవచ్చు. ఇప్పటికే భారత్‌తో సహా అనేక దేశాల్లో ఈ విధానాన్ని అవలంబిస్తున్నారు. ఇళ్ల బాల్కనీలు, డాబాలపైన కూరగాయల పెంపకం ఇప్పటికే విజయవాడలో సైతం ప్రారంభమైంది. పంటలకు మాత్రం ఇంకా పాకలేదు. వ్యవసాయ, ఉద్యాన వన శాఖల ఆధ్వర్యంలో అవగాహన కల్పించి సబ్సిడీపై అవసరమైన పరికరాలు అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో ప్రయోగాత్మకంగా చేపడుతున్న ఈ విధానం విజయవంతమై పల్లెటూళ్లకు చేరువైతే రైతే రాజుగా మారిపోతాడు.

డిటెన్షన్..

- ● 5, 8 తరగతులకు బోర్డు పరీక్షలు
- ● డ్రాపవుట్స్ అధికమవుతాయని పలువురి ఆందోళన
- ● విద్యా ప్రమాణాలు పెంపునకే అంటున్న కేంద్ర ప్రభుత్వం
- ● ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నాకే అమలు చేయాలంటున్న విద్యావేత్తలు



విద్యా వ్యవస్థలో ప్రస్తుతం కొనసాగుతున్న నాన్-డిటెన్షన్ విధానాన్ని రద్దు చేసి 5, 8 తరగతులకు డిటెన్షన్ విధానం తిరిగి అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. సెంట్రల్ అడ్వైజరీ బోర్డు కమిటీ సిఫార్సు మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. బుధవారం ప్రధాని అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రిమండలి సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోవడం విద్యారంగంలో సంచలనంగా మారింది. వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణులు కాని విద్యార్థులను 5, 8 తరగతుల్లో నిలిపివేయడానికి రాష్ట్రాలకు వీలుగా బాలల ఉచిత, నిర్బంధ విద్య హక్కు సవరణ బిల్లులో తగిన మార్పులు చేయనున్నారు. ఈ మేరకు బిల్లును ఆమోదం నిమిత్తం పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నారు. ప్రస్తుతం అమల్లో ఉన్న విద్యా హక్కు చట్టం ప్రకారం విద్యార్థులు ఆయా తరగతుల్లో ఉత్తీర్ణులు కాకపోయినా 8వ తరగతి వరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పైతరగతికి వెళ్లగలుగుతున్నారు. డిటెన్షన్ విధానం పట్ల అనుకూల, వ్యతిరేక వాదనలు వినిపిస్తున్నాయి.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1969 నుంచి డిటెన్షన్ విధానం రద్దు చేసి నాన్ డిటెన్షన్ విధానాన్ని అప్పటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి అమల్లోకి తీసుకువచ్చారు. విద్యార్థుల డ్రాపవుట్స్ తగ్గించాలని గ్రామీణ ప్రాంత విద్యార్థులందరు బడుల్లో చేరి సంపూర్ణ అక్షరాస్యత సాధించాలనే లక్ష్యంతో డిటెన్షన్ విధానాన్ని ఎత్తివేశారు. కేవలం 7, 10 తరగతులకు మాత్రమే డిటెన్షన్ అమలు చేశారు. 2008 నుంచి 7వ తరగతికి కూడా డిటెన్షన్ తొలగించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 70 లక్షల మంది విద్యార్థులు పాఠశాల విద్యలో ఉన్నారు. ఇందులో 40 లక్షల మంది ప్రైవేట్, 30 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్నారు. ఇప్పుడు డిటెన్షన్ విధానం తీసుకువస్తే వీరందరిపై ఇది ప్రభావం చూపే అవకాశం ఉంది. డిటెన్షన్ అమలు చేస్తే 5, 8 తరగతులకు 10వ తరగతి తరహాలో కామన్ పరీక్షలు నిర్వహిస్తారు. ఇందులో పాస్ మార్కులు తప్పనిసరి. విద్యార్థి ఏదైనా ఒక సబ్జెక్టులో ఫెయిలైతే మేలో మళ్లీ పరీక్ష రాసి పాస్ కావాల్సి ఉంటుంది. ఈ మేరకు విద్యా హక్కు చట్టాన్ని సవరిస్తామని కేంద్ర మంత్రి ప్రకటించారు.

ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన డిటెన్షన్ విధానం మంచిదే అయినా పలు దుష్పరిణామాలకు దారితీసే ప్రమాదముందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 5. 8 తరగతుల్లో డిటెన్షన్ వల్ల పై క్లాసులకు వెళ్లలేని పిల్లలు విద్యకు దూరమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్న వాదన వినిపిస్తోంది. వీరంతా బాలకార్మికులుగా మారే ప్రమాదం ఉంది. డిటెన్షన్ విధానం అమలు చేయడానికి ముందు పాఠశాలలను బలోపేతం చేయాలి. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయు డిని నియమించాలి. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి. ముందుగా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి, పేద విద్యార్థులకు రెండు పూటలా భోజనం, నోట్ పుస్తకాలు, స్టేషనరీ, పాదరక్షలు, ఆర్థిక సహాయం అందజేయాలి. అప్పుడే పేదపిల్లలు పాఠశాలలకు రాగలుగుతారు. అందరికి విద్య అనేది సాధ్యమవుతుంది. ఇవన్నీ అమలు చేయకుండా డిటెన్షన్ విధానం అమలు చేస్తే పేద పిల్లలు విద్యకు దూరమయ్యే అవకాశాలు ఉన్నాయి.

- విజయవాడ సెంట్రల్

డిటెన్షన్ విధానంపై ఆందోళనలు...

- ◆ డ్రాపవుట్స్ పెరిగే అవకాశం ఉంటుంది.
- ◆ ప్రభుత్వ పాఠశాలల్లో పేద పిల్లలు ఎక్కువగా చదువుతున్నారు. వారిలో ఫెయిల్ అయిన వారు చదువుకు దూరమయ్యే అవకాశం ఉంది.
- ◆ డ్రాపవుట్ అయిన వారు బాల కార్మికులుగా మారే ప్రమాదం ఉంది.
- ◆ ఇప్పటికి ఐటీడీఏ గిరిజన ప్రాంతాల్లోని అనేక పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరం చేర్చుకోలేని పరిస్థితిలో ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో డిటెన్షన్ విధిస్తే ప్రయోజనం ఏమి ఉందని విద్యావేత్తలు అంటున్నారు.

డిటెన్షన్ విధానం ప్రయోజనాలు...

- ◆ విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెరిగే అవకాశం ఉంది.
- ◆ ఉపాధ్యాయుల్లో జవాబుదారీతనం పెరుగుతుంది.
- ◆ ప్రస్తుతం 6వ తరగతిలో ప్రవేశించే విద్యార్థుల్లో చాలా మందికి కనీస స్థాయి అభ్యసన స్థాయి ఉండటం లేదు. డిటెన్షన్‌తో ఈ సమస్య తప్పుతుంది.
- ◆ విద్యా ప్రమాణాలు పెరిగి పిల్లల భవిష్యత్తుకు దోహదం అవుతాయి.
- ◆ అభ్యసన స్థాయిలో ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల మధ్య వ్యత్యాసం తగ్గుతుంది. తద్వారా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయి.
- ◆ విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి దోహదపడుతుంది.

డిటెన్షన్ విధానాన్ని స్వాగతిస్తున్నాం



డిటెన్షన్ విధానం ప్రవేశ పెట్టాలనే ఆలోచనను స్వాగతిసున్నాం. దీని వల్ల విద్యార్థుల్లో, ఉపాధ్యాయుల్లో జవాబుదారీతనం పెరుగుతుంది. కనీస అభ్యాసన స్థాయి మెరుగుపడుతుంది. పాఠశాల స్థాయి పూర్తి చేసి బయటకు వెళ్లే విద్యార్థి తగిన నైపుణ్యాలు కలిగి ఉంటాడు. అయితే ఈ విధానం విజయవంతం కావాలంటే ముందుగా ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలి. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలి.

- కె.శ్రీనివాస్, ప్రిన్సిపాల్, మాస్టర్‌మైండ్స్ సీఏ విద్యా సంస్థ

డ్రాపవుట్స్ పెరుగుతాయి



డిటెన్షన్ విధానాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం. దీనివల్ల డ్రాపవుట్స్ పెరుగుతాయి. దీనికి బదులు నాణ్యమైన విద్య గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అందించాలి. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి. పేద విద్యార్థులకు రెండు పూటలా భోజనం, నోట్ పుస్తకాలు, స్టేషనరీ, పాదరక్షలు, ఆర్థిక సహాయం అందజేయాలి. డిటెన్షన్ వల్ల సమస్య మరింత జఠిలమవుతుంది. డ్రాపవుట్స్ పెరిగి విద్యార్థులు బాల కార్మికులుగా మారే ప్రమాదం ఉంది. డిటెన్షన్ విధానం వల్ల సంపూర్ణ అక్షరాస్యత లక్ష్యం చేరుకోవడం కష్టమవుతుంది.

- మూకల అపారావు, ఎస్టీయూ (ఉపాధ్యాయ సంఘం) నాయకులు

డిటెన్షన్ విధానం సరికాదు

డిటెన్షన్ విధానం సార్వజనిక ప్రాథమిక విద్య అమలుకు విరుద్ధం. పాఠశాల స్థాయిలో డిటెన్షన్ విధానం ప్రవేశపెట్టడం సమంజసం కాదు. అందరికీ విద్య రాజ్యాంగపు హక్కు. పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తూ భౌతిక వనరులు కల్పించాలి. గురుకులాల మాదిరిగా అన్ని పాఠశాలల్లో రెండు పూటలా భోజనం అందించాలి. అన్ని వర్గాల పిల్లలకు పుస్తకాలు, ఇతర సౌకర్యాలు కల్పించాలి. కులాలకు అతీతంగా విద్యనందించాలి.

- ఏ. రవిచంద్ర, పీడీఎస్‌యూ (విద్యార్థి సంఘం)-రాష్ట్ర అధ్యక్షులు

అవినీతికి అవకాశం ఇవ్వొద్దు

● కలిదిండి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకార సభలో మంత్రి 'కామినేని'



చైర్మన్‌గా రికార్డుల్లో సంతకం చేస్తున్న వల్లభనేని శ్రీనివాస్‌చౌదరి, పక్కన మంత్రి కామినేని, ఎంపీ మాగంటి

కలిదిండి: అవినీతికి తావులేకుండా మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి చేయాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ అన్నారు. కలిదిండి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణస్వీకారం గురువారం జరిగింది. మార్కెట్ యార్డు చైర్మన్‌గా వల్లభనేని శ్రీనివాస్‌చౌదరి (నాని), వైస్ చైర్మన్‌గా జోగి రామకృష్ణ, సభ్యులుగా కొడాలి సుబ్బారావు, సాలా దుర్గ, బత్తుల వసంతరావు, సయ్యద్ గాఫర్, గురువు సుబ్రహ్మణ్యం, నీలపాల నాంచారయ్య, యలవర్తి వెంకటేశ్వరరావు, చిట్టూరి మురళీకృష్ణ, పాలా వెంకట సత్యనారాయణ, చెన్నం శెట్టి వెంకట శ్రీనివాసరావు, కేశిరెడ్డి ప్రసాదరావు, దుగ్గిరాల చంద్రశేఖర్‌రావు, వేగిరెడ్డి చిన్నారావు, కొండంగి పీఏసీఎస్ అధ్యక్షుడు దిబ్బా బలరామమూర్తి, కలిదిండి సర్పంచ్ షేక్ నాజీమాలు ప్రమాణ స్వీకారం చేశారు.

ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కామినేని మాట్లాడుతూ, చెక్‌పోస్టుల్లో అవినీతికి తావులేకుండా సీసీ కెమేరాలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రాజకీయాలకు అతీతంగా రైతులకు సేవచేసి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. గతంలో త్రీఫేజ్ కరెంట్‌కు యూనిట్‌కు రూ.6 ఉండగా మూడు రూపాయలకు తగ్గించడంతో రైతులకు వేలాది రూపాయలు ఆదా అవుతుందన్నారు. కలిదిండి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు వెంకటాపురంలో ఐదు ఎకరాల స్థల సేకరణ చేశామని, త్వరలో భవనాలు నిర్మిస్తామన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, సిబ్బందికి ఆరు సంవత్సరాలుగా జీతాలు లేక అల్లాడుతున్నారని, ఫైనాన్స్ కమిటీతో మాట్లాడి వారికి జీతాలు చెల్లించడానికి చర్యలు తీసుకుంటా నన్నారు. ఏలూరు ఎంపీ మాగంటి బాబు, కాపు కార్పొరేషన్ చైర్మన్ చలమలశెట్టి రామానుజయ, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, గుడివాడ మున్సిపాలిటి మాజీ చైర్మన్ లంకదాసరి ప్రసాదరావు పాల్గొన్నారు.

బ్యాంక్ అధికారులమంటూ మాయమాటలు..

రూ. లక్షా 20 వేలు దోపిడీ

మచిలీపట్నం-టౌన్: బ్యాంక్ అధికారుల మంటూ ఓ వృద్ధుడిని మోసగించి రూ.లక్షా 20 వేలు దోచుకుపోయిన సంఘటన గురువారం బందరులో జరిగింది. పోలీసుల కథనం మేరకు, పెడనకు చెందిన పరుచూరి వెంకట సుబ్బయ్య(68) కరూర్ వైశ్యా బ్యాంక్‌లో రూ.లక్షా 20 వేలు నగదు డ్రా చేశాడు. ఆ తరువాత సిటీ యూనియన్ బ్యాంక్‌కు వెళ్లి రూ.28 వేల చెక్‌ను అకౌంట్‌లో వేశాడు. పెడన వసంతలక్ష్మీ శారీస్ షోరూమ్‌కు చెందిన వెంకటసుబ్బయ్యతో ఇద్దరు ఘరానా దొంగలు మాట్లాడారు. బ్యాంక్ అధికారులమని, మీ దగ్గర దొంగనోట్లు ఉన్నాయని, ఆ నోట్ల వివరాలు ఇవ్వాలని అడిగారు. మేనేజర్‌గారు పిలుస్తున్నా రంటూ మోటారు సైకిల్‌పై ఎక్కించుకుని సంతోష్ హోటల్ వద్దకు తీసుకువచ్చారు. నగదు చూపించ మంటూ, నోట్ల నెంబర్లు వేసుకుంటామని మాయ కబుర్లు చెప్పారు. వీరు చెప్పిన కల్లబొల్లి మాటలు నమ్మి నగదు సంచిని సుబ్బయ్య తీశాడు. వెంటనే అగంతకులు నగదు సంచిని, సెల్ ఫోన్‌ను తీసుకుని ఉడాయించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆర్‌పేట ఎస్సై ఎండి హబీబ్ బాషా తెలిపారు.

బందరు పట్టణంలో నాలుగు 'అన్న క్యాంటీన్లు'

ఏర్పాట్లకు పురపాలక సంఘ అధికారుల యోచన

మచిలీపట్నంటౌన్: పేద, బడుగు, బలహీన వర్గాలు, కార్మికులకు ఒక పూట తక్కువ ధరకు భోజనం పెట్టాలన్న తలంపుతో రాష్ట్ర ప్రభుత్వం బందరు పట్టణంలో నాలుగు 'అన్న క్యాంటీన్లు' ప్రారంభించనుంది. పేదవర్గాలు, కార్మికులు ఉండే ప్రాంతాల్లో రూ.5లకు 250 గ్రాముల భోజనం పెట్టేవిధంగా ఈ క్యాంటీన్లు ఏర్పాటు చేసేందుకు పురపాలక సంఘ అధికారులు యోచిస్తున్నారు. ఇటీవల అన్న క్యాంటీన్లపై అధ్యయనం చేసేందుకు మున్సిపల్ కమిషనర్లు 16 మంది చెన్నై వెళ్లారు. రూ.30ల విలువల చేసే 250 గ్రాముల సాంబారు బాత్‌ను రూ.5లకే తమిళనాడు ప్రభుత్వం అందిస్తుంది. లెమన్ బాత్, కర్డ్ బాత్‌లను అదే రేటుగా అందిస్తున్నారు. ఎవరి రుచికి తగ్గటుగా వారు అక్కడ కొనుగోలు చేసుకుంటున్నారని, మూడూ కావాలంటే రూ.15 చెల్లించాల్సి ఉంటుంది. 30 లక్షల జనాభా ఉన్న చెన్నైలో 3 లక్షల పేదలు, కార్మికులు మధ్యాహ్నం పూట ఈ క్యాంటీన్లలో ఈ సదుపాయాన్ని పొందుతున్నారు.

అలాగే తెలంగాణ ప్రభుత్వం క్యాంటీన్లను ప్రారంభించింది. తమిళనాడు ప్రభుత్వానికన్నా ఒక అడుగు ముందుకు వేసి 400 గ్రాముల భోజనాన్ని రూ.5లకు, దాదాపు 15 లక్షల జనాభా ఉన్న హైదరాబాద్‌లో 30 వేల మంది ప్రభుత్వ క్యాంటీన్లలో భోజనాలు చేస్తున్నారు. ఈ రెండు నగరాల్లోని క్యాంటీన్లను పరిశీలించి మున్సిపల్ కమిషనర్లు నివేదికలు సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దివంగత ఎన్టీఆర్ పేరున ఏర్పాటు చేయనున్న ఈ క్యాంటీన్లలో ఎన్ని గ్రాముల భోజనం పెడతారన్నది ఈ వారంలో నిర్ణయించనున్నారు. కూడు, గూడు, దుస్తులు అన్న నినాదాలతో ప్రారంభమైన తెలుగుదేశం ప్రభుత్వం పేదకార్మికులకు సబ్సిడీపై భోజనం పెట్టేందుకు ముందుకు వస్తోంది. బందరులో పేద కార్మికులకు అన్న క్యాంటీన్లు ఒక వరం కానున్నాయి.

సాంకేతిక పరిజ్ఞానంతో ప్రజలకు మౌలిక సేవలు



సాఫ్ట్‌వేర్ పనితీరు పరిశీస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

విజయవాడ: నగరపాలక సంస్థలు అమలు చేస్తున్న మౌలిక సదుపాయాల కల్ప నకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించనున్నట్లు కలెక్టర్ బి.లక్ష్మీకాంతం పేర్కొన్నారు. క్యాంపు కార్యాలయంలో సెట్రిక్ సొల్యూషన్ సంస్థ ప్రతినిధులతో ఆయన గురువారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మౌలిక వసతులు కల్పనలో భాగంగా వీధి దీపాలు, మంచినీటి సరఫరా, పార్కింగ్, పన్ను విధానం, వాతావరణ మార్పులు ఎప్పటికప్పుడు పరిశీలించే విధంగా సాఫ్ట్‌వేర్‌ను రూపొందించినట్లు తెలిపారు. సాఫ్ట్‌వేర్ నివేదికల ఆధారంగా ఎక్కడ ఎంత సరఫరా అయింది, ఇంకా ఎంత చేయాల్సిన అవసరం ఉందో తెలుస్తుందన్నారు. ప్రాంతాల వారిగా ఎక్కడైనా వీధి దీపాలకు అంతరాయం, తాగునీటి సరఫరా వంటి సమస్యలు అధిగమించే అవకాశం ఉంటుందన్నారు. పన్నుల చెల్లింపులు ఎంత జరిగాయో వివరాలు తెలుసుకుని పన్నుల వసూలు ప్రక్రియ సులువుగా జరుగుతుందని తెలిపారు. అనంతరం సంస్థ ప్రతినిధులు సాఫ్ట్‌వేర్ వినియోగంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్‌తో కలెక్టర్‌కు వివరించారు. సంస్థ ప్రతినిధులు కార్తిక్, కె.పట్నాయక్ పాల్గొన్నారు.

దుర్గగుడికి విరాళాలు


విజయవాడ: దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానానికి పలువురు భక్తులు విరాళాలను గురువారం అందజేశారు. అన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన చావలి అగ్నిహోత్ర దక్షిణామూర్తి-హేమలత దంపతులు రూ.1,01,116, అనకాపల్లికి చెందిన బొడ్డు శ్రీమన్నారాయణమూర్తి-కస్తూరిబాయి దంపతులు రూ.1,01,111 విరాళంగా ఆలయ సిబ్బంది అందజేశారు. ఈ సందర్భంగా సిబ్బంది వారిని అమ్మవారి సన్నిధికి తోడ్కొని వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ ఆశీస్సులు అందజేశారు. అనంతరం లడ్డూ ప్రసాదం, అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రం బహూకరించారు.



భక్తులకు అమ్మ చిత్రపటాలను అందజేస్తున్న ఆలయ సిబ్బంది

టంగ్ ట్విస్టర్స్

1.There those thousand thinkers were thinking how did the other three thieves go through.
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3.Green glass globes glow greenly.



సూక్తి

నీ సందేహం తీర్చడానికి ఎవరూ లేనప్పుడు నీ అనుభవమే నీకు మార్గదర్శి

చుక్కలు కలపండి



గోల్ఫ్ సాధించాడు

హరియాణాలోని పానిపట్‌కు సమీపంలో 'ఇస్రానా' గ్రామం ఉంటుంది. ఆ గ్రామంలో అడుగుపెడితే.. యువకులంతా కుస్తీపట్లలో మునిగిపోయి ఉంటారు. కానీ ఓ కుర్రాడు మాత్రం గోల్ఫ్ స్టిక్ పట్టుకుని పచ్చిక మైదానంలో సాధన చేస్తుంటాడు. అతడి పేరే 'శుభమ్ జగ్లాన్'. చిన్నగ్రామంలో పుట్టిన ఆ కుర్రాడు, ప్రపంచ గోల్ఫ్ వేదికలపై సత్తా చాటుతున్నాడు. గోల్ఫ్ క్రీడలో దూసుకెళ్తున్న శుభమ్ ఇప్పటికే 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.







పానిపట్‌లోని ఇస్రానాలో ఎక్కువమంది రెజ్లింగ్ సాధన చేస్తుంటారు. శుభమ్ జగ్లాన్ కుటుంబ సభ్యుల్లో కూడా రెజ్లింగ్‌లో పట్టు సాధించిన వారున్నారు. కానీ శుభమ్ మనసు మాత్రం మట్టికోర్టు దాటి.. పచ్చిక మైదానం వైపు ఆలోచించింది. గోల్ఫ్ ఆటపై మక్కువ పెంచుకున్నాడు. సరిగ్గా అదే సమయంలో కపూర్‌సింగ్ అనే ఓ ఎన్ఆర్ఐ 'ఇస్రానా'లో గోల్ఫ్ అకాడమీని ప్రారంభించాడు. ఐదేళ్ల వయసులో గోల్ఫ్‌ను సాధన చేయడం ప్రారంభించాడు శుభమ్. రోజు రోజుకూ ఆటలో రాటుదేలుతూ జాతీయ, అంతర్జాతీయ గోల్ఫ్ టోర్నీల్లో సత్తా చాటాడు. ఇప్పటి వరకు దాదాపు 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.

"ఓ రోజు మా తాతయ్య మా గ్రామంలో కొత్తగా ప్రారంభించిన గోల్ఫ్ అకాడమీకి నన్ను తీసుకు వెళ్లాడు. అకాడమీ యజమాని కపూర్‌సింగ్‌తో నన్ను చేర్చుకోమని చెప్పాడు. అందరిలా నేను కూడా రెజ్లర్‌లా కాకుండా, మరేదైనా సాధించాలనే ఉద్దేశంతోనే ఆయన నన్ను గోల్ఫ్ అకాడమీలో చేర్చాడు. కానీ రెండు నెలల్లోనే ఆ అకాడమీని మూసి వేశారు. గోల్ఫ్‌లో నా ప్రతిభను గమనించిన కపూర్ సార్, ఊరి నుంచి తిరిగి వెళ్తూ మా నాన్నతో నన్ను ప్రోత్సహించమని చెప్పారు. దాంతో మా ఇంటి వెనుక ఉన్న కొద్ది స్థలాన్ని నాన్న బాగు చేసి, గోల్ఫ్ మైదానంలా తీర్చిదిద్దారు. ఓ కంప్యూటర్ కొనిచ్చి, యూట్యూబ్‌లో వీడియోలు చూస్తూ, గోల్ఫ్ ఆటను నేర్చుకోమన్నారు. వారాంతాల్లో కర్నాల్ గోల్ఫ్ కోర్సుల వద్దకు నన్ను తీసుకెళ్లేవారు. దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన 'ఢిల్లీ గోల్ఫ్ క్లబ్'కు ఓ రోజు ప్రత్యేకించి నన్ను తీసుకు వెళ్లారు నాన్న. దాని వ్యవస్థాపకుడు అమిత్ లుత్రాను కలిసి, నా గురించి వివరించారు. నా ఆటతీరును పరిశీలించిన ఆయన నన్ను వాళ్ల క్లబ్‌లో చేర్చుకున్నారు. అదే నా జీవితంలో మలుపు తీసుకు వచ్చింది. అంతే కాదు నాన్న నన్ను ఢిల్లీలోని 'లక్ష్మణ్ పబ్లిక్ స్కూల్లో' చేర్పించాడు.నా మకాం ఢిల్లీకి మారింది. ఉదయం స్కూల్లో పాఠాలు, సాయంత్రం గోల్ఫ్ క్లబ్‌లో సాధన. కొన్ని సంవత్సరాలుగా ఇదే నా జీవితం. నేను సాధించిన విజయాలు నాన్న కష్టాన్ని మరిపించాయి. అవి నాన్నను ఎంతో సంతోషపెట్టాయి'

- శుభమ్ జగ్లాన్

నవ్వుల్ నవ్వుల్

తల్లి : రవీ! తమ్ముడు ఎందుకు ఏడుస్తున్నాడు రా?
రవి : నేనే కొట్టానమ్మా!
తల్లి : ఎందుకు రా వెధవా!
రవి : నేనేం అడిగినా వాడు జవాబు చెప్పడం లేదు అమ్మా!
తల్లి : తమ్ముడికి ఇంకా మాటలు రాలేదు కదరా!
రవి : మరి ఆ మాట చెప్పొచ్చు కదమ్మా!
తల్లి : !!!!!!!!!!!!!!!!



మీకుతెలుసా?


'బీవర్' అనే జంతువు దంతాలు ఎప్పటికీ పెరుగుతూనే ఉంటాయి.



రంగులు వేయండి



బొమ్మ గీయండి



ఔనా!

- మనిషి తన జీవిత కాలంలో సుమారు 25 సంవత్సరాలు నిద్రకు కేటాయిస్తాడు.
- అందులో ఆరు సంవత్సరాలు కలలకే సరిపోతాయి. రోజుకు మూడు నుంచి ఏడు కలలొస్తాయట.
- నిద్ర లేచిన నిమిషం లోపే దాదాపు 90 శాతం కలలను మరిచిపోతాం.





శుభమ్ విజేతగా నిలిచిన ప్రధాన టోర్నీలు

వేయని రోడ్డుకు బిల్లు తీసుకోలేదు

- వైసీపీ ఆరోపణలపై విచారణ జరిపి నిర్ధారించిన ఇన్‌ఛార్జి ఏఈ
- కాంట్రాక్టర్, వైస్ చైర్మన్ కుమారుడికి క్లీన్‌చిట్
- వైసీపీపై టీడీపీ నేతల ధ్వజం, చైర్మన్ రాజీనామాకు డిమాండ్

పెడన: పట్టణంలోని ఆరో వార్డులో రోడ్డు వేయకుండానే వేసినట్లుగా టీడీపీకి చెందిన వైస్ చైర్మన్ అబ్దుల్ ఖయాం కుమారుడు అజీమ్ బిల్లు చేసుకుని 57 వేల రూపాయలు స్వాహా చేశాడంటూ వైసీపీ నాయకులు చేసిన ఆరోపణలపై ఇన్‌చార్జి ఏఈ రాగవేణి గురువారం విచారణ జరిపారు. ఇన్‌చార్జి కమిషనర్ జి.వి.సుబ్బారావు ఆదేశాల మేరకు ఆమె ఈ విచారణ జరిపారు. కాంట్రాక్ట్‌ను అనుసరించి అజీమ్ ఆరో వార్డులో పల్లపాటి పైడియ్య ఇంటి నుంచి కైలా జ్ఞానప్రసాద్ ఇంటి వరకు 110 మీటర్ల మేర మెటల్ రోడ్డు వేయాల్సి ఉండగా, 25 మీటర్ల వరకు మెటల్ రోడ్డు వేశాడు. స్థానికులు అభ్యంతరం చెప్పడంతో మిగతా 85 మీటర్ల మేర రోడ్డు వేయలేకపోయాడు. 25 మీటర్ల మేర వేసిన రోడ్డుకు మాత్రమే అజీమ్‌కు మునిసిపాలిటి రూ.33,880 చెల్లించింది. ఈ పరిస్థితుల్లో కాంట్రాక్టర్ అజీమ్ రోడ్డు వేయకుండానే వేసినట్లు బిల్లు డ్రా చేసినట్లు చైర్మన్‌తో పాటు వైసీపీ కౌన్సిలర్లు ఆరోపించారు. ఈ ఆరోపణలపై ఇన్‌చార్జి ఏఈ విచారణ నిర్వహించారు. వార్డులో వేసిన రోడ్డును ఆమె పరిశీలించి కొలతలు తీసుకున్నారు. స్థానికుల అభ్యంతరాలతో నిలుపుదల చేసిన మార్గాన్ని కూడా కొలతలు తీసుకున్నారు. విచారణ అనంతరం వార్డులో వేసిన 25 మీటర్ల రోడ్డుకు మాత్రమే అజీమ్ బిల్లు తీసుకున్నట్టు ఆమె నిర్ధారించారు. వేయని రోడ్డుకు బిల్లు తీసుకోలేదని అజీమ్‌కు క్లీన్‌చిట్ ఇచ్చారు.

వైసీపీపై టీడీపీ నేతల ధ్వజం

కాగా మునిసిపల్ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో వైస్ చైర్మన్ అబ్దుల్ ఖయాం, టీడీపీ నాయకులు వైసీపీ నాయకులపై నిప్పులు చెరిగారు.

అవినీతితో చైర్మన్ పదవి దక్కించుకున్న ఆనందప్రసాద్, మునిసిపాలిటీపై పడి బతుకుతున్న కొందరు వైసీపీ కౌన్సిలర్లు టీడీపీ నాయకులపై అవినీతి ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందని ఖయూం విమర్శించారు. తన కుమారుడు రోడ్డు వేయకుండా వేసినట్లు బిల్లు తీసుకున్నాడని ఆరోపించిన వైసీపీ నాయకులు ఏఈ ఇచ్చిన క్లీన్‌చిట్‌కు ఏ సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు. చైర్మన్, వైసీపీ కౌన్సిలర్లు చేతకానివారని దుయ్యబట్టారు. అవినీతి ఆరోపణలు రుజువు చేస్తే తన వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించానని, రుజువు చేయలేకపోయిన చైర్మన్ ఆనందప్రసాద్ తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అసత్య ఆరోపణలు చేసి తన పరువుకు భంగం కలిగించిన వారందరికీ లీగల్ నోటీసులు పంపనున్నట్లు ఆయన తెలిపారు.

ఈ సమావేశంలో టీడీపీ నాయకులు యక్కల శ్యామలయ్య బెజవాడ నాగరాజు, వహబ్‌ఖాన్, యర్రానాగరాజు, అమీదుల్లా, గఫార్ తదితరులు పాల్గొన్నారు.



పెడన ఆరో వార్డులో రోడ్డును పరిశీలిస్తున్న ఇన్‌ఛార్జి ఏఈ రాగవేణి



ఇంద్ర సీడ్స్ అండ్ ఫెస్టిసైడ్స్‌లో తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

విత్తన దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీ

అవనిగడ్డ: అవనిగడ్డలో గురువారం విత్తనాలు, పురుగు మందుల దుకాణాలపై విజిలెన్స్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు.

కృష్ణవేణి సీడ్స్, ఇంద్ర సీడ్స్ అండ్ ఫెస్టిసైడ్స్, లక్ష్మీశ్రీనివాస సీడ్స్ షాపులపై దాడులు నిర్వహించి రికార్డులు తనిఖీ చేసి సరుకు నిల్వలలో తేడాలున్నట్లు గుర్తించారు. చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు పూర్తి నివేదికతో మండల వ్యవసాయాధికారిణి శుభహారికకు అందిస్తామని అధికారులు తెలిపారు. పరిశీలన నిమిత్తం విత్తనాలను సేకరించారు. తేడాలున్న షాపులకు అమ్మకపు నిలిపివేత బోర్డులు పెడతామని ఏవో తెలిపారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ తహసీల్దార్ ఇందిరాదేవి, సీఐ వెంకటేశ్వరరావు బృందం పాల్గొన్నారు.

వాహనం ఢీకొని యాచకుడి మృతి

జగ్గయ్యపేట రూరల్: జాతీయ రహదారిపై చిల్లకల్లు వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొని యాచకుడు మృతి చెందాడని చిల్లకల్లు ఎస్సై షణ్ముఖసాయి తెలిపారు. కొద్దిరోజులుగా గుర్తు తెలియని వ్యక్తి గ్రామంలో యాచక వృత్తిని కొనసాగిస్తున్నాడని, గురువారం వేకువజామున అతడు రోడ్డు దాటుతుండగా వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు.



మృతి చెందిన గుర్తుతెలియని యాచకుడు

బంగారం చోరీ కేసుల్లో ఇద్దరు బీహార్ యువకుల అరెస్టు

జగ్గయ్యపేట: బంగారు ఆభరణాలు మెరుగుపెడతామని అపహరించిన కేసుల్లో బీహార్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు యువకులను అరెస్టు చేసి 62 గ్రాముల బంగారాన్ని రికవరి చేసినట్టు జగ్గయ్యపేట సీఐ నాయుడు చెప్పారు. బీహార్ కాగార్సా జిల్లా భాతాకు చెందిన బల్వీర్ యాదవ్ (30), సోండికి చెందిన సంజయ్‌షా (28) ఆభరణాలకు మెరుగుపెడతామని ఈ ఏడాది ఫిబ్రవరిలో పట్టణానికి చెందిన బీమిశెట్టి అపర్ణ వద్ద, వత్సవాయి మండలం మక్కపేట గ్రామానికి చెందిన గుండాల కృష్ణ వద్ద రెండు గొలుసులను అపహరించారని చెప్పారు. వీరితో పాటు మరో నలభై, యాభై మంది బీహారీలు ముఠాగా ఏర్పడి మోసాలకు పాల్పడుతున్నారని చెప్పారు. జగ్గయ్యపేట ఎస్సై వెంకటేశ్వరరావు సమావేశంలో పాల్గొన్నారు.



అరెస్టు చేసిన నిందితులతో సీఐ నాయుడు

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

అవనిగడ్డ: పులిగడ్డ గౌడపాలెం వద్ద గురువారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు గాయపడ్డారు. నాగాయలంక మండలం పెదపాలెం గ్రామానికి చెందిన కర్రా వీరబాబు దంపతులు ద్విచక్ర వాహనంపై మోపిదేవిలో ఓ కార్యక్రమానికి వెళ్లి తిరిగి వస్తుండగా, పులిగడ్డ గ్రామానికి చెందిన మైలా పోతురాజు సైకిల్‌పై అవనిగడ్డకు వస్తున్నాడు. రోడ్డు మధ్యన నిలిచిఉన్న ట్రాక్టర్‌ను వీరబాబు తప్పించబోయి సైకిల్‌ను ఢీకొన్నాడు. పోతరాజు తలకు గాయం కాగా, వీరబాబుకు ముఖం మీద, భార్య నిరోషకు కుడిచేతికి గాయాలయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



గాయపడిన వీరబాబు

వివాహితను వేధిస్తున్న యువకుడి అరెస్టు

కంచికచర్లరూరల్: వివాహితను వేధిస్తున్న యువకుడిని గురువారం అరెస్టు చేసినట్టు ఎస్సై ఈశ్వరరావు చెప్పారు. గొట్టుముక్కల గ్రామానికి చెందిన లారీ క్లీనర్ కూచిపూడి మోహనరావు ఒక వివాహిత ఫొటోలు తీసి, కోరిక తీర్చమంటూ వేధిస్తున్నాడు. ఆమె ఫిర్యాదు మేరకు నిందితుడిని అరెస్టు చేసి నందిగామ కోర్టులో హాజరుపర్చగా, రిమాండ్ విధించారు.

గుట్కా విక్రేత అరెస్టు

జగ్గయ్యపేటరూరల్: మండలంలోని తొర్రగుంటపాలెంలో పాన్‌షాపులో గుట్కాలు అమ్ముతున్న మర్రిపూడి వెంకయ్యను అదుపులోకి తీసుకున్నట్లు చిల్లకల్లు ఎస్సై షణ్ముఖసాయి తెలిపారు. అతనికి సరుకు ఇచ్చిన కంచికచర్లకు చెందిన శేఖర్‌పై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

వృద్ధురాలిపై రోకలిబండతో దాడి

మెడలోని గొలుసు చోరీ

ఐలూరు(తోట్లవల్లూరు): మండలంలోని ఐలూరులో ఇంటిలో టీవీ చూస్తున్న వృద్ధురాలిపై నగలకోసం ఆగంతుకుడు రోకలిబండతో దాడి చేశాడు. బుధవారం జరిగిన ఈ సంఘటన గురువారం వెలుగు చూసింది. భర్త శివరామయ్య, కుటుంబ సభ్యులు బయటకు వెళ్లగా ఇంట్లో కడియాల వెంకట రమణకుమారి(బేబిమ్మ)(65) ఒక్కరే ఉన్నారు. మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఆమె టీవీ చూస్తూ కూర్చుంది. ఆగంతకుడు ఇంటి వెనుక వైపుగా లోపలికి ప్రవేశించి ఇంటిలో ఉన్న పచ్చడిబండతో ఆమె తలపై మోది మెడలోని గొలుసు(రోల్డుగోల్డు)ని తెంచుకుపోయాడు. చుట్టుపక్కల ఇళ్లు లేకపోవటంతో ఆమె కేకలు ఎవరికి వినపడలేదు. ఆమె రక్తపు మడుగులో స్పృహ తప్పి పడిపోయింది.

సాయంత్రం 5 గంటలకు పనిమనిషి ముప్పా శేషగిరిరావు వచ్చి కుటుంబసభ్యులకు విషయాన్ని తెలిపి ఆస్పత్రికి తరలించారు. ఆమె భర్త శివరామయ్య గురువారం పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్సై ప్రసాద్, సిబ్బంది ఐలూరు వెళ్లి వివరాలు సేకరించి అధికారులకు తెలిపారు. ఏసీపీ విజయభాస్కర్, డీసీపీ గజారావు భూపాల్, సీఐ సత్యనారాయణ ఐలూరు చేరుకుని వివరాలు సేకరించారు. క్లూస్‌టీం, డాగ్‌స్క్వాడ్‌ను రప్పించి ఆధారాలు సేకరించారు. ఎస్సై ప్రసాద్ కేసు నమోదు చేశారు.



సంఘటనపై విచారణ జరుపుతున్న ఎస్సై ప్రసాద్

ఇది రెండోసారి

కడియాల వెంకట రమణకుమారి నుంచి నగలు దొంగిలించటం ఇది రెండోసారని కుటుంబసభ్యులు తెలిపారు. సుమారు 45 రోజుల కితం ఇంటిలో ఎవరూలేని సమయంలో దొంగ ఆమె మెడలోని బంగారు గొలుసు తెంచుకుపోయాడు. అప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. అప్పటి నుంచి ఆమె రోల్డుగోల్డు గొలుసు ధరిస్తోంది.

తెలిసిన వ్యక్తేనా...

ఆగంతుకుడు శివరామయ్య ఇంటిలో అన్ని విషయాలు తెలిసినవాడేనని పోలీసులు అనుమానిస్తున్నారు. అతడు పక్కాప్లాన్‌తో వచ్చినట్టు గుర్తించారు. దళితవాడలో ఉంటున్న తన ఇంటికి బుధవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో బైక్‌పై ఓ వ్యక్తి వచ్చి జనాభాలెక్కలు రాయటానికి వచ్చానని, కుటుంబసభ్యుల వివరాలు అడిగి వెళ్లిపోయాడని పనిమనిషి రేవతి చెప్పింది. ఆ తరువాతే వెంకట రమణకుమారిపై దాడి చేసి గొలుసు తెంచుకుపోయాడని అంటున్నారు.

9 మద్యం సీసాలు స్వాధీనం

అవనిగడ్డ: మోపిదేవి మండలం కొక్కిలిగడ్డ కొత్తపాలెంలో మద్యం విక్రయిస్తున్న పామర్తి మహేశ్వరరావు నుంచి 9 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లుగా ప్రొహిబిషన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రమేష్ చెప్పారు. మహేశ్వరరావును కోర్టులో హాజరుపర్చగా, న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించినట్లు చెప్పారు.

అనధికార మద్యం విక్రేతలు 27 మందిపై కేసులు

నూజివీడు రూరల్: నూజివీడు ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలో అనధికార మద్యం విక్రయిస్తున్న వారిపై గత రెండురోజులుగా దాడులు చేసి 27 మందిపై కేసులు నమోదుచేసి, 25 మందిని అదుపులోకి తీసుకున్నట్లు నూజివీడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ జె.శ్రీనివాస్ తెలిపారు. దాడుల్లో 23.86 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకుని అక్రమ మద్యం తరలిస్తున్న రెండువాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. అక్రమమద్యం వ్యాపారులు, అనుమానితులు(బెల్టుషాపుల నిర్వాహకులు) ఇప్పటి వరకు 228 మందిపై కేసులు నమోదుచేసి వారిని ముసునూరు, ఆగిరిపల్లి, నూజివీడు మండల తహసీల్దారుల ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు. అక్రమ మద్యం అమ్మకాలను అరికట్టేందుకు మండల, గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

What is Composite Cash Credit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **Legislative and regulatory changes made over the last 18 months had created an enabling and supportive operational environment for ARCs and for takeover of stressed assets by PE firms/special situation funds. In the abbreviation ARC, the letter A stands for what?**
a) Asset (ARC: Asset Reconstruction Company)
b) Art c) Aspect d) Atlas e) Actpr

2. **As per Foreign Exchange Regulations, NRIs may invest in which of the following, in of an Indian company under Foreign Direct Investment (FDI) Scheme, subject to the terms and conditions specified in Schedule 1?**
a) Company Shares
b) Compulsorily Convertible Preference Shares (CCPS)
c) Compulsorily Convertible Debentures (CCDs)
d) Warrants/ partly paid up shares
e) All the above

3. **The Social Security Scheme namely, AamAadmiBimaYojana (AABY) caters to unorganised sector persons under 48 various vocational groups. Who are such persons / workers?**
a) Beedi Workers b) Brick Kiln Workers,
c) Rickshaw Pullers d) Auto Drivers etc.
e) All the above

4. **What are the benefits available to all the RuPay ATM-cum-debit cardholders?**
a) All RuPay ATM-cum-debit cardholders are presently eligible for accidental death and permanent disability insurance cover.
b) RuPay Classic cardholders are eligible for cover of Rs.1 lakh, whereas RuPay Premium cardholders are eligible for cover of Rs.2 lakh.
c) Insurance premium is paid by the National Payments Corporation of India
d) All the above e) None of these

5. **Supervisory Colleges have been setup for which of the following Scheduled Commercial Banks which have sizeable international presence?**
a) State Bank of India, ICICI Bank Ltd.,
b) Bank of India, Bank of Baroda,
c) Axis Bank Ltd.
d) Punjab National Bank
e) All the above six banks

6. **With which bank Long Term Rural Credit Fund (LTRCF), was created with effect from 2014-15, in order to provide long term refinance to Cooperative banks and RRBs to meet the long term investment credit lending in agriculture, contributed out of shortfall in achievement of Priority Sector Lending (PSL) targets by Scheduled Commercial Banks?**
NABARD
a) NABARD b) NHB c) LIC
d) HDFC e) ICICI

7. **If any bank branch observes Monday as weekly off, that bank branch shall stay open on Monday, July 31, 2017, as it is the last date for payment of crop insurance premium. In order to facilitate collection of insurance premiums on crops. From whom crop insurance premiums are collected?**
a) Farmers b) Tailors c) Traitors
d) Tutors e) Cheaters

8. **The Monetary Policy Committee (MPC) scheduled to meet on August 1 and 2, 2017 for ________ the Monetary Policy Statement for 2017-18.**
a) Third Bi-monthly b) Fourth bi-monthly
c) Fifth bi-monthly d) Sixth bi-monthly
e) None of these

9. **'Bank charges' printed in the bank pass book, would give details about which of the following?**
a) Nature of the charges - fee/commission/fine/ penalty etc.
b) Reasons for the charges, in brief - e.g. return of cheque (number), commission/ fee on draft issued /remittance (draft number), cheque collection charge (number),
c) Charges for issuance of cheque book, SMS alerts, ATM fees, additional cash withdrawals, etc.
d) All the above e) None of these

10. **'Payment to third parties' printed in the bank pass book, should mention which of the following?**
a) Name of the payee
b) Mode - Transfer, clearing, inter-branch,

BANK PO/ CLERKS EXAM SPECIAL

RTGS/ NEFT, cash, cheque (number)
c) Name of the transferee bank, if the payment is made through clearing/inter-branch transaction/ RTGS/NEFT
d) All the above e) None of these

11. **When Reserve Bank of India (RBI) introduced the system of Primary Dealers (PDs) in the Government Securities (G-Sec) Market?**
a) 1935 b) 1995 c) 1949 d) 1980 e) 1969

12. **What are the objectives of the Primary Dealers (PD) system?**
a) To strengthen the infrastructure in G-Sec market
b) Development of underwriting and market making capabilities for G-Sec
c) Improve secondary market trading system
d) To make PDs an effective conduit for open market operations (OMO)
e) All the above

13. **At all times, at least how much of the paid-up share capital of the private sector banks shall be held by resident Indians?**
a) 49% b) 26 % c) 15% d) 25% e) 30%

14. **From all sources viz., Foreign Direct Investment, Foreign Institutional Investors, Non Resident Indians, foreign investment shall not exceed how much of paid-up capital of the private sector bank?**
a) 51% b) 74 % c) 26% d) 49% e) None

15. **Banks normally issue shares in which method?**
a) Public Issues [(i)Initial Public Offer (ii)Further Public Offer]
b) Private Placement (Preferential Issue / Qualified Institutional Placement)
c) Rights Issue d) Bonus Issues
e) All the above methods

16. **"A loan on which the interest rate is fixed for the entire tenor of the loan" is called as what?**
a) Fixed rate loan b) Bank rate loan
c) Repo rate loan
d) Reverse repo rate loan e) None of these

17. **What is "Floating rate loan"?**
a) A loan on which interest rate does not remain fixed during the tenor of the loan.
b) It is for a boat c) It is for a ship
d) It is for bus e) None of these

18. **What is "Term loan"?**
a) Loan for one day
b) A loan which is repayable after a specified term period
c) Loan for 6 days d) Loan for 10 days
e) None of these

19. **Interest shall be charged on all advances at which period?**
a) Monthly rests b) Half yearly c) Yearly
d) For 5 years e) None of these

20. **From which date all rupee loans sanctioned and credit limits renewed are priced with reference to the Marginal Cost of Funds based Lending Rate (MCLR) which will be the internal benchmark for such purposes?**
a) w.e.f. April 1, 2016 b) 1.1.2015
c) 2014 d) 2013 e) None of these

21. **The MCLR shall comprise, which of the following?**
a) Marginal cost of funds
b) Negative carry on account of CRR
c) Operating costs d) Tenor premium
e) All the above

22. **What is "Bulk Deposit"?**
a) It means Rupees one crore and above for Scheduled Commercial Banks other than Regional Rural banks
b) Rs. 50 lakhs c) Rs.25 lakhs
d) Rs.10 lakhs e) None of these

23. **What is "Composite Cash Credit?**
a) It is withdrawal
b) It means a type of loan product having a cash credit limit with a fully savings module designed to take care of farmer's interest
c) It is a mortgage d) It is a pledge
e) None of these

24. **What is "Current Account"?**
a) It means a form of non-interest bearing demand deposit where from withdrawals are allowed any number of times depending upon the balance in the account or up to a particular agreed amount. and shall also be deemed to include other deposit accounts which are neither Savings Deposit nor Term Deposit
b) Only for housewives
c) Only for agriculturist
d) Only for teachers e) None of these

25. **What is "Daily product"?**
a) Production of cotton
b) It means the interest applied on the end of day balance
c) Production of milk
d) Production of rice e) None of these

26. **What is "Demand deposit"?**
a) Cash withdrawal
b) It means a deposit received by the bank, which is withdrawable on demand
c) Money payment d) Fixed deposit
e) None of these

27. **What is "Notice deposit"?**
a) Notice period
b) It means term deposit for specific period but withdrawable on giving at least one complete banking day's notice
c) Keys deposit d) Gold deposit
e) None of these

28. **What is "Scheduled commercial Bank"?**
a) Banks other than co-operatives banks included in second schedule of Reserve Bank of India Act, 1934.
b) Banks mentioned in Constitution of India
c) World Bank d) ADB e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

1) a	5) e	9) d	14) b	19) a	24) a
2) e	6) a	10) d	15) e	20) a	25) b
3) e	7) a	11) b	16) a	21) e	26) b
4) d	8) a	12) e	17) a	22) a	27) b
		13) b	18) b	23) b	28) a

Jobs ఉద్యోగాలు

మిథాని

హైదరాబాద్, కంచన్‌బాగ్‌లోని మిశ్రధాతు నిగమ్ లిమిటెడ్(మిథాని) - మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్/ డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్/ సీనియర్ మేనేజర్(మెల్ట్ ఆపరేషన్స్) 1, సీనియర్ మేనేజర్/ మేనేజర్/ డిప్యూటీ మేనేజర్(మార్కెటింగ్ - రింగ్ ప్రొడక్ట్స్ 1, డై, టూల్ స్టాక్ 1), డిప్యూటీ జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) 2, సీనియర్ మేనేజర్ (మార్కెటింగ్) 3
వయసు: 45 నుంచి 48 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అడిషనల్ జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) పోస్టులకు 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ + ఎంబిఏ లేదా స్పెషలైజేషన్(మెటీరియల్స్ మేనేజ్‌మెంట్/ ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్/ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్/ సప్లయ్ చెయిన్ మేనేజ్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి. పదిహేడేళ్ల అనుభవం ఉండాలి. డిప్యూటీ జనరల్ మేనేజర్ పోస్టులకు డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు పదమూడేళ్ల అనుభవం ఉండాలి. మిగిలిన పోస్టులన్నింటికీ సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ + నిర్దేశించిన మేర అనుభవం ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
వెబ్‌సైట్: www.midhani.com

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 120
కర్ణాటకలోని ఖాళీలు: 80
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్స్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
గుజరాత్‌లోని ఖాళీలు: 40
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 9, టర్నర్ 3, ఎలక్ట్రీషియన్ 9, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 2, పాసా 9, వెల్డర్ 2, మెషినిస్ట్ 3
అర్హత: పదోతరగతి/ పన్నెండో తరగతి ఉత్తీర్ణతతోపాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులు ముందుగా www.apprenticeship.gov.in వెబ్‌సైట్లో రిజిస్టర్ చేసుకోవాలి. ఆ తరవాత ఎన్‌పిసిఐఎల్ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: గుజరాత్ పోస్టులకు ఆగస్టు 16, కర్ణాటక పోస్టులకు ఆగస్టు 24
కర్ణాటక చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kaiga Site, Via Karwar, Po- Kaiga, Uttara Kannada - 581400, Karnataka
గుజరాత్ చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kakrapar Gujarat Site, PO - Anumala, Via -Vyara Dt, Tapi - 394651, Gujarat
వెబ్‌సైట్: www.npcil.nic.in/Opportunities

ఎన్‌హెచ్‌డిసిఎల్

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్‌ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 8 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

1. ఉప్పులో కరిగి ఉన్న మలినాలను తొలగించడానికి ఉపయోగపడేది?
ఎ) $CaCO_3$ బి) NaOH
సి) $Ca(OH)_2$ డి) $2nCO_3$

2. పరిశుద్ధమైన ఉప్పును పొందడానికి ఉప్పు ద్రావణంలోకి ఏ వాయువును పంపుతారు?
ఎ) Cl_2 బి) H_2 సి) HCl డి) N_2

3. బ్రైన్ ద్రావణం అంటే ....
ఎ) HCl ద్రావణం బి) క్లోరిన్ జలం
సి) బ్లీచింగ్ పౌడర్ డి) Nacl జల ద్రావణం

4. దూది, కాగితం, సిల్కు మొదలైన వాటిని విరంజనం చేయడానికి ఉపయోగించేది?
ఎ) SO_2 బి) Cl_2 సి) $CaOCl_2$ డి) $COCl_2$

5. టియర్ గ్యాస్ రసాయన ఫార్ములా?
ఎ) $COCl_2$ బి) $CHCl_3$ సి) $CaOCl_2$ డి) Cl_3CCNO_2

6. ఫాస్‌జీన్ రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కార్బోనైల్ క్లోరైడ్
సి) కార్బన్ మోనాక్సైడ్ డి) ఏదీకాదు

7. తడిసిన రంగు పూలను క్లోరిన్ జాడీలో వేస్తే పూలు రంగును కోల్పోతాయి. దానికి కారణం? కోర్లిన్ ఏవిధంగా పనిచేస్తుంది?
ఎ) క్షయకరణి బి) విరంజనకారి
సి) ఉత్ప్రేరకం డి) ఏదీకాదు

8. ఆకుపచ్చ రంగు గల వాయువు?
ఎ) ఫ్లోరిన్ బి) క్లోరిన్ సి) బ్రోమిన్ డి) అయోడిన్

9. ఎముకల్లో ఉండేది?
ఎ) కాల్షియం పాస్ఫేట్ బి) కాల్షియం పాస్ఫైట్
సి) కాల్షియం హైడ్రాక్సైడ్
డి) కాల్షియం హైపో క్లోరేట్

10. పాస్పారికామ్లాన్ని దేనిలో కలిపి మట్టి పాత్రలో స్వేదనం చెందిస్తే పాస్పరస్ లభిస్తుంది?
ఎ) O_2 బి) C సి) H_2 డి) సల్ఫర్

11. పాస్పరస్ ఏ వాసనను కలిగి ఉంటుంది?
ఎ) కుళ్లిన కోడిగుడ్డు బి) ఘాటైన
సి) వెల్లుల్లి డి) అమ్మోనియం

12. ఆకాశంలో మెరుపులు ఏర్పడినప్పుడు వాతావరణంలో విడుదలయ్యే వాయువు?
ఎ) O_2 బి) CO_2 సి) N_2O డి) NO

13. గాలిలో నైట్రోజన్ భారశాతం, ఘన పరిమాణాత్మకత శాతాలు?
ఎ) 3/4, 4/5 బి) 1/5, 1/3
సి) 3/2, 4/3 డి) 1/2, 1/3

14. నైట్రోజన్ ఘనీభవన స్థానం?
ఎ) -210.5°C బి) -33°C
సి) 0°C డి) -330°C

15. జింక్, సల్ఫర్‌లను చీకటిలో నెమ్మదిగా వేడి చేసినప్పుడు ఏ రంగు మంట ఇస్తుంది?
ఎ) పసుపు బి) ఆరెంజ్
సి) ఆకుపచ్చ డి) బంగారు రంగు

16. సల్ఫర్ డై ఆక్సైడ్ గాలి కంటే ఎన్ని రెట్లు బరువైనది?
ఎ) 2 1/2 బి) 1 1/2 సి) 1 డి) 2

17. పెట్రోల్ హైడ్రోజనీకరణ ప్రక్రియను కనుగొన్న శాస్త్రవేత్త?
ఎ) హేబర్ బి) బెర్జిలియస్
సి) కావెండిష్ డి) డాల్టన్

18. ప్రయోగశాలలో సులువుగా ఆక్సిజన్ తయారు చేయడానికి వాడే రసాయనం?
ఎ) KCl బి) KNO_3 సి) $Kmno_4$ డి) $K_2Cr_2o_7$

19. సోడియం లోహాన్ని ఆక్సిజన్‌తో మండిస్తే ఏర్పడే జ్వాల వర్ణం?
ఎ) ఎరుపు బి) ఆకుపచ్చ సి) నీలం డి) బంగారం

20. జుట్టును విరంజనం చేయడానికి వాడే ద్రవం?
ఎ) $Kmno_4$ బి) H_2O సి) H_2O_2 డి) D_2O

21. ఉప్పునీటి ద్రావణాన్ని ఏమని అంటారు?
ఎ) బ్రైన్ ద్రావణం బి) కఠిన జలం
సి) భారజలం డి) ఏదీకాదు

22. నీటిని విద్యుత్ విశ్లేషణం చేస్తే వెలువడే ఆక్సిజన్, హైడ్రోజన్ వాయువుల ఘన పరిమాణాల నిష్పత్తి?
ఎ) 1:2 బి) 1:3 సి) 1:1 డి) 2:3

23. కాస్టిక్ సోడా అంటే?
ఎ) సోడియం కార్బోనేట్ బి) సోడియం బైకార్బోనేట్
సి) సోడియం హైడ్రాక్సైడ్ డి) సోడియం క్లోరైడ్

24. లెడ్ పెన్సిల్‌లో ఉండే నల్లని భాగం?
ఎ) లెడ్ బి) గ్రాఫైట్ సి) సీసం డి) జింక్

25. కింది వాటిలో ద్రవరూపంలో ఉండే లోహం?
ఎ) వెండి బి) బంగారం సి) ప్లాటినం డి) పాదరసం

26. కింది వాటిలో వాయువు కానిది?
ఎ) CO_2 బి) SO_2 సి) O_2 డి) Br_2

27. ఉప్పు, కర్పూరంల మిశ్రమాన్ని ఏ పద్ధతి ద్వారా వేరు చేస్తారు?
ఎ) భాష్పీభవనం బి) ద్రవీభవనం
సి) ఉత్పతనం డి) సంఘననం

28. ఘన పరిమాణాత్మకంగా గాలిలో ఎంత ఆక్సిజన్ ఉంటుంది?
ఎ) ఒకటో వంతు బి) రెండో వంతు
సి) ఐదో వంతు డి) నాలుగో వంతు

29. దుక్క ఇనుము లేదా పోత ఇనుములో కార్బన్ శాతం ఎంత?
ఎ) 3.4% బి) 2.0% సి) 8.0% డి) 1.2%

30. పోటాషియం లాటిన్ పేరు?
ఎ) నేట్రియం బి) కాలియం
సి) భాస్వరం డి) గంధకం

31. రుణ ధృవ కిరణాలను కనిపెట్టింది?
ఎ) జె.జె.థామ్సన్ బి) న్యూటన్
సి) జె.చాడ్విక్ డి) సోమర్‌ఫీల్డ్

32. అత్యధికంగా చొచ్చుకొని పోయే కిరణాలు?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) ఏదీకాదు

33. ఆహార పదార్థాలను నిల్వ చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) ఎసిటికామ్లం బి) సిట్రికామ్లం
సి) బోరికామ్లం డి) బెంజొయికామ్లం

34. కింది వాటిలో అత్యంత చల్లబరిచిన పదార్థం?
ఎ) పాదరసం బి) ఐస్‌క్రీం సి) టెప్లాన్ డి) గ్లాస్

35. సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?
ఎ) సున్నపురాయి బి) కాల్షియం
సి) మెగ్నీషియం డి) అల్యూమినియం

36. మరకతం సాధారణ రంగు?
ఎ) పసుపుపచ్చ బి) ముదురు ఆకుపచ్చ
సి) ప్రష్యన్ నీలం డి) ఊదా రంగు

37. రేడియోథెరపీ పద్ధతిలో కోబాల్ట్-60 ఏ కిరణాలను విడుదల చేస్తుంది?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) X - కిరణాలు

38. తెల్ల స్పిరిట్ రసాయన నామం?
ఎ) పెట్రోలియం హైడ్రోకార్బన్‌ల మిశ్రమం
బి) శుభ్రపరచిన ఈథనాల్
సి) సంపూర్ణ ఈథైల్ ఆల్కహాల్
డి) డినేచర్డ్ ఆల్కహాల్

39. భారతదేశంలో ఏ రాష్ట్రం నికోటిన్, పొగాకు కలిగి ఉన్న పదార్థాలను పూర్తిగా నిషేధించింది?
ఎ) హర్యానా బి) ఉత్తరప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్

40. చల్లని నీటితో తీవ్రంగా ప్రతి చర్య జరిపే లోహం ?
ఎ) కాల్షియం బి) సోడియం
సి) మెగ్నీషియం డి) పోటాషియం

41. మానవ మూత్రపిండాల్లోని రాళ్లలో కనిపించే ప్రధానమైన రసాయన సమ్మేళనం?
ఎ) యూరికామ్లం బి) కాల్షియం ఆక్సలేట్
సి) కాల్షియం ఆక్సైడ్ డి) కాల్షియం క్లోరైడ్

42. జాతీయ పోషకాహార సంస్థ ఎక్కడుంది?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) హైదరాబాద్ డి) ఢిల్లీ

43. అంటుకోని వంటపాత్రలను దేనితో పూత పూస్తారు?
ఎ) సిలికాన్ బి) పి.వి.సి సి) గ్రాఫైట్ డి) టెఫ్లాన్

44. కింది వాటిలో సులభంగా లభించని లోహం?
ఎ) రేడియం బి) వెండి సి) స్ట్రాన్షియం డి) పాదరసం

45. సున్నపు నీరు రసాయనిక పేరు?
ఎ) కాల్షియం సల్ఫేట్ బి) కాల్షియం హైడ్రాక్సైడ్
సి) కాల్షియం కార్బోనేట్ డి) కాల్షియం ఆక్సైడ్

46. వేసవి ద్రవం అని ఏ మూలకానికి పేరు?
ఎ) గాలియం బి) థాలియం
సి) రేడియం డి) పోలోనియం

47. పెట్రోల్‌కు ప్రతి విస్ఫోటనకారిగా కలిపే పదార్థం?
ఎ) కార్బన్ మోనాక్సైడ్ బి) టెట్రా ఈథైల్‌లెడ్
సి) ఆల్కహాల్ డి) ఏదీకాదు

48. ఎల్‌పిజి లీకేజిని గుర్తించడానికి కలిపే పదార్థం?
ఎ) మిథైల్ లెడ్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథైల్ మెర్కప్టాన్ డి) క్లోరాల్ హైడ్రేట్

49. కింది వాటిలో అత్యధిక కఠినమైన లోహం?
ఎ) టంగ్‌స్టన్ బి) వెండి సి) ఇత్తడి డి) ఉక్కు

సమాధానాలు

1) సి	8) బి	15) సి	24) బి	33) డి	42) సి
2) బి	9) ఎ	16) ఎ	25) డి	34) డి	43) డి
3) డి	10) బి	17) బి	26) డి	35) డి	44) ఎ
4) సి	11) సి	18) సి	27) సి	36) బి	45) బి
5) డి	12) డి	19) డి	28) సి	37) సి	46) ఎ
6) బి	13) ఎ	20) సి	29) ఎ	38) ఎ	47) బి
7) బి	14) ఎ	21) ఎ	30) బి	39) ఎ	48) సి
		22) సి	31) ఎ	40) బి	49) ఎ
		23) సి	32) సి	41) బి	

ఉద్యోగాలు

టిఎంఆర్‌బి

తమిళనాడు మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్- తాత్కాలిక ప్రాతిపదికన కింది విభాగాల్లో **అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 106**

విభాగం: హోమియోపతి **ఖాళీలు:** 4
అర్హత: ఆగస్టు 2 నాటికి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా (ఎఫ్.ఎఫ్/ ఎంఎఫ్/ డిఎఫ్ - హోమియోపతి) లేదా వెస్ట్ బెంగాల్‌లోని ప్రముఖ సంస్థల నుంచి డిప్లొమా లేదా హైదరాబాద్‌లోని బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ వారి డిప్లొమా ఇన్ ఇంటిగ్రేటెడ్ మెడిసిన్(హోమియోపతి) లేదా డిగ్రీ + డిప్లొమా లైసెన్స్ సర్టిఫికెట్ (ఆంధ్రా బోర్డ్ ఫర్ ఆయుర్వేద అండ్ హోమియోపతి, హైద్రాబాద్ తదితర సంస్థల నుంచి) లేదా డిప్లొమా(హోమియోపతి మెడిసిన్ అండ్ సర్జరీ) లేదా బిహెచ్‌ఎంఎస్/ ఎంబిఎస్ తదితర కోర్సులు పూర్తిచేసి ఉండాలి.


విభాగం: ఆయుర్వేద **ఖాళీలు:** 1
అర్హత: హెచ్‌పిఐఎం(ఆయుర్వేద)/జిసిఐఎం (ఆయుర్వేద) / ఎల్‌ఐఎం/ బిఎఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.

విభాగం: సిద్ధ **ఖాళీలు:** 101
అర్హత: (హెచ్‌పిఐఎం/ జిసిఐఎం/ ఎండి/ బిఐఎం/ ఎల్‌ఐఎం)(సిద్ధ) లేదా బిఎస్‌ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.
వయసు: 35 ఏళ్లలోపుండాలి
ఎంపిక: అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్ ద్వారా
అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్: అక్టోబరు 8న
పరీక్ష కేంద్రం: చెన్నై **పరీక్ష ఫీజు:** రూ.750
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
ఆఫ్‌లైన్ ఫీ పేమెంట్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24
వెబ్‌సైట్: www.mrb.tn.gov.in

మద్రాస్ ఫెర్టిలైజర్స్

మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ & డిప్లొమా అప్రెంటిస్‌ల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 89
గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ అప్రెంటిసెస్‌లు
ఖాళీలు: 6
విభాగాలు - ఖాళీలు: కెమికల్ ఇంజనీరింగ్ 5, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ 1 **స్టయిపెండ్:** నెలకు రూ.10,000
అర్హత: బిఇ/ బిటెక్(కెమికల్/ ఎలక్ట్రికల్& ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
టెక్నీషియన్(డిప్లొమా) అప్రెంటీసెస్ ఖాళీలు: 45
విభాగాలు - ఖాళీలు: కెమికల్ 13, మెకానికల్ 20, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ 5, సివిల్ 2, ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఇంజనీరింగ్ 5
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా(కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ సివిల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్& కంట్రోల్ ఇంజనీరింగ్) పూర్తిచేసి ఉండాలి.
డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్ అప్రెంటిసెస్
ఖాళీలు: 18
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్
ట్రేడ్ అప్రెంటీస్‌లు **ఖాళీలు:** 20
ట్రేడ్స్ - ఖాళీలు: ఫిట్టర్ 6, టర్నర్ 1, వెల్డర్ 1, ఎలక్ట్రీషియన్ 4, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 4, రిఫ్రిజిరేటర్ & ఎసి మెకానిక్ 1, మెకానిక్ మోటార్ వెహికిల్ 1, మెకానికల్ డీజిల్ 1, డ్రాఫ్ట్సమన్ మెకానిక్ 1
అర్హత: సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.8630 (డీజిల్ మెకానిక్ ట్రేడ్‌కు మొదటి ఏడాది రూ.7,666) **ట్రైనింగ్:** ఏడాది
అభ్యర్థులు తప్పనిసరిగా www.mhrdnats.gov.in వెబ్‌సైట్లో రిజిస్టరై ఉండాలి. డిగ్రీ/ డిప్లొమా పూర్తిచేసి మూడేళ్లు నిండకూడదు
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 9
దరఖాస్తు హార్డు కాపీ పంపాల్సిన చిరునామా:
The General Manager - P&A, Madras Fertilizers Limited, Post Bag No - 2, Manali, Chennai- 600068
వెబ్‌సైట్: www.madrasfert.nic.in

ప్రవేశాలు



ఎన్‌ఐఇఎల్‌ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మే షన్ టెక్నాలజీ (ఎన్‌ఐఇఎల్‌ఐటి)- పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: విఎల్‌ఎస్‌ఐ& ఎంబెడెడ్ హార్డ్‌వేర్ డిజైన్, ఎలక్ట్రానిక్ సిస్టం డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్
కోర్సు వ్యవధి: 24 వారాలు
అర్హత: బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ
కోర్సు ప్రారంభం: ఆగస్టు 21
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు

బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ దూరవిద్యా విభాగం- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్), ఏడాది పీజీ డిప్లొమా(హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంటెలెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ ఛైల్డ్ రైట్స్ లా / కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా & సైబర్ ఫోరెన్సిక్స్)
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nis.ac.in

సినిమాలు

నటరాజ్	: వైశాఖం	సిరికృష్ణ	: గౌతమ్‌నంద
రేవతి	: దువ్వాడ జగన్నాథం	సిరి వెంకట్	: ఫిదా
మినీ రేవతి	: అంధగాడు	వెంకటేశ్వర	: నిన్నుకోరి
వినాయక్	: మాయామాల్	రామ్‌శాంతి	: బాహుబలి -2
		బృందావన్	: పటేల్‌సర్
		రామరాజు	: వాసుకి

ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించాలి

మునిసిపల్ చైర్మన్ బాబాప్రసాద్

మచిలీపట్నం టౌన్: ప్రతిభ గల పేద విద్యార్థులను ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించగలుగుతారని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అన్నారు.

కాలేఖాన్‌పేట జి.వి.ఎన్.ఆర్.మునిసిపల్ హైస్కూల్‌లో గురువారం పేద విద్యార్థులకు బాబాప్రసాద్ నగదు బహుమతులు అందించారు. శివసాయి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టెన్త్‌లో అధిక మార్కులు సాధించిన బి.హేమబిందుకు రూ.10 వేలు, టి.దీప్తికి రూ.10 వేలు, ఎన్.శరణ్యకు రూ.5 వేలు అందజేశారు. ఈ సందర్భంగా బాబా ప్రసాద్ మాట్లాడుతూ, పురపాలక సంఘ పాఠశాలల్లో గణనీయంగా 92 శాతానికి ఉత్తీర్ణతా శాతం పెరిగిందన్నారు. రుస్తుంబాదా బాలికల పాఠశాల విద్యార్థిని 10 జీపీఏ సాధించి సీఎం చంద్రబాబు, అప్పటి కేంద్రమంత్రి వెంకయ్యనాయుడు చేతులమీదుగా ప్రతిభా పురస్కారాలు అందుకున్నారన్నారు. ఈ ఏడాది విద్యార్థులు ఆశించిన లక్ష్యాలను సాధించేందుకు కష్టపడి చదవాలన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ఉచిత పుస్తకాలు, మధ్యాహ్న భోజనం పథకాలను వినియోగించుకోవాలన్నారు. కాలేఖాన్‌పేట ఆటస్థలాన్ని మెరుగుపరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల సూపర్‌వైజర్ యు.శ్రీనివాసరావు, హెచ్ ఎం.శోభారాణి, టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి పిప్పళ్ల వెంకట కాంతారావు, ట్రస్టు ప్రతినిధులు పి.రామలింగేశ్వరశర్మ, బాలసూర్యప్రకాశరావు, బి.కోదండరామశర్మ పాల్గొన్నారు.



మెరిట్ విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తున్న మునిసిపల్ చైర్మన్ బాబాప్రసాద్



11వ వార్డులో కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న బాబా ప్రసాద్

రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తాం

మచిలీపట్నం టౌన్: బందరు పట్టణాభివృద్ధికి సీఎం చంద్రబాబు రూ.40 కోట్లు మంజూరు చేశారని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అన్నారు. 11వ వార్డులో కల్వర్టు నిర్మాణానికి గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా డ్రెయిన్లలో సిల్టు తీయిస్తున్నామన్నారు. సీఎం నిధులతో రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. కౌన్సిలర్ కాగిత జవహర్‌లాల్, టీడీపీ నాయకులు అమీర్, బోలెం హరిబాబు, అడపా రత్నాకరరావు, వంకా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



దోమల మందు స్ప్రే చేయిస్తున్న తాళ్లపాలెం సర్పంచి వాలిశెట్టి రవిశంకర్

పరిసరాల శుభ్రతతో దోమల నివారణ

సర్పంచ్ వాలిశెట్టి రవిశంకర్

మచిలీపట్నం-రూరల్: పరిసరాల శుభ్రతతో దోమలను నివారించగలుగుతామని తాళ్లపాలెం గ్రామ సర్పంచ్ వాలిశెట్టి రవిశంకర్ అన్నారు. మండల పరిధి తాళ్లపాలెంలో గురువారం దోమల నివారణ కార్యక్రమంలో భాగంగా మాలాథిన్, తదితర మందులను గృహాలు, డ్రెయిన్లలో పిచికారి చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే దోమలు పెరగకుండా నివారించవచ్చునన్నారు. గ్రామంలో ఖాళీ కొబ్బరి బొండాలు, మురికి గుంటలు లేకుండా, నీరు నిల్వ లేకుండా చేసుకోవాలన్నారు. ప్రజలు సహకరించి చెత్తా చెదారాలను ఎక్కడపడితే అక్కడ పడవేయవద్దని అన్నారు.

దీని వల్ల వర్షాలు కురిసినప్పుడు పరిసరాలు అపరిశుభ్రంగా అవుతాయన్నారు. పంచాయతీలోని శివారు గ్రామాల్లో దోమల నివారణ కార్యక్రమం చేపట్టారు. గ్రామ కార్యదర్శి రాధాకృష్ణ పాల్గొన్నారు.

చిన్నారులకు టీకాలు వేయించండి

మచిలీపట్నం-రూరల్: చిన్నారులను తట్టు, పొంగు వ్యాధుల నుంచి రక్షించేందుకు మీజెల్స్ రూబెల్లా టీకాలను అందించాలని 10 వార్డు కౌన్సిలర్ షేక్ గౌసియా బేగం అన్నారు. వార్డులో గురువారం పిల్లలకు టీకాలు వేశారు. గౌసియా బేగం మాట్లాడుతూ, ఒక డోసు 1,500 రూపాయల ఖర్చుతో చిన్నారులకు ఈ వ్యాధులు సోకకుండా ప్రభుత్వం టీకాలను అందిస్తోందన్నారు. అంగన్‌వాడీ, పాఠశాలల్లో విద్యార్థులకు టీకాలు వేశారన్నారు. ఎంఆర్ వ్యాక్సిన్లు వేయించి తట్టు, పొంగు వ్యాధులను తరిమి కొట్టాలన్నారు. తల్లిదండ్రులందరూ తమ పిల్లలకు ఈ వ్యాక్సిన్లు వేయించాలన్నారు. డాక్టర్ యార్లగడ్డ బాలసుబ్రమణ్యం, టీడీపీ నాయకులు షేక్ అమీర్ బాషా, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

కొత్తగా కుళాయిలు మంజూరు: చైర్మన్ బాబాప్రసాద్

మచిలీపట్నం టౌన్: పట్టణ ప్రజల అవసరాల మేరకు కొత్తగా తాగునీటి కుళాయిలు మంజూరు చేస్తున్నామని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అన్నారు. 13వ వార్డులో రూ.3.34 లక్షలతో పైపులైన్ల నిర్మాణానికి గురువారం చైర్మన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వార్డులో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అమృత పథకం కింద కొత్తగా 8 ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మిస్తున్నామని, శాశ్వత ప్రాతిపదికన తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని బాబాప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు హసీంబేగ్, బొడ్డు శ్రీనివాసరావు, సలీం తదితరులు పాల్గొన్నారు.



13వ వార్డులో పైపులైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న చైర్మన్ బాబాప్రసాద్

కాపు జేఏసీ నాయకుల నిరసన దీక్ష

మచిలీపట్నం - టౌన్: ముద్రగడ పద్మనాభం పాదయాత్రకు అడ్డుచెప్పవద్దంటూ స్థానిక నిజాంపేట రంగా విగ్రహం వద్ద గురువారం కాపు జేఏసీ నాయకులు నిరసన దీక్ష నిర్వహించారు. స్టీలు పళ్లాలు, గరిటలు మోగిస్తూ నిరసన తెలిపారు. క్యాబినెట్‌లో కాపుల కోటలో పదవులు పొందిన మంత్రులు కాపుల కోసం పోరాటం చేయాలన్నారు. నాయకులు లంకిశెట్టి బాలాజీ, వడ్డీ జితేంద్ర, మిరియాలకాపు నాడు రాష్ట్ర అధ్యక్షుడు గంటా సురేష్, అనుమకొండ రామకృష్ణ, నూకల శేషయ్యనాయుడు, అనుమకొండ కృష్ణ, మత్తి వెంకటేశ్వరరావు, ముచ్చర్ల వెంకటరమణ, సూరిశెట్టి హరికృష్ణ, వన్నెంరెడ్డి శ్రీనివాస్, విన్నకోట సుబ్బారావు, కృష్ణయ్య నిరసన దీక్షలో పాల్గొన్నారు.



నిజాంపేటలో రంగా విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న కాపు జేఏసీ నాయకులు

వరాలు ఇచ్చే తల్లి.. వరలక్ష్మి

నేడు వరలక్ష్మి వ్రతం ● పట్టణంలో ఆలయాలు ముస్తాబు



బందరు త్రిశక్తి పీఠంలో వేంచేసి ఉన్న లక్ష్మీదేవి

మచిలీపట్నం కల్చరల్: శ్రావణమాసంలో ముత్తైదువులు వరలక్ష్మి వ్రతానికి ఎంతో ప్రాధాన్యతనిస్తారు. వరలిచ్చే వరలక్ష్మీదేవిని శ్రావణమాసంలో రెండో శుక్రవారం అర్చిస్తే విశేష ఫలితాలుంటాయని మహిళల విశ్వాసం. పట్టణంలోని ప్రధాన ఆలయాల్లో లక్ష్మీదేవిని అర్చించేందుకు ఏర్పాట్లు చేశారు.

వ్రతానికి కావాల్సిన సామగ్రి

పసుపు, కుంకుమ, బియ్యంపిండి, వడపప్పునకు పెసరపప్పు, చలిమిడి, పానకానికి బెల్లం, యాలకులు, మిరియాలు అమ్మవారికి 12 గజాలు, వాయనానికి 24 గజాలు, పసుపుకొమ్ములు, అమ్మవారి కలశం వేంచేసేందుకు చిన్న ఆసనం, శక్తికి తగ్గట్టుగా చీర, జాకెట్టు గుడ్డలు, అష్టోత్తరానికి పూలు అమ్మవారి తాంబూలానికి, గణపతి, తాంబూలాలు, వీటిపై కప్పేందుకు కొత్త కలశానికి ఒకటి, మరొక కొబ్బరికాయ, కానిని బియ్యం, 9 తోరాలకు బియ్యం, ఆవుపాలు, పంచామృతాలు, దీపం కుంది, ఆవు నెయ్యి, కర్పూరం, మనం కూర్చునేందుకు పీట, వరలక్ష్మీ వ్రత కథ పుస్తకం, నైవేద్యానికి పిండి వంటలు వగైరాలు ఉంచుకోవాలి.

షోడశోపచార పూజలు చేయాలి. పసుపు గణపతిని ఉంచి ముందుగా పూజించి ఆ తర్వాత వరలక్ష్మీ వ్రతం చేయాలి. తోరాలు ముందుగా తయారు చేసుకోవాలి. వాయనానికి శనగలు, అరటిపళ్ళు, తాంబూలం, దక్షిణ, 9 పూర్ణం బూరెలు ఇస్తారు. లక్ష్మీదేవి రూపును, పూజలో అమ్మవారి వద్ద ఉంచుతారు.

జీవితాంతం చేసుకునే వ్రతం: విష్ణుభొట్ల సూర్యనారాయణ శర్మ

కొన్ని వ్రతాలకు ఉద్యాపనలు ఉంటాయి. అయితే ముత్తైదువులు జీవితాంతం చేసుకునే వ్రతం వరలక్ష్మీ వ్రతం. శ్రావణ పూర్ణిమ ముందు వచ్చే ఈ శుక్రవారానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. ధనం, ధాన్యం వంటి అష్టైశ్వరాలు వరలక్ష్మీనోము నోస్తే వస్తాయి. సౌమంగళ్యం ఇచ్చే వరలక్ష్మీదేవిని ఈ రోజు అర్చిస్తే విశేష ఫలితాలు ఉంటాయి. వ్రతం పూర్తి చేసే ముందు వ్రత కథ చదివి అక్షింతలు వేయించుకోండి. చారుమతిలాగా ఉన్న దానిలో మహిళలు తృప్తితో వ్రతం చేయాలి. అత్తమామలకు సేవలు చేయాలనే సందేశం ఈ వ్రతం ఇస్తుంది.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 6



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.



మిథునరాశి:(మే21-జూన్21): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.



కర్కాటకరాశి:(జూన్22-జూలై23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్‌ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	73, 80, 90
చికెన్ విత్ స్కిన్	144
చికెన్ స్కిన్‌లెస్	154

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్	(రూ.లలో)
ఫారం ధర	69
రిటైల్ ధర	83
చికెన్ విత్ స్కిన్	116
చికెన్ స్కిన్‌లెస్	137

బులియన్

బిస్కెట్ (100 గ్రా)బిస్కెట్ బంగారం	రూ.2,94,000
22 క్యారెట్లు (10 గ్రా)	రూ.27,300
వెండి (కిలో)	రూ39,000
వెండి (10 గ్రా)	రూ.390

గన్నవరం నుంచి విమాన వేళలు

ఎయిరిండియా	సమయం
ఢిల్లీ	9.05 (మంగళవారం మినహా)
	17.20, 20.40(ప్రతిరోజూ)
హైదరాబాద్	12.10 (బుధవారం)
	17.20 (ప్రతిరోజూ)
విశాఖపట్నం	10.55(బుధవారం మినహా)
	15.35 (బుధవారం)
తిరుపతి	7.55(బుధవారం మినహా)
స్పైస్‌జెట్	
హైదరాబాద్	9.35 (ప్రతిరోజూ)
	17.35 (ప్రతిరోజూ)
చెన్నై	14.00 (మంగళవారం)
	17.20 (మంగళ మినహా)
బెంగళూర్	14.00 (మంగళ మినహా)
	20.00 (ప్రతిరోజూ)
ట్రూజెట్	
హైదరాబాద్	21.55 (ప్రతిరోజూ)
చెన్నై	7.55 (ప్రతిరోజూ)
	17.15 (మంగళ,బుధ, గురు)

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.08

గుండెజబ్బులకు గుడివాడలో ఉచిత వైద్య శిబిరం రేపు

గుడివాడ టౌన్ : రక్తపోటు, మధుమేహం గుండె జబ్బులకు ఉచితంగా వైద్య సేవలను అందించాలనే ఉద్దేశంతో శనివారం ఐఎంఎ హాల్‌లో వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక లయన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకుల సమావేశంలో ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పొట్లూరి గంగాధర్ మాట్లాడుతూ తానా వారి ట్రాన్స్ ఫౌండేషన్ సౌజన్యంతో వల్లేపల్లి లక్ష్మణరావు కుమారులు ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బీపీ, షుగర్, గుండె జబ్బులకు సంబంధించిన సమ్యలపై రమేష్ ఆసుపత్రి విజయవాడ వారి స్పెషాలిటీ వైద్యులచే వైద్య సేవలు అందించి అవసరమైన మేరకు ఉచితంగా మందులు ఇస్తామన్నారు. సమావేశంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు జె.వి. రమణమూర్తి, వి. శివనారాయణ, ఎ.వి. రంగారావు, ఎ.కె.సి. ఛటర్జీ, వై.వి. కృష్ణారావు, బోస్, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాయే లక్ష్యం

కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం): బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా తీర్చిదద్దటమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు కలెక్టర్ బి.లక్ష్మీకాంతం తెలిపారు. గుంటుపల్లి పంచాయతీ కార్యాలయంలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన వృద్ధులకు పింఛన్లు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ సామాజిక భద్రాతా పింఛన్ల కింద ప్రతి నెల ప్రభుత్వం 3లక్షల 60వేల మంది నిరుపేదలకు అందజేస్తున్నట్లు తెలిపారు. దీపం పథకంను అమలు చేసి వంద శాతం పొగ రహిత జిల్లాగా మార్చినట్లు తెలిపారు. 2269 ప్రజా పంపిణీ దుకాణాల ద్వారా 16వేల టన్నుల బియ్యంను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. పంట సంజీవనీ, ఉపాధీ హామీ పనులు, గర్భిణీలకు ఆహార జ్యోతి ద్వారా పౌష్టికాహారం అందజేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో అపరిశుభ్ర వాతావారణాన్ని తొలగించి సాలిడ్ వేస్ ప్రాసెసింగ్ కేంద్రాలను నెలకొల్పనున్నట్లు తెలిపారు. ఆ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చెరుకూరి వెంకటకృష్ణ, ఆర్డీవో హరీష్, తహసీల్దార్ ఇంతియాజ్ పాషా పాల్గొన్నారు.



వృద్ధులకు పింఛన్ అందజేస్తున్న కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవాలి

సమాచార సహాయ సంచాలకులు ఐ.సూర్యచంద్రరావు

విజయవాడ: పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ వ్యక్తి గత బాధ్యతగా తీసుకోవాలని రాష్ట్ర సమాచార శాఖ సహాయ సంచాలకులు ఐ.సూర్యచంద్రరావు అన్నారు. సమాచార శాఖ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బందితో గురువారం స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం చేపట్టారు, అందులో భాగంగా నగరంలోని స్వరాజ్ మైదానం, జిల్లా జలవనరుల శాఖ కార్యాలయం ఆవరణలు శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఐ. సూర్యచంద్రరావు మాట్లాడుతూ మానవజాతి మనుగడకు పరిసరాల పరిశుభ్రత అవసరమన్నారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా కార్యాలయం ఆవరణలో పిచ్చి మొక్కలు, చెత్తా, చెదారం పెరుకుపోయిందన్నారు. వాటి కారణంగా దోమల కారణంగా వ్యాధులు వ్యాపించకుండా ఉండాలని వాటిని అధికారులు సిబ్బంది బాధ్యతగా తొలగించినట్లు చెప్పారు. నివాస గృహాలతో పాటు నిత్యం విధులు నిర్వర్తించే కార్యాలయాలు శుభ్రంగా ఉంచుకోవడం వ్యక్తిగత బాధ్యత అన్నారు. స్వచ్ఛ్ భారత్, స్వచ్ఛా ఆంధ్రప్రదేశ్ లక్ష్యాలు సాధనలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. కార్యక్రమంలో సహాయ పౌరసంబంధాల అధికారులు ఎం.లక్ష్మణచార్యులు, ఎండి.విలాయత్ ఆలీ, జి.రాంబాబు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పరిసరాలు శుభ్రం చేస్తున్న సమాచార సహాయ సంచాలకులు ఐ.సూర్యచంద్రరావు

టవర్ నిర్మాణ పనులను అడ్డుకున్న స్థానికులు

మైలవరం: నివాసాల మధ్య రిలయన్స్ జియో టవర్ నిర్మాణ పనులను స్థానికులు గురువారం అడ్డుకున్నారు. ముఖ్యంగా బీసీ హాస్టల్ విద్యార్థులు, నివాసదారులు టవరు నిర్మాణానికి అడ్డుచెప్పారు. హాస్టల్ విద్యార్థులు నిరసనకు దిగారు. జియో టవర్ నుంచి వెలువడే రేడియేషన్ పిల్లలకు హానికరంగా మారుతుందని , నిర్మాణాన్ని ఆపాలని స్థానికులు కోరారు. నివాసాల మధ్య నిర్మాణం, సమీపంలో రెండు వసతిగృహాలు, మూడు ప్రైవేట్, ఒక జడ్పీ హైస్కూల్ ఉండటం విశేషం. టవర్లను నివాసాల మధ్య గాకుండా గ్రామానికి దూరంగా ఏర్పాటు చేసుకోవాలని స్థానికులు కోరారు.

గణేషుని విగ్రహం రాష్ట్రానికే గర్వకారణం

- ఏపీ ఫిల్మ్ డెవలప్‌మెంట్ బోర్డు చైర్మన్ అంబికా కృష్ణ

విజయవాడ : డూండీ గణేష్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న అతి పెద్ద గణేషుని విగ్రహం రాష్ట్రానికే గర్వకారణంగా నిలుస్తోందని ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ బోర్డు చైర్మన్ అంబికా కృష్ణ అన్నారు. గాంధీనగర్ జింఖానా గ్రౌండ్స్‌లో నిర్మిస్తున్న 72 అడుగుల గణేషుని విగ్రహ నమూనాను అంబికాకృష్ణ బుధవారం ప్రారంభించారు. ఆధ్యాత్మికతకు ప్రతిరూపం అయిన గణేషుని విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. వినాయక చవితి మొదటి రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

క్యాన్సర్ నిర్ధారణ వైద్య పరీక్షలు సద్వినియోగం చేసుకోండి

గుడివాడ టౌన్ : గొంతు క్యాన్సర్ నుంచి పలు రకాల క్యాన్సర్ల వరకు ఉచితంగా నిర్ధారణ వైద్య పరీక్షలు నిర్వహిస్తామని, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అనురాధ హాస్పిటల్ వైద్య నిపుణులు డాక్టర్ అనురాధ తెలిపారు. స్థానిక ఏలూరు రోడ్డులో ఓల్డ్ ఇండియన్ గ్యాస్ రోడ్డులో అనూరాధ ఆసుపత్రిలో గురువారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత పదేళ్లుగా పట్టణ ప్రజలకు అనేక రకాల వైద్య సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందామన్నారు. ధూమపానం, గుట్కా, జర్దా తదితర అలవాట్లకు గురైన వారికి క్యాన్సర్ సోకే అవకాశం ఉందన్నారు. ప్రతి మంగళ, బుధవారాల్లో తమ ఆసుపత్రిలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్యపరీక్షలు నిర్వహిస్తామని, ప్రజలు వినియోగించుకోవాలని, దంత సంరక్షణపై కూడా శ్రద్ధ వహించాలని, నోటి ద్వారా వచ్చే ప్రాణాంతక వ్యాధులపట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యాధునిక వైద్య పరికరాలతో దంత వైద్య పరీక్షలు కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాగంటి శ్రీనివాస్, ఉండవల్లి సురేష్‌బాబు, డాక్టర్ రాజసుభాష్, దంత వైద్య నిపుణులు అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దార్థ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ ప్రతిభా పురస్కారాలు

విస్సన్నపేట: ఇంటర్మీడియట్ విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు కేంద్రప్రభుత్వం ప్రకటించిన ప్రతిభా పురస్కారాలకు విస్సన్నపేట శ్రీసిద్దార్థ జూనియర్ కాలేజి విద్యార్థులు ఆరుగురు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ పాటిబండ్ల చక్రవర్తి తెలిపారు. నాగవర్ధన్, సాయికౌసిక్, మనీషా, దివ్యశ్రీ, మురళీకృష్ణ, భార్గవి అనే ఆరుగురు విద్యార్థులు తమ విద్యాసంస్థనుంచి కేంద్రప్రభుత్వ ప్రతిభాపురస్కారానికి ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ మేడామోహన్‌రావు, డైరెక్టర్ మేడా శ్రీహర్ష అభినందించారు. ఈ సందర్భంగా మేడా మోహన్‌రావు మాట్లాడుతూ ఎంపికైన ఆరుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి సంవత్సరానికి రూ.80వేలు చొప్పున ఐదుసంవత్సరాల పాటు పారితోషకం కేంద్రప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.

మురుగుకు చెక్

● అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుకు కసరత్తు ● పారిశుధ్య లోపం లేని గ్రామాలను తీర్చదిద్దడానికి కృషి ● మోడల్‌గా పొన్నవరం



సిమెంట్ రోడ్డు





కంచికచర్ల : పారిశుధ్యం సమస్యతో గ్రామాలు విలవిలలాడుతున్నాయి. ఓపెన్ డ్రైనేజీ వల్ల ఏర్పడుతున్న సమస్యలు అన్నీ ఇన్నీ కావు. పూడిక తీయనందున వర్షాకాలంలో సైతం డ్రైనేజీల్లో పారుదల ఉండదు. ఏడాదికి రెండు మూడు సార్లు పూడిక తీయించినప్పటికీ ప్రయోజనం ఉండటం లేదు. వ్యర్థపదార్థాలు, వాడిన పాలిథిన్ కవర్లు డ్రైనేజీల్లో వేస్తున్నందున పరిస్థితి యథివిధిగా తయారవుతున్నది. పారిశుధ్యం నిర్వహణ పంచాయతీలకు తలకు మించిన భారంగా తయారైంది. పైగా అంతర్గత రోడ్లు మన్నికగా ఉండటం లేదు. పదికాలాలు మన్నికగా ఉండాల్సిన రోడ్లు, నీళ్ల నిలబడుతున్నందున కొద్దికాలానికే రూపులు కోల్పోతున్నాయి. మురుగుకు అవాసంగా మారటంతో దోమలు ఉధృతంగా వృద్ధి చెందుతున్నాయి. పగలు, రాత్రి అనే తేడా లేకుండా ఏడాది పొడవునా ప్రజలు దోమ కాటుకు గురవుతున్నారు. మలేరియా, ఫైలేరియా, చికున్‌గున్యా, డెంగ్యూ, స్వైన్‌ఫ్లూ తదితర జబ్బులకు దోమలే ప్రధాన కారణం. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేసినట్లయితే ఈ సమస్యలు ఉండవని పాలకులు భావిస్తున్నారు.

పొన్నవరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ

వీరులపాడు మండలం పొన్నవరం గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేశారు. కేంద్ర మంత్రి సుజనా చౌదరి దత్తత తీసుకున్న ఈ గ్రామాన్ని ఒక ఆదర్శవంతమైన మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతున్నారు. ఇక్కడ జనాభా రెండు వేలకు పైగా ఉంది. 617 కుటుంబాలు ఉన్నాయి. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిమెంట్ రోడ్ల ఏర్పాటుకు ఆరు కోట్ల రూపాయలు ఖర్చు అయ్యాయి. రోడ్డు మధ్యలో ముందుగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్ ఏర్పాటు చేసి, సిమెంట్ రోడ్లు వేశారు. మొదట్లో రెండు వందల మిల్లీమీటర్ల వ్యాసం, చివరల్లో ఒక మీటరు వ్యాసం కల్గిన సిమెంట్‌పైపులను వాడారు. ప్రతి ఇంటి వర్షపు నీళ్లు లేదా వాడకం నీళ్లు సిమెంట్ పైపులోకి వెళ్లేలా కనెక్షన్ ఇచ్చారు. ఇందుకు ఇళ్ల వద్ద పీవీసీ పైపులు వాడారు. చెత్తా చెదారం డ్రైనేజీలోకి వెళ్లకుండా ప్రత్యేక ఏర్పాటు చేశారు. పూడిక తొలగించేందుకు 50 మీటర్లకొక మ్యాన్‌హోల్ ఉంది. మురుగునీరు భూమిలో ఇంకేలా ఐఐటీ మద్రాసు సాంకేతిక పరిజ్ఞానంతో ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేసి మూడు రకాల సైజు కంకర, ఇసుకతో నింపారు. దీనిపై బాగంలో నల్లమట్టి పోసి మొక్కలు నాటే ఏర్పాటు కూడా చేశారు. గ్రామంలో, బయట గాని మురుగునీరు చుద్దామన్న ఎక్కడా కనపడదు. మురుగులేనందున ఇక దోమల బాధ ఉండదు. పైగా పారిశుధ్యం నిర్వహణకు పెద్దగా ఖర్చు కూడా కాదు.

రెండేళ్లలో 1,347 గ్రామాల్లో ఏర్పాటు

వచ్చే రెండేళ్లలో రాష్ట్రంలో 1,347 గ్రామాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఇందుకు రాష్ట్ర గ్రామీణాభివృద్ధిశాఖా మంత్రి లోకేష్ వడివడిగా అడుగులు వేస్తున్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాలో 13 వేలకు పైగా గ్రామాలు ఉన్నాయి. వీటిలో 2011 లెక్కల ప్రకారం ఐదు వేల జనాబా పైబడిన గ్రామాలు 1,347 ఉన్నాయి. మొదటి విడతలో ఈ గ్రామాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిమెంట్ రోడ్ల ఏర్పాటుకు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు ప్రతిపానదలు రూపొందించారు. ఇందుకు 45 వందల కోట్ల రూపాయలు అవసరం. కేంద్రం నుంచి అనుమతి రాగానే పనులు ప్రారంభిస్తారు. వీలైనంత త్వరగా పనులు పూర్తిచేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఉంది.

పరిశీలించిన ఉన్నతాధికారులు

క్షేత్రస్థాయిలో పరిస్థితిని స్వయంగా తెలుసుకునేందుకు పొన్నవరంలో నిర్మించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీని రాష్ట్ర పంచాయతీరాజ్ ఈఎన్‌సీ సి.వి.రమణరావు, చీఫ్ ఇంజనీర్ ఆర్. వెంకటేశ్వరరావు, ఎస్ఈ అశోక్‌బాబు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ సాంకేతిక సలహాదారుడు కొండలరావులు పరిశీలించారు. డ్రైనేజీతో పాటుగా ట్రీట్‌మెంట్ ప్లాంట్లను అసాంతం పరిశీలించారు.



గ్రామంలో పర్యటిస్తున్న పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఉన్నతాధికారులు

స్టోరేజ్‌ల వద్ద విక్రయాలు జరపవద్దు

● నందిగామ యార్డులో 3,545 టిక్కీల మిర్చి కొనుగోలు



నందిగామ యార్డులో మిర్చి కొనుగోళ్లు

నందిగామ: రైతులు ఎవరూ స్టోరేజ్‌ల వద్ద విక్రయాలు జరపవద్దని, యార్డులో అమ్మిన మిర్చికి సొమ్ము గ్యారెంటీ ఉంటుందని నందిగామ మార్కెట్ యార్డు కార్యదర్శి గోవిందు తెలిపారు. నందిగామ మార్కెట్ యార్డులో గురువారం 3,545 టిక్కీల మిర్చి కొనుగోళ్లు జరిగాయి. మొత్తం 18 మంది బయ్యర్లు వేలంలో పాల్గొన్నారు. అత్యధికంగా 79 వందల రూపాయల ధర లభించగా, అత్యల్పంగా 36 వందల రూపాయల ధర లభించింది. మొత్తం 66 మంది రైతులు మిర్చి అమ్ముకున్నారు. ఈ సందర్భంగా యార్డు కార్యదర్శి గోవిందు మాట్లాడుతూ, రానున్న రోజుల్లో బయ్యర్ల సంఖ్య పెరిగే అవకాశం ఉందని, దీని వల్ల రైతులకు మంచి ధర లభించే అవకాశం ఉందన్నారు. త్వరలోనే స్టోరేజ్‌ల వద్ద ఉన్న రికార్డులు స్వాధీనం చేసుకుని క్రయ విక్రయాలలో అవకతవకలు లేకుండా చర్యలు చేపడతామన్నారు. ఇప్పటికే రికార్డులు అప్పగించాలని స్టోరేజ్ యజమానులకు నోటీసులు ఇచ్చామని చెప్పారు. సత్వరమే స్పందించకపోతే చర్యలు తీసుకుంటామని చెప్పారు. బినామీ పేర్లతో మిర్చిని తరలించే ప్రయత్నం చేస్తే సహించమన్నారు. బినామీ దారులకు రైతు పేరుతో సర్టిఫికెట్లు మంజూరు చేస్తే రెవెన్యూ సిబ్బందిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు చిరుమామిళ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రగ్రహణం 7న

● ఆలయాల మూసివేత

మోపిదేవి : ఈ నెల 7వ తేదీన సంపూర్ణ చంద్రగ్రహణం పురస్కరించుకుని మండలంలోని మోపిదేవిలోని సుబ్రహ్మణ్యేశ్వరాలయం, పెదకళ్లేపల్లిలోని దుర్గానాగేశ్వరస్వామి ఆలయాలు తాత్కాలికంగా మూసివేయనున్నట్లు ఈవో ఎం.శారదాకుమారి తెలిపారు. చంద్రగ్రహణం పురస్కరించుకుని 7వ తేదీ సాయంత్రం 4 గంటలకు ఆలయాలు మూసివేసి గ్రహణం అనంతరం 8వ తేదీ ఉదయం సంప్రోక్షణ చేసి 8 గంటలకు ఆలయాలు తెరచి భక్తులకు స్వామి దర్శనం కల్పిస్తారన్నారు.

బాధితులకు సంపూర్ణ న్యాయమే లక్ష్యం

● విజిలెన్స్, మానిటరింగ్ సమావేశంలో కలెక్టర్



విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీకాంతం, చిత్రంలో పలువురు అధికారులు

ఆంధ్రజ్యోతి- మచిలీపట్నం : బాధితులకు సంపూర్ణ న్యాయమే లక్ష్యంగా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ పనిచేయాలని కలెక్టర్ లక్ష్మీకాంతం అధికారులకు సూచించారు. కలెక్టరేట్ మీటింగ్ హాలులో గురువారం ఆయన అధ్యక్షతన కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాలు, దాడులు, నిరోధక చట్టం పరిరక్షణకు సమిష్టి కృషి జరగాలన్నారు. అధికారులు ఈ విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. డివిజన్‌ల వారీగా నమోదైన కేసులను సమావేశంలో క్షుణంగా సమీక్షించారు. అత్యాచారం, దాడులు జరిగిన వెంటనే పోలీసులతో పాటు ఇతర అధికార యంత్రాంగం తక్షణం స్పందించాలన్నారు. ఇకపై ప్రతి మూడు నెలలకొకసారి కమిటీ సమావేశం తప్పకుండా నిర్వహిస్తామన్నారు. ప్రజల్లో చట్టాలపై నమ్మకం, బాధితులకు ఆసరాగా ఉండేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కేసుల పరిష్కారంలో జాప్యం లేకుండా వ్యవహరించాలన్నారు. బాధితులకు సరైన న్యాయం జరగకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు. ఇక నుంచి ప్రతి కేసును సమగ్రంగా సమీక్షిస్తామన్నారు. నిర్లక్ష్యం లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. ప్రతి నెలాఖారు రోజున పౌరహక్కుల దినోత్సవాలు నిర్వహించాలని, చట్టాల గురించి తగిన అవగహన కల్పించాలన్నారు. జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు మాట్లాడుతూ, పెండింగ్ ట్రైల్ కేసుల్లో అధికశాతం ఎందుకు రాజీ పడుతున్నారో కారణాలు పరిశోధించాలన్నారు. ఈ కేసులను ఎప్పటికప్పుడు రెవెన్యూ, పోలీస్ అధికారులు సమీక్షించాలన్నారు. ఈ సమావేశంలో జేసీ-2 మార్కండేయులు, ఇన్‌చార్జ్ డీఆర్వో వేణుగోపాలరెడ్డి, విజయవాడ డీసీపీ బ్రహ్మారెడ్డి, ఏఎస్పీ సాగర్, సాంఘిక సంక్షేమ శాఖ జుడీ ప్రసాదరావు, ఆర్‌డీవోలు సాయిబాబు, రంగయ్య, చక్రపాణి, హరీష్, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు సన్మానం

జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాల నిర్వహణకు చర్యలు తీసుకున్నందుకు కలెక్టర్ లక్ష్మీకాంతంను యూనైటెడ్ ఫోరం ఫర్ ఆర్‌టీఐ క్యాంపెయిన్ కార్యకర్తలు గురువారం సన్మానించారు. దాదాపు మూడేళ్ల నుంచి కమిటీ సమావేశాలు జరగటం లేదని, 3 నెలల క్రితం జిల్లాకు వచ్చిన కలెక్టర్ లక్ష్మీకాంతం దీనిపై దృష్టి సారించటం హర్షణీయమని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ అన్నారు. జిల్లా కమిటీ మాదిరి డివిజన్ స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని శ్రీనివాసగౌడ్‌తో పాటు హనుమంతరావు, జోగేశ్వరరావు, సురేష్ బాబు, కలెక్టర్‌ను కోరారు.



ఇరిగేషన్ అధికారులతో చర్చిస్తున్న జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు



అడిషనల్ జాయింట్ కలెక్టర్ మార్కండేయులుకు నీటి కష్టాలను వివరిస్తున్న ప్రజాప్రతినిధులు

పులిచింతల నీటిని దిగువకు అందిస్తాం

● జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు

కృత్తివెన్ను: సాగునీటి కష్టాలను తీర్చేందుకు అత్యవసరంగా విడుదల చేస్తున్న పులిచింతల నీటిని దిగువకు అందించేందుకు కృషి చేస్తామని జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు అన్నారు. గురువారం జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు, అడిషనల్ జాయింట్ కలెక్టర్ మార్కండేయులు, ఇతర అధికార బృందం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా బంటుమిల్లి ప్రధాన పంట కాలువను పరిశీలించిన అనంతరం లక్ష్మీపురం ఇరిగేషన్ బంగ్లా వద్ద ఇరిగేషన్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులతో సమావేశమయ్యారు. శివారు ప్రాంతంలో సాగునీటి కష్టాలపై గంధం చంద్రుడు ఆరా తీశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు నీటి కష్టాలను ఆయనకు వివరించారు. తొలుత ఏజేసీ మార్కండేయులకు, అనంతరం జేసీ గంధం చంద్రుడుకి నీటి కష్టాలను అక్కడున్న డీసీ నెక్కంటి భాస్కరరావు, ప్రజాప్రతినిధులు, రైతులు వివరించారు.

'పంట పండించి నాలుగేళ్లు అయ్యింది. ప్రతి ఏటా పంటలు వేసుకోమంటున్నారు. కావాల్సిన నీటిని అందించటం లేదు. దీంతో పెట్టుబడులను కూడా కోల్పోతున్నాం. కనీసం ఈ ఏడాదైనా నీటిని ఇస్తారా ఖచ్చితంగా చెప్పాలని కొందరు రైతులు జేసీని కోరగా దేవుణి కరుణ లేనిదే ఎవరు మాత్రం ఏంచెయ్యగలరు, ఉన్న నీటినే రైతులకు వంతుల వారీగా అందించేందుకు కృషి చేస్తామని గంధం చంద్రుడు తెలిపారు. మరికొందరు రైతులు మాట్లాడుతూ, వంతుల వారీ విధానంలో కూడా శివారుకు పూర్తిస్థాయిలో నీరు అందటం లేదని, రీడింగ్ పెరగకపోవటం వల్ల సబ్ చానల్స్‌కు నీరు ఎక్కటం లేదని, వేసిన నారు ఎండిపోతోందని వాపోయారు. దీనిపై ఇరిగేషన్ ఈఈ ఆర్.మోహనరావును చంద్రుడు వివరణ కోరగా, ప్రస్తుతం బంటుమిల్లి కెనాల్‌కు 480 క్యూసెక్‌లు మాత్రమే వస్తుందని, కనీసం 600 క్యూసెక్‌లు లేనిదే, దిగువన రీడింగ్ పెంచలేమని తెలిపారు. దీనిపై గంధం చంద్రుడు ఇరిగేషన్ ఎస్ఈతో ఫోన్‌లో మాట్లాడి, వివరాలు సేకరించారు. అనంతరం పాత్రికేయులతో చంద్రుడు మాట్లాడుతూ, పట్టిసీమ నుంచి 8,500 క్యూసెక్‌లు నీరు రావాల్సి ఉండగా, 6,000 క్యూసెక్‌లు మాత్రమే వస్తున్నాయన్నారు. రైవస్ కాలువకు 4000 క్యూసెక్‌లు ఇవ్వాల్సి ఉండగా, 1,902 మాత్రమే వస్తున్నాయని తెలిపారు. సాగునీటి కష్టాల రీత్యా అత్యవసర పరిస్థితుల్లో పులిచింతల నుంచి ప్రభుత్వం 5,000 క్యూసెక్‌ల నీటిని తీసుకుంటుందన్నారు. దీంతో రైవస్ కాలువకు 2200 క్యూసెక్‌ల నీరు తగ్గకుండా ఉండేలా చూసి, పులిచింతల నీటిని శివారు ప్రాంతాలకు అందించేందుకు ప్రధానంగా కృత్తివెన్ను మండలానికి అందించేందుకు కృషి చేస్తామని చంద్రుడు తెలిపారు.

రైతులు కూడా అధికారులకు సహకరించాలని, ఉన్న నీటిని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పర్యటనలో ఆర్డీవో సాయిబాబు, ఇరిగేషన్ డీఈ కె.బాబు, తహసీల్దార్ భరత్‌రెడ్డి, ఇరిగేషన్ ఏఈ సూర్యభరత్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మకు ప్రత్యేక వస్త్రాలంకరణ



ప్రత్యేక వస్త్రాలంకరణలో ముత్యాలమ్మ అమ్మవారు

జగ్గయ్యపేట : పట్టణంలోని ముత్యాలమ్మ దేవస్థానంలో శ్రావణమాస ఉత్సవాల్లో బాగంగా గురువారం అమ్మవారికి పలు రకాల వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ గావించారు. దేవస్థానం ప్రైవేట్ ఇంప్రూవ్‌మెంట్ కమిటీ చైర్మన్ అప్పన మణికుమార్ ఆధ్వర్యంలో అర్చకులు మార్తి సాంబశివశాస్త్రి వివిధ రకాల వస్త్రాలతో అమ్మవారికి మండపాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక అలంకరణ గావించారు. భక్తులు గండదీపాలు, బోనాలు సమర్పించారు. ఆదివారం అమ్మవారు ధన లక్ష్మీగా దర్శనమిస్తారని కమిటీ తెలిపింది.

సంతాన వేణుగోపాలస్వామికి తులాభారం



తులాభారం నిర్వహిస్తున్న ఏడుకొండలు, శ్యామల దంపతులు

జగ్గయ్యపేట : శ్రీసంతాన వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో పట్టణానికి చెందిన ఏడుకొండలు, శ్యామల దంపతులు తులాభారం మొక్కును గురువారం నిర్వహించారు. తమ కుమారుడు మోహిత్‌సూర్యకు తులాభారం వేసి స్వామికి చిల్లరనాణేలను అందచేశారు. అంతకు ముందు శ్రావణ ఏకాదశి సందర్భంగా స్వామికి ప్రత్యేక అభిషేకాల ను అర్చకులు శ్రీ రంగం శ్రీనివాసాచార్యుల పర్యవేక్షణలో నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ప్రయాణం

● కాలువలోకి కుంగిపోతున్న జాతీయ రహదారి ● నిర్మాణానికి నోచుకోని రక్షణ గోడ



కృత్తివెన్నులో కాలువలోకి కుంగిపోయిన రహదారి



సలోబు దగ్గర కాలువలోకి

ఒంటిల్లు వద్ద కాలువలోకి



కృత్తివెన్ను : పక్కనున్న పంటకాలువలోకి కుంగిపోతుండంతో జాతీయ రహదారిపై ప్రయాణం రోజు రోజుకూ ప్రమాదకరంగా మారుతోంది. రహదారి కుంగిపోకుండా నిర్మించాల్సిన రక్షణ గోడ నిర్మాణానికి నోచుకోవటం లేదు. మండల పరిధిలోని యండపల్లి గ్రామం నుంచి లక్ష్మీపురం లాకుల వరకు సుమారు 12 కిలో మీటర్ల మేర 216 జాతీయ రహదారి పంటకాలువ పక్కనుంచి వెళ్తుంది. రహదారి తరచూ కాలువలోకి కుంగిపోవటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో రహదారి కాలువలోకి కుంగిపోకుండా అక్కడక్కడ ప్రమాదకర ప్రదేశాల్లో కాలువకు, రహదారికి మధ్య ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో కొంత మేర రక్షణ గోడను నిర్మించారు. అయినప్పటికీ మిగిలిన ప్రదేశాల్లో కూడా రోడ్డు కుంగిపోవటంతో మొత్తం 12 కిలోమీటర్ల మేర రక్షణ గోడ అవసరాన్ని గుర్తించిన అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపారు. ప్రభుత్వం డెల్టా ఆధునికీకరణ పనుల్లో భాగంగా రక్షణ గోడ నిర్మాణానికి అనుమతులను ఇచ్చింది. కానీ అదే సమయంలో 216 జాతీయ రహదారి విస్తరణకు నిధులు మంజూరు కావటంతో రక్షణ గోడ నిర్మాణం రహదారి విస్తరణ పనుల్లోకి వెళ్లిందంటూ, ఇరిగేషన్ అధికారులు నిర్మించేందుకు నిరాకరించారు. దీంతో రక్షణ గోడ నిర్మాణం వాయిదా పడింది. కానీ ఇప్పటి వరకు రక్షణ గోడ నిర్మాణం జరగలేదు. ఒకపక్క రహదారి విస్తరణ పనులు సాగుతున్నా రక్షణగోడ నిర్మాణం మాత్రం ప్రారంభానికి నోచుకోలేదు. దీంతో ఎప్పటి మాదిరిగానే సమస్య పునరావృతమవుతోంది. ఇప్పటికే మండలంలో పలు ప్రాంతాల్లో రహదారి కాలువలోకి కుంగిపోగా, మిగిలిన ప్రాంతాల్లోకూడా కుంగేందుకు సిద్ధంగా ఉంది రహదారిపై వాహనదారులు ప్రమాదకర ప్రయాణాలు చేస్తూ, బెంబేలెత్తిపోతున్నారు. దీనిపై సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి, రోడ్డు పూర్తిగా కుంగి ప్రయాణాలకు అటంకం ఏర్పడక ముందే రక్షణ గోడను పూర్తి స్థాయిలో నిర్మించాలని వాహనదారులతో పాటు ప్రజలు కోరుతున్నారు.

పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి



డయల్ 100 కాల్స్‌ను సమీక్షిస్తున్న ఎస్పీ త్రిపాఠి

మచిలీపట్నం-రూరల్ : బాధితులకు సత్వర న్యాయం చేసేందుకు పోలీసు అధికారులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ సర్వేశ్రేష్ఠ త్రిపాఠి అన్నారు. గురువారం జిల్లా కంట్రోల్ రూమ్‌ను ఆకస్మిక తనీఖీ చేశారు. డయల్ 100 కాల్స్‌ను సమీక్షించారు. ఏదైనా దుస్సంఘటన జరిగిన 30 నిమిషాల్లోగా నేర స్థలానికి పోలీసులు చేరుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు, ఘర్షణలు నివారించేందుకు అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు.. కోడి పందాలు, జూదాలు, అక్రమ మద్యం, అక్రమణ ఇసుక రవాణాలు ఆరికట్టాలన్నారు. సంఘ వ్యతిరేక కార్యకలపాలను దృష్టిలో ఉంచుకోవాలని ఆయన హెచ్చరించారు.

సినిమాలు

నటరాజ్	: వైశాఖం
రేవతి	: దువ్వాడ జగన్నాథం
మినీ రేవతి	: అంధగాడు
వినాయక్	: మాయామాల్
సిరికృష్ణ	: గౌతమ్‌నంద
సిరి వెంకట్	: ఫిదా
వెంకటేశ్వర	: నిన్నుకోరి
రామ్‌శాంతి	: బాహుబలి -2
బృందావన్	: పటేల్‌సర్
రామరాజు	: వాసుకి

ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించాలి

మునిసిపల్ చైర్మన్ బాబాప్రసాద్

మచిలీపట్నం టౌన్: ప్రతిభ గల పేద విద్యార్థులను ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించగలుగుతారని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అన్నారు.

కాలేఖాన్‌పేట జి.వి.ఎస్.ఆర్.మునిసిపల్ హైస్కూల్‌లో గురువారం పేద విద్యార్థులకు బాబాప్రసాద్ నగదు బహుమతులు అందించారు. శివసాయి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టెన్త్‌లో అధిక మార్కులు సాధించిన బి.హేమ బిందుకు రూ.10 వేలు, టి.దీప్తికి రూ.10 వేలు, ఎన్.శరణ్యకు రూ.5 వేలు అందజేశారు. ఈ సందర్భంగా బాబా ప్రసాద్ మాట్లాడుతూ, పురపాలక సంఘ పాఠశాల్లో గణనీయంగా 92 శాతానికి ఉత్తీర్ణతా శాతం పెరిగిందన్నారు. రుస్తుంబాదా బాలికల పాఠశాల విద్యార్థిని 10 జీపీఏ సాధించి సీఎం చంద్రబాబు, అప్పటి కేంద్రమంత్రి వెంకయ్యనాయుడు చేతులమీదుగా ప్రతిభా పురస్కారాలు అందుకున్నారన్నారు. ఈ ఏడాది విద్యార్థులు ఆశించిన లక్ష్యాలను సాధించేందుకు కష్టపడి చదవాలన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ఉచిత పుస్తకాలు, మధ్యాహ్న భోజనం పథకాలను వినియోగించుకోవాలన్నారు. కాలేఖాన్‌పేట ఆటస్థలాన్ని మెరుగుపరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల సూపర్‌వైజర్ యు.శ్రీనివాసరావు, హెచ్ ఎం.శోభారాణి, టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి పిప్పళ్ల వెంకట కాంతారావు, ట్రస్టు ప్రతినిధులు పి.రామలింగేశ్వరశర్మ, బాలసూర్యప్రకాశరావు, బి.కోదండరామశర్మ పాల్గొన్నారు.



మెరిట్ విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తున్న మునిసిపల్ చైర్మన్ బాబాప్రసాద్



11వ వార్డులో కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న బాబా ప్రసాద్

రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తాం

మచిలీపట్నం టౌన్: బందరు పట్టణాభివృద్ధికి సీఎం చంద్రబాబు రూ.40 కోట్లు మంజూరు చేశారని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అన్నారు. 11వ వార్డులో కల్వర్టు నిర్మాణానికి గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా డ్రెయిన్లలో సిల్టు తీయిస్తున్నామన్నారు. సీఎం నిధులతో రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. కౌన్సిలర్ కాగిత జవహర్‌లాల్, టీడీపీ నాయకులు అమీర్, బోలెం హరిబాబు, అడపా రత్నాకరరావు, వంకా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



దోమల మందు స్ప్రే చేయిస్తున్న తాళ్లపాలెం సర్పంచి వాలిశెట్టి రవిశంకర్

పరిసరాల శుభ్రతతో దోమల నివారణ

సర్పంచ్ వాలిశెట్టి రవిశంకర్

మచిలీపట్నం-రూరల్: పరిసరాల శుభ్రతతో దోమలను నివారించగలుగుతామని తాళ్లపాలెం గ్రామ సర్పంచ్ వాలిశెట్టి రవిశంకర్ అన్నారు. మండల పరిధి తాళ్లపాలెంలో గురువారం దోమల నివారణ కార్యక్రమంలో భాగంగా మాలాథిన్, తదితర మందులను గృహలు, డ్రెయిన్లలో పిచికారి చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే దోమలు పెరగకుండా నివారించవచ్చునన్నారు. గ్రామంలో ఖాళీ కొబ్బరి బొండాలు, మురికి గుంటలు లేకుండా, నీరు నిల్వ లేకుండా చేసుకోవాలన్నారు. ప్రజలు సహకరించి చెత్తా చెదారాలను ఎక్కడపడితే అక్కడ పడవేయవద్దని అన్నారు.

దీని వల్ల వర్షాలు కురిసినప్పుడు పరిసరాలు అపరిశుభ్రంగా అవుతాయన్నారు. పంచాయతీలోని శివారు గ్రామాల్లో దోమల నివారణ కార్యక్రమం చేపట్టారు. గ్రామ కార్యదర్శి రాధాకృష్ణ పాల్గొన్నారు.

చిన్నారులకు టీకాలు వేయించండి

మచిలీపట్నం-రూరల్: చిన్నారులను తట్టు, పొంగు వ్యాధుల నుంచి రక్షించేందు మీజిల్స్ రూబెల్లా టీకాలను అందించాలని 10 వార్డు కౌన్సిలర్ షేక్ గౌసియా బేగం అన్నారు. వార్డులో గురువారం పిల్లలకు టీకాలు వేశారు. గౌసియా బేగం మాట్లాడుతూ, ఒక డోసు 1,500 రూపాయల ఖర్చుతో చిన్నారులకు ఈ వ్యాధులు సోకకుండా ప్రభుత్వం టీకాలను అందిస్తోందన్నారు. అంగన్‌వాడీ, పాఠశాలల్లో విద్యార్థులకు టీకాలు వేశారన్నారు. ఎంఆర్ వ్యాక్సిన్లు వేయించి తట్టు, పొంగు వ్యాధులను తరిమి కొట్టాలన్నారు. తల్లిదండ్రులందరూ తమ పిల్లలకు ఈ వ్యాక్సిన్లు వేయించాలన్నారు. డాక్టర్ యార్లగడ్డ బాలసుబ్రమణ్యం, టీడీపీ నాయకులు షేక్ అమీర్ బాషా, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

కొత్తగా కుళాయిలు మంజూరు: చైర్మన్ బాబాప్రసాద్

మచిలీపట్నం టౌన్: పట్టణ ప్రజల అవసరాల మేరకు కొత్తగా తాగునీటి కుళాయిలు మంజూరు చేస్తున్నామని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అన్నారు. 13వ వార్డులో రూ.3.34 లక్షలతో పైపులైన్ల నిర్మాణానికి గురువారం చైర్మన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వార్డులో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అమృత పథకం కింద కొత్తగా 8 ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మిస్తున్నామని, శాశ్వత ప్రాతిపదికన తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని బాబాప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు హసీంబేగ్, బొడ్డు శ్రీనివాసరావు, సలీం తదితరులు పాల్గొన్నారు.



13వ వార్డులో పైపులైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న చైర్మన్ బాబాప్రసాద్

కాపు జేఏసీ నాయకుల నిరసన దీక్ష

మచిలీపట్నం - టౌన్: ముద్రగడ పద్మనాభం పాదయాత్రకు అడ్డుచెప్పవద్దంటూ స్థానిక నిజాంపేట రంగా విగ్రహం వద్ద గురువారం కాపు జేఏసీ నాయకులు నిరసన దీక్ష నిర్వహించారు. స్టీలు పళ్లాలు, గరిటలు మోగిస్తూ నిరసన తెలిపారు. క్యాబినెట్‌లో కాపుల కోటలో పదవులు పొందిన మంత్రులు కాపుల కోసం పోరాటం చేయాలన్నారు. నాయకులు లంకిశెట్టి బాలాజీ, వడ్డీ జితేంద్ర, మిరియాలకాపు నాడు రాష్ట్ర అధ్యక్షుడు గంటా సురేష్, అనుమకొండ రామకృష్ణ, నూకల శేషయ్యనాయుడు, అనుమకొండ కృష్ణ, మత్తి వెంకటేశ్వరరావు, ముచ్చర్ల వెంకటరమణ, సూరిశెట్టి హరికృష్ణ, వన్నెంరెడ్డి శ్రీనివాస్, విన్నకోట సుబ్బారావు, కృష్ణయ్య నిరసన దీక్షలో పాల్గొన్నారు.



నిజాంపేటలో రంగా విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న కాపు జేఏసీ నాయకులు

వరాలు ఇచ్చే తల్లి.. వరలక్ష్మి

నేడు వరలక్ష్మి వ్రతం ● పట్టణంలో ఆలయాలు ముస్తాబు



బందరు త్రిశక్తి పీఠంలో వేంచేసి ఉన్న లక్ష్మీదేవి

మచిలీపట్నం కల్చరల్: శ్రావణమాసంలో ముత్తైదువులు వరలక్ష్మి వ్రతానికి ఎంతో ప్రాధాన్యతనిస్తారు. వరాలిచ్చే వరలక్ష్మీదేవిని శ్రావణమాసంలో రెండో శుక్రవారం అర్చిస్తే విశేష ఫలితాలుంటాయని మహిళల విశ్వాసం. పట్టణంలోని ప్రధాన ఆలయాల్లో లక్ష్మీదేవిని అర్చించేందుకు ఏర్పాట్లు చేశారు.

వ్రతానికి కావాల్సిన సామగ్రి

పసుపు, కుంకుమ, బియ్యంపిండి, వడపప్పునకు పెసరపప్పు, చలిమిడి, పానకానికి బెల్లం, యాలకులు, మిరియాలు అమ్మవారికి 12 గాజులు, వాయనానికి 24 గాజులు, పసుపుకొమ్ములు, అమ్మవారి కలశం వేంచేసేందుకు చిన్న ఆసనం, శక్తికి తగ్గట్టుగా చీర, జాకెట్టు గుడ్డలు, అష్టోత్తరానికి పూలు అమ్మవారి తాంబూలానికి, గణపతి, తాంబూలాలు, వీటిపై కప్పేందుకు కొత్త కలశానికి ఒకటి, మరొక కొబ్బరికాయ, కానిని బియ్యం, 9 తోరాలకు బియ్యం, ఆవుపాలు, పంచామృతాలు, దీపం కుంది, ఆవు నెయ్యి, కర్పూరం, మనం కూర్చునేందుకు పీట, వరలక్ష్మీ వ్రత కథ పుస్తకం, నైవేద్యానికి పిండి వంటలు వగైరాలు ఉంచుకోవాలి.

షోడశోపచార పూజలు చేయాలి. పసుపు గణపతిని ఉంచి ముందుగా పూజించి ఆ తర్వాత వరలక్ష్మీ వ్రతం చేయాలి. తోరాలు ముందుగా తయారు చేసుకోవాలి. వాయనానికి శనగలు, అరటిపళ్ళు, తాంబూలం, దక్షిణ, 9 పూర్ణం బూరెలు ఇస్తారు. లక్ష్మీదేవి రూపును, పూజలో అమ్మవారి వద్ద ఉంచుతారు.

జీవితాంతం చేసుకునే వ్రతం:

విష్ణుభొట్ల సూర్యనారాయణ శర్మ

కొన్ని వ్రతాలకు ఉద్యాపనలు ఉంటాయి. అయితే ముత్తైదువులు జీవితాంతం చేసుకునే వ్రతం వరలక్ష్మీ వ్రతం. శ్రావణ పూర్ణిమ ముందు వచ్చే ఈ శుక్రవారానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. ధనం, ధాన్యం వంటి అష్టైశ్వరాలు వరలక్ష్మీనోము నోస్తే వస్తాయి. సౌమంగళ్యం ఇచ్చే వరలక్ష్మీదేవిని ఈ రోజు అర్చిస్తే విశేష ఫలితాలు ఉంటాయి. వ్రతం పూర్తి చేసే ముందు వ్రత కథ చదివి అక్షింతలు వేయించుకోండి. చారుమతిలాగా ఉన్న దానిలో మహిళలు తృప్తితో వ్రతం చేయాలి. అత్తమామలకు సేవలు చేయాలనే సందేశం ఈ వ్రతం ఇస్తుంది.

పాఠశాలలో రాఖీ పౌర్ణమి వేడుకలు

మచిలీపట్నం-రూరల్: జిల్లా కోర్టు సెంటర్‌లోని నారాయణ టెక్నో స్కూల్‌లో గురువారం రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపల్ కె.వి.సుమంత్ ఆధ్వర్యంలో చిన్నారులు, ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని తెలియజెప్పారు. రాఖీ పౌర్ణమి ప్రాముఖ్యతను చాటేవిధంగా జరిగిన ఈ వేడుకల్లో సురేష్, ప్రతిభ, భరణి, సుభాషిణి, తదితరులు తమ సందేశాలిచ్చారు.

మానవీయ విలువలపై ఉపన్యాసం

మచిలీపట్నం- టౌన్: హిందు కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు శుక్రవారం మానవీయ విలువలు - వృత్తి నైపుణ్యాల అంశంపై ఉపన్యాసాలు ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపల్ వెలగపూడి ఉషారాణి తెలిపారు. ధార్మికవేత్త జ్ఞానేశ్వరశర్మ, దిట్టకవి శ్రీనివాసాచార్యులు ఉపన్యాసిస్తారన్నారు.

రైతుల ముంగిటే సమస్యల పరిష్కారం

ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు

మచిలీపట్నం-రూరల్: మీ ఇంటికి - మీ భూమి కార్యక్రమం ద్వారా ప్రభుత్వం అధికారులను రైతుల వద్దకు తీసుకొచ్చి సమస్యలు పరిష్కరిస్తున్నట్లు ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని నెలకుర్రులో జరిగిన రెవెన్యూ గ్రామ సభలో ఆయన మాట్లాడారు. గత కాంగ్రెస్ హయాంలో దళారుల ప్రమేయంతో పాసు పుస్తకాలు, తదితర రైతు సమస్యలు కాసులతో పరిష్కరించటం జరిగేదన్నారు. ప్రస్తుతం ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చి సమస్యలు పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. రైతులు తమ పొలాలకు సంబంధించి ఖచ్చితమైన పత్రాలు అందిస్తే అధికారులు వెంటనే పరిష్కరిస్తారన్నారు. రెవెన్యూ అధికారులు రైతులను ఇబ్బంది పెడితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. రెండో విడత రెవెన్యూ సభలో దరఖాస్తు చేసుకున్న రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను అందించారు. గ్రామ సభలో 13 మంది రైతులు దరఖాస్తులు అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి వర్కింగ్ ప్రెసిడెంట్ తలారి సోమశేఖరావు, తహసీల్దారు నారదముని, ఆర్ఐ అనురాధ, వీఆర్వోలు పాల్గొన్నారు.



నెలకుర్రు గ్రామసభలో రైతులకు పాసుపుస్తకం అందజేస్తున్న ఎంపీపీ వెంకటేశ్వరరావు



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ నాయకులు, కౌన్సిలర్లు

వచ్చే ఎన్నికల్లో అధికారం చేపట్టడం ఖాయం

వైసీపీ నాయకులు

మచిలీపట్నం-రూరల్: టీడీపీ నాయకులు అన్నట్లుగానే వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తుందని వైసీపీ నాయకులు పేర్కొన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గురువారం పలువురు నాయకులు మాట్లాడుతూ, వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్ష స్థానం కూడా ఉండదంటూ టీడీపీ నాయకులు ఎద్దేవా చేస్తున్నారని, అది నిజంగానే జరుగుతుందని ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్న తమ పార్టీ వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఆ సంగతి తెలిసే టీడీపీ నాయకులు పదేపదే ప్రతిపక్షంలో ఉంటారనే మాట అంటున్నారన్నారు. పేద వారికి రూ.200కు ఇవ్వాల్సిన కుళాయి కనెక్షన్లు అందించలేని మునిసిపల్ ఛైర్మన్ పట్టణంలో అభివృద్ధి చేశామని చెప్పడం మానుకోవాలన్నారు. కోనేరు సెంటర్‌లో 35 లక్షలతో వాటర్ ఫైంటెన్ పనులు చేస్తే నేడు చుట్టూ ఉన్న దిమ్మెలు సైతం పగిలిపోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ సిలార్ దాదా, మేకా భాస్కరరావు, బొర్రా విఠల్, మునిసిపల్ ప్రతిపక్షనేత అచ్చాబా, కౌన్సిలర్లు శీలం బాబ్జీ, మేకల సుబ్బన్న, లంకా సూరిబాబు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల జోలికి పోవద్దు

రామచంద్రపురం (అవనిగడ్డ రూరల్): మాదకద్రవ్యాలకు అలవాటు పడరాదని అవనిగడ్డ సీఐ మూర్తి విద్యార్థులకు సూచించారు. గురువారం రామచంద్రపురం శివారు వలందపాలెంలో మొక్కలు నాటే కార్యక్రమానికి విచ్చేసిన ఆయన పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతో ముచ్చటించారు. ఐటీవల యువత డ్రగ్స్‌ను ఎక్కువగా వినియోగిస్తున్నట్లు తేలతెల్లమవడంతో డ్రగ్స్, మత్తుపదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. తమపై తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టాలన్నారు.



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న వీఆర్వో సంఘ జిల్లా అధ్యక్షుడు కోన ఆంజనేయకుమార్. చిత్రంలో జి.మధుశేఖర్, కృష్ణమోహన్, గంగాధర్

ఆర్డినరీ పింఛన్ స్కీమ్ వర్తింపచేయాలి

వీఆర్వో సంఘ అధ్యక్షుడు ఆంజనేయకుమార్

మచిలీపట్నం - టౌన్: ప్రమోటి వీఆర్వోలకు ఆర్డినరీ పింఛన్ స్కీమ్‌ను వర్తింపచేయాలని వీఆర్వో సంఘం జిల్లా అధ్యక్షుడు కోన ఆంజనేయకుమార్ డిమాండ్ చేశారు. స్థానిక హోటల్‌లో గురువారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వీఆర్ఏలకు 2008లో వీఆర్వోలుగా పదోన్నతులు కల్పించారని, అయితే 2004 సెప్టెంబరు నుంచి సీపీఎస్ పథకాన్ని వీరికి వర్తింపచేయటం దురదృష్టకరమన్నారు. జీవో 39 ప్రకారం కనీసం ఐదేళ్ల సర్వీసు ఉంటేనే వీఆర్వోలుగా పదోన్నతులు కల్పించారన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని, ప్రమోటి వీఆర్వోలకు గత సర్వీసును పరిగణనలోకి తీసుకొని, ఆర్డినరీ పింఛన్ స్కీమ్ వర్తింపచేయాలన్నారు. దీనిపై ప్రాంతీయ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కాకినాడలో తూర్పు గోదావరి జిల్లా, విశాఖపట్నం, విజయనగరం జిల్లాల వీఆర్వోల సమావేశం గత నెల 30న జరిగిందన్నారు. అదే విధంగా ఈనెల 6న విజయవాడలో మాకినేని బసవపున్నయ్య హాల్‌లో కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లాల ప్రాంతీయ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో బందరు డివిజన్ వీఆర్వోల అధ్యక్షుడు ఘంటసాల సీతారామ కృష్ణ మోహన్, కార్యదర్శి జి. మధుశేఖర్, జాయింట్ సెక్రటరీ తూము వెంకటేశ్వరరావు, సంఘ నాయకులు గుమ్మడి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

ఏకీకృత సర్వీసు రూల్స్ వర్తింపచేయాలి

మచిలీపట్నం-రూరల్: పురపాలక సంఘ పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లకు ఏకీకృత సర్వీసు రూల్స్ వర్తింపచేయాలంటూ బందరు మునిసిపల్ కార్యాలయం వద్ద గురువారం ఫ్యాప్టో ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ఎ.ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ, మునిసిపల్ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలన్నారు. యూపీ పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్ల పోస్టులు భర్తీ చేయాలన్నారు. ఆన్‌లైన్‌లో అంతర్ జిల్లా బదిలీలకు అవకాశం కల్పించాలన్నారు. ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.చంద్రశేఖర్, ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, పండిత పరిషత్ జిల్లా అధ్యక్షుడు ఎండి.ఇబాదతుల్లా, పీఆర్టీయూల సంఘం నాయకులు బి.రమేష్ కుమార్, యూటీఎఫ్ కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మునిసిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఫ్యాప్టో నాయకులు


చైనా వస్తువులను బహిష్కరించాలి

మచిలీపట్నం - టౌన్: స్వదేశీ వస్తువులు కొనాలని, చైనా వస్తువులు బహిష్కరించాలని స్వదేశీ జాగరణ్ మంచ్ మచిలీపట్నం శాఖ కన్వీనర్ పంచకర్ల వాసుదేవరావు కోరారు. పరాస్‌పేటలోని ఆర్ఎస్ఎస్ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో వాసుదేవరావు మాట్లాడుతూ, స్వదేశీ వస్తువులు కొంటూ దేశాభిమానం ప్రదర్శించాలన్నారు. పట్టణంలో ఎక్కడ చూసిన చైనా వస్తువులు కనబడుతున్నాయని, వీటిని విక్రయించటం వల్ల భారతీయ ఉత్పత్తులకు ఆదరణ లేకుండా పోతోందన్నారు. హిందూ పీజీ కళాశాల విశ్రాంత డీన్ డాక్టర్ బి.సారంగపాణి చైనా వస్తువులు కొనవద్దని కరపత్రాలను ఆవిష్కరించారు. ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు కె.జగన్నాధరావు, విశ్వనాథ్, ప్రసాద్, అప్పలరాజు, సిహెచ్.రాజు, బీజేపీ పార్లమెంట్ నియోజకవర్గకన్వీనర్ పంతం గజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

రచనలు అంకితం చేసుకున్న కవి స్నేహితులు

మచిలీపట్నం - టౌన్: స్నేహంలోని మాధుర్యం స్నేహితులకే తెలుస్తుంది. ఒకే తల్లి కడుపున పుట్టిన బిడ్డలకన్నా స్నేహితులకే ఎక్కువ విలువ ఇచ్చేవారు ఉన్నారు. బందరులోని ఇద్దరు కవులు తమ స్నేహాన్ని కవిత్వాల రూపంలో చాటిచెప్పుకున్నారు.

జి.సత్యనారాయణ, కొట్టి రామారావు తమ స్నేహానికి గుర్తుగా వారు రాసిన గ్రంథాలను ఒకరికొకరు అంకితం చేసుకున్నారు. వారి స్నేహం స్వర్ణోత్సవ సంవత్సరం సందర్భంగా సత్యనారాయణకు కొట్టి రామారావు 'కాలం వేగానికి కళ్లెం వేద్దాం' అనే పుస్తకాన్ని అంకితం చేశారు. ఆ తరువాత వజ్రోత్సవ సంవత్సరం సందర్భంగా వీరిద్దరు కలిసి, స్నేహానికి వజ్రోత్సవం సంచికను ప్రచురించారు. 1957 నుంచి ఇలా వీరిద్దరి స్నేహం కవిత్వాల రూపంలో వర్ధిల్లుతోంది.



సత్యనారాయణ, రామారావు స్నేహానికి ప్రతీకగా నిలిచిన వజ్రోత్సవ సంచిక

సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

1. ఉప్పులో కరిగి ఉన్న మలినాలను తొలగించడానికి ఉపయోగపడేది?
ఎ) $CaCO_3$ బి) NaOH
సి) $Ca(OH)_2$ డి) $2nCO_3$

2. పరిశుద్ధమైన ఉప్పును పొందడానికి ఉప్పు ద్రావణంలోకి ఏ వాయువును పంపుతారు?
ఎ) Cl_2 బి) H_2 సి) HCl డి) N_2

3. బ్రైన్ ద్రావణం అంటే ....
ఎ) HCl ద్రావణం బి) క్లోరిన్ జలం
సి) బ్లీచింగ్ పౌడర్ డి) Nacl జల ద్రావణం

4. దూది, కాగితం, సిల్కు మొదలైన వాటిని విరంజనం చేయడానికి ఉపయోగించేది?
ఎ) SO_2 బి) Cl_2 సి) $CaOCl_2$ డి) $COCl_2$

5. టియర్ గ్యాస్ రసాయన ఫార్ములా?
ఎ) $COCl_2$ బి) $CHCl_3$ సి) $CaOCl_2$ డి) Cl_3CCNO_2

6. పాస్‌జీన్ రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కార్బోనైల్ క్లోరైడ్
సి) కార్బన్ మోనాక్సైడ్ డి) ఏదీకాదు

7. తడిసిన రంగు పూలను క్లోరిన్ జాడీలో వేస్తే పూలు రంగును కోల్పోతాయి. దానికి కారణం? కోర్లిన్ ఏవిధంగా పనిచేస్తుంది?
ఎ) క్షయకరణి బి) విరంజనకారి
సి) ఉత్ప్రేరకం డి) ఏదీకాదు

8. ఆకుపచ్చ రంగు గల వాయువు?
ఎ) ఫ్లోరిన్ బి) క్లోరిన్ సి) బ్రోమిన్ డి) అయోడిన్

9. ఎముకల్లో ఉండేది?
ఎ) కాల్షియం ఫాస్ఫేట్ బి) కాల్షియం ఫాస్ఫైట్
సి) కాల్షియం హైడ్రాక్సైడ్
డి) కాల్షియం హైపో క్లోరేట్

10. ఫాస్ఫారికామ్లాన్ని దేనిలో కలిపి మట్టి పాత్రలో స్వేదనం చెందిస్తే ఫాస్పరస్ లభిస్తుంది?
ఎ) O_2 బి) C సి) H_2 డి) సల్ఫర్

11. ఫాస్పరస్ ఏ వాసనను కలిగి ఉంటుంది?
ఎ) కుళ్లిన కోడిగుడ్డు బి) ఘాటైన
సి) వెల్లుల్లి డి) అమ్మోనియం

12. ఆకాశంలో మెరుపులు ఏర్పడినప్పుడు వాతావరణంలో విడుదలయ్యే వాయువు?
ఎ) O_2 బి) CO_2 సి) N_2O డి) NO

13. గాలిలో నైట్రోజన్ భారశాతం, ఘన పరిమాణాత్మకత శాతాలు?
ఎ) 3/4, 4/5 బి) 1/5, 1/3
సి) 3/2, 4/3 డి) 1/2, 1/3

14. నైట్రోజన్ ఘనీభవన స్థానం?
ఎ) -210.5°C బి) -33°C
సి) 0°C డి) -330°C

15. జింక్, సల్ఫర్‌లను చీకటిలో నెమ్మదిగా వేడి చేసినప్పుడు ఏ రంగు మంట ఇస్తుంది?
ఎ) పసుపు బి) ఆరెంజ్
సి) ఆకుపచ్చ డి) బంగారు రంగు

16. సల్ఫర్ డై ఆక్సైడ్ గాలి కంటే ఎన్ని రెట్లు బరువైనది?
ఎ) 2 1/2 బి) 1 1/2 సి) 1 డి) 2

17. పెట్రోల్ హైడ్రోజనీకరణ ప్రక్రియను కనుగొన్న శాస్త్రవేత్త?
ఎ) హేబర్ బి) బెర్జిలియస్
సి) కావెండిష్ డి) డాల్టన్

18. ప్రయోగశాలలో సులువుగా ఆక్సిజన్ తయారు చేయడానికి వాడే రసాయనం?
ఎ) KCl బి) KNO_3 సి) $Kmno_4$ డి) $K_2Cr_2o_7$

19. సోడియం లోహాన్ని ఆక్సిజన్‌తో మండిస్తే ఏర్పడే జ్వాల వర్ణం?
ఎ) ఎరుపు బి) ఆకుపచ్చ సి) నీలం డి) బంగారం

20. జుట్టును విరంజనం చేయడానికి వాడే ద్రవం?
ఎ) $Kmno_4$ బి) H_2O సి) H_2O_2 డి) D_2O

21. ఉప్పునీటి ద్రావణాన్ని ఏమని అంటారు?
ఎ) బ్రైన్ ద్రావణం బి) కఠిన జలం
సి) భారజలం డి) ఏదీకాదు

22. నీటిని విద్యుత్ విశ్లేషణం చేస్తే వెలువడే ఆక్సిజన్, హైడ్రోజన్ వాయువుల ఘన పరిమాణాల నిష్పత్తి?
ఎ) 1:2 బి) 1:3 సి) 1:1 డి) 2:3

23. కాస్టిక్ సోడా అంటే?
ఎ) సోడియం కార్బోనేట్ బి) సోడియం బైకార్బోనేట్
సి) సోడియం హైడ్రాక్సైడ్ డి) సోడియం క్లోరైడ్

24. లెడ్ పెన్సిల్‌లో ఉండే నల్లని భాగం?
ఎ) లెడ్ బి) గ్రాఫైట్ సి) సీసం డి) జింక్

25. కింది వాటిలో ద్రవరూపంలో ఉండే లోహం?
ఎ) వెండి బి) బంగారం సి) ప్లాటినం డి) పాదరసం

26. కింది వాటిలో వాయువు కానిది?
ఎ) CO_2 బి) SO_2 సి) O_2 డి) Br_2

27. ఉప్పు, కర్పూరంల మిశ్రమాన్ని ఏ పద్ధతి ద్వారా వేరు చేస్తారు?
ఎ) బాష్పీభవనం బి) ద్రవీభవనం
సి) ఉత్పతనం డి) సంఘననం

28. ఘన పరిమాణాత్మకంగా గాలిలో ఎంత ఆక్సిజన్ ఉంటుంది?
ఎ) ఒకటో వంతు బి) రెండో వంతు
సి) ఐదో వంతు డి) నాలుగో వంతు

29. దుక్క ఇనుము లేదా పోత ఇనుములో కార్బన్ శాతం ఎంత?
ఎ) 3.4% బి) 2.0% సి) 8.0% డి) 1.2%

30. పొటాషియం లాటిన్ పేరు?
ఎ) నేట్రియం బి) కాలియం
సి) భాస్వరం డి) గంధకం

31. రుణ ధృవ కిరణాలను కనిపెట్టింది?
ఎ) జె.జె.థామ్సన్ బి) న్యూటన్
సి) జె.చాడ్విక్ డి) సోమర్‌ఫీల్డ్

32. అత్యధికంగా చొచ్చుకొని పోయే కిరణాలు?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) ఏదీకాదు

33. ఆహార పదార్థాలను నిల్వ చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) ఎసిటికామ్లం బి) సిట్రికామ్లం
సి) బోరికామ్లం డి) బెంజొయికామ్లం

34. కింది వాటిలో అత్యంత చల్లబరిచిన పదార్థం?
ఎ) పాదరసం బి) ఐస్‌క్రీం సి) టెఫ్లాన్ డి) గ్లాస్

35. సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?
ఎ) సున్నపురాయి బి) కాల్షియం
సి) మెగ్నీషియం డి) అల్యూమినియం

36. మరకతం సాధారణ రంగు?
ఎ) పసుపుపచ్చ బి) ముదురు ఆకుపచ్చ
సి) ప్రష్యన్ నీలం డి) ఊదా రంగు

37. రేడియోథెరపీ పద్ధతిలో కోబాల్ట్-60 ఏ కిరణాలను విడుదల చేస్తుంది?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) X - కిరణాలు

38. తెల్ల స్పిరిట్ రసాయన నామం?
ఎ) పెట్రోలియం హైడ్రోకార్బన్‌ల మిశ్రమం
బి) శుభ్రపరచిన ఈథనాల్
సి) సంపూర్ణ ఈథైల్ ఆల్కహాల్
డి) డినేచర్డ్ ఆల్కహాల్

39. భారతదేశంలో ఏ రాష్ట్రం నికోటిన్, పొగాకు కలిగి ఉన్న పదార్థాలను పూర్తిగా నిషేధించింది?
ఎ) హర్యానా బి) ఉత్తరప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్

40. చల్లని నీటితో తీవ్రంగా ప్రతి చర్య జరిపే లోహం ?
ఎ) కాల్షియం బి) సోడియం
సి) మెగ్నీషియం డి) పొటాషియం

41. మానవ మూత్రపిండాల్లోని రాళ్లలో కనిపించే ప్రధానమైన రసాయన సమ్మేళనం?
ఎ) యూరికామ్లం బి) కాల్షియం ఆక్సలేట్
సి) కాల్షియం ఆక్సైడ్ డి) కాల్షియం క్లోరైడ్

42. జాతీయ పోషకాహార సంస్థ ఎక్కడుంది?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) హైదరాబాద్ డి) ఢిల్లీ

43. అంటుకోని వంటపాత్రలను దేనితో పూత పూస్తారు?
ఎ) సిలికాన్ బి) పి.వి.సి సి) గ్రాఫైట్ డి) టెఫ్లాన్

44. కింది వాటిలో సులభంగా లభించని లోహం?
ఎ) రేడియం బి) వెండి సి) స్ట్రాన్షియం డి) పాదరసం

45. సున్నపు నీరు రసాయనిక పేరు?
ఎ) కాల్షియం సల్ఫేట్ బి) కాల్షియం హైడ్రాక్సైడ్
సి) కాల్షియం కార్బోనేట్ డి) కాల్షియం ఆక్సైడ్

46. వేసవి ద్రవం అని ఏ మూలకానికి పేరు?
ఎ) గాలియం బి) థాలియం
సి) రేడియం డి) పోలోనియం

47. పెట్రోల్‌కు ప్రతి విస్ఫోటనకారిగా కలిపే పదార్థం?
ఎ) కార్బన్ మోనాక్సైడ్ బి) టెట్రా ఈథైల్‌లెడ్
సి) ఆల్కహాల్ డి) ఏదీకాదు

48. ఎల్‌పిజి లీకేజిని గుర్తించడానికి కలిపే పదార్థం?
ఎ) మిథైల్ లెడ్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథైల్ మెర్కప్టాన్ డి) క్లోరాల్ హైడ్రేట్

49. కింది వాటిలో అత్యధిక కఠినమైన లోహం?
ఎ) టంగ్‌స్టన్ బి) వెండి సి) ఇత్తడి డి) ఉక్కు

సమాధానాలు

1) సి	8) బి	15) సి	24) బి	33) డి	42) సి
2) బి	9) ఎ	16) ఎ	25) డి	34) డి	43) డి
3) డి	10) బి	17) బి	26) డి	35) డి	44) ఎ
4) సి	11) సి	18) సి	27) సి	36) బి	45) బి
5) డి	12) డి	19) డి	28) సి	37) సి	46) ఎ
6) బి	13) ఎ	20) సి	29) ఎ	38) ఎ	47) బి
7) బి	14) ఎ	21) ఎ	30) బి	39) ఎ	48) సి
		22) సి	31) ఎ	40) బి	49) ఎ
		23) సి	32) సి	41) బి	

ఉద్యోగాలు

టిఎంఆర్‌బి

తమిళనాడు మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్- తాత్కాలిక ప్రాతిపదికన కింది విభాగాల్లో **అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 106**

విభాగం: హోమియోపతి **ఖాళీలు:** 4
అర్హత: ఆగస్టు 2 నాటికి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా (ఎఫ్.ఎఫ్/ ఎంఎఫ్/ డిఎఫ్ - హోమియోపతి) లేదా వెస్ట్ బెంగాల్‌లోని ప్రముఖ సంస్థల నుంచి డిప్లొమా లేదా హైదరాబాద్‌లోని బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ వారి డిప్లొమా ఇన్ ఇంటిగ్రేటెడ్ మెడిసిన్(హోమియోపతి) లేదా డిగ్రీ + డిప్లొమా లైసెన్స్ సర్టిఫికెట్ (ఆంధ్రా బోర్డ్ ఫర్ ఆయుర్వేద అండ్ హోమియోపతి, హైద్రాబాద్ తదితర సంస్థల నుంచి) లేదా డిప్లొమా(హోమియోపతి మెడిసిన్ అండ్ సర్జరీ) లేదా బిహెచ్‌ఎంఎస్/ ఎంబిఎస్ తదితర కోర్సులు పూర్తిచేసి ఉండాలి.
విభాగం: ఆయుర్వేద **ఖాళీలు:** 1
అర్హత:హెచ్‌పిఐఎం(ఆయుర్వేద)/జిసిఐఎం (ఆయుర్వేద) / ఎల్‌ఐఎం/ బిఎఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.
విభాగం: సిద్ధ **ఖాళీలు:** 101
అర్హత: (హెచ్‌పిఐఎం/ జిసిఐఎం/ ఎండి/ బిఐఎం/ ఎల్‌ఐఎం)(సిద్ధ) లేదా బిఎస్‌ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.
వయసు: 35 ఏళ్లలోపుండాలి
ఎంపిక: అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్ ద్వారా
అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్: అక్టోబరు 8న
పరీక్ష కేంద్రం: చెన్నై **పరీక్ష ఫీజు:** రూ.750
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
ఆఫ్‌లైన్ ఫీ పేమెంట్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24
వెబ్‌సైట్: www.mrb.tn.gov.in

మద్రాస్ ఫెర్టిలైజర్స్

మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ & డిప్లొమా అప్రెంటిస్‌ల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 89
గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ అప్రెంటిసెస్‌లు
ఖాళీలు: 6
విభాగాలు - ఖాళీలు: కెమికల్ ఇంజనీరింగ్ 5, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ 1 **స్టయిపెండ్:** నెలకు రూ.10,000
అర్హత: బిఇ/ బిటెక్(కెమికల్/ ఎలక్ట్రికల్& ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
టెక్నీషియన్(డిప్లొమా) అప్రెంటీసెస్ ఖాళీలు: 45
విభాగాలు - ఖాళీలు: కెమికల్ 13, మెకానికల్ 20, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ 5, సివిల్ 2, ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఇంజనీరింగ్ 5
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా(కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ సివిల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్& కంట్రోల్ ఇంజనీరింగ్) పూర్తిచేసి ఉండాలి.
డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్ అప్రెంటిసెస్
ఖాళీలు: 18
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్
ట్రేడ్ అప్రెంటీస్‌లు **ఖాళీలు:** 20
ట్రేడ్స్ - ఖాళీలు: ఫిట్టర్ 6, టర్నర్ 1, వెల్డర్ 1, ఎలక్ట్రీషియన్ 4, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 4, రిఫ్రిజిరేటర్ & ఎసి మెకానిక్ 1, మెకానిక్ మోటార్ వెహికిల్ 1, మెకానికల్ డీజిల్ 1, డ్రాఫ్ట్స్‌మన్ మెకానిక్ 1
అర్హత: సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.8630 (డీజిల్ మెకానిక్ ట్రేడ్‌కు మొదటి ఏడాది రూ.7,666) **ట్రైనింగ్:** ఏడాది
అభ్యర్థులు తప్పనిసరిగా www.mhrdnats.gov.in వెబ్‌సైట్లో రిజిస్టరై ఉండాలి. డిగ్రీ/ డిప్లొమా పూర్తిచేసి మూడేళ్లు నిండకూడదు
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 9
దరఖాస్తు హార్డు కాపీ పంపాల్సిన చిరునామా:
The General Manager - P&A, Madras Fertilizers Limited, Post Bag No - 2, Manali, Chennai- 600068
వెబ్‌సైట్: www.madrasfert.nic.in

ప్రవేశాలు

ఎన్‌ఐఇఎల్‌ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మే షన్ టెక్నాలజీ (ఎన్‌ఐఇఎల్‌ఐటి)- పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: విఎల్‌ఎస్‌ఐ& ఎంబెడెడ్ హార్డ్‌వేర్ డిజైన్, ఎలక్ట్రానిక్ సిస్టం డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్
కోర్సు వ్యవధి: 24 వారాలు
అర్హత: బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ
కోర్సు ప్రారంభం: ఆగస్టు 21
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు

బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ దూరవిద్యా విభాగం- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్), ఏడాది పీజీ డిప్లొమా(హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంటెలెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా / కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా & సైబర్ ఫోరెన్సిక్స్)
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nis.ac.in

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

స్నేహాలయ, లక్ష్మీ తులసి రాఘవమ్మ మెమోరియల్ ట్రస్ట్‌లు సంయుక్తంగా మండలంలోని నాచుగుంట, బాసినపాడు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను పంపిణీ చేశారు. ట్రస్ట్ చైర్మన్ కాగిత అమర్‌నాథ్ ఆధ్వర్యంలో విధ్యార్థులకు కావాల్సిన బుక్స్‌ను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్థులు, పాల్గొన్నారు. **- బంటుమిల్లి**



'మీఇంటికి మీభూమి' సద్వినియోగం చేసుకోండి



తరకటూరులో దరఖాస్తులను పరిశీలిస్తున్న తహసీల్దార్ రోజా

పెడన రూరల్: ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ అధికారులే ప్రజల వద్దకు వచ్చే కార్యక్రమమే 'మీఇంటికి మీభూమి' అని తహసీల్దార్ ఎం.వి.సత్యనారాయణ అన్నారు. గురువారం కాకర్లమూడి, సింగరాయపాలెం గ్రామాల్లో మీఇంటికి మీభూమి కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా తహసీల్దార్ సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు తమ భూముల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, ఇటువంటి కార్యక్రమాల ద్వారా సమస్యలను పరిష్కారం చేసుకోవాలన్నారు. ఇప్పటి వరకు 358 మంది తమ భూసమస్యల పరిష్కారానికి దర ఖాస్తులు ఇచ్చారన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ అనీల్‌కుమార్, సర్పంచ్‌లు మద్దంశెట్టి వాకాలరావు, దాసరి నాగజ్యోతి, వల్లభ అర్జునరావు, కార్యదర్శులు ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

● **గూడూరు:** రైతుల భూ సమస్యల పరిష్కారం కోసమే మీఇంటికి మీభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నామని తహసీల్దార్ పెద్ది రోజా అన్నారు. గురువారం మండల పరిధిలోని తరకటూరు, మద్దిపట్ల గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు.

ఈసందర్భంగా తరకటూరులో 11 మంది, మద్దిపట్ల గ్రామంలో మరో ముగ్గురు రైతులు దరఖాస్తులను అందించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాసరావు, సర్పంచ్‌లు జిన్నబత్తిన వెంకటేశ్వరరావు, బత్తిన కృష్ణ, ఇన్‌చార్జ్ ఎమ్డీవో ఫణికుమారి, వీఆర్వో భద్రం, దేవాదాయశాఖ మేనేజర్ జక్క ధర్మరాయుడు, తదితరులు పాల్గొన్నారు.



బంటుమిల్లి ప్రధాన పంట కాల్వను పరిశీలిస్తున్న తహసీల్దార్ శేఖర్‌రావు

పంట కాల్వ పరిశీలన

బంటుమిల్లి: స్మార్ట్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ డి.వి. శేఖర్‌రావు గురువారం బంటుమిల్లి ప్రధాన పంటకాల్వను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ శివారు మండలమైన బంటుమిల్లి, కృత్తివెన్నులకు చెందిన రైతులు నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న నేపథ్యంలో జిల్లాస్థాయి అధికారులు జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు, అడిషనల్ జాయింట్ కలక్టర్ మార్కండేయులు, ఆర్డీవో సాయిబాబులు కాల్వను పరిశీలించినట్లు తెలిపారు. త్వరలో బంటుమిల్లి కాల్వకు నీరు విడుదల కానున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో వీఆర్‌వోలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ సరిహద్దుల్లో బ్రాందీ షాపు పెట్టొద్దు

● నిర్వాహకులతో గ్రామస్థుల వాగ్వాదం

గూడూరు: మాగ్రామ సరిహద్దుల్లో బ్రాందీ షాపు పెట్టవద్దంటూ, మండల పరిధిలోని కోకనారాయణపాలెం గ్రామస్థులు బ్రాందీషాపు నిర్వాహకులతో వాగ్వాదానికి దిగారు. గూడూరు కోకనారాయణపాలెం రోడ్డు మార్గంలో గూడూరు శివారులో మద్యం షాపు వేలం దక్కించుకున్న నిర్వహకులు షాపు నిర్మాణ పనులను ప్రారంభించారు. దీంతో స్థానికులు సర్పంచ్ సురేష్‌తో కలిసి, నిర్మాణ పనులను అడ్డుకున్నారు. కూలీనాలి చేసుకొనేవారందరూ మద్యం షాపువద్ద తిష్ఠ వేస్తున్నారని వాపోయారు. దీనిపై నిర్వహకులు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం షాపును ఏర్పాటు చేస్తున్నామని, సహకరించాలని కోరారు. దీంతో గ్రామస్థులు అధికారులతోనే మాట్లాడతామని, అప్పటి వరకు షాపు నిర్మాణం నిలివేయాలని మొండిపట్టు పట్టడంతో నిర్వాహకులు పనులను తాత్కాలికంగా నిలిపివేశారు.



గూడూరు కెఎన్ పాలెంలో నిర్మాణంలో బ్రాందీషాపు



మాట్లాడుతున్న ఎమ్డీవో కళావతి

క్రీడలతోనే ఉల్లాసం

బంటుమిల్లి: విద్యార్థులు ఆరోగ్యవంతంగా, ఉల్లాసంగా ఉండాలంటే క్రీడలు తప్పనిసరని ఎమ్డీవో కళావతి అన్నారు. గురువారం ఎంఆర్‌సి భవనంలో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. కళావతి మాట్లాడుతూ విద్యార్థుల క్రీడానైపుణ్యానికి పాఠశాలల్లోనే ఆటలు ఆడించాలన్నారు. అనంతరం విద్యార్థులకు ఆట వస్తువులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంఈవో ప్రసాద్, ఉపాధ్యాయులు, సీఆర్‌పీ నాగబాబు, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రజల్లో చైతన్యం తేవాలి

పెడన రూరల్: గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, మండల ప్రత్యేకాధికారి పి.ఎస్.ఎ.ప్రసాద్ అన్నారు. గురువారం స్మార్ట్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా పెనుమల్లి గ్రామంలో పర్యటించారు. పాఠశాలలో విద్యాభోదన విధానాన్ని పరిశీలించి, మరుగుదొడ్లను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఆహార పదార్థాలను రుచి చూసి, మెరుగైన వంటకాలను వండాలన్నారు. ఈకార్యక్రమంలో ఈవోఆర్డీ హరినాథ్‌బాబు, సర్పంచ్ వీరవెంకట్రావు, తులసీబాల, మీరా, తదితరులు పాల్గొన్నారు.



ప్రధానోపాధ్యాయుడికి సన్మానం

మండల పరిధిలోని మణిమేశ్వరం పంచాయతీలోని లేళ్ళగూడెం ఎంపీయూపీ ప్రధానోపాధ్యాయుడు సంతోష్‌కుమార్‌ను గురువారం ఘనంగా సన్మానించారు. గత కొంతకాలంగా పాఠశాలలో పనిచేస్తూ సంతోష్‌కుమార్ బదిలీ అయ్యారు. గ్రామ సర్పంచ్ దింట కుర్తి మధుసుదనరావు, ఎంఈవో కె.ఎస్.వి.ప్రసాద్, న్యాయవాది భూపతి రాంబాబు, దోన్స్‌కుమార్‌లు ఘనంగా సన్మానించారు. అలాగే గ్రామ ప్రముఖులు, న్యాయవాది భూపతి రాంబాబు సహాయంతో పాఠశాలకు గ్యాస్ పొయ్యిని పంపిణీ చేశారు. **- బంటుమిల్లి**

ప్రజల చెంతకు అధికారులు



మాట్లాడుతున్న తహసీల్దార్ భరత్‌రెడ్డి

కృత్తివెన్ను: 'మీఇంటికి మీభూమి'తో అధికారులంతా ప్రజల చెంతకు వస్తున్నారని, ఈఅవకాశంతో రైతులు తమ భూసమస్యలను పరిష్కరించుకోవాలని తహసీల్దార్ భరత్‌రెడ్డి అన్నారు. గురువారం లక్ష్మీపురం గ్రామంలో మీఇంటికి మీభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఈకార్యక్రమం ద్వారా రైతులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఎమ్డీవో రత్నగిరిరావు, సర్పంచ్ దాసరి భాగ్యలక్ష్మీ, ఎంపీటీసీ సభ్యురాలు మన్నె మౌనిక, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో వర్క్‌షాపు

మారుతున్న సాంకేతిక విధానాలకు అనుగుణంగా విద్యార్థుల్లో అవగాహన పెంపొందించటమే ముఖ్య ఉద్దేశ్యమని నందమూరు శ్రీవాసవి ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ కాకి కుమార్‌బాబు అన్నారు. సాఫ్ట్‌వేర్ రంగంలో నూతన ఒరవడికకు అనుగుణంగా కంప్యూటర్ సైన్స్ విధ్యార్థులకు మూడు రోజులు శిక్షణ తరగతులు నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన స్మార్ట్ బ్రిగ్స్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ బిజినెస్ మేనేజర్ అహ్మద్ నజీర్ మాట్లాడుతూ ఇంటర్‌నెట్ ఆఫ్ థింక్స్ అండ్ ఇట్స్ ఆప్లికేషన్ ద్వార సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను విద్యార్థులకు మూడు రోజులు శిక్షణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో క్రాంతికుమార్, శివరామయ్య, ప్రిన్స్‌పల్ ఎ.బి.శ్రీనివాసరావు, హెచ్‌వోడి ఎస్.వి.సి.గుప్త, డైరెక్టర్లు దూసపాటి బాబా, తమ్మన సాయి, తదితరులు పాల్గొన్నారు. **- పెడన రూరల్**

8 నుంచి కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

బంటుమిల్లి: మండలంలోని వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాలు అందించేందుకు ఇంటర్వ్యూ తేదీలను ఖరారు చేసినట్లు ఎమ్డీవో కళావతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2017-18 సంవత్సరానికి గాను, వివిధ బ్యాంకులు అందించే రుణాలకు అభ్యర్థులను ఎంపిక చేయటానికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామన్నారు. ఆగస్టు 8వ తేదీన పెదతుమ్మిడి ఇండియన్ బ్యాంకు, కేడీసీసీ బ్యాంకు, 9న చినపాండ్రక ఎస్‌బీఐ, 10న బంటుమిల్లి ఎస్‌బీఐ, సప్తగిరి బ్యాంకు, 11న ముంజులూరు ఎస్‌బీఐ, భాస్కరరావు పేట ఇండియన్ బ్యాంకు, 16న బంటుమిల్లి ఆంధ్రాబ్యాంకుల్లో దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు ఆయా తేదీల్లో ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు. అభ్యర్థులు రేషన్, ఆధార్, కుల ధృవీకరణ పత్రాలతో మండల పరిషత్ కార్యాలయానికి రావాలన్నారు.

మైనర్ల వివాహం నిలిపివేత - తల్లిదండ్రులకు, పిల్లలకు కౌన్సెలింగ్

నందివాడ : మైనర్ల వివాహాన్ని ఐసీడీఎస్ అధికారులు గురువారం నిలుపుదల చేశారు. జనార్దనపురం గ్రామానికి చెందిన బాలుడు రాచకొండ దుర్గామల్లేశ్వరరావు, పెదపారుపూడి మండలం దోసపాడుకు చెందిన బాలిక చాపరాల మేఘనకు గురువారం జనార్దనపురంలో వివాహానికి ఏర్పాట్లు చేశారు. విషయం తెలుసు కున్న ఐసీడీఎస్ అధికారులు, సీడీపీవో సముద్రవేణి, ఏసీడీపీవో అంకమాంబ, సూపర్‌వైజర్ శివనాగమణి, ఏఎస్సై కృష్ణ పోలీసు సిబ్బంది వెళ్ళి నిలుపుదల చేశారు. తల్లిదండ్రులతో మాట్లాడి పిల్లలకు కౌన్సెలింగ్ ఇచ్చారు. మైనార్టీ తీరే వరకూ పెళ్లి చేయబోమంటూ లిఖిత పూర్వకంగా లేఖ రాసి ఇచ్చారు.

మహిళల అర్థికాభివృద్ధికి పెద్దపీట

గుడివాడ టౌన్ : మహిళల అర్థికాభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. ఏలూరు రోడ్డులోని వేంకటేశ్వర ఫంక్షన్‌హాల్‌లో తెలుగు మహిళ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం నిర్వహించారు. రావి మాట్లాడుతూ పూర్తి స్థాయిలో పట్టణ మహిళా కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి మహిళను లక్షాధికారిని చేయాలనే సంకల్పంతో చంద్రబాబు పని చేస్తున్నారన్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో తీసుకెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ టీడీపీ అంటేనే బడుగు, బలహీన వర్గాల పార్టీ అన్నారు. మహిళలకు రాజ్యాధికారం దక్కాలనే ఉద్దేశ్యంతో రిజర్వేషన్‌ల ద్వారా రాజ్యాంగ పదవులు దక్కే అవకాశం కల్పించారన్నారు. పాత మున్సిపల్ కార్యాలయాన్ని స్త్రీశక్తి భవన్‌గా తీర్చిదిద్ది మహిళలకు అన్ని రంగాల్లో శిక్షణ ఇప్పించి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. తూర్పుకృష్ణా డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ మాట్లాడుతూ, మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్ళడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని చెప్పారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను సభకు పరిచయం చేసి ప్రతిజ్ఞ చేయించారు. తెలుగు మహిళా పట్టణ విభాగ అధ్యక్ష, కార్యదర్శులుగా యార్లగడ్డ సుధారాణి, గొర్ల శ్రీలక్ష్మి, ఉపాధ్యక్షులుగా ఝాన్సి, సుంకర ప్రమీలారాణి, కార్య నిర్వాహక కార్యదర్శులుగా వేమూరి సుజిత, ఇమాంబి, సహాయ కార్యదర్శులుగా మల్లవల్లి సూర్యలక్ష్మి, దొడ్డవరపు కిరణ్‌కుమార్‌లతో పది మందిని నూతన కమిటీ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయించారు. పట్టణ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, కౌన్సిలర్లు వసంతవాడ దుర్గారావు, మేరుగు మరియకుమారి, బొడ్డు శివశ్రీ, కాటి విశాలి, శొంఠి రామకృష్ణ, కె రామ లింగేశ్వరరావు, జిల్లా పార్టీ ప్రచార కార్యదర్శి అంగడాల సతీష్, తంగిరాల మోహన్‌దాస్ పాల్గొన్నారు.


నూతన కమిటీతో ప్రతిజ్ఞ చేయిస్తున్న మాజీ ఎమ్మెల్యే రావి, యలవర్తి

దళారులను నమ్మి మోసపోవద్దు

ప్రధానమంత్రి ఆవాస్ యోజన, హౌస్‌ఫర్ ఆల్ స్కీమ్‌లో ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు మున్సిపల్ కమిషనర్, గుడివాడ పేరున బ్యాంక్ డీడీలు తీసి నేరుగా మున్సిపల్ కార్యాలయంలోని టౌన్‌ప్లానింగ్ సెక్షన్ లో అధికారికి అందచేసి రశీదులు పొందాలని చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు చెప్పారు. మూడు కేటగిరీలుగా లబ్ధిదారులు ఎంపికయ్యారని, మొదటి కేటరీ 40 మంది, రెండో కేటగిరీలో 450 మంది, మూడో కేటగిరీలో 2,860 మంది లబ్ధిదారులు ఎంపికయ్యారన్నారు. డిపాజిట్ సొమ్ము డీడీ తీసి మున్సిపల్ కార్యాలయంలోని టౌన్ ప్రాజెక్ట్‌కు ఇవ్వా లన్నారు. సకాలంలో డీడీ అందించకపోతే టైప్-2, టైప్-3 లబ్ధిదారులగా మార్చడం జరుగు తుందన్నారు. త్వరలో రెండో దశలో 3,064 మందికి, మూడో దశలో మరో 3,500 మందికి మొత్తం 9,500 ఇళ్ల మంజూరుచేయడం జరుగుతుందన్నారు. అర్హు లందరికీ ఇళ్ళ ప్లాట్లు కేటాయిస్తామని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.


దివ్యాంగులను పాఠశాలలో చేర్చుకుంటున్న ప్రధానోపాధ్యాయుడు రత్నారావు

దివ్యాంగులను ఆదరించాలి

గుడివాడ (రాజేంద్రనగర్) : దివ్యాంగులను ఆదరించి సకలాంగులతో కలిపి విద్యలో ముందుకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఏజీకే మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.వై.రత్నారావు అన్నారు. ఏజీకే పాఠశాలలో కొత్త దేవేంద్ర సాయి, కూరాళ్ళ మురళీసాయి, కఠారి అఖిల అనే దివ్యాంగులకు గురువారం ఆరో తరగతిలో ప్రవేశానికి అర్హత కల్పించారు. టీచర్లు ఎంకె నీలాంబరం, రాములు హెచ్ఎంకు, పీఈటీ ఉమకు కృతజ్ఞతలు తెలిపారు. రత్నారావు మాట్లాడుతూ దివ్యాంగుల హక్కులు కాపా డడం సామాజిక బాధ్యత అన్నారు. విలీన విద్యతో వారిలో విద్యాభివృద్ధి సాధ్యమవుతుందని, అందువల్లే పాఠశాలలో చేరే అవకాశం కల్పిం చామన్నారు.

చంద్రాలలో మధ్యాహ్న భోజనం పరిశీలన



గుడ్లవల్లేరు : చంద్రాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని గురువారం స్మార్ట్ విలేజ్ బృందం పరిశీలించింది. ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో మూడు రోజులు కోడిగుడ్లను అందిస్తోంది. గురువారం కూడా చంద్రాల పాఠశాలలో కోడిగుడ్డు పిల్లలకు వండి పెట్టడాన్ని అధికారులు పరిశీ లించారు. భోజనం నాణ్యత రుచి చూశారు. సర్పంచ్ దేవకరుణ, సెక్రెటరీ సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వడ్లమన్నాడు రెవెన్యూసభలో 112 అర్జీలు

గుడ్లవల్లేరు : వడ్లమన్నాడులో గురువారం రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. పట్టాదారు పాస్‌పుస్తకాల కోసం, మార్పులు, చేర్పుల కోసం, కౌలు రైతు గుర్తింపుకార్డుల కోసం 112 మంది అర్జీలు పెట్టుకున్నారు. అక్కడిక్కడే తొమ్మిది మంది రైతులకు కౌలు రైతు గుర్తింపుకార్డులను, ఐదుగురికి పట్టాదార్ పాస్‌పుస్తకాలను అందజేశారు. గుడివాడ ఆర్డీవో చక్రపాణి, జడీ వైస్ చైర్మన్ శాయన పుష్పావతి, ఎంపీపీ కొసరాజు విజయభారతి, తహసీల్దార్ స్వర్ణమేరి, డిప్యూటీతహశీల్దార్ కనకదుర్గ, ఆర్ఐ సురేంద్ర, వీఆర్వో భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు తట్టు, రుబెల్లా నిరోధక వ్యాక్సిన్


ఎస్సీఆర్ఎం హైస్కూల్‌లో విద్యార్థులకు ఎంఆర్ టీకా వేస్తున్న వైద్యులు

గుడ్లవల్లేరు : మండలంలోని గుడ్లవల్లేరు, పోలిమెట్ల గ్రామాల్లోని పిల్లలకు గురువారం తట్టు, రుబెల్లా నిరోధక వ్యాక్సిన్ వేశారు. గుడ్లవల్లేరు ఎస్సీఆర్ఎం హైస్కూల్‌లో, పోలిమెట్ల ఎంపీపీ పాఠశాలలో ఈ వ్యాక్సిన్ వేశారు. గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముప్పిరిశెట్టి ఉమాశంకర్, కార్యదర్శి ఈడ్పుగంటి ప్రసాద్, గుడ్లవల్లేరు పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ చాపరాల రాజేశ్వరరావు, పోలిమెట్ల సర్పంచ్ అట్లూరి పద్మావతి, సెక్రెటరీ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్ ఎదుట బెల్టుషాపు నిర్వాహకుల బైండోవర్

'బెల్టు'కు మద్యం సరఫరా చేస్తే లైసెన్స్ రద్దు

గుడ్లవల్లేరు : బెల్టు షాపులకు మద్యం సరఫరా చేస్తే లైసెన్స్ రద్దు చేసి షాపులను మూసి వేస్తామని వైన్‌షాపుల యజమానులకు గుడివాడ ఎక్సైజ్ ఎస్సై బి.వెంకటలక్ష్మి హెచ్చరించారు. గుడివాడ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో బెల్టుషాపులు నిర్వహిస్తున్న 111 మందిని బైండోవర్ చేశామన్నారు. 11 మందికి రిమాండ్ విధించారన్నారు. బెల్టుషాపులు నిర్వహించిన ఎనిమిది మందిని గురువారం తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. రెవెన్యూ శాఖ గ్రామ సభల్లో పాల్గొని బెల్టు షాపుల గురించి ప్రజలను చైతన్యవంతుల్ని చేశామని చెప్పారు. బెల్టుషాపులు నిర్వహిస్తే 944090 2447, 08674-244310 ఫోన్ తెలియజేయాలన్నారు.


గుడ్లవల్లేరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో హౌసింగ్ గ్రామసభ

అర్హులందరికీ ఇళ్లు, స్థలాలు మంజూరు

గుడ్లవల్లేరు : అర్హులైన వారందరికీ ఇంటి స్థలం కేటాయించి పక్కా గృహాలు నిర్మించడం జరుగుతుందని గుడ్లవల్లేరు సర్పంచ్ వల్లభనేని వెంకట సుబ్బారావుచౌదరి అన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం హౌసింగ్ గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలో నివాస గృహాల కోసం 1600 మంది అభ్యర్థులు అర్జీలు పెట్టుకొన్నారు. అర్హుల విషయమై ఈ సమావేశంలో చర్చించారు. ఎంపీపీ కొసరాజు విజయభారతి, ఎంపీడీవో ఎ.వి.రమణ, హౌసింగ్ ఏఈ నిరీక్షణరావు, కార్యదర్శి జీటీవీ రమణ, సూరపనేని పరంధామయ్య తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

టమోట	54					చేమదుంప	24
వంకాయ	14					కంద	28
బీర	18					బీట్‌రూట్	30
బెండ	18	క్యారెట్	58	గోరుచిక్కుడు	26	కీరదోస	28
దొండ	20	బంగాళాదుంప	13	దోస	14	బీన్స్	56
కాకర	20	ఉల్లిపాయలు	13	చిక్కుళ్ళు	32	కాప్సికం	48
మిర్చి	26						

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

ప్రత్యేకాధికారుల డుమ్మా - 'స్మార్ట్' నిరుపయోగం

నందివాడ : ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేసేందుకు ఏర్పాటు చేసిన స్మార్ట్ విలేజ్ అధికారుల నిర్లక్ష్య ధోరణి వలన నిరుపయోగంగా మారింది. ప్రతి గురువారం తమకు కేటాయించిన గ్రామాల్లో సంక్షేమ కార్యక్రమాలను సమీక్షించాల్సి అధికారులు గ్రామాలకు రాకుండా డుమ్మా కొడుతున్నారు. జనార్దనపురం గ్రామానికి ఉదయం 11 గంటల ప్రాంతంలో వెళ్ళగా పంచాయతీ కార్యాలయం మూసి ఉంది. పాఠశాల, రేషన్‌షాపుల వద్దకు వెళ్ళినా ప్రత్యేక అధికారి ఏవో శ్యామల రాలేదని చెప్పారు. తుమ్మలపల్లికి 12 గంటల ప్రాంతంలో వెళ్ళగా గ్రామ కార్యదర్శి సాగర్‌రాణి మాత్రమే పంచాయతీ కార్యాలయంలో ఉన్నారు. గ్రామ ప్రత్యేక అధికారి, ఇరిగేషన్ ఏఈ నిర్మలా సరోజిని గ్రామానికి రాలేదు. గత వారం వచ్చారని, ఆమె రాకకోసం చూస్తున్నామని సాగర్ రాణి చెప్పారు. వెన్ననపూడి గ్రామానికి వెళ్ళగా పంచాయతీ కార్యాలయం తాళం వేసి ఉంది. గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాలు రేషన్ షాపు, పాఠశాలలకు వెళ్ళగా ప్రత్యేక అధికారి భిక్షమయ్య రాలేదని చెప్పారు. పెదవిరివాడ ప్రత్యేక అధికారి శేషగిరిరావు గ్రామానికి



తుమ్మలపల్లిలో ప్రత్యేక అధికారి రాకకోసం ఎదురు చూస్తున్న గ్రామ కార్యదర్శి సాగర్‌రాణి



అధికారులు రాకపోవడంతో తలుపులు మూసి ఉన్న వెన్ననపూడి పంచాయతీ కార్యాలయం

రాలేదని గ్రామస్థులు చెప్పడంతో ఆయన వేరొక చోట గ్రామ సదస్సులో ఉన్నామని ఫోన్‌లో చెప్పారు. కుదరవల్లి గ్రామానికి వెళ్ళగా ప్రత్యేక అధికారి ఎఫ్‌డీవో కె.రవి స్మార్ట్ విలేజ్ కార్యక్రమానికి రాలేదని గ్రామస్థులు చెప్పారు. ఫోన్‌లో ఆయనను సంప్రదించగా జేడీ విజయవాడ రమ్మన్నారని, అక్కడకు వెళ్ళానని, అందుకే స్మార్ట్‌విలేజ్‌కు రాలేదని తెలిపారు. గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణ లక్ష్యాలు ఎక్కడ వేసిన గొంగళి మాదిరిగా అక్కడే ఉన్నాయి. సమస్యలు తిష్టవేసిన పరిష్కరించని ప్రత్యేక అధికారులు మాత్రం గ్రామాల వైపు కన్నెత్తి చూడడంలేదు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ సీరియస్‌గా స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.



బిళ్లపాడులో ప్రసంగిస్తున్న తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ

అర్హులందరికీ ఇళ్లు

గుడివాడ రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ గృహాలు నిర్మించడానికి కృషి చేస్తుందని తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ (చంటి) అన్నారు. బిళ్ళపాడు గ్రామంలో హౌసింగ్ లబ్ధిదారుల ఎంపికపై గురువారం సమీక్ష జరిగింది. బిళ్ళపాడులో అర్హత ఉన్న వారందరినీ ఎంపిక చేసి జాబితా రూపొందిస్తే ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేయడానికి కృషి చేద్దామని చెప్పారు. ఎంపీడీవో జ్యోతి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం 21 గ్రామ పంచాయతీలలో అర్హత ఉన్న గృహ లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. సర్పంచ్ అవ్వారు రేణుకాదేవి, ఎంపీటీసీ సభ్యురాలు చుక్కా నాగలక్ష్మి, లింగమనేని స్రవంతి, అవ్వారు రాంపండు, హౌసింగ్ డీఈ, బిళ్ళపాడు గ్రామస్థులు పాల్గొన్నారు.

నందివాడ మండలంలో..

నందివాడ : ప్రభుత్వం ప్రతి ఒక్కరికి గూడు ఏర్పాటు చేసేందుకు అనేక పథకాలను ప్రవేశపెడుతోందని ఎంపీడీవో కె సువర్ణరాజు అన్నారు. మండలంలోని దండిగానపూడి, గండేపూడి, పొనుకుమాడు గ్రామాల్లో గృహ నిర్మాణ లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం గురువారం నిర్వహించారు. హౌసింగ్ ఏఈ లీలా ప్రసాద్, సర్పంచ్‌లు నగుర్తి సాయిబాబు, పరసా ప్రభాకరరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆధునిక సాగు పద్ధతులు పాటించాలి

గుడివాడ రూరల్ : ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఏడీఏ పాపయ్యనాయుడు అన్నారు. సీపూడిలో ఆత్మ పథకం కింద రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. రైతులు ఆధునిక సాగు పద్ధతులు వినియోగించి వ్యవసాయం చేయడం వల్ల ఖర్చులు తగ్గించుకొని లాభాలు గడించవచ్చన్నారు. వరి చేలలో కలుపు మొక్కలను నివారించుకోవడానికి కొన్ని కెమికల్స్ వాడడం వల్ల ఖర్చు తగ్గించుకోవచ్చన్నారు. రైతులు రసాయనిక ఎరువులు ఎక్కువగా వాడవద్దన్నారు. మండల వ్యవసాయాధికారి ఆంజనేయరావు, రామనపూడి సహకార సంఘం అధ్యక్షులు గుంజా విజయ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ పాపయ్యనాయుడు



తట్టు, రుబెల్లా నిరోధక టీకా వేయించాలి

గుడివాడ రూరల్ : మండలంలోని శేరీగొల్వేపల్లి, మోటూరు ప్రాథమిక, యూపీ పాఠశాలల్లో విద్యార్థులకు తట్టు, రుబెల్లా నిరోధక టీకాలను గురువారం వైద్య సిబ్బంది వేశారు. ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సూపర్ వైజర్ బి.శ్రీలక్ష్మి మాట్లాడుతూ తట్టు, రుబెల్లా టీకాలు వేయడం వల్ల విద్యార్థులకు వ్యాధులు రాకుండా అరికట్టవచ్చన్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జనార్దనపురం సెంటర్‌లో ఎస్సై పి.రాంబాబు, సిబ్బంది

జనార్దనపురంలో పోలీస్ పికెట్

నందివాడ : ముద్రగడ పద్మనాభం పాదయాత్ర చేస్తానని ప్రకటించిన నేపథ్యంలో జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల ఎస్సై పి.రాంబాబు ఆధ్వర్యంలో జనార్దనపురంలో సెంటర్‌లో గురువారం పోలీసు పికెట్ ఏర్పాటు చేశారు. వాహనాలను తనిఖీ చేశారు.



చేదుర్తిపాడు పాస్‌పుస్తకాలను రైతులకు అందజేస్తున్న తహసీల్దార్

ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత చేరువ

నందివాడ : ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత సౌకర్యవంతంగా అందజేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తహసీల్దార్ శ్రీనివాస్ నాయక్ అన్నారు.

చేదుర్తిపాడు, ఒడ్డులమెరక గ్రామాల్లో మీకోసం - మీ భూమి గ్రామ సదస్సులు గురువారం నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన ఏడు అర్జీలను పరిష్కరించారు. రైతులకు కొత్తగా మంజూరైన పాస్‌పుస్తకాలను అందజేశారు. ఆర్ఐ ప్రసాద్, డీటీ కిషోర్, గ్రామస్థులు పాల్గొన్నారు.



మీ ఇంటికి మీ భూమిలో ప్రసంగిస్తున్న తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ

కౌలు రైతులకు రుణాలందిస్తాం

గుడివాడ రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ అన్నారు. చౌటపల్లిలో మీ ఇంటికి మీ భూమి కార్యక్రమంలో గురువారం ఆయన పాల్గొని మాట్లాడారు. కౌలు రైతులకు బ్యాంక్‌ల ద్వారా రుణాలు మంజూరు చేయడం, కౌలు రైతులకు కార్డులను అందచేయడం జరుగుతుందన్నారు. ప్రతి కౌలురైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు, సర్పంచ్ ఇంటి లక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు అట్లూరి పద్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

చేపల చెరువు తవ్వకాన్ని అడ్డుకున్న దళితులు

గుడివాడ రూరల్ : దొండపాడులో చేపల చెరువుల తవ్వకం వివాదం కానుంది. చేపల చెరువుల తవ్వకాని తమకు అన్ని విధాలుగా అనుమతులు ఉన్నాయని జిల్లా జాయింట్ కలెక్టర్, ఆర్డీవో, రెవెన్యూ అధికారులు వచ్చి అనుమతి ధ్రువీకరించారని, కొంతమంది తమపై దురుద్దేశంతో వచ్చి చేపల చెరువుల తవ్వకాన్ని అడ్డుకొంటున్నారని చెరువు యజమాని ఆరోపించారు. దళిత నాయకులు బొడ్డు రమేష్, సీపీఎం నాయకులు బి.వి. శ్రీనివాస్ తదితరులు చేపల చెరువుల తవ్వకానికి అనుమతులు లేవని, చెరువు తవ్వకం వల్ల దళితకాలనీకి ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొంటూ చెరువు తవ్వకాన్ని అడ్డుకున్నారు.

విద్యాభివృద్ధికి యలవర్తి ట్రస్టు వితరణ

గుడివాడ టౌన్ : విద్యాభివృద్ధికి యలవర్తి కోటేశ్వరరావు చారిటబుల్ ట్రస్టు చేస్తున్న కృషి అభినందనీయమని ఎంపీడీవో జ్యోతి అన్నారు. సైదేపూడి గ్రామానికి చెందిన దుంపల శివపార్వతి అనే విద్యార్థినికి పుస్తకాలు, దుస్తులు, సైకిల్ కొనుక్కోవడానికి మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు తన తండ్రి పేరిట ఏర్పాటు చేసిన యలవర్తి ట్రస్టు ద్వారా రూ.10 వేలు అందించడం ముదావహమన్నారు. ఇటీవల గ్రామ సభలకు వెళ్ళినప్పుడు దుంపల పార్వతి ఇల్లుపూర్తిగా కాలిపోవడంతో నిరాశ్రయంగా మారడం తనను కలిచివేసిందని ఎంపీడీవో అన్నారు. సహాయం చేయాలని యలవర్తిని కోరగా మంచి మనసుతో రూ. 10 ఆర్థిక సాయం అందించారన్నారు.ట్రస్టు చైర్మన్ యలవర్తి మాట్లాడుతూ తన తండ్రి పేరుమీద ఇప్పటికే పలు కార్యక్రమాలు చేపట్టామన్నారు. గంగా పార్వతి మూడు సంవత్సరాల చదువుకు అయ్యే ఖర్చు తానే భరిస్తానన్నారు. ట్రస్టు కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తానని యలవర్తి తెలిపారు. కౌన్సిలర్లు వసంతవాడ దుర్గారావు, మండల కో ఆప్షన్‌సభ్యులు కారే జోసెఫ్, టీడీపీ నేత షేక్ సర్కార్ తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

1. ఉప్పులో కరిగి ఉన్న మలినాలను తొలగించడానికి ఉపయోగపడేది?
ఎ) $CaCO_3$ బి) $NaOH$
సి) $Ca(OH)_2$ డి) $2nCO_3$
2. పరిశుద్ధమైన ఉప్పును పొందడానికి ఉప్పు ద్రావణంలోకి ఏ వాయువును పంపుతారు?
ఎ) Cl_2 బి) H_2 సి) HCl డి) N_2
3. బ్రైన్ ద్రావణం అంటే ....
ఎ) HCl ద్రావణం బి) క్లోరిన్ జలం
సి) బ్లీచింగ్ పౌడర్ డి) $NaCl$ జల ద్రావణం
4. దూది, కాగితం, సిల్కు మొదలైన వాటిని విరంజనం చేయడానికి ఉపయోగించేది?
ఎ) SO_2 బి) Cl_2 సి) $CaOCl_2$ డి) $COCl_2$
5. టియర్ గ్యాస్ రసాయన ఫార్ములా?
ఎ) $COCl_2$ బి) $CHCl_3$ సి) $CaOCl_2$ డి) Cl_3CCNO_2
6. పాస్‌జీన్ రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కార్బోనైల్ క్లోరైడ్
సి) కార్బన్ మోనాక్సైడ్ డి) ఏదీకాదు
7. తడిసిన రంగు పూలను క్లోరిన్ జాడీలో వేస్తే పూలు రంగును కోల్పోతాయి. దానికి కారణం? క్లోరిన్ ఏవిధంగా పనిచేస్తుంది?
ఎ) క్షయకరిణి బి) విరంజనకారి
సి) ఉత్ప్రేరకం డి) ఏదీకాదు
8. ఆకుపచ్చ రంగు గల వాయువు?
ఎ) ఫ్లోరిన్ బి) క్లోరిన్ సి) బ్రోమిన్ డి) అయోడిన్
9. ఎముకల్లో ఉండేది?
ఎ) కాల్షియం ఫాస్ఫేట్ బి) కాల్షియం ఫాస్ఫైట్
సి) కాల్షియం హైడ్రాక్సైడ్
డి) కాల్షియం హైపో క్లోరేట్
10. ఫాస్ఫారికామ్లాన్ని దేనిలో కలిపి మట్టి పాత్రలో స్వేదనం చెందిస్తే ఫాస్ఫరస్ లభిస్తుంది?
ఎ) O_2 బి) C సి) H_2 డి) సల్ఫర్
11. ఫాస్ఫరస్ ఏ వాసనను కలిగి ఉంటుంది?
ఎ) కుళ్లిన కోడిగుడ్డు బి) ఘాటైన
సి) వెల్లుల్లి డి) అమ్మోనియం
12. ఆకాశంలో మెరుపులు ఏర్పడినప్పుడు వాతావరణంలో విడుదలయ్యే వాయువు?
ఎ) O_2 బి) CO_2 సి) N_2O డి) NO
13. గాలిలో నైట్రోజన్ భారశాతం, ఘన పరిమాణాత్మకత శాతాలు?
ఎ) 3/4, 4/5 బి) 1/5, 1/3
సి) 3/2, 4/3 డి) 1/2, 1/3
14. నైట్రోజన్ ఘనీభవన స్థానం?
ఎ) -210.5°C బి) -33°C
సి) 0°C డి) -330°C
15. జింక్, సల్ఫర్‌లను చీకటిలో నెమ్మదిగా వేడి చేసినప్పుడు ఏ రంగు మంట ఇస్తుంది?
ఎ) పసుపు బి) ఆరెంజ్
సి) ఆకుపచ్చ డి) బంగారు రంగు
16. సల్ఫర్ డై ఆక్సైడ్ గాలి కంటే ఎన్ని రెట్లు బరువైనది?
ఎ) 2 1/2 బి) 1 1/2 సి) 1 డి) 2
17. పెట్రోల్ హైడ్రోజనీకరణ ప్రక్రియను కనుగొన్న శాస్త్రవేత్త?
ఎ) హేబర్ బి) బెర్జిలియస్
సి) కావెండిష్ డి) డాల్టన్
18. ప్రయోగశాలలో సులువుగా ఆక్సిజన్ తయారు చేయడానికి వాడే రసాయనం?
ఎ) KCl బి) KNO_3 సి) $KMnO_4$ డి) $K_2Cr_2O_7$
19. సోడియం లోహాన్ని ఆక్సిజన్‌తో మండిస్తే ఏర్పడే జ్వాల వర్ణం?
ఎ) ఎరుపు బి) ఆకుపచ్చ సి) నీలం డి) బంగారం
20. జుట్టును విరంజనం చేయడానికి వాడే ద్రవం?
ఎ) $KMnO_4$ బి) H_2O సి) H_2O_2 డి) D_2O
21. ఉప్పునీటి ద్రావణాన్ని ఏమని అంటారు?
ఎ) బ్రైన్ ద్రావణం బి) కఠిన జలం
సి) భారజలం డి) ఏదీకాదు
22. నీటిని విద్యుత్ విశ్లేషణం చేస్తే వెలువడే ఆక్సిజన్, హైడ్రోజన్ వాయువుల ఘన పరిమాణాల నిష్పత్తి?
ఎ) 1:2 బి) 1:3 సి) 1:1 డి) 2:3
23. కాస్టిక్ సోడా అంటే?
ఎ) సోడియం కార్బోనేట్ బి) సోడియం బైకార్బోనేట్
సి) సోడియం హైడ్రాక్సైడ్ డి) సోడియం క్లోరైడ్
24. లెడ్ పెన్సిల్‌లో ఉండే నల్లని భాగం?
ఎ) లెడ్ బి) గ్రాఫైట్ సి) సీసం డి) జింక్
25. కింది వాటిలో ద్రవరూపంలో ఉండే లోహం?
ఎ) వెండి బి) బంగారం సి) ప్లాటినం డి) పాదరసం
26. కింది వాటిలో వాయువు కానిది?
ఎ) CO_2 బి) SO_2 సి) O_2 డి) Br_2
27. ఉప్పు, కర్పూరం మిశ్రమాన్ని ఏ పద్ధతి ద్వారా వేరు చేస్తారు?
ఎ) బాష్పీభవనం బి) ద్రవీభవనం
సి) ఉత్పతనం డి) సంఘననం
28. ఘన పరిమాణాత్మకంగా గాలిలో ఎంత ఆక్సిజన్ ఉంటుంది?
ఎ) ఒకటో వంతు బి) రెండో వంతు
సి) ఐదో వంతు డి) నాలుగో వంతు
29. దుక్క ఇనుము లేదా పోత ఇనుములో కార్బన్ శాతం ఎంత?
ఎ) 3.4% బి) 2.0% సి) 8.0% డి) 1.2%
30. పొటాషియం లాటిన్ పేరు?
ఎ) నేట్రియం బి) కాలియం
సి) భాస్వరం డి) గంధకం
31. రుణ ధ్రువ కిరణాలను కనిపెట్టింది?
ఎ) జె.జె.థామ్సన్ బి) న్యూటన్
సి) జె.చాడ్విక్ డి) సోమర్‌ఫీల్డ్
32. అత్యధికంగా చొచ్చుకొని పోయే కిరణాలు?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) ఏదీకాదు
33. ఆహార పదార్థాలను నిల్వ చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) ఎసిటికామ్లం బి) సిట్రికామ్లం
సి) బోరికామ్లం డి) బెంజోయికామ్లం
34. కింది వాటిలో అత్యంత చల్లబరిచిన పదార్థం?
ఎ) పాదరసం బి) ఐస్‌క్రీం సి) టెఫ్లాన్ డి) గ్లాస్
35. సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?
ఎ) సున్నపురాయి బి) కాల్షియం
సి) మెగ్నీషియం డి) అల్యూమినియం
36. మరకతం సాధారణ రంగు?
ఎ) పసుపుపచ్చ బి) ముదురు ఆకుపచ్చ
సి) ప్రష్యన్ నీలం డి) ఊదా రంగు
37. రేడియోథెరపీ పద్ధతిలో కోబాల్ట్-60 ఏ కిరణాలను విడుదల చేస్తుంది?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) X - కిరణాలు
38. తెల్ల స్పిరిట్ రసాయన నామం?
ఎ) పెట్రోలియం హైడ్రోకార్బన్‌ల మిశ్రమం
బి) శుభ్రపరచిన ఈథనాల్
సి) సంపూర్ణ ఈథైల్ ఆల్కహాల్
డి) డినేచర్డ్ ఆల్కహాల్
39. భారతదేశంలో ఏ రాష్ట్రం నికోటిన్, పొగాకు కలిగి ఉన్న పదార్థాలను పూర్తిగా నిషేధించింది?
ఎ) హర్యానా బి) ఉత్తరప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్
40. చల్లని నీటితో తీవ్రంగా ప్రతి చర్య జరిపే లోహం?
ఎ) కాల్షియం బి) సోడియం
సి) మెగ్నీషియం డి) పొటాషియం
41. మానవ మూత్రపిండాల్లోని రాళ్లలో కనిపించే ప్రధానమైన రసాయన సమ్మేళనం?
ఎ) యూరికామ్లం బి) కాల్షియం ఆక్సలేట్
సి) కాల్షియం ఆక్సైడ్ డి) కాల్షియం క్లోరైడ్
42. జాతీయ పోషకాహార సంస్థ ఎక్కడుంది?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) హైదరాబాద్ డి) ఢిల్లీ
43. అంటుకోని వంటపాత్రలను దేనితో పూత పూస్తారు?
ఎ) సిలికాన్ బి) పి.వి.సి సి) గ్రాఫైట్ డి) టెఫ్లాన్
44. కింది వాటిలో సులభంగా లభించని లోహం?
ఎ) రేడియం బి) వెండి సి) స్టానియం డి) పాదరసం
45. సున్నపు నీరు రసాయనిక పేరు?
ఎ) కాల్షియం సల్ఫేట్ బి) కాల్షియం హైడ్రాక్సైడ్
సి) కాల్షియం కార్బోనేట్ డి) కాల్షియం ఆక్సైడ్
46. వేసవి ద్రవం అని ఏ మూలకానికి పేరు?
ఎ) గాలియం బి) థాలియం
సి) రేడియం డి) పోలోనియం
47. పెట్రోల్‌కు ప్రతి విస్ఫోటనకారిగా కలిపే పదార్థం?
ఎ) కార్బన్ మోనాక్సైడ్ బి) టెట్రా ఈథైల్‌లెడ్
సి) ఆల్కహాల్ డి) ఏదీకాదు
48. ఎల్‌పీజీ లీకేజీని గుర్తించడానికి కలిపే పదార్థం?
ఎ) మిథైల్ లెడ్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథైల్ మెర్కప్టాన్ డి) క్లోరల్ హైడ్రేట్
49. కింది వాటిలో అత్యధిక కఠినమైన లోహం?
ఎ) టంగ్‌స్టన్ బి) వెండి సి) ఇత్తడి డి) ఉక్కు

సమాధానాలు

		15) సి	24) బి	33) డి	42) సి
		16) ఎ	25) డి	34) డి	43) డి
1) సి	8) బి	17) బి	26) డి	35) డి	44) ఎ
2) బి	9) ఎ	18) సి	27) సి	36) బి	45) బి
3) డి	10) బి	19) డి	28) సి	37) సి	46) ఎ
4) సి	11) సి	20) సి	29) ఎ	38) ఎ	47) బి
5) డి	12) డి	21) ఎ	30) బి	39) ఎ	48) సి
6) బి	13) ఎ	22) సి	31) ఎ	40) బి	49) ఎ
7) బి	14) ఎ	23) సి	32) సి	41) బి	

ఉద్యోగాలు

టీఎంఆర్‌బీ

తమిళనాడు మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్- తాత్కాలిక ప్రాతిపదికన కింది విభాగాల్లో **అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 106**

విభాగం: హోమియోపతి **ఖాళీలు:** 4

అర్హత: ఆగస్టు 2 నాటికి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా (ఎఫ్.ఎఫ్/ ఎంఎఫ్/ డిఎఫ్ - హోమియోపతి) లేదా వెస్ట్ బెంగాల్‌లోని ప్రముఖ సంస్థల నుంచి డిప్లొమా లేదా హైదరాబాద్‌లోని బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ వారి డిప్లొమా ఇన్ ఇంటిగ్రేటెడ్ మెడిసిన్(హోమియోపతి) లేదా డిగ్రీ + డిప్లొమా లైసెన్స్ సర్టిఫికెట్ (ఆంధ్రా బోర్డ్ ఫర్ ఆయుర్వేద అండ్ హోమియోపతి, హైదరాబాద్ తదితర సంస్థల నుంచి) లేదా డిప్లొమా(హోమియోపతి మెడిసిన్ అండ్ సర్జరీ) లేదా బీహెచ్ఎంఎస్/ ఎంబీఎస్ తదితర కోర్సులు పూర్తిచేసి ఉండాలి.

విభాగం: ఆయుర్వేద **ఖాళీలు:** 1

అర్హత: హెచ్‌పీఐఎం(ఆయుర్వేద)/ జీసీఐఎం (ఆయుర్వేద) / ఎల్ఐఎం/ బీఏఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.

విభాగం: సిద్ధ **ఖాళీలు:** 101

అర్హత: (హెచ్‌పీఐఎం/ జీసీఐఎం/ ఎండీ/ బీఐఎం/ ఎల్ఐఎం)(సిద్ధ) లేదా బీఎస్ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.

వయసు: 35 ఏళ్లలోపుండాలి

ఎంపిక: అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్ ద్వారా

అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్: అక్టోబరు 8న

పరీక్ష కేంద్రం: చెన్నై **పరీక్ష ఫీజు:** రూ.750

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22

ఆఫ్‌లైన్ ఫీ పేమెంట్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24

వెబ్‌సైట్: www.mrb.tn.gov.in

మద్రాస్ ఫెర్టిలైజర్స్

మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ & డిప్లొమా అప్రెంటిస్‌ల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 89

గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ అప్రెంటిసెస్‌లు

ఖాళీలు: 6

విభాగాలు - ఖాళీలు: కెమికల్ ఇంజనీరింగ్ 5, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ 1 **స్టయిపెండ్:** నెలకు రూ.10,000

అర్హత: బీఇ/ బీటెక్(కెమికల్/ ఎలక్ట్రికల్& ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.

టెక్నీషియన్(డిప్లొమా) అప్రెంటిసెస్ ఖాళీలు: 45

విభాగాలు - ఖాళీలు: కెమికల్ 13, మెకానికల్ 20, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ 5, సివిల్ 2, ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఇంజనీరింగ్ 5

స్టయిపెండ్: నెలకు రూ.9,000

అర్హత: డిప్లొమా(కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ సివిల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్& కంట్రోల్ ఇంజనీరింగ్) పూర్తిచేసి ఉండాలి.

డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్ అప్రెంటిసెస్

ఖాళీలు: 18

స్టయిపెండ్: నెలకు రూ.9,000

అర్హత: డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్

ట్రేడ్ అప్రెంటిస్‌లు **ఖాళీలు:** 20

ట్రేడ్స్ - ఖాళీలు: ఫిట్టర్ 6, టర్నర్ 1, వెల్డర్ 1, ఎలక్ట్రీషియన్ 4, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 4, రిఫ్రిజిరేటర్ & ఏసీ మెకానిక్ 1, మెకానిక్ మోటార్ వెహికిల్ 1, మెకానికల్ డీజిల్ 1, డ్రాఫ్ట్స్‌మన్ మెకానిక్ 1

అర్హత: సంబంధిత విభాగంలో ఐటీఐ పూర్తిచేసి ఉండాలి

స్టయిపెండ్: నెలకు రూ.8630 (డీజిల్ మెకానిక్ ట్రేడ్‌కు మొదటి ఏడాది రూ.7,666) **ట్రైనింగ్:** ఏడాది

అభ్యర్థులు తప్పనిసరిగా www.mhrdnats.gov.in వెబ్‌సైట్లో రిజిస్టర్ ఉండాలి. డిగ్రీ/ డిప్లొమా పూర్తిచేసి మూడేళ్లు నిండకూడదు

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 9

దరఖాస్తు హార్డ్ కాపీ పంపాల్సిన చిరునామా: The General Manager - P&A, Madras Fertilizers Limited, Post Bag No - 2, Manali, Chennai- 600068

వెబ్‌సైట్: www.madrasfert.nic.in

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

విభాగాలు: వీఎల్ఎస్ఐ& ఎంబెడెడ్ హార్డ్‌వేర్ డిజైన్, ఎలక్ట్రానిక్ సిస్టం డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్

కోర్సు వ్యవధి: 24 వారాలు

అర్హత: బీఇ/ బీటెక్/ ఎమ్మెస్సీ

కోర్సు ప్రారంభం: ఆగస్టు 21

వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

ఎన్ఎల్ఎస్ఐయు

బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ దూరవిద్యా విభాగం- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

కోర్సులు: మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబీఎల్), ఏడాది పీజీ డిప్లొమా(హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ ఛైల్డ్ రైట్స్ లా / కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా & సైబర్ ఫోరెన్సిక్స్)

అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: http://ded.nls.ac.in

సినిమాలు

కైకలూరు
వెంకటరమణ : ఫిదా
విజయలక్ష్మి : నక్షత్రం
మాగంటి : గౌతమ్‌నంద

ముదినేపల్లి
పూర్ణిమ : గౌతమ్‌నంద


ప్రమాణస్వీకారోత్సవానికి సింగరాయపాలెం నుంచి ర్యాలీగా వెళ్తున్న బీజేపీ నేతలు, కార్యకర్తలు

ప్రమాణ స్వీకార వేడుకకు నేతలు, కార్యకర్తల ర్యాలీ

ముదినేపల్లి : కలిదిండి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకారోత్సవం సందర్భంగా గురువారం ముదినేపల్లి మండలం సింగరాయపాలెం నుంచి భారతీయ జనతాపార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. పార్టీనాయకులు కోటప్రోలు పూర్ణచంద్రరావు నాయకత్వంలో పందల సంఖ్యలో సింగరాయపాలెం నుంచి కలిదిండి వరకు ర్యాలీగా వెళ్లారు. సింగరాయపాలెం సెంటర్‌లో పార్టీ నాయకుడు కోటప్రోలు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీకి కొరగుంటపాలెం, బొమ్మినంపాడు, కోరుకొల్లు గ్రామాల వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏఎంసీ వైస్ చైర్మన్‌గా రామకృష్ణ ప్రమాణస్వీకారం చేయగా డైరెక్టర్లుగా బత్తుల వసంతరావు, సుబ్రహ్మణ్యం ప్రమాణస్వీకారం చేశారు. టీడీపీ నాయకులు చల్లగుళ్ల శోభనాద్రిచౌదరి, కొత్తూరి విఠల్, చలసాని జగన్‌మోహన్‌రావు, నరసింహారావు తదితరుల ఆధ్వర్యంలో కార్యకర్తలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు ధనలక్ష్మీ అలంకారంలో వాసవిమాత

కైకలూరు : శ్రావణమాస మహోత్సవం సందర్భంగా కైకలూరు వాసవీకన్యకాపరమేశ్వరి శుక్రవారం ధనలక్ష్మిగా భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఆలయ సేవా సంఘం సభ్యులు కొలిపాకుల వెంకటేశ్వరరావు, భాస్కరవెంకటేశ్వరరావు, జవ్వాజి కృష్ణ ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాట్లను కల్పిస్తున్నట్టు తెలిపారు. అమ్మవారు విశేష అలంకారంలో దర్శనమిస్తారని, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఆశీస్సులు పొందాలని కోరారు.

కైకలూరు ఎమ్డీవో బాధ్యతల స్వీకారం



కైకలూరు : కైకలూరు మండల పరిషత్ కార్యాలయం పూర్తిస్థాయి ఎమ్డీవోగా ఆర్.దివాకర్ గురువారం పదవీబాధ్యతలను చేపట్టారు. సంవత్సరకాలంగా పూర్తిస్థాయి ఎమ్డీవో లేక ఇన్‌చార్జిల పాలన కొనసాగించారు. విజయవాడ రూరల్ మండలం ఈవోపీఆర్‌డీగా పనిచేసిన దివాకర్ పదోన్నతిపై కైకలూరు ఎమ్డీవోగా విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళతానని, అలాగే మండలాన్ని మౌలిక వసతులతో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలే..

కైకలూరు : ప్రభుత్వ నిబంధనల మేరకు గ్రామాల్లో మద్యం షాపులు నిర్వహించే వారిపై చట్టపరమైన కేసుల నమోదు చేస్తామని ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్‌చార్జి సీఐ ఏవీ మోహనరావు హెచ్చరించారు. గురువారం ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పెయ్యేరు గ్రామాల్లో బెల్టు షాపులపై అవగాహన సదస్సులు నిర్వహించారు. గ్రామ సభలో గ్రామంలో బెల్టుషాపులు, అక్రమంగా మద్యం నిల్వలు ఉంచితే కేసులు నమోదు చేస్తామన్నారు. ఎక్కడైనా మద్యం విక్రయాలు నిర్వహించినట్టు తెలిస్తే ఎక్సైజ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. బెల్టు షాపులు నిర్వహించకుండా ఆయా గ్రామాల సర్పంచ్‌లు, గ్రామ పెద్దలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు ఎన్.శ్రీధర్, కేవీవీ దుర్గార్జునరావు సిబ్బంది పాల్గొన్నారు.

బిడ్డకు తల్లిపాలే శ్రేష్ఠం


మాట్లాడుతున్న జడ్పీటీసీ విజయలక్ష్మి

కైకలూరు : పిల్లల ఎదుగుదలకు తల్లిపాలే శ్రేష్ఠమైనవని, పుట్టిన ప్రతి పిల్లవాడికి తల్లిపాలు పట్టించాలని జడ్పీటీసీ బొమ్మనబోయిన విజయలక్ష్మి అన్నారు. కైకలూరు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని ఆటపాక, భుజబలపట్నం, తామరకొల్లు, గోపవరం తదితర గ్రామాల్లో గురువారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. భుజబలపట్నంలో ర్యాలీ నిర్వహించి తల్లిపాల అవశ్యకతను తెలియచేశారు. ఆటపాకలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జడ్పీటీసీ బొమ్మనబోయిన విజయలక్ష్మి, ఎంపీపీ బండి సత్యవతి, సర్పంచ్ కొడమాల శ్యామలత, భుజబలపట్నంలో సీడీపీవో డి.హేమలత, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు అరుణకుమారి, శ్యామలగౌరి తదితరులు పాల్గొన్నారు.

భైరవపట్నంలో ఎంఆర్ వ్యాక్సినేషన్



మండవల్లి(భైరవపట్నం): మండవల్లి మండలం భైరవపట్నంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. వ్యాక్సిన్ వేసేందుకు వైద్య సిబ్బంది ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నారు. మండవల్లిలోని అంగన్‌వాడీ కేంద్రం-1 సెంటర్‌లో గురువారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని మండవల్లి మండల ప్రత్యేకాధికారి నాగలింగాచారి, వివిధశాఖల అధికారులతో పర్యవేక్షించారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

మండవల్లి : మండల గ్రామ పరిధిలో పదోవతరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు భైరవపట్నం సర్పంచ్ గాదిరాజు అన్నపూర్ణమ్మ ఆర్థిక సహాయంతో ప్రోత్సాహక బహుమతులను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీపీసాకే జెసింత, ఎంఈవో రామారావు, కృష్ణా జిల్లా చేపలరైతుల అసోసియేషన్ కార్యదర్శి గాదిరాజుభాస్కరరాజు, టీడీపీ గ్రామ అధ్యక్షుడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




వల్లభనేని శ్రీనివాస్‌చౌదరిని అభినందిస్తున్న మంత్రి కామినేని తదితరులు

ఏఎంసీ చైర్మన్ వల్లభనేనికి ఘన సన్మానం

కలిదిండి : కలిదిండి మార్కెట్ యార్డు చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన వల్లభనేని శ్రీనివాస్ చౌదరిని ఘనంగా సన్మానించారు. గురువారం జరిగిన వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార సభలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్, ఎంపీ మాగంటి వెంకటేశ్వరరావు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ చలమలశెట్టి రామానుజయ, టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ, మాజీ ఎమ్మెల్యే కమ్మిలి విఠల్‌రావు, బీజేపీ నేతలు కార్యకర్తలు పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ బండి లక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు రమాదేవి, టీడీపీ మండల అధ్యక్షుడు జోగి రాజు, కైకలూరు మార్కెట్ యార్డు చైర్మన్ సామర్ల శివకృష్ణ, జిల్లా కార్యదర్శి రవీంద్ర, గండికోట వెంకటేశ్వరరావు, బీసీసెల్ అధ్యక్షుడు నున్న భగవాన్, నీటి సంఘం అధ్యక్షుడు పేటేటి సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించాలి

● **మంత్రి కామినేని శ్రీనివాస్**

కైకలూరు : మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని, వాటిని సద్వినియోగం చేసుకుని వారి కుటుంబాలు ఆర్థిక పరిపుష్టిని సాధించాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కామినేనిశ్రీనివాస్ అన్నారు. గురువారం కైకలూరు ట్రావెలర్స్ బంగ్లాలో స్త్రీ నిధి పథకం ద్వారా ఐదు డ్వాక్రా గ్రూపులకు రూ.10.25 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డ్వాక్రామహిళలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు ప్రభుత్వం అంచలంచెలుగా రుణమాఫీ చేస్తున్నదని, ఆర్థికపరమైన ఇబ్బందులున్నా రుణమాఫీలో ప్రభుత్వం వెనుకడుగు వేయలేదన్నారు. డ్వాక్రా రుణాల ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే, రాష్ట్ర, దేశాభివృద్ధి సాధ్యపడుతుందని, ఆ దిశగా చిన్నచిన్న కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసుకుని వాటిద్వారా ఆర్థికంగా లబ్ధిచేకూరేలా మహిళలు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహం సద్వినియోగం చేసుకుంటూ ఉన్నతస్థాయికి చేరాలని సూచించారు. డ్వాక్రా మహిళలు పొదుపులు, రుణాలు సక్రమంగా చెల్లించి మరిన్ని లోన్లు పొందాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ సామర్ల శివకృష్ణ, గుడివాడ డీఎస్పీ మహేష్, ఎంపీఎంసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.


డ్వాక్రా మహిళలకు చెక్కులను అందజేస్తున్న మంత్రి కామినేని


స్టేషన్‌లో మొక్క నాటుతున్న డీఎస్పీ మహేష్

మొక్కలతోనే మనుగడ..

కైకలూరు/ముదినేపల్లి : మొక్కలతోనే మానవాళి మనుగడ ముడిపడివుందని గుడివాడ డీఎస్పీ పి.మహేష్ అన్నారు. గురువారం కైకలూరు టౌన్ పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ సమతుల్యతతోనే ప్రజలకు తాగు, సాగునీరు లభిస్తాయన్నారు. ప్రతి పోలీస్‌స్టేషన్‌లో మొక్కలను నాటి వాటిని పరిరక్షించే బాధ్యతను చేపట్టాలని సిబ్బందికి సూచించారు. సింగరాయపాలెం - చేవూరుపాలెం సెంటర్‌లోని శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానం ప్రాంగణంలో వనం - మనం కార్యక్రమంలో గుడివాడ రూరల్ సీఐ జి.శ్రీనివాస్, సిబ్బంది, టీడీపీ నేతలు కలిసి మొక్కలు నాటారు.

గ్రామాల్లో మీఇంటికి, మీభూమి సభలు

మండవల్లి: మండలంలోని మొఖాసాకల్వపూడి, సింగనపూడి గ్రామాల్లో మీఇంటికి మీభూమి గ్రామసభలను గురువారం నిర్వహించారు. రైతులు సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు అధికారులకు సిఫార్సులు చేస్తామని తహసీల్దార్ మధుసుదనరావు హామీ ఇచ్చారు. కార్యక్రమాల్లో మండవల్లి మండల ప్రత్యేకాధికారి నాగలింగాచారి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ చేబోయిన ఆంజనేయులు, మొఖాసాకల్వపూడి, సింగనపూడి ప్రముఖులు ఎం వెంకటేశ్వరరావు, జజుల పార్థసారథి, రెవెన్యూకార్యదర్శులు పాల్గొన్నారు.


గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దార్ మధుసూదనరావు

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి


కుర్చీలు అందజేస్తున్న ఇన్చార్జి డీపీవో

కైకలూరు : మధ్యాహ్న భోజన పథకంలో పోషక విలువలతో కూడిన రుచికరమైన వంటకాలను చేయాలని ఇన్‌చార్జి జిల్లా పంచాయతీ అధికారి ఎం.ఆనందబాబు అన్నారు. గురువారం కైకలూరు మండలం పెంచికలమర్రులోని అంగన్‌వాడీ కేంద్రంలో అన్న అమృతహస్తం పథకానికి వంట సామగ్రి, కుర్చీలు అందజేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని, రేషన్ దుకాణాన్ని పరిశీలించారు. ఎంఆర్ టీకాల కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందాలన్నారు. అన్న అమృతహస్తం పథకం ద్వారా గర్భిణులు, బాలింతలకు, అలాగే పాఠశాలలో మధ్యాహ్న భోజనపథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందజేయాలన్నారు. ప్రభుత్వ రాయితీలను ప్రతిఒక్కరికీ అందాలంటే తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్.దివాకర్, ఈవోపీఆర్‌డీ జి.అరుణ్‌కుమార్, సర్పంచ్ జయమంగళ సుబ్బరాజు, కార్యదర్శులు టి.శ్రీనివాసరావు, రవికిరణ్, ఉపాధ్యాయులు, వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ వసతిగృహాల ఏర్పాటుపై హర్షం

పామర్రు : అన్ని నియోజకవర్గాల్లో బీసీ సంక్షేమ వసతి గృహాల ఏర్పాటుకు తెలుగుదేశం ప్రభుత్వం చర్యలు తీసుకోవడం అభినందనీయమని బీసీ సెల్ మండలాధ్యక్షుడు పొనిపిరెడ్డి శ్రీహరి అన్నారు. టీడీపీ బీసీ సెల్ సమావేశం పామర్రు కార్యాలయంలో గురువారం జరిగింది. ఆయన మాట్లాడుతూ బీసీ వసతిగృహాల ఏర్పాటుకు సీఎం అంగీకారం తెలపడంపై హర్షం వ్యక్తం చేశారు. బీసీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. వసతి గృహాల మెస్ చార్జీలను ప్రభుత్వం పెంచనుండడంతో విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతోందన్నారు. సమావేశంలో కార్యదర్శి వీరంకి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు నూతక్కి వెంకటపిచ్చేశ్వరరావు, ఈడే నాని, టీడీపీ టౌన్ కార్యదర్శి వీరంకి మోహన్‌రావు, ఈడే గంటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పాముల సంచారం..

● అడవిని తలపిస్తూ పిచ్చి చెట్లు ● భయంతో విద్యార్థులు
● సమస్యల వలయంలో యాకమూరు పాఠశాల



యాకమూరు ఎంపీయూపీ పాఠశాల



అధ్వానంగా మరుగుదొడ్లు



పడిపోయిన ప్రహరీ





మరమ్మతులకు నోచుకోని మోటారు, చేతిపంపు

(తోట్లవల్లూరు)

యాకమూరు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు నిత్యం విష సర్పాల కనిపిస్తుండడంతో భయంతో వణికిపోతున్నారు. మొక్కలు పెంచి ఆహ్లాదంగా ఉంచాలని ప్రభుత్వం పిలుపు నిస్తుంటే.. ఇక్కడ పిచ్చి చెట్లను అడవిలా పెంచి పాములను పోషిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇటీవల 6వ తరగతి గదిలోకి పాము ప్రవేశించటంతో విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు భయంతో వణికిపోయారు. పాము గదిలో నుంచి బయటకు వెళ్ళే అందరు బయటే పడిగాపుపడాల్సిన పరిస్థితి. మరొకరోజు మరుగుదొడ్ల వద్ద పెద్దపాము చెట్ల కొమ్మలపై చాలాసేపు ఉండటంతో బయపడ్డారు. ఒంటరిగా మరుగుదొడ్ల వైపునకు వెళ్ళలేక నలుగురైదుగురు కలిసి వెళుతున్నామంటున్నారు. పిచ్చిచెట్లు, పొదలకు తోడు మరుగుదొడ్లు, యూరిన్‌దొడ్లు చాలా అపరిశుభ్రంగా తయారయ్యాయి. వీటని క్లీనింగ్ చేయని వైనం కడుతోంది. పాఠశాలకు దక్షిణం వైపున ప్రహరీ మూడు సంవత్సరాల క్రితం పడిపోయింది. ఇంత వరకు పునర్నిర్మాణం జరగలేదు.

నీటి కొరత

పాఠశాలలో ముఖ్యమైనది వాటర్ సరఫరా.. రెండు చేతి పంపులు ఉండగా ఒకటి చెడిపోయింది. మరుగుదొడ్లలోకి నీరు అందించే మోటారు చాలా రోజులుగా మరమ్మతులకు గురైంది. రక్షిత పైపులైన్ నుంచి ఏర్పాటు చేసిన కుళాయి ద్వారా నీటిని పట్టుకోవాల్సిన పరిస్థితని విద్యార్థినులు వాపోతున్నారు.

వంటషెడ్డుని అసంపూర్తిగా వదిలి వేయగా సర్పంచ్ గాదె కనకదుర్గ, కుటుంబసభ్యులు శ్లాబు వేయించారు. ఇంకా ముందు భాగంలో రేకులు వేయాల్సి ఉంది. పాఠశాలల మెయింటినెన్స్‌కి ఏడాదికి సుమారు రూ.20వేలు వస్తాయని అధికారులు చెబుతున్నారు. ఈ నిధులతో మరుగుదొడ్లను క్లీన్ చేయించటం, నీటి కోసం అత్యవసరంగా మోటారుకు మరమ్మతులు చేయించడం వంటి చర్యలు తీసుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. విద్యార్థులు విషసర్పాల కాటుకు గురైతే ఎవరు బాధ్యత వహిస్తారని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ప్రతి గురువారం స్మార్ట్ విలేజ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నా కనీసం మరుగుదొడ్ల శుభ్రంగా ఉంటుంది? లేనిది కూడా అధికారులు పరిశీలించి కుండా మొక్కుబడి పాఠశాలలకు వచ్చి వెళుతున్నారని విమర్శిస్తున్నారు.

ప్రధానోపాధ్యాయులను అడగండి : ఎంఈవో

యాకమూరు పాఠశాలలో సమస్యలపై ఎంఈవో జి.వెంకటేశ్వరరావుని వివరణ కోరగా ప్రధానోపాధ్యాయుడిని అడగమని సమాధానం చెప్పారు. ప్రధానోపాధ్యాయుడు బదిలీకాగా గురువారమే కొత్తగా మరొకరికి బాధ్యతలు అప్పగించామని ఇన్‌చార్జి తెలిపారు.

ఉచిత వైద్యశిబిరం నేడు

తోట్లవల్లూరు : పెనమకూరు పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం హెల్ప్ ఆస్పత్రి వైద్యులచే గుండె జబ్బుల ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ సూరపనేని వెంకటేశ్వరరావు తెలిపారు. శిబిరంలో గుర్తించిన రోగులకు ఉచితంగా స్టంట్, గుండె ఆపరేషన్‌లు చేస్తారన్నారు. ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మైనర్ వివాహాన్ని అడ్డుకున్న ఐసీడీఎస్

పెదపారుపూడి : దోసపాడులో మైనార్టీ నిండని బాలికకు వివాహం చేస్తుంటే ఐసీడీఎస్ అధికారులు గురువారం అడ్డుకున్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రమానాగమణి, హెలెన్ పోలీసు సిబ్బందితో పెళ్ళిని నిలుపుదల చేసి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం వారి వద్ద నుంచి అంగీకార పత్రాన్ని తీసుకున్నారు.

బెల్టుషాపు నిర్వాహకులపై బైండోవర్

తోట్లవల్లూరు : పెనమకూరు బెల్టుషాపు నిర్వాహకులు మరీదు శ్రీనివాసరావు, బోబత్తిన వెంకటేశ్వరరావులను గురువారం ఎక్సైజ్ సీఐ సుబ్రహ్మణ్యం తహసీల్దార్ భద్రు ఎదుట హాజరు పరిచారు. బెల్టుషాపులను నిర్వహించవద్దని, సత్ప్రవర్తనతో ఉండాలని భద్రు హెచ్చరించారు.

మెరుగైన సేవలతోనే ప్రభుత్వాసుపత్రులకు ఆదరణ

● స్మార్ట్ విలేజ్‌లో ప్రత్యేకాధికారి ప్రసాద్‌బాబు



పీహెచ్‌సీ మెడికల్ గదిని పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి ప్రసాద్‌బాబు

పెదపారుపూడి : రోగులకు మెరుగైన సదుపాయాలను అందించినప్పుడే ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి ఫలితాలు సాధించవచ్చునని మండల ప్రత్యేక అధికారి ప్రసాద్‌బాబు అన్నారు. వెంట్రప్రగడ, మోపర్రు, లక్ష్మీపురం, పెదదళితవాడ, పెదపారుపూడి గ్రామాల్లో గురువారం స్మార్ట్‌విలేజ్‌లో భాగంగా ఆయన పర్యటించారు. వెంట్రప్రగడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీలో కాన్పులు ఎక్కువగా అయ్యే విధంగా సిబ్బంది పనిచేయాలన్నారు. కాలంచెల్లిన మందులు ఏమైనా ఉంటే వెంటనే తీసేయాలన్నారు. ప్రజా మరుగుదొడ్లను ఎప్పకప్పుడు శుభ్రపరచాలన్నారు. ఆసుపత్రి ఆవరణంతా పరిశుభ్రంగా ఉంచితే ఆసుపత్రికి వచ్చే వారి సంఖ్య పెరుగుతుందన్నారు. మోపర్రులో తాగునీరు కలుషితమవుతుందని గ్రామస్థులు ఆయన దృష్టికి తీసుకురాగా వెంటనే చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ప్రాథమిక, అంగన్‌వాడీ, రేషన్ దుకాణాలను పరిశీలించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల స్మార్ట్ విలేజ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో యద్దనపూడి రామకృష్ణ, ఎంఈవో నిమ్మగడ్డ సింహాద్రి, ఈవోపీఆర్డీ బొజ్జగాని శ్రీనివాసరావు, పీఆర్ ఏఈ రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు స్టేషన్‌ను సందర్శించిన డీసీపీ

పమిడిముక్కల: కమిషనరేట్ పరిధిలో పెరుగుతున్న దొంగతనాలు, ఇతర నేరాలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగా డీసీపీ-1 గజరావ్‌భూపాల్ గురువారం పమిడిముక్కల పోలీసు స్టేషన్‌ను సందర్శించారు. మండలంలో నేరాలు, ఇతర వివరాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆదేశాలు జారీ చేశారు. ఉయ్యూరు సీఐ జి.వి.వి.సత్యనారాయణ, ఎస్సై రమేష్‌కుమార్ పలు కేసుల గురించి డీసీపీకి వివరించారు.

చోరీలపై అప్రమత్తంగా ఉండాలి

ఎస్సై రమేష్‌కుమార్, తమ సిబ్బంది గురువారం సాయంత్రం శ్రీరంగపురం, లంకపల్లి తదితర గ్రామాలకు వెళ్లి స్థానికులతో దొంగతనాలు జరగకుండా అప్రమత్తతో ఉండాలని సూచించారు. ఎలాంటి అనుమానం కలిగినా తమకు సమాచారం ఇవ్వాలని స్థానికులను కోరారు.



కేసుల వివరాలపై డీసీపీ-1 గజరావ్‌భూపాల్ ఆరా

కాల్వలోకి దూసుకెళ్లిన కారు

పెదపారుపూడి : వెంట్రప్రగడ సమీపంలో కారు మురుగు కాల్వలోకి దూసుకెళ్ళిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు వెంట్రప్రగడ నుంచి గుడివాడ వైపు వెళుతున్న కారు ఆర్‌సీఎం పాఠశాల దగ్గర రోడ్డు మార్జిన్ తక్కువగా ఉండడంతో గుడివాడ నుంచి విజయవాడ వైపు వెళ్ళే వాహనాలకు దారిచ్చే క్రమంలో కారు అదుపు తప్పి మురుగు కాల్వలోకి దూసుకెళ్లింది. ఎటువంటి ప్రాణాపాయం జరగలేదు. రోడ్డు వెడల్పు లేకేపోవడం వల్లే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్థులు అంటున్నారు.

వెబ్‌ల్యాండ్ ఆధార్ అనుసంధానంతో
ప్రభుత్వ రాయితీలు వర్తింపు

ఆవిరిపూడి(కూచిపూడి): వెబ్‌ల్యాండ్ ఆధార్ అనుసంధాన మైనట్లైతే సబ్సిడీలతోపాటు ఇతర ప్రభుత్వ రాయితీలు వర్తిస్తా యని మొవ్వ మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు అన్నారు. రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో భాగంగా ఆవిరిపూడిలో గురువారం అధికారులు పాల్గొని రైతులు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. భూమికి సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించటం, వాటి పరిష్కారానికి కృషి చేయటం ఈ గ్రామసభ ముఖ్యఉద్దేశ్యన్నారు. మీ భూమి పోర్టర్ ద్వారా భూమికి సంబంధిం చిన పూర్తి వివరాలను తెలుసుకునేందుకు అవకాశ ముందని తహసీల్దార్ రామానాయక్ తెలిపారు. కార్యక్రమంలో ఏవో శివప్రసాద్ వ్యవసాయశాఖ రైతులకందిస్తున్న రాయితీల గురించి వివరించగా, హౌసింగ్ డీఈ రమేష్‌బాబు గృహనిర్మాణ పథకం గురించి వివరించారు. కార్యక్రమంలో సర్వేయర్ శ్రీనివాసరావు, వీఆర్వో నరసింహారావు, కార్యదర్శి ఆర్.వి.కృష్ణ పాల్గొన్నారు.

పామర్రులో సినిమాలు
శివరామ: గౌతమ్‌నంద
గగన్‌మహల్ : బాహుబలి-2

గ్యాస్ సమాచారం
శ్రీ ప్రియ ఇండేన్, పామర్రు
ఏరోజుకారోజు, ఫోన్:254333
సెల్ నెం. 98488 24365

పామర్రు రైతుబజారు ధరలు
టమాట 33.00, వంగ 30.00, బెండ 18.00, పచ్చిమిర్చి 25.00, కాకర 18.00, బీర 10.00, కాలిఫ్లవర్ 10/12.00, క్యాబేజి 16.00, క్యారెట్ 50.00, దొండ 18.00, బంగాళాదుంప 17.00, ఉల్లిపాయలు 16.00, గోరుచిక్కుళ్ళు 23.00, దోస 18.00, సొర 10/8.00, పొట్ల 12/10.00, అరటి 8/7.00, చిక్కుళ్ళ హైబ్రిడ్ 25.00, చామదుంప 26.00, మునగ 5/4, కంద 25.00, బీట్‌రూట్ 26.00, కీర దోస 25.00, బీన్స్ 55.00, క్యాప్సికం 48.00, నిమ్మకాయలు (12)12/10.00, కొత్తి మీర 10/5, పొదీన 8/4, ముల్లంగి 6.00, చిలకడదుంప 17.00.

గృహనిర్మాణంపై లబ్ధిదారులకు అవగాహన సదస్సులు

చినముత్తేవి (కూచిపూడి): చినముత్తేవిలో గృహనిర్మాణ పథకానికి సంబంధించిన వివరాలను అధికారులు వివరించారు. ఇళ్ల స్థలాలు లేనివారు, స్థలాలు ఉండి ఇళ్లు లేనివారు, అర్హులు, అనర్హుల జాబితాను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు హౌసింగ్ ఏఈ మల్లికార్జునరావు తెలిపారు. గ్రామ సభలో అర్హుల జాబితాను చదివి వినిపించారు. 10వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 4న మొవ్వ పాలెం, 5న కొండవరం, 8న కాజ, పద్దారాయుడుతోట, 9న నిడుమోలు, మంత్రిపాలెం, 10వ తేదీన పెదసనగల్లు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆనందరావు, సర్పంచ్ మునిపల్లి కోటయ్య, ఎంపీటీసీ సభ్యురాలు రాజులపాటి నాగశ్రీలక్ష్మి, కార్యదర్శి పరమాత్మ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలెక్కడ పరిష్కరిస్తున్నారు..

మీ ఇంటికి మీ భూమిలో అధికారులను నిలదీసిన రైతు

పెదపారుపూడి : భూ సమస్యలు పరిష్కరిస్తామని గ్రామసభలు నిర్వహిస్తున్నారు. ఎక్కడ పరిష్కరించారని యలమర్రు గ్రామానికి చెందిన కొడాలి సుధాకర్ అనే రైతు అధికారులను మీ ఇంటికి మీ భూమిలో నిలదీశారు. యలమర్రు పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం జరిగిన గ్రామసభలో సుధాకర్ మాట్లాడుతూ తన తండ్రి మల్లికార్జునరావుకు చెందిన భూ వివరాలు అడంగళ్‌లో నమోదు కాలేదని గత మూడు గ్రామసభల్లో అర్జీలు అందజేశాను. ఇంత వరకు సమస్యను అధికారులు పరిష్కరించలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. అడంగళ్ సమస్య పరిష్కరిస్తామని అధికారులు తన వద్ద డబ్బులు కూడా తీసుకున్నారన్నారు. ఇప్పటికైనా స్పందించి సమస్యను పరిష్కరించాలని తహసీల్దార్ ఆదిల్‌ను కోరారు. అనంతరం గ్రామ సభల్లో రైతులు భూ సమస్యలపై 70 అర్జీలు అందజేశారు. వీఆర్వోలు బి.వి.ఆర్.అజయ్, ఎంపీటీసీ సభ్యురాలు వాకా నాగలక్ష్మి భవాని, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


సమస్య పరిష్కరించడంలేదని తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న రైతు సుధాకర్

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

పామర్రు : నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన నలుగురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన గురువారం పామర్రు టీడీపీ కార్యాలయంలో పంపిణీ చేశారు. మొత్తం లక్ష 60వేల రూపాయలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో విజయవాడ కనకదుర్గ దేవస్థాన సభ్యుడు పామర్తి విజయశేఖర్, నియోజకవర్గ ప్రోగ్రామ్స్ కమిటీ కన్వీనర్ పరుచూరి లాల్‌కిషోర్, ఏఎంసీ మాజీ ఛైర్మన్ మండపాక శంకరబాబు, టౌన్ కార్యదర్శి వీరంకి మోహన్‌రావు, తెలుగుయువత అధ్యక్షుడు మంతెన రామాంజనేయులు, ఎంపీటీసీ సభ్యురాలు చాట్ల పున్నమ్మ, పరసా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు అర్హత పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే కల్పన

బిడ్డపుట్టిన గంటలోపే తల్లిపాలు అందించాలి

● ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సామ్రాజ్యలక్ష్మి

ఆవిరిపూడి(కూచిపూడి) : బిడ్డ పుట్టిన గంట వ్యవధిలోపే ముర్రుపాలు పట్టించినట్లైతే తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సామ్రాజ్యలక్ష్మి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఆవిరిపూడిలో అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన తల్లిపాల వారోత్సవాలపై తల్లులకు, గర్భిణులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. తీసుకోవాల్సిన ఆహారం, జాగ్రత్తలు తదితర అంశాలను వివరించారు. ఐసీడీఎస్ కేంద్రంలో ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, పథకాల గురించి తెలియజేశారు. అయ్యంకి, పద్దారాయుడుతోట గ్రామాల్లో తల్లిపాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా కేంద్రాల అంగన్‌వాడీ కార్యకర్తలతోపాటు సీడీపీవో గాయత్రిదేవి పాల్గొన్నారు.

తల్లిపాలల్లో రోగనిరోధక శక్తి

పమిడిముక్కల: బిడ్డ పుట్టిన అరగంటలోపు ముర్రిపాలు పట్టించటం వలన శిశువుకు రోగనిరోధక శక్తి లభిస్తుందని ఉయ్యూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి ఆర్.ఎల్.అన్నపూర్ణాదేవి అన్నారు. తాడంకి-3వ సెంటర్‌లో గురువారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం జరిగింది. అన్నపూర్ణాదేవి మాట్లాడుతూ తల్లి సరైన సమయంలో ఆహారం తీసికోవటం వలన బిడ్డకు తగినంత పాలు అందుతాయన్నారు. ఆరు నెలల వయస్సు దాటిన పిల్లలకు తల్లిపాలతో పాటు పోషక విలువలున్న ఆహారాన్ని ఇవ్వాలన్నారు. ఏసీడీపీవో బేబి, కె. దేవకీదేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు వై.పద్మావతి, కె.భవాని పాల్గొన్నారు. శ్రీరంగపురం అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్ మల్లేశ్వరి పాల్గొన్నారు.

గ్రామాలకు రెవెన్యూ యంత్రాంగం

సమస్యలు పరిష్కరించుకోమంటున్న ప్రజాప్రతినిధులు

పామర్రు: సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ యంత్రాంగమంతా గ్రామాలకు తరలి వస్తోందని తహసీల్దార్ ఎం.పద్మాకుమారి అన్నారు. కొమరవోలులో గురువారం మీ ఇంటికి మీభూమి నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వీలైనన్ని దరఖాస్తులను అప్పటికప్పుడే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. రైతుల భూములకు సంబంధించి అడంగళ్ళలో తేడాలుంటే సరైన ఆధారాలు చూపి సరిచేయించుకోవాలన్నారు. అడంగళ్ళలో మార్పులు, చేర్పులు కోరుతూ 8 మంది దరఖాస్తులందచేశారు. నగదు రహిత సేవలకు ప్రోత్సాహంగా ప్రభుత్వం అందచేసిన స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. జడ్పీటీసీ సభ్యురాలు పొట్లూరు శశి, సర్పంచ్ కృష్ణకుమారి, టీడీపీ అధికార ప్రతినిధి పొట్లూరు కృష్ణబాబు, కార్యదర్శి సుధాకర్, ఆర్ఐ ఆనంద్‌కుమార్, సర్వేయర్ మధుసూదనరావు, వీఆర్వో ఎం. బేబిసరోజిని, ఎల్.మీనా, కానుకొల్లు రామారావు పాల్గొన్నారు.

22 అర్జీలు

పెనమకూరు(తోట్లవల్లూరు) : పెనమకూరు పంచాయతీ కార్యాలయంలో గురువారం జరిగిన మీ ఇంటికి మీ భూమి గ్రామసభలో రైతుల నుంచి 22 అర్జీలు అందాయని తహసీల్దార్ జి.భద్రు తెలిపారు.సర్పంచ్ సూరపనేని వెంకటేశ్వరరావు, సర్వేయర్ ఏడుకొండలు, కార్యదర్శి పద్మవతిదేవి, ఆర్ఐ ప్రసాద్, వీఆర్వోలు సూరిబాబు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నెంబరు 1 చానల్‌కు సాగునీరు వదలాలి

తోట్లవల్లూరు : గుర్విందపల్లి లాకుల నుంచి ఉన్న నెంబర్ 1 చానల్‌కు సాగునీరు విడుదల సక్రమంగా చేయక వరినాట్లకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఐలూరు, గుర్విందపల్లి, మేడూరు వైపు పొలాలకు నెంబర్1 చానల్ నుంచి ఇంత వరకు సాగునీరందలేదని రైతులు గుర్రం వెంకట బాపనయ్య, ఎ.ఆదినారాయణ, అరికట్ల నాగేశ్వరరావు, గుర్రం చంటి తదితరులు గురువారం విలేకర్లకు తెలిపారు. అరకొరగా వచ్చిన నీరు పొలాలకు తూముల నుంచి ఎక్కపోవటంతో ఆయిల్ ఇంజన్లతో తోడి నాట్లు వేస్తున్నామంటున్నారు. ఇరిగేషన్ అధికారులు నెంబర్1 చానల్‌కు సాగునీరు సక్రమంగా అందించటం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికి 150 ఎకరాలలో నాట్లు పడలేదన్నారు. ఇరిగేషన్ అధికారులు నీరు విడుదలకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


కాల్వ నుంచి తూములోకి ఎక్కని నీరు

విద్యార్థులకు తట్టు, రుబెల్లా నివారణ టీకాలు

పామర్రు : వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్లను ఇస్తున్నారు. అస్సెస్సీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పామర్రు పీహెచ్‌సీ పరిధిలోని సిబ్బంది గురువారం వ్యాక్సిన్లు ఇచ్చారు. పాఠశాలలోని 1159 మందిలో 1002 మందికి అందజేశారు. వైద్యురాలు ఆర్. నాగజ్యోత్స్న, హెల్త్ విజిటర్ రాజరాజేశ్వరిదేవి, హెల్త్ సూపర్‌వైజర్ కె.వి.ఎస్.శంకరరావు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కనుమూరు వైఈఎస్ఎం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాక్సిన్ల కార్యక్రమంలో ఎంపీపీ దగ్గుపాటి ఉష, వైద్యురాలు సుధారాణి, ప్రధానోపాధ్యాయుడు టి.పణిరాజ మోహన్, తెలుగునాడు ఉపాధ్యాయ సంఘ గౌరవాధ్యక్షుడు వి.వి.ఎస్.ప్రసాద్, కార్యదర్శి పరిశియానాదయ్య, ఎస్. లలిత, ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు. నిభానుపూడి ఉర్దూ పాఠశాలలో ఉపాధ్యాయుడు మహమ్మద్ బేగ్, వైద్య సిబ్బంది కె.జోస్పిన్, బి.మూర్తి, డి.మేరి తదితరులు పాల్గొన్నారు.

● **కృష్ణాపురం (పమిడిముక్కల):** ఎంఆర్ వ్యాక్సిన్‌ను తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పకుండా వేయించాలని జడ్పీటీసీ మోటూరు వెంకటసుబ్బయ్య తెలిపారు. కృష్ణాపురం పాఠశాలలో గురువారం కార్యక్రమాన్ని సుబ్బయ్య ప్రారంభించి మాట్లాడుతూ రేపటి భావిభారత పౌరులైన చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మంటాడ వీరరాఘవులు, బుజ్జి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

● **తోట్లవల్లూరు :** తోట్లవల్లూరు జడ్పీ హైస్కూల్లో గురువారం విద్యార్థులకు తట్టు, రుబెల్లా వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు వారికి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ గోపాలనాయక్, వైద్యసిబ్బంది టీకాలు వేశారు. తహసీల్దార్ జి.భద్రు, సర్పంచ్ చిరుమామిళ్ళ ఉమాదేవి, ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బిడ్డకు తల్లిపాలు శ్రేష్ఠం

పెదపారుపూడి : బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేష్ఠమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమానాగమణి అన్నారు. అప్పికట్ల అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొని తల్లిపాల విశిష్టతను బాలింతలకు, గర్భిణులకు వివరించారు. రెండు సంవత్సరాలలోపు పిల్లలకు తల్లిపాలే ఎంతో ఆరోగ్యకరమన్నారు. కార్యక్రమంలో కార్యకర్త సమాధానం తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

1. ఉప్పులో కరిగి ఉన్న మలినాలను తొలగించడానికి ఉపయోగపడేది?
ఎ) $CaCO_3$ బి) NaOH
సి) $Ca(OH)_2$ డి) $2nCO_3$

2. పరిశుద్ధమైన ఉప్పును పొందడానికి ఉప్పు ద్రావణంలోకి ఏ వాయువును పంపుతారు?
ఎ) Cl_2 బి) H_2 సి) HCl డి) N_2

3. బ్రైన్ ద్రావణం అంటే ....
ఎ) HCl ద్రావణం బి) క్లోరిన్ జలం
సి) బ్లీచింగ్ పౌడర్ డి) Nacl జల ద్రావణం

4. దూది, కాగితం, సిల్కు మొదలైన వాటిని విరంజనం చేయడానికి ఉపయోగించేది?
ఎ) SO_2 బి) Cl_2 సి) $CaOCl_2$ డి) $COCl_2$

5. టియర్ గ్యాస్ రసాయన ఫార్ములా?
ఎ) $COCl_2$ బి) $CHCl_3$ సి) $CaOCl_2$ డి) Cl_3CCNO_2

6. పాస్‌జీన్ రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కార్బోనైల్ క్లోరైడ్
సి) కార్బన్ మోనాక్సైడ్ డి) ఏదీకాదు

7. తడిసిన రంగు పూలను క్లోరిన్ జాడీలో వేస్తే పూలు రంగును కోల్పోతాయి. దానికి కారణం? క్లోరిన్ ఏవిధంగా పనిచేస్తుంది?
ఎ) క్షయకరణి బి) విరంజనకారి
సి) ఉత్ప్రేరకం డి) ఏదీకాదు

8. ఆకుపచ్చ రంగు గల వాయువు?
ఎ) ఫ్లోరిన్ బి) క్లోరిన్ సి) బ్రోమిన్ డి) అయోడిన్

9. ఎముకల్లో ఉండేది?
ఎ) కాల్షియం ఫాస్ఫేట్ బి) కాల్షియం ఫాస్పైట్
సి) కాల్షియం హైడ్రాక్సైడ్
డి) కాల్షియం హైపో క్లోరేట్

10. పాస్ఫారికామ్లాన్ని దేనిలో కలిపి మట్టి పాత్రలో స్వేదనం చెందిస్తే పాస్ఫరస్ లభిస్తుంది?
ఎ) O_2 బి) C సి) H_2 డి) సల్ఫర్

11. పాస్ఫరస్ ఏ వాసనను కలిగి ఉంటుంది?
ఎ) కుళ్లిన కోడిగుడ్డు బి) ఘాటైన
సి) వెల్లుల్లి డి) అమ్మోనియం

12. ఆకాశంలో మెరుపులు ఏర్పడినప్పుడు వాతావరణంలో విడుదలయ్యే వాయువు?
ఎ) O_2 బి) CO_2 సి) N_2O డి) NO

13. గాలిలో నైట్రోజన్ భారశాతం, ఘన పరిమాణాత్మకత శాతాలు?
ఎ) 3/4, 4/5 బి) 1/5, 1/3
సి) 3/2, 4/3 డి) 1/2, 1/3

14. నైట్రోజన్ ఘనీభవన స్థానం?
ఎ) -210.5°C బి) -33°C
సి) 0°C డి) -330°C

15. జింక్, సల్ఫర్‌లను చీకటిలో నెమ్మదిగా వేడి చేసినప్పుడు ఏ రంగు మంట ఇస్తుంది?
ఎ) పసుపు బి) ఆరెంజ్
సి) ఆకుపచ్చ డి) బంగారు రంగు

16. సల్ఫర్ డై ఆక్సైడ్ గాలి కంటే ఎన్ని రెట్లు బరువైనది?
ఎ) 2 1/2 బి) 1 1/2 సి) 1 డి) 2

17. పెట్రోల్ హైడ్రోజనీకరణ ప్రక్రియను కనుగొన్న శాస్త్రవేత్త?
ఎ) హేబర్ బి) బెర్జిలియస్
సి) కావెండిష్ డి) డాల్టన్

18. ప్రయోగశాలలో సులువుగా ఆక్సిజన్ తయారు చేయడానికి వాడే రసాయనం?
ఎ) KCl బి) KNO_3 సి) $Kmno_4$ డి) $K_2Cr_2o_7$

19. సోడియం లోహాన్ని ఆక్సిజన్‌తో మండిస్తే ఏర్పడే జ్వాల వర్ణం?
ఎ) ఎరుపు బి) ఆకుపచ్చ సి) నీలం డి) బంగారం

20. జుట్టును విరంజనం చేయడానికి వాడే ద్రవం?
ఎ) $Kmno_4$ బి) H_2O సి) H_2O_2 డి) D_2O

21. ఉప్పునీటి ద్రావణాన్ని ఏమని అంటారు?
ఎ) బ్రైన్ ద్రావణం బి) కఠిన జలం
సి) భారజలం డి) ఏదీకాదు

22. నీటిని విద్యుత్ విశ్లేషణం చేస్తే వెలువడే ఆక్సిజన్, హైడ్రోజన్ వాయువుల ఘన పరిమాణాల నిష్పత్తి?
ఎ) 1:2 బి) 1:3 సి) 1:1 డి) 2:3

23. కాస్టిక్ సోడా అంటే?
ఎ) సోడియం కార్బోనేట్ బి) సోడియం బైకార్బోనేట్
సి) సోడియం హైడ్రాక్సైడ్ డి) సోడియం క్లోరైడ్

24. లెడ్ పెన్సిల్‌లో ఉండే నల్లని భాగం?
ఎ) లెడ్ బి) గ్రాఫైట్ సి) సీసం డి) జింక్

25. కింది వాటిలో ద్రవరూపంలో ఉండే లోహం?
ఎ) వెండి బి) బంగారం సి) ప్లాటినం డి) పాదరసం

26. కింది వాటిలో వాయువు కానిది?
ఎ) CO_2 బి) SO_2 సి) O_2 డి) Br_2

27. ఉప్పు, కర్పూరంల మిశ్రమాన్ని ఏ పద్ధతి ద్వారా వేరు చేస్తారు?
ఎ) బాష్పీభవనం బి) ద్రవీభవనం
సి) ఉత్పతనం డి) సంఘననం

28. ఘన పరిమాణాత్మకంగా గాలిలో ఎంత ఆక్సిజన్ ఉంటుంది?
ఎ) ఒకటో వంతు బి) రెండో వంతు
సి) ఐదో వంతు డి) నాలుగో వంతు

29. దుక్క ఇనుము లేదా పోత ఇనుములో కార్బన్ శాతం ఎంత?
ఎ) 3.4% బి) 2.0% సి) 8.0% డి) 1.2%

30. పొటాషియం లాటిన్ పేరు?
ఎ) నేట్రియం బి) కాలియం
సి) భాస్వరం డి) గంధకం

31. రుణ ధ్రువ కిరణాలను కనిపెట్టింది?
ఎ) జె.జె.థామ్సన్ బి) న్యూటన్
సి) జె.చాడ్విక్ డి) సోమర్‌ఫీల్డ్

32. అత్యధికంగా చొచ్చుకొని పోయే కిరణాలు?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) ఏదీకాదు

33. ఆహార పదార్థాలను నిల్వ చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) ఎసిటికామ్లం బి) సిట్రికామ్లం
సి) బోరికామ్లం డి) బెంజోయికామ్లం

34. కింది వాటిలో అత్యంత చల్లబరిచిన పదార్థం?
ఎ) పాదరసం బి) ఐస్‌క్రీం సి) టెఫ్లాన్ డి) గ్లాస్

35. సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?
ఎ) సున్నపురాయి బి) కాల్షియం
సి) మెగ్నీషియం డి) అల్యూమినియం

36. మరకతం సాధారణ రంగు?
ఎ) పసుపుపచ్చ బి) ముదురు ఆకుపచ్చ
సి) ప్రష్యన్ నీలం డి) ఊదా రంగు

37. రేడియోథెరపీ పద్ధతిలో కోబాల్ట్-60 ఏ కిరణాలను విడుదల చేస్తుంది?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) X - కిరణాలు

38. తెల్ల స్పిరిట్ రసాయన నామం?
ఎ) పెట్రోలియం హైడ్రోకార్బన్‌ల మిశ్రమం
బి) శుభ్రపరచిన ఈథనాల్
సి) సంపూర్ణ ఈథైల్ ఆల్కహాల్
డి) డీనేచర్డ్ ఆల్కహాల్

39. భారతదేశంలో ఏ రాష్ట్రం నికోటిన్, పొగాకు కలిగి ఉన్న పదార్థాలను పూర్తిగా నిషేధించింది?
ఎ) హర్యానా బి) ఉత్తరప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్

40. చల్లని నీటితో తీవ్రంగా ప్రతి చర్య జరిపే లోహం?
ఎ) కాల్షియం బి) సోడియం
సి) మెగ్నీషియం డి) పొటాషియం

41. మానవ మూత్రపిండాల్లోని రాళ్లలో కనిపించే ప్రధానమైన రసాయన సమ్మేళనం?
ఎ) యూరికామ్లం బి) కాల్షియం ఆక్సలేట్
సి) కాల్షియం ఆక్సైడ్ డి) కాల్షియం క్లోరైడ్

42. జాతీయ పోషకాహార సంస్థ ఎక్కడుంది?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) హైదరాబాద్ డి) ఢిల్లీ

43. అంటుకోని వంటపాత్రలను దేనితో పూత పూస్తారు?
ఎ) సిలికాన్ బి) పి.వి.సి సి) గ్రాఫైట్ డి) టెఫ్లాన్

44. కింది వాటిలో సులభంగా లభించని లోహం?
ఎ) రేడియం బి) వెండి సి) స్టానియం డి) పాదరసం

45. సున్నపు నీరు రసాయనిక పేరు?
ఎ) కాల్షియం సల్ఫేట్ బి) కాల్షియం హైడ్రాక్సైడ్
సి) కాల్షియం కార్బోనేట్ డి) కాల్షియం ఆక్సైడ్

46. వేసవి ద్రవం అని ఏ మూలకానికి పేరు?
ఎ) గాలియం బి) థాలియం
సి) రేడియం డి) పోలోనియం

47. పెట్రోల్‌కు ప్రతి విస్ఫోటనకారిగా కలిపే పదార్థం?
ఎ) కార్బన్ మోనాక్సైడ్ బి) టెట్రా ఈథైల్‌లెడ్
సి) ఆల్కహాల్ డి) ఏదీకాదు

48. ఎల్‌పీజీ లీకేజిని గుర్తించడానికి కలిపే పదార్థం?
ఎ) మిథైల్ లెడ్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథైల్ మెర్కప్టాన్ డి) క్లోరల్ హైడ్రేట్

49. కింది వాటిలో అత్యధిక కఠినమైన లోహం?
ఎ) టంగ్‌స్టన్ బి) వెండి సి) ఇత్తడి డి) ఉక్కు

సమాధానాలు

		15) సి	24) బి	33) డి	42) సి
		16) ఎ	25) డి	34) డి	43) డి
1) సి	8) బి	17) బి	26) డి	35) ఎ	44) ఎ
2) బి	9) ఎ	18) సి	27) సి	36) బి	45) బి
3) డి	10) బి	19) డి	28) సి	37) సి	46) ఎ
4) సి	11) సి	20) సి	29) ఎ	38) ఎ	47) బి
5) డి	12) డి	21) ఎ	30) బి	39) ఎ	48) సి
6) బి	13) ఎ	22) సి	31) ఎ	40) బి	49) ఎ
7) బి	14) ఎ	23) సి	32) సి	41) బి	

ఉద్యోగాలు

టిఎంఆర్‌బి

తమిళనాడు మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్- తాత్కాలిక ప్రాతిపదికన కింది విభాగాల్లో **అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 106**

విభాగం: హోమియోపతి **ఖాళీలు:** 4
అర్హత: ఆగస్టు 2 నాటికి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా (ఎఫ్.ఎఫ్/ ఎంఎఫ్/ డిఎఫ్ - హోమియోపతి) లేదా వెస్ట్ బెంగాల్‌లోని ప్రముఖ సంస్థల నుంచి డిప్లొమా లేదా హైదరాబాద్‌లోని బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ వారి డిప్లొమా ఇన్ ఇంటిగ్రేటెడ్ మెడిసిన్(హోమియోపతి) లేదా డిగ్రీ + డిప్లొమా లైసెన్స్ సర్టిఫికెట్ (ఆంధ్రా బోర్డ్ ఫర్ ఆయుర్వేద అండ్ హోమియోపతి, హైద్రాబాద్ తదితర సంస్థల నుంచి) లేదా డిప్లొమా(హోమియోపతి మెడిసిన్ అండ్ సర్జరీ) లేదా బిహెచ్‌ఎంఎస్/ ఎంబిఎస్ తదితర కోర్సులు పూర్తిచేసి ఉండాలి.

విభాగం: ఆయుర్వేద **ఖాళీలు:** 1
అర్హత: హెచ్‌పిఐఎం(ఆయుర్వేద)/జిసిఐఎం (ఆయుర్వేద) / ఎల్ఐఎం/ బిఎఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.

విభాగం: సిద్ధ **ఖాళీలు:** 101
అర్హత: (హెచ్‌పిఐఎం/ జిసిఐఎం/ ఎండి/ బిఐఎం/ ఎల్ఐఎం)(సిద్ధ) లేదా బిఎస్ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.

వయసు: 35 ఏళ్లలోపుండాలి
ఎంపిక: అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్ ద్వారా
అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్: అక్టోబరు 8న
పరీక్ష కేంద్రం: చెన్నై **పరీక్ష ఫీజు:** రూ.750
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
ఆఫ్‌లైన్ ఫీ పేమెంట్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24
వెబ్‌సైట్: www.mrb.tn.gov.in

మద్రాస్ ఫెర్టిలైజర్స్

మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ & డిప్లొమా అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 89

గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ అప్రెంటిసెస్‌లు
ఖాళీలు: 6
విభాగాలు - ఖాళీలు: కెమికల్ ఇంజనీరింగ్ 5, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ 1 **స్టయిపెండ్:** నెలకు రూ.10,000
అర్హత: బిఇ/ బిటెక్(కెమికల్/ ఎలక్ట్రికల్& ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.

టెక్నీషియన్(డిప్లొమా) అప్రెంటీసెస్ ఖాళీలు: 45
విభాగాలు - ఖాళీలు: కెమికల్ 13, మెకానికల్ 20, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ 5, సివిల్ 2, ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఇంజనీరింగ్ 5
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా(కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ సివిల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్& కంట్రోల్ ఇంజనీరింగ్) పూర్తిచేసి ఉండాలి.

డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్ అప్రెంటిసెస్
ఖాళీలు: 18
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్

ట్రేడ్ అప్రెంటీస్‌లు **ఖాళీలు:** 20
ట్రేడ్స్ - ఖాళీలు: ఫిట్టర్ 6, టర్నర్ 1, వెల్డర్ 1, ఎలక్ట్రీషియన్ 4, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 4, రిఫ్రిజిరేటర్ & ఎసి మెకానిక్ 1, మెకానిక్ మోటార్ వెహికిల్ 1, మెకానికల్ డీజిల్ 1, డ్రాఫ్ట్స్‌మన్ మెకానిక్ 1
అర్హత: సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.8630 (డీజిల్ మెకానిక్ ట్రేడ్‌కు మొదటి ఏడాది రూ.7,666) **ట్రైనింగ్:** ఏడాది
అభ్యర్థులు తప్పనిసరిగా www.mhrdnats.gov.in వెబ్‌సైట్లో రిజిస్టరై ఉండాలి. డిగ్రీ/ డిప్లొమా పూర్తిచేసి మూడేళ్లు నిండకూడదు
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 9
దరఖాస్తు హార్డు కాపీ పంపాల్సిన చిరునామా:
The General Manager - P&A, Madras Fertilizers Limited, Post Bag No - 2, Manali, Chennai- 600068
వెబ్‌సైట్: www.madrasfert.nic.in

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: విఎల్ఎస్ఐ& ఎంబెడెడ్ హార్డ్‌వేర్ డిజైన్, ఎలక్ట్రానిక్ సిస్టం డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్
కోర్సు వ్యవధి: 24 వారాలు
అర్హత: బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ
కోర్సు ప్రారంభం: ఆగస్టు 21
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

ఎన్ఎల్ఎస్ఐయు

బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ దూరవిద్యా విభాగం- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్), ఏడాది పీజీ డిప్లొమా(హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంటెలెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా / కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా & సైబర్ ఫోరెన్సిక్స్)
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nis.ac.in

మైనర్ల వివాహం నిలిపివేత - తల్లిదండ్రులకు, పిల్లలకు కౌన్సెలింగ్

నందివాడ : మైనర్ల వివాహాన్ని ఐసీడీఎస్ అధికారులు గురువారం నిలుపుదల చేశారు. జనార్దనపురం గ్రామానికి చెందిన బాలుడు రాచకొండ దుర్గామల్లేశ్వరరావు, పెదపారుపూడి మండలం దోసపాడుకు చెందిన బాలిక చాపరాల మేఘనకు గురువారం జనార్దనపురంలో వివాహానికి ఏర్పాట్లు చేశారు. విషయం తెలుసు కున్న ఐసీడీఎస్ అధికారులు, సీడీపీవో సముద్రవేణి, ఏసీడీపీవో అంకమాంబ, సూపర్‌వైజర్ శివనాగమణి, ఏఎస్సై కృష్ణ పోలీసు సిబ్బంది వెళ్ళి నిలుపుదల చేశారు. తల్లిదండ్రులతో మాట్లాడి పిల్లలకు కౌన్సెలింగ్ ఇచ్చారు. మైనార్టీ తీరే వరకూ పెళ్లి చేయబోమంటూ లిఖిత పూర్వకంగా లేఖ రాసి ఇచ్చారు.

మహిళల అర్థికాభివృద్ధికి పెద్దపీట

గుడివాడ టౌన్ : మహిళల అర్థికాభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. ఏలూరు రోడ్డులోని వేంకటేశ్వర ఫంక్షన్‌హాల్‌లో తెలుగు మహిళ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం నిర్వహించారు. రావి మాట్లాడుతూ పూర్తి స్థాయిలో పట్టణ మహిళా కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి మహిళను లక్షాధికారిని చేయాలనే సంకల్పంతో చంద్రబాబు పని చేస్తున్నారన్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో తీసుకెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ టీడీపీ అంటేనే బడుగు, బలహీన వర్గాల పార్టీ అన్నారు. మహిళ లకు రాజ్యాధికారం దక్కాలనే ఉద్దేశ్యంతో రిజర్వే షన్‌ల ద్వారా రాజ్యాంగ పదవులు దక్కే అవకాశం కల్పించారన్నారు. పాత మున్సిపల్ కార్యాలయాన్ని స్త్రీశక్తి భవన్‌గా తీర్చిదిద్ది మహిళలకు అన్ని రంగాల్లో శిక్షణ ఇప్పించి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. తూర్పుకృష్ణా డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ మాట్లాడుతూ, మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్ళడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని చెప్పారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను సభకు పరిచయం చేసి ప్రతిజ్ఞ చేయించారు. తెలుగు మహిళా పట్టణ విభాగ అధ్యక్ష, కార్యదర్శులుగా యార్లగడ్డ సుధారాణి, గొర్ల శ్రీలక్ష్మి, ఉపాధ్యక్షులుగా ఝాన్సీ, సుంకర ప్రమీలారాణి, కార్య నిర్వాహక కార్యదర్శులుగా వేమూరి సుజిత, ఇమాంబి, సహాయ కార్యదర్శులుగా మల్లవల్లి సూర్యలక్ష్మి, దొడ్డవరపు కిరణ్‌కుమార్‌లతో పది మందిని నూతన కమిటీ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయించారు. పట్టణ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, కౌన్సిలర్లు వసంతవాడ దుర్గారావు, మేరుగు మరియకుమారి, బొడ్డు శివశ్రీ, కాటి విశాలి, శొంఠి రామకృష్ణ, కె రామ లింగేశ్వరరావు, జిల్లా పార్టీ ప్రచార కార్యదర్శి అంగడాల సతీష్, తంగిరాల మోహన్‌దాస్ పాల్గొన్నారు.



నూతన కమిటీతో ప్రతిజ్ఞ చేయిస్తున్న మాజీ ఎమ్మెల్యే రావి, యలవర్తి



దివ్యాంగులను పాఠశాలలో చేర్చుకుంటున్న ప్రధానోపాధ్యాయుడు రత్నారావు

దివ్యాంగులను ఆదరించాలి

గుడివాడ (రాజేంద్రనగర్) : దివ్యాంగులను ఆదరించి సకలాంగులతో కలిపి విద్యలో ముందుకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఏజీకే మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.వై.రత్నారావు అన్నారు. ఏజీకే పాఠశాలలో కొత్త దేవేంద్ర సాయి, కూరాళ్ళ మురళీసాయి, కఠారి అఖిల అనే దివ్యాంగులకు గురువారం ఆరో తరగతిలో ప్రవేశానికి అర్హత కల్పించారు. టీచర్లు ఎంకె నీలాంబరం, రాములు హెచ్‌ఎంకు, పీఈటీ ఉమకు కృతజ్ఞతలు తెలిపారు. రత్నారావు మాట్లాడుతూ దివ్యాంగుల హక్కులు కాపా డడం సామాజిక బాధ్యత అన్నారు. విలీన విద్యతో వారిలో విద్యాభివృద్ధి సాధ్యమవుతుందని, అందువల్లే పాఠశాలలో చేరే అవకాశం కల్పిం చామన్నారు.

చంద్రాలలో మధ్యాహ్న భోజనం పరిశీలన



గుడ్లవల్లేరు : చంద్రాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని గురువారం స్మార్ట్ విలేజ్ బృందం పరిశీలించింది. ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో మూడు రోజులు కోడిగుడ్లను అందిస్తోంది. గురువారం కూడా చంద్రాల పాఠశాలలో కోడిగుడ్డు పిల్లలకు వండి పెట్టడాన్ని అధికారులు పరిశీ లించారు. భోజనం నాణ్యత రుచి చూశారు. సర్పంచ్ దేవకరుణ, సెక్రెటరీ సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వడ్లమన్నాడు రెవెన్యూసభలో 112 అర్జీలు

గుడ్లవల్లేరు : వడ్లమన్నాడులో గురువారం రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. పట్టాదారు పాస్‌పుస్తకాల కోసం, మార్పులు, చేర్పుల కోసం, కౌలు రైతు గుర్తింపుకార్డుల కోసం 112 మంది అర్జీలు పెట్టుకున్నారు. అక్కడిక్కడే తొమ్మిది మంది రైతులకు కౌలు రైతు గుర్తింపుకార్డులను, ఐదుగురికి పట్టాదార్ పాస్‌పుస్తకాలను అందజేశారు. గుడివాడ ఆర్డీవో చక్రపాణి, జడీ వైస్ చైర్మన్ శాయన పుష్పావతి, ఎంపీపీ కొసరాజు విజయభారతి, తహసీల్దార్ స్వర్ణమేరి, డిప్యూటీతహశీల్దార్ కనకదుర్గ, ఆర్‌ఐ సురేంద్ర, వీఆర్వో భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు తట్టు, రుబెల్లా నిరోధక వ్యాక్సిన్

గుడ్లవల్లేరు : మండలంలోని గుడ్లవల్లేరు, పోలిమెట్ల గ్రామాల్లోని పిల్లలకు గురువారం తట్టు, రుబెల్లా నిరోధక వ్యాక్సిన్ వేశారు. గుడ్లవల్లేరు ఎస్సీఆర్ఎం హైస్కూల్‌లో, పోలిమెట్ల ఎంపీపీ పాఠశాలలో ఈ వ్యాక్సిన్ వేశారు. గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముప్పిరిశెట్టి ఉమాశంకర్, కార్యదర్శి ఈడ్పుగంటి ప్రసాద్, గుడ్లవల్లేరు పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ చాపరాల రాజేశ్వరరావు, పోలిమెట్ల సర్పంచ్ అట్లూరి పద్మావతి, సెక్రెటరీ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీఆర్ఎం హైస్కూల్‌లో విద్యార్థులకు ఎంఆర్ టీకా వేస్తున్న వైద్యులు

దళారులను నమ్మి మోసపోవద్దు

ప్రధానమంత్రి ఆవాస్ యోజన, హౌస్‌ఫర్ ఆల్ స్కీమ్‌లో ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు మున్సిపల్ కమిషనర్, గుడివాడ పేరున బ్యాంక్ డీడీలు తీసి నేరుగా మున్సిపల్ కార్యాలయంలోని టౌన్‌ప్లానింగ్ సెక్షన్ లో అధికారికి అందచేసి రశీదులు పొందాలని చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు చెప్పారు. మూడు కేటగిరీలుగా లబ్ధిదారులు ఎంపికయ్యారని, మొదటి కేటరీ 40 మంది, రెండో కేటగిరీలో 450 మంది, మూడో కేటగిరీలో 2,860 మంది లబ్ధిదారులు ఎంపికయ్యారన్నారు. డిపాజిట్ సొమ్ము డీడీ తీసి మున్సిపల్ కార్యాలయంలోని టౌన్ ప్రాజెక్టుకు ఇవ్వా లన్నారు. సకాలంలో డీడీ అందించకపోతే టైప్-2, టైప్-3 లబ్ధిదారులగా మార్చడం జరుగు తుందన్నారు. త్వరలో రెండో దశలో 3,064 మందికి, మూడో దశలో మరో 3,500 మందికి మొత్తం 9,500 ఇళ్లు మంజూరుచేయడం జరుగుతుందన్నారు. అర్హు లందరికీ ఇళ్ళ ప్లాట్లు కేటాయిస్తామని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.



తహసీల్దార్ ఎదుట బెల్టుషాపు నిర్వాహకుల బైండోవర్

'బెల్టు'కు మద్యం సరఫరా చేస్తే లైసెన్స్ రద్దు

గుడ్లవల్లేరు : బెల్టు షాపులకు మద్యం సరఫరా చేస్తే లైసెన్స్ రద్దు చేసి షాపులను మూసి వేస్తామని వైన్‌షాపుల యజమానులకు గుడివాడ ఎక్సైజ్ ఎస్సై బి.వెంకటలక్ష్మి హెచ్చరించారు. గుడివాడ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో బెల్టుషాపులు నిర్వహిస్తున్న 111 మందిని బైండోవర్ చేశామన్నారు. 11 మందికి రిమాండ్ విధించారన్నారు. బెల్టుషాపులు నిర్వహించిన ఎనిమిది మందిని గురువారం తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. రెవెన్యూ శాఖ గ్రామ సభల్లో పాల్గొని బెల్టు షాపుల గురించి ప్రజలను చైతన్యవంతుల్ని చేశామని చెప్పారు. బెల్టుషాపులు నిర్వహిస్తే 944090 2447, 08674-244310 ఫోన్ తెలియజేయాలన్నారు.



గుడ్లవల్లేరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో హౌసింగ్ గ్రామసభ

అర్హులందరికీ ఇళ్లు, స్థలాలు మంజూరు

గుడ్లవల్లేరు : అర్హులైన వారందరికీ ఇంటి స్థలం కేటాయించి పక్కా గృహాలు నిర్మించడం జరుగుతుందని గుడ్లవల్లేరు సర్పంచ్ వల్లభనేని వెంకట సుబ్బారావుచౌదరి అన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం హౌసింగ్ గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలో నివాస గృహాల కోసం 1600 మంది అభ్యర్థులు అర్జీలు పెట్టుకొన్నారు. అర్హుల విషయమ్మై ఈ సమావేశంలో చర్చించారు. ఎంపీపీ కొసరాజు విజయభారతి, ఎంపీడీవో ఎ.వి.రమణ, హౌసింగ్ ఏఈ నిరీక్షణరావు, కార్యదర్శి జీటీవీ రమణ, సూరపనేని పరంధామయ్య తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

టమోట	54					చేమదుంప	24
వంకాయ	14					కంద	28
బీర	18					బీట్‌రూట్	30
బెండ	18	క్యారెట్	58	గోరుచిక్కుడు	26	కీరదోస	28
దొండ	20	బంగాళాదుంప	13	దోస	14	బీన్స్	56
కాకర	20	ఉల్లిపాయలు	13	చిక్కుళ్ళు	32	కాప్సికం	48
మిర్చి	26						

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే తాతయ్య

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

జగ్గయ్యపేట: జగ్గయ్యపేట, వత్సవాయి మండలాలకు చెందిన ముగ్గురికి వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య గురువారం తన స్వగృహంలో పంపిణీ చేశారు. దబ్బాకుపల్లి గ్రామానికి చెందిన బట్టు నాగమణికి రూ.25వేలు, సత్యవతికి రూ.31 వేలు, షేర్‌మహ్మద్‌పేట గ్రామానికి చెందిన సయ్యద్ జుబేర్‌కు రూ.లక్ష రూపాయలు మంజూరు కాగా తాతయ్య పంపిణీ చేశారు. శ్రీరాం చినబాబు, ఎం.ఫ్రాన్సిస్, రావూరి విశ్వనాథం, నూకల బాలకృష్ణ, కె.నరసింహారావు, శౌరి, వై.గోపి తదితరులు పాల్గొన్నారు.



ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీ

పెనుగంచిప్రోలులోని పలు ఎరువుల దుకాణాలను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ షేక్ అబ్దుల్ నభి, ఎస్సై సత్యనారాయణలు గురువారం తనిఖీ చేశారు. ఎరువుల స్టాక్ వివరాలను సీఐ నభి క్షుణ్ణంగా పరిశీలించి షాపుల యజమానుల నుంచి వివరాలను తెలుసుకున్నారు. **- పెనుగంచిప్రోలు**



ముండ్లపాడు ఎంపీపీ పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్థులు

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

పెనుగంచిప్రోలు : మండలంలోని ముండ్లపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న బదిలీ అయిన ఉపాధ్యాయులు హెచ్‌ఎం కుమారి, పద్మ, జీనత్ అమన్, దళితవాడ హెచ్‌డబ్ల్యు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ప్రకాష్‌లను గ్రామస్థులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థాన ధర్మకర్త చంద్రుపట్ల లక్ష్మీనరసింహారావు, మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీనివాసరావు, సర్పంచ్ మందా సుజాత, నీటి సంఘాల అధ్యక్షులు నలజాల రాము, కాసరగడ్డ రామకృష్ణ, విద్యా కమిటీ ఛైర్మన్లు కృష్ణారెడ్డి, కూచి మోహనరావు, నీటి సంఘ మాజీ అధ్యక్షుడు గుంటుపల్లి వాసు, మాజీ సర్పంచ్ ఏలూరి గోపాలరావు, హెచ్‌ఎంలు రాజేశ్వరి, శ్యాంబాబు, అంగన్‌వాడీ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కళాకారులను ప్రోత్సహించాలి

● ఛైర్మన్ తన్నీరు

జగ్గయ్యపేట: కళాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రజలదేనని పురపాలక సంఘ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక సామినేని బాబ్జీనాయుడు కల్యాణ మండపంలో వైఆర్ ఇంద్రజాల ప్రదర్శనను వైస్ ఛైర్మన్ అక్బర్‌తో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ జగ్గయ్యపేటకు చెందిన మిమిక్రీ కళాకారుడు వై.రమేష్ తన ఇంద్రజాల ప్రదర్శనలతో ప్రసిద్ధ కళాకారుడిగా గుర్తింపు పొందటం పట్టణానికి గర్వకారణమన్నారు. మిమిక్రీ, ఇంద్రజాలంపై మక్కువతో ఉద్యోగాన్ని వదులుకుని ప్రదర్శనలు ఇవ్వటం ముదావహమన్నారు. వైస్‌ఛైర్మన్ అక్బర్ మాట్లాడుతూ రమేష్ ఇంద్రజాల ప్రదర్శనను జగ్గయ్యపేట ప్రాంత వాసులు జయప్రదం చేయాలని కోరారు. పట్టణ వైసీపీ అధ్యక్షుడు చౌడవరపు జగదీష్, ఆర్గనైజర్ ఆర్వీ, సుప్రసిద్ధ గాయకుడు మీసాల బాబ్జి, వి.మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



ఇంద్రజాల ప్రదర్శనలో జ్యోతిని వెలిగిస్తున్న ఛైర్మన్ తన్నీరు, వైస్‌ఛైర్మన్ అక్బర్ తదితరులు

జగ్గయ్యపేట ట్రాన్స్‌కో ఏఈకి అదనపు బాధ్యతలు



కొర్రపాటి బాబురావు

జగ్గయ్యపేట: జగ్గయ్యపేట రూరల్ మండలం చిల్లకల్లు ట్రాన్స్‌కో ఇన్‌చార్జి ఏఈగా జగ్గయ్యపేట ఏఈ కొర్రపాటి బాబురావుకు అదనపు బాధ్యతలు అప్పగించారు. గత నాలుగు నెలలుగా సస్పెండైన ఏఈ వాసుదేవరావు స్థానంలో ఇన్‌చార్జిగా బాబురావు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సాధారణ బదిలీల్లో చిల్లకల్లు ఏఈ తారాచంద్ చందర్లపాడు వెళ్లిపోవటంతో ఆ బాధ్యతలను బాబురావు తాత్కాలికంగా నిర్వహిస్తున్నారు. త్వరలో జగ్గయ్యపేట పట్టణం, రూరల్ గ్రామాలకు సంబంధించి ఆపరేషన్స్ ఏఈగా బాబురావు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు రానున్నట్టు తెలుస్తుంది.

దేవీ ఆలయాల్లో సామూహిక కుంకుమార్చనలు నేడు

జగ్గయ్యపేట: శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా పట్టణంలో పలు దేవీ ఆలయాల్లో సామూహిక కుంకుమ పూజలు ఏర్పాటుచేశారు. శ్రీమహాలక్ష్మీ అమ్మవారి వెండి ఆలయంలో అమ్మవారికి శాకాంబరి ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. అనంతరం అమ్మవారికి సామూహిక కుంకుమార్చనలు ఏర్పాటుచేసినట్టు ప్రైవేట్ ఇంప్రూవ్‌మెంట్ కమిటీ ఛైర్మన్ అత్తులూరి వెంకటేశ్వర్లు చెప్పారు. ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవస్థానంలో ఉన్న అష్టలక్ష్మీ సహిత శ్రీవైభవలక్ష్మీ అమ్మ వార్ల ఉపాలయంలో సామూహిక కుంకుమార్చనలు నిర్వహిస్తున్నట్టు అర్చకులు భరద్వాజశర్మ చెప్పారు. శనివారం శనిత్రయోదశి సందర్భంగా శనీశ్వరుడికి ప్రత్యేక తైలాభిషేకాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.



ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల శ్రమదానం

ఎస్జీఎస్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో గురువారం కళాశాల ఆవరణలో విద్యార్థినిలు శ్రమదానం చేసి శుభ్రం చేశారు. పెరిగిన పిచ్చిమొక్కలు, చెట్లను తొలగించారు. ఈకార్యక్రమాన్ని ఎన్‌ఎస్‌ఎస్ పోగ్రాం ఆఫీసర్ రవి పర్యవేక్షించారు. **- జగ్గయ్యపేట**



శ్రీ చైతన్య టెక్నోస్కూల్‌లో విద్యార్థులకు టీకాలు

పెనుగంచిప్రోలు శ్రీ చైతన్య టెక్నోస్కూల్‌లో పీహెచ్‌సీ వైద్యాధికారి ఎన్.అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం రెండు వ్యాధులను నివారించే ఒకే టీకా కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 900 మందికి పైగా విద్యార్థులకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరావు, సిబ్బంది పాల్గొన్నారు. పలు పాఠశాలలో టీకా కార్యక్రమాన్ని నిర్వహించారు. **- పెనుగంచిప్రోలు**



విద్యార్థులతో మాట్లాడుతున్న చిల్లకల్లు ఎస్సై షణ్ముఖసాయి

సమాజంపై అవగాహన పెంచుకోవాలి

జగ్గయ్యపేటరూరల్ : విద్యార్థి దశ నుంచే సమాజంపై అవగాహన పెంచుకుని ఒకరికొకరు అండదండగా ఉండాలని, ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని చిల్లకల్లు ఎస్ఐ షణ్ముఖసాయి సూచించారు. గురువారం షేర్‌మహమ్మద్‌పేట జిల్లా పరిషత్ పాఠశాలలో ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రమణ, విద్యార్థులు పెద్ద సంఖ్యంలో పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

పెనుగంచిప్రోలు: పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని కోరుతూ సీఐటీయూ మండల కార్యదర్శి దారా నాగేశ్వరరావు కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేయడంలో ఘోరంగా విఫలమయ్యాయని ఆరోపించారు. పెంచిన వంటగ్యాస్ ధరలను తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కందుకూరి శ్రీనివాసరావు, కంచేటి నాగేశ్వరరావు, పెనుగొండ నరసింహారావు, కుంచం నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్ నెం
● జయసంతోషిమాత (ఇండేన్)	30.7.17వరకు	08654 - 222359 223492	9848824365
● అన్నపూర్ణ (హెచ్‌పీ)	31.7.17 వరకు	225500, 225400	9666023456
● శ్రీరామసత్య (ఇండేన్)	2.8.17 వరకు	08654 - 225666	9848824365

రైతులు భూముల రికార్డులు పరిశీలించుకోవాలి



గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దార్ చంద్రశేఖర్

జగ్గయ్యపేటరూరల్: రైతులందరూ తమ వ్యవసాయ భూములకు సంబంధించిన రికార్డులను పరిశీలించుకోవాలని తహసీల్దార్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. గురువారం ప్రత్యేక అధికారి కల్యాణ్ కుమార్ ఆధ్వర్యంలో తక్కెళ్లపాడు గ్రామంలో రెవెన్యూ గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములకు సంబంధించి పట్టాదారు పుస్తకాలలోని వివరాలు, ఒన్‌బీ రిజిష్టర్‌లను పరిశీలించుకోవాలన్నారు. తేడాలుంటే అర్జీలు అందచేసి సవరించుకోవాలని తెలిపారు.

ఎక్సైజ్ సీఐ రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహించడం శిక్షార్హం అన్నారు. గతంలో బెల్టుషాపులు నిర్వహించిన 14 మందిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో బాబూరావు, తదితరులు పాల్గొన్నారు.

‘మీ ఇంటికి మీ భూమి’లో 36 అర్జీలు

వత్సవాయి: రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా భూసమస్యలు పరిష్కరించడానికే ‘మీ ఇంటికి మీ భూమి’ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ప్రసాదరావు పేర్కొన్నారు. గురువారం మండలంలోని చినమోదుగపల్లి, గోపినేనిపాలెం, గ్రామాల్లో జరిగిన సదస్సుల్లో 36 అర్జీలు అందాయని ఆయన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూమికి సంబంధించిన యాజమాన్యపు హక్కులకు సంబంధించి సరైన పత్రాలతో అర్జీలు అందజేయాలన్నారు. ఈసదస్సుల్లో డిప్యూటీ తహసీల్దార్ బి.బోజరాజు, ఆర్‌ఐ నాగరాజు, సర్పంచ్‌లు నేలవెల్లి వెంకట్రావమ్మ, తులసి బ్రహ్మం, ఎంపీటీసీ సభ్యురాలు ముపర్తి పుష్పావతి, హౌసింగ్ ఏఈ అప్పారావు, ఎండోమెంట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన స్థలాలు లాక్కోవడం దారుణం

ఎమ్మార్ అప్పారావు కాలనీ లబ్ధిదారుల నిరసన



నిరసన తెలుపుతున్న కాలనీవాసులు

నూజివీడు టౌన్: నూజివీడు ఎమ్మార్ అప్పారావు కాలనీలో నివేశనాగృహాలను నిర్మించుకోవద్దనటం దారుణమని, కాలనీలో నివేశనాస్థలాలను పొందిన వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ 3వఫేజ్‌లో నివేశనా స్థలాలను ఇచ్చినా నాడు సంబంధిత భూమిలో భారీగోతులు ఉండటంతో గృహాలను నిర్మించుకోలేకపోయామన్నారు. దీనికితోడు పట్టాలు మంజూరుచేసినా హౌసింగ్ రుణాలు మంజూరు కాకపోవడం, కనీసం సంబంధిత ప్లాట్ ఎక్కడుందో కూడా చూపకపోవడం కారణాలని, ఇప్పుడు ఇచ్చిన స్థలాలను లాక్కుని జిప్లస్ 3 విధానంలో అపార్ట్‌మెంట్‌లు నిర్మించి ఇస్తామనడం సహేతుకమైన చర్య కాదని వారు వాపోతున్నారు. మరోవైపు సంబంధిత భూమి గతంలో చెరువుగా వినియోగంలో ఉన్నదని, అక్కడ జిప్లస్3 విధానంలో అపార్ట్‌మెంట్‌ల నిర్మాణానికి సంబంధిత భూమి పనికి రాదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ మస్తాన్‌వలీ, శోభనా చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

రైతుబజార్ ధరలు

టమాటో (కిలో)రూ. 34, వంగ 30, వంగ (గుండ్రం)26, బెండ 18, పచ్చిమిర్చి 25, బజ్జిమిర్చి 20, కాకర 19, బీర 12, క్యాబేజి 17, క్యారెట్ 48 దొండ 14, బంగాళాదుంప 14, ఉల్లిపాయలు 18, గోరుచిక్కుళ్లు, 24, దోస 17, సొర 10/8, పొట --, అరటి (పెద్దది/చిన్నది)7/6, చిక్కుళ్లు 28, చామదుంప 26, మునగ 5/4, ఆకుకూరలు 2.50, కంద 25, బీట్‌రూట్ 25, కీర దోస 22 ఫ్రెంచ్ బీన్స్ 50, కాప్సికం 46, బఠాణి కాయలు--, ఆకాకర 140, కూర గుమ్మడి 16, బూడిద గుమ్మడి 16, చిలకడదుంప 25, విడి గోంగూర 40, నిమ్మకాయలు, (పెద్దవి/చిన్నవి) 12/10, బొప్పాయి 22, కొత్తిమీర కట్ట (పెద్దది/చిన్నది) 10/5, పొదీన (పెద్దది/చిన్నది) 7/3, ముల్లంగిదుంప --, పచ్చిమామిడి (పెద్దది/చిన్నది) 10/8, కోడిగుడ్డు -1 రూ.3.35.



మాట్లాడుతున్న గ్లోరీ

శిశువుకు తల్లి పాలు శ్రేష్ఠం

జగ్గయ్యపేటరూరల్: ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా చిల్లకల్లు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని గండ్రాయి, షేర్‌మహమ్మద్‌పేట గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సీడీపీవో గ్లోరి మాట్లాడుతూ ప్రసవించిన గంటలోపు శిశువుకు ముర్రుపాలు తాగించడం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్‌వాడీ కార్యకర్తలు, టీచర్లు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న విద్యార్థులు

అధ్యాపకుల పోస్టులను భర్తీచేయాలి

నూజివీడు టౌన్: నూజివీడు మడుపల్లితాతయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్తిస్థాయిలో అధ్యాపకులను నియమించాలని, కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా నిర్వహించారు. నూజివీడు ఎమ్టీ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగినా, ప్రస్తుతం 15మంది అధ్యాపకులు మాత్రమే ఉన్నారని, అధ్యాపకుల సంఖ్యను పెంచాలని ఎస్‌ఎఫ్‌ఐ నూజివీడు డివిజన్ అధ్యక్షుడు ఎ.కృష్ణంరాజు డిమాండ్ చేశారు. కళాశాలచుట్టూ ప్రహరీ నిర్మించాలన్నారు. ఈ సందర్భంగా నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి రాజకుమారికి వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ కార్యదర్శి కె.లెనిన్‌కుమార్, సహాయకార్యదర్శి ఎం.నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు టి.రాజేష్, కె.వెంకటేష్, ఎం.మధు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి, తహసీల్దార్ చంద్రశేఖర్ తదితరులు

అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలన

జగ్గయ్యపేటరూరల్: విద్యార్థులను పాఠశాలల వైపు ఆకర్షించేందుకు అంగన్‌వాడీ కేంద్రాలు కృషి చేయాలని ఏడీ కల్యాణ్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని తక్కెళ్లపాడు గ్రామంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను తహసీల్దార్ చంద్రశేఖర్‌తో కలసి ఆయన పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును వారి బాధ్యతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



రాఖీ కట్టి స్వీటు తినిపిస్తున్న చిన్నారి

నారాయణలో రాఖీ పండుగ

జగ్గయ్యపేట: నారాయణ స్కూల్‌లో రాఖీ పండుగను నిర్వహించారు. విద్యార్థినిలతో విద్యార్థులకు రాఖీలు కట్టించి స్వీట్లు తినిపించారు. రాఖీ పండుగలో ఆంతర్యాన్ని పిల్లలకు ఉపాధ్యాయులు వివరించారు.



విద్యార్థినులకు బూట్లు అందజేస్తున్న జీఎంఆర్ సంస్థ ప్రతినిధి శాస్త్రి

విద్యార్థులకు బూట్లు పంపిణీ

వత్సవాయి : విద్యార్థులు చిన్ననాటి నుంచే మంచి లక్షణాలు అలవరుచుకోవాలని జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ప్రతినిధి శాస్త్రి అన్నారు. గురువారం మండలంలోని భీమవరం జడ్పీహెచ్ పాఠశాలకు చెందిన 310 మంది విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఉత్తమ విద్యాబోధన జరుగుతుందన్నారు. విద్యాభివృద్ధికి జీఎంఆర్ సంస్థ ఎప్పుడు సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఎస్‌ఎంఎస్ కమిటీ సభ్యుడు ముక్కు నాగభూషణం, హెచ్‌ఎం పి.వి.డి.ఎల్.నరసింహారావు, ఉపాధ్యాయ నాయకులు సామినేని శ్రీనివాసరావు, పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ


వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

1. ఉప్పులో కరిగి ఉన్న మలినాలను తొలగించడానికి ఉపయోగపడేది?
ఎ) $CaCO_3$ బి) NaOH
సి) $Ca(OH)_2$ డి) $2nCO_3$
2. పరిశుద్ధమైన ఉప్పును పొందడానికి ఉప్పు ద్రావణంలోకి ఏ వాయువును పంపుతారు?
ఎ) Cl_2 బి) H_2 సి) HCl డి) N_2
3. బ్రైన్ ద్రావణం అంటే ....
ఎ) HCl ద్రావణం బి) క్లోరిన్ జలం
సి) బ్లీచింగ్ పౌడర్ డి) Nacl జల ద్రావణం
4. దూది, కాగితం, సిల్కు మొదలైన వాటిని విరంజనం చేయడానికి ఉపయోగించేది?
ఎ) SO_2 బి) Cl_2 సి) $CaOCl_2$ డి) $COCl_2$
5. టియర్ గ్యాస్ రసాయన ఫార్ములా?
ఎ) $COCl_2$ బి) $CHCl_3$ సి) $CaOCl_2$ డి) Cl_3CCNO_2
6. పాస్‌జీన్ రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కార్బొనైల్ క్లోరైడ్
సి) కార్బన్ మోనాక్సైడ్ డి) ఏదీకాదు
7. తడిసిన రంగు పూలను క్లోరిన్ జాడీలో వేస్తే పూలు రంగును కోల్పోతాయి. దానికి కారణం? కోర్లిన్ ఏవిధంగా పనిచేస్తుంది?
ఎ) క్షయకరణి బి) విరంజనకారి
సి) ఉత్ప్రేరకం డి) ఏదీకాదు
8. ఆకుపచ్చ రంగు గల వాయువు?
ఎ) ఫ్లోరిన్ బి) క్లోరిన్ సి) బ్రోమిన్ డి) అయోడిన్
9. ఎముకల్లో ఉండేది?
ఎ) కాల్షియం పాస్ఫేట్ బి) కాల్షియం పాస్ఫైట్
సి) కాల్షియం హైడ్రాక్సైడ్
డి) కాల్షియం హైపో క్లోరేట్
10. పాస్ఫారికామ్లాన్ని దేనిలో కలిపి మట్టి పాత్రలో స్వేదనం చెందిస్తే పాస్పరస్ లభిస్తుంది?
ఎ) O_2 బి) C సి) H_2 డి) సల్ఫర్
11. పాస్పరస్ ఏ వాసనను కలిగి ఉంటుంది?
ఎ) కుళ్లిన కోడిగుడ్డు బి) ఘాటైన
సి) వెల్లుల్లి డి) అమ్మోనియం
12. ఆకాశంలో మెరుపులు ఏర్పడినప్పుడు వాతావరణంలో విడుదలయ్యే వాయువు?
ఎ) O_2 బి) CO_2 సి) N_2O డి) NO
13. గాలిలో నైట్రోజన్ భారశాతం, ఘన పరిమాణాత్మకత శాతాలు?
ఎ) 3/4, 4/5 బి) 1/5, 1/3
సి) 3/2, 4/3 డి) 1/2, 1/3
14. నైట్రోజన్ ఘనీభవన స్థానం?
ఎ) -210.5°C బి) -33°C
సి) 0°C డి) -330°C
15. జింక్, సల్ఫర్‌లను చీకటిలో నెమ్మదిగా వేడి చేసినప్పుడు ఏ రంగు మంట ఇస్తుంది?
ఎ) పసుపు బి) ఆరెంజ్
సి) ఆకుపచ్చ డి) బంగారు రంగు
16. సల్ఫర్ డై ఆక్సైడ్ గాలి కంటే ఎన్ని రెట్లు బరువైనది?
ఎ) 2 1/2 బి) 1 1/2 సి) 1 డి) 2
17. పెట్రోల్ హైడ్రోజనీకరణ ప్రక్రియను కనుగొన్న శాస్త్రవేత్త?
ఎ) హేబర్ బి) బెర్జిలియస్
సి) కావెండిష్ డి) డాల్టన్
18. ప్రయోగశాలలో సులువుగా ఆక్సిజన్ తయారు చేయడానికి వాడే రసాయనం?
ఎ) KCl బి) KNO_3 సి) $Kmno_4$ డి) $K_2Cr_2o_7$
19. సోడియం లోహాన్ని ఆక్సిజన్‌తో మండిస్తే ఏర్పడే జ్వాల వర్ణం?
ఎ) ఎరుపు బి) ఆకుపచ్చ సి) నీలం డి) బంగారం
20. జుట్టును విరంజనం చేయడానికి వాడే ద్రవం?
ఎ) $Kmno_4$ బి) H_2O సి) H_2O_2 డి) D_2O
21. ఉప్పునీటి ద్రావణాన్ని ఏమని అంటారు?
ఎ) బ్రైన్ ద్రావణం బి) కఠిన జలం
సి) భారజలం డి) ఏదీకాదు
22. నీటిని విద్యుత్ విశ్లేషణం చేస్తే వెలువడే ఆక్సిజన్, హైడ్రోజన్ వాయువుల ఘన పరిమాణాల నిష్పత్తి?
ఎ) 1:2 బి) 1:3 సి) 1:1 డి) 2:3
23. కాస్టిక్ సోడా అంటే?
ఎ) సోడియం కార్బోనేట్ బి) సోడియం బైకార్బోనేట్
సి) సోడియం హైడ్రాక్సైడ్ డి) సోడియం క్లోరైడ్
24. లెడ్ పెన్సిల్‌లో ఉండే నల్లని భాగం?
ఎ) లెడ్ బి) గ్రాఫైట్ సి) సీసం డి) జింక్
25. కింది వాటిలో ద్రవరూపంలో ఉండే లోహం?
ఎ) వెండి బి) బంగారం సి) ప్లాటినం డి) పాదరసం
26. కింది వాటిలో వాయువు కానిది?
ఎ) CO_2 బి) SO_2 సి) O_2 డి) Br_2
27. ఉప్పు, కర్పూరంల మిశ్రమాన్ని ఏ పద్ధతి ద్వారా వేరు చేస్తారు?
ఎ) భాష్పీభవనం బి) ద్రవీభవనం
సి) ఉత్పతనం డి) సంఘననం
28. ఘన పరిమాణాత్మకంగా గాలిలో ఎంత ఆక్సిజన్ ఉంటుంది?
ఎ) ఒకటో వంతు బి) రెండో వంతు
సి) ఐదో వంతు డి) నాలుగో వంతు
29. దుక్క ఇనుము లేదా పోత ఇనుములో కార్బన్ శాతం ఎంత?
ఎ) 3.4% బి) 2.0% సి) 8.0% డి) 1.2%
30. పొటాషియం లాటిన్ పేరు?
ఎ) నేట్రియం బి) కాలియం
సి) భాస్వరం డి) గంధకం
31. రుణ ధృవ కిరణాలను కనిపెట్టింది?
ఎ) జె.జె.థామ్సన్ బి) న్యూటన్
సి) జె.చాడ్విక్ డి) సోమర్‌ఫీల్డ్
32. అత్యధికంగా చొచ్చుకొని పోయే కిరణాలు?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) ఏదీకాదు
33. ఆహార పదార్థాలను నిల్వ చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) ఎసిటికామ్లం బి) సిట్రికామ్లం
సి) బోరికామ్లం డి) బెంజొయికామ్లం
34. కింది వాటిలో అత్యంత చల్లబరిచిన పదార్థం?
ఎ) పాదరసం బి) ఐస్‌క్రీం సి) టెఫ్లాన్ డి) గ్లాస్
35. సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?
ఎ) సున్నపురాయి బి) కాల్షియం
సి) మెగ్నీషియం డి) అల్యూమినియం
36. మరకతం సాధారణ రంగు?
ఎ) పసుపుపచ్చ బి) ముదురు ఆకుపచ్చ
సి) ప్రష్యన్ నీలం డి) ఊదా రంగు
37. రేడియోథెరపీ పద్ధతిలో కోబాల్ట్-60 ఏ కిరణాలను విడుదల చేస్తుంది?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) X - కిరణాలు
38. తెల్ల స్పిరిట్ రసాయన నామం?
ఎ) పెట్రోలియం హైడ్రోకార్బన్‌ల మిశ్రమం
బి) శుభ్రపరచిన ఈథనాల్
సి) సంపూర్ణ ఈథైల్ ఆల్కహాల్
డి) డినేచర్డ్ ఆల్కహాల్
39. భారతదేశంలో ఏ రాష్ట్రం నికోటిన్, పొగాకు కలిగి ఉన్న పదార్థాలను పూర్తిగా నిషేధించింది?
ఎ) హర్యానా బి) ఉత్తరప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్
40. చల్లని నీటితో తీవ్రంగా ప్రతి చర్య జరిపే లోహం ?
ఎ) కాల్షియం బి) సోడియం
సి) మెగ్నీషియం డి) పొటాషియం
41. మానవ మూత్రపిండాల్లోని రాళ్లలో కనిపించే ప్రధానమైన రసాయన సమ్మేళనం?
ఎ) యూరికామ్లం బి) కాల్షియం ఆక్సలేట్
సి) కాల్షియం ఆక్సైడ్ డి) కాల్షియం క్లోరైడ్
42. జాతీయ పోషకాహార సంస్థ ఎక్కడుంది?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) హైదరాబాద్ డి) ఢిల్లీ
43. అంటుకోని వంటపాత్రలను దేనితో పూత పూస్తారు?
ఎ) సిలికాన్ బి) పి.వి.సి సి) గ్రాఫైట్ డి) టెఫ్లాన్
44. కింది వాటిలో సులభంగా లభించని లోహం?
ఎ) రేడియం బి) వెండి సి) స్ట్రాన్షియం డి) పాదరసం
45. సున్నపు నీరు రసాయనిక పేరు?
ఎ) కాల్షియం సల్ఫేట్ బి) కాల్షియం హైడ్రాక్సైడ్
సి) కాల్షియం కార్బోనేట్ డి) కాల్షియం ఆక్సైడ్
46. వేసవి ద్రవం అని ఏ మూలకానికి పేరు?
ఎ) గాలియం బి) థాలియం
సి) రేడియం డి) పోలోనియం
47. పెట్రోల్‌కు ప్రతి విస్ఫోటనకారిగా కలిపే పదార్థం?
ఎ) కార్బన్ మోనాక్సైడ్ బి) టెట్రా ఈథైల్‌లెడ్
సి) ఆల్కహాల్ డి) ఏదీకాదు
48. ఎల్‌పిజి లీకేజిని గుర్తించడానికి కలిపే పదార్థం?
ఎ) మిథైల్ లెడ్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథైల్ మెర్కప్టాన్ డి) క్లోరాల్ హైడ్రేట్
49. కింది వాటిలో అత్యధిక కఠినమైన లోహం?
ఎ) టంగ్‌స్టన్ బి) వెండి సి) ఇత్తడి డి) ఉక్కు

సమాధానాలు

1) సి	8) బి	15) సి	24) బి	33) డి	42) సి
2) బి	9) ఎ	16) ఎ	25) డి	34) డి	43) డి
3) డి	10) బి	17) బి	26) డి	35) డి	44) ఎ
4) సి	11) సి	18) సి	27) సి	36) బి	45) బి
5) డి	12) డి	19) డి	28) సి	37) సి	46) ఎ
6) బి	13) ఎ	20) సి	29) ఎ	38) ఎ	47) బి
7) బి	14) ఎ	21) ఎ	30) బి	39) ఎ	48) సి
		22) సి	31) ఎ	40) బి	49) ఎ
		23) సి	32) సి	41) బి	

ఉద్యోగాలు

టిఎంఆర్‌బి

తమిళనాడు మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్- తాత్కాలిక ప్రాతిపదికన కింది విభాగాల్లో **అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 106**

విభాగం: హోమియోపతి **ఖాళీలు:** 4
అర్హత: ఆగస్టు 2 నాటికి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా (ఎఫ్.ఎఫ్/ ఎంఎఫ్/ డిఎఫ్ - హోమియోపతి) లేదా వెస్ట్ బెంగాల్‌లోని ప్రముఖ సంస్థల నుంచి డిప్లొమా లేదా హైదరాబాద్‌లోని బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ వారి డిప్లొమా ఇన్ ఇంటిగ్రేటెడ్ మెడిసిన్(హోమియోపతి) లేదా డిగ్రీ + డిప్లొమా లైసెన్స్ సర్టిఫికెట్ (ఆంధ్రా బోర్డ్ ఫర్ ఆయుర్వేద అండ్ హోమియోపతి, హైద్రాబాద్ తదితర సంస్థల నుంచి) లేదా డిప్లొమా(హోమియోపతి మెడిసిన్ అండ్ సర్జరీ) లేదా బిహెచ్ఎంఎస్/ ఎంబిఎస్ తదితర కోర్సులు పూర్తిచేసి ఉండాలి.
విభాగం: ఆయుర్వేద **ఖాళీలు:** 1
అర్హత:హెచ్‌పిఐఎం(ఆయుర్వేద)/జిసిఐఎం (ఆయుర్వేద) / ఎల్ఐఎం/ బిఎఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.
విభాగం: సిద్ధ **ఖాళీలు:** 101
అర్హత: (హెచ్‌పిఐఎం/ జిసిఐఎం/ ఎండి/ బిఐఎం/ ఎల్ఐఎం)(సిద్ధ) లేదా బిఎస్ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.
వయసు: 35 ఏళ్లలోపుండాలి
ఎంపిక: అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్ ద్వారా
అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్: అక్టోబరు 8న
పరీక్ష కేంద్రం: చెన్నై **పరీక్ష ఫీజు:** రూ.750
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
ఆఫ్‌లైన్ ఫీ పేమెంట్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24
వెబ్‌సైట్: www.mrb.tn.gov.in

మద్రాస్ ఫెర్టిలైజర్స్

మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ & డిప్లొమా అప్రెంటిస్‌ల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 89
గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ అప్రెంటిసెస్‌లు
ఖాళీలు: 6
విభాగాలు - ఖాళీలు: కెమికల్ ఇంజనీరింగ్ 5, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ 1 **స్టయిపెండ్:** నెలకు రూ.10,000
అర్హత: బిఇ/ బిటెక్(కెమికల్/ ఎలక్ట్రికల్& ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
టెక్నీషియన్(డిప్లొమా) అప్రెంటీసెస్ ఖాళీలు: 45
విభాగాలు - ఖాళీలు: కెమికల్ 13, మెకానికల్ 20, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ 5, సివిల్ 2, ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఇంజనీరింగ్ 5
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా(కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ సివిల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్& కంట్రోల్ ఇంజనీరింగ్) పూర్తిచేసి ఉండాలి.
డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్ అప్రెంటిసెస్
ఖాళీలు: 18
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్
ట్రేడ్ అప్రెంటీస్‌లు **ఖాళీలు:** 20
ట్రేడ్స్ - ఖాళీలు: ఫిట్టర్ 6, టర్నర్ 1, వెల్డర్ 1, ఎలక్ట్రీషియన్ 4, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 4, రిఫ్రిజిరేటర్ & ఎసి మెకానిక్ 1, మెకానిక్ మోటార్ వెహికిల్ 1, మెకానికల్ డీజిల్ 1, డ్రాఫ్ట్‌మన్ మెకానిక్ 1
అర్హత: సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.8630 (డీజిల్ మెకానిక్ ట్రేడ్‌కు మొదటి ఏడాది రూ.7,666) **ట్రైనింగ్:** ఏడాది
అభ్యర్థులు తప్పనిసరిగా www.mhrdnats.gov.in వెబ్‌సైట్లో రిజిస్టరై ఉండాలి. డిగ్రీ/ డిప్లొమా పూర్తిచేసి మూడేళ్లు నిండకూడదు
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 9
దరఖాస్తు హార్డు కాపీ పంపాల్సిన చిరునామా:
The General Manager - P&A, Madras Fertilizers Limited, Post Bag No - 2, Manali, Chennai- 600068
వెబ్‌సైట్: www.madrasfert.nic.in

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: విఎల్ఎస్ఐ& ఎంబెడెడ్ హార్డ్‌వేర్ డిజైన్, ఎలక్ట్రానిక్ సిస్టం డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్
కోర్సు వ్యవధి: 24 వారాలు
అర్హత: బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ
కోర్సు ప్రారంభం: ఆగస్టు 21
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

ఎన్ఎల్ఎస్ఐయు

బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ దూరవిద్యా విభాగం- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్), ఏడాది పీజీ డిప్లొమా(హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంటెలెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా / కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా & సైబర్ ఫోరెన్సిక్స్)
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nis.ac.in

పరిమితికి మించి వాహనాల్లోకి ఎక్కిస్తే చర్యలు:సీఐ

నందిగామ: స్కూల్ బస్సుల్లో విద్యార్థులను పరిమితికి మించి ఎక్కించరాదని, ఆటోల్లో అదే నిబంధన వర్తిస్తుందని, దానిని అతిక్రమిస్తే సహించేది లేదని సీఐ పి.వి.రమణ హెచ్చరించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఆటోల యజమానులతో గురువారం సమావేశం నిర్వహించారు. పాఠశాలల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఆటో యజమానులు, ఎస్సైలు తులసీ రామకృష్ణ, ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

నందిగామ సమస్యల స్థాయి పెరిగింది

● నాలుగేళ్లు అవుతున్నా నగర పంచాయతీలో కనీస సౌకర్యాలు లేవు ● పాలకవర్గం తీరుపై విమర్శల వెల్లువ

(నందిగామ)

పట్టణ జనాభా పెరగడంతో నందిగామను నగర పంచాయతీగా అప్‌గ్రేడ్ చేశారు. దానినితోపాటు స్థానికంగా సమస్యలు కూడా పెరిగిపోయాయి. పంచాయతీగా ఉండగా 1989లో కార్యాలయాన్ని నిర్మించారు. అప్పటి అవసరాల నిమిత్తం గదుల నిర్మాణం జరిగింది. ప్రస్తుతం సౌకర్యాల కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం వివిధ పనులపై వందల సంఖ్యలో ప్రజలు వచ్చి వెళుతుంటారు. కార్యాలయంలో కనీసం బాత్ రూమ్‌లు కూడా లేవు.



నందిగామ నగర పంచాయతీ కార్యాలయం



ఉత్తరం పక్కన ఖాళీగా ఉన్న నగర పంచాయతీ స్థలం

ఇబ్బందులు పడుతున్న సిబ్బంది

విభాగాల పరంగా కూడా అప్పటి కంటే ప్రస్తుతం అదనంగా ఏర్పడ్డాయి. కొన్ని విభాగాల అధికారులకు కనీసం కూర్చునేందుకు స్థలం కూడాలేని పరిస్థితి. కార్యాలయం మొత్తం మీద వెలుపల ఒక్క బాత్‌రూమ్‌ను ఏర్పాటు చేశారు. అది కాస్త శిథిలావస్థకు చేరుకుంది. దీంతో ప్రజలు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పారిశుధ్యం కూడా అధ్వానంగా మారింది. పచ్చదనం, పరిశుభ్రత పేరుతో పాలకవర్గం, అధికారులు ఊదరగొట్టే ఉపన్యాసాలు చేయడం తప్ప నిత్యం ఉండే కార్యాలయాన్ని శుభ్రం చేయాలన్న ధ్యాస వారిలో కనిపించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కార్యాలయంలో గోడల పక్కన చెత్తాచెదారం పేరుకు పోయి అపరిశుభ్ర వాతావరణం నెలకొంది.

భవన నిర్మాణంలో పాలకవర్గం నిర్లక్ష్యం

నగర పంచాయతీ కార్యాలయాన్ని విస్తరించే లక్ష్యంలో ఇటీవల ప్రభుత్వం అదనపు గదుల నిర్మాణం కోసం 35 లక్షల రూపాయల నిధులు కేటాయించింది. కార్యాలయానికి పక్కన సుమారు 20సెంట్ల ఖాళీ స్థలం ఉంది. అందులో ఐదు సెంట్లలో రెండంతస్థుల భవనం నిర్మించాలని ప్రభుత్వ ఆదేశించింది. దానికి సంబంధించి టెండర్ల ప్రక్రియ పూర్తయి ఆరు నెలలవుతున్నా కాంట్రాక్టర్‌కు స్థలాన్ని అప్పగించడంలో పాలకవర్గం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఉన్న స్థలాన్ని కాదని జడ్పీ స్థలం కేటాయించాలంటూ పాలకవర్గం జడ్పీ ఛైర్‌పర్సన్ గద్దె అనురాధకు వినతి పత్రం అందజేశారు. ఇంత వరకూ ఎటువంటి నిర్ణయం వెలువడలేదు.

తక్షణమే పాలకవర్గం స్పందించి అదనపు గదుల నిర్మాణానికి స్థలం కేటాయించడంతోపాటు కార్యాలయ ఆవరణలో అదనంగా మరుగుదొడ్లు నిర్మించాలని, కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



ఎమ్మెల్యేకు అర్జీలు అందజేస్తున్న రైతులు

సమస్యలు పరిష్కరించుకోండి

మీ ఇంటికి, మీభూమిలో రైతులకు ఎమ్మెల్యే సౌమ్య సూచన

నందిగామరూరల్: మీ ఇంటికి, మీభూమి ద్వారా రైతులు సమస్యలను పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కోరారు. అడవిరావులపాడు, తక్కెళ్లపాడు గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా నేరుగా అధికారులను గ్రామాల్లో పంపి సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. 25 మంది రైతులు దరఖాస్తులు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీరామకృష్ణ, సర్పంచ్‌లు తోట కొండలు, మార్కపూడి వీరాస్వామి, ఎంపీటీసీ సభ్యుడు దాములూరి రామచంద్రరావు, మండల టీడీపీ అధ్యక్షుడు చిరుమామిళ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట, కునికినపాడు గ్రామాల్లో...

కంచికచర్లరూరల్: అధికారులు గ్రామాలకే వస్తున్నందున భూ సమస్యలను పరిష్కరించుకోవాలని జడ్పీటీసీ సభ్యుడు కోగంటి బాబు విజ్ఞప్తిచేశారు. కొత్తపేట, కునికినపాడు గ్రామాల్లో గురువారం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించారు. కొత్తపేట గ్రామంలో 17 అర్జీలు, కునికినపాడులో ఆరు అర్జీలు వచ్చాయి. రైతులకు పట్టాదారు పుస్తకాలు అందజేశారు. కార్యక్రమాల్లో ఏఎంసీ ఛైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ, తహసీల్దార్ విజయకుమార్, ఎంపీడీవో వై.పి.రెడ్డి, సర్పంచ్‌లు గంధం రామ్మూర్తి, చలంచర్ల మరియమ్మ, ఎంపీటీసీ సభ్యుడు స్వామి, ఉపసర్పంచ్ బండారుపల్లి రామారావు పాల్గొన్నారు.



భవిత కేర్ సెంటర్‌లో టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

విద్యార్థులకు ఎంఆర్ టీకాలు

నందిగామ: పట్టణంలోని పలు పాఠశాలల్లో గురువారం ఎంఆర్ టీకాలు అందజేశారు. వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సంయుక్తంగా విద్యార్థులకు టీకాలు వేశారు. కార్యక్రమాలలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తొర్లికొండ సీతారామయ్య, కార్యదర్శి కె.లక్ష్మీకాంత్, మార సత్యనారాయణ, చల్లా గాంధీ, ఎం.ఎస్.ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

ఐతవరంలో..

ఐతవరం జిల్లా పరిషత్ పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆఫ్ భవ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎంఆర్ టీకాలు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు రాయిడి లక్ష్మీనరసింహారావు, బి.రఘురామిరెడ్డి, సీతారామయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



చెవిటికల్లులో గర్భిణులకు సీమంతం

శిశువులకు తల్లిపాలు శ్రేష్ఠం

● సీడీపీవో రత్నకుమారి

కంచికచర్లరూరల్: శిశువులకు తల్లి పాలు ఎంతో శ్రేష్ఠమని సీడీపీవో రత్నకుమారి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గురువారం కొత్తపేట, చెవిటికల్లు, పేరకలపాడు, బత్తినపాడు, కునికినపాడు గ్రామాల్లో అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ తల్లిపాలు ఇవ్వటం వల్ల బిడ్డలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. చెవిటికల్లులో గర్భిణులకు సీమంతం చేశారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు గంధం శ్రీరామ్మూర్తి, బి.శ్రీనివాసరావు, మధు, జంగా తిరుమలబేబి, చలంచర్ల మరియమ్మ, ఉప సర్పంచ్ బండారుపల్లి రామారావు, ఎంపీటీసీ సభ్యురాలు మాదాసు కాంతమ్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు డి. ప్రభావతి, జోజి కాటాక్షం, కార్యదర్శి రాజారావు పాల్గొన్నారు.



రుణాలు అందజేస్తున్న కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ రవిశంకర్

డ్వాక్రా మహిళలకు కేడీసీసీ బ్యాంకు రుణాలు

నందిగామరూరల్: కేడీసీసీ బ్యాంక్ ద్వారా డ్వాక్రా మహిళలకు పెద్దయెత్తున రుణాలు అందజేస్తున్నట్లు డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్ తెలిపారు. మాగల్లు పీఏసీఎస్‌లో గురువారం 120 మంది డ్వాక్రా మహిళలకు ముప్పై లక్షల రూపాయల రుణాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ రుణాలు పొందినవారు సకాలంలో చెల్లించి బ్యాంక్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు పెరుమాళ్ల వెంకట్రామయ్య, కార్యదర్శి ఎం.పూర్ణచంద్రరావు, సహాయ కార్యదర్శి మన్నెం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ విలేజ్‌లో భాగంగా మండల ప్రత్యేకాధికారి పెంటోజీరావు మండలంలోని తుర్లగుడిపాడులో పర్యటించారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చెరుకూరి హైమారావు, ఎంపీడీవో సుమమాలిని తదితరులు పాల్గొన్నారు.

పరిమితికి మించి వాహనాల్లోకి ఎక్కిస్తే చర్యలు:సీఐ

నందిగామ: స్కూల్ బస్సుల్లో విద్యార్థులను పరిమితికి మించి ఎక్కించరాదని, ఆటోల్లో అదే నిబంధన వర్తింస్తుందని, దానిని అతిక్రమిస్తే సహించేది లేదని సీఐ పి.వి.రమణ హెచ్చరించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఆటోల యజమానులతో గురువారం సమావేశం నిర్వహించారు. పాఠశాలల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఆటో యజమానులు, ఎస్సైలు తులసీ రామకృష్ణ, ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

నందిగామ సమస్యల స్థాయి పెరిగింది

● నాలుగేళ్లు అవుతున్నా నగర పంచాయతీలో కనీస సౌకర్యాలు లేవు ● పాలకవర్గం తీరుపై విమర్శల వెల్లువ


నందిగామ నగర పంచాయతీ కార్యాలయం


ఉత్తరం పక్కన ఖాళీగా ఉన్న నగర పంచాయతీ స్థలం

(నందిగామ)

పట్టణ జనాభా పెరగడంతో నందిగామను నగర పంచాయతీగా అప్‌గ్రేడ్ చేశారు. దానినితోపాటు స్థానికంగా సమస్యలు కూడా పెరిగిపోయాయి. పంచాయతీగా ఉండగా 1989లో కార్యాలయాన్ని నిర్మించారు. అప్పటి అవసరాల నిమిత్తం గదుల నిర్మాణం జరిగింది. ప్రస్తుతం సౌకర్యాల కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం వివిధ పనులపై వందల సంఖ్యలో ప్రజలు వచ్చి వెళుతుంటారు. కార్యాలయంలో కనీసం బాత్ రూమ్‌లు కూడా లేవు.

ఇబ్బందులు పడుతున్న సిబ్బంది

విభాగాల పరంగా కూడా అప్పటి కంటే ప్రస్తుతం అధనంగా ఏర్పడ్డాయి. కొన్ని విభాగాల అధికారులకు కనీసం కూర్చునేందుకు స్థలం కూడాలేని పరిస్థితి. కార్యాలయం మొత్తం మీద వెలుపల ఒక్క బాత్‌రూమ్‌ను ఏర్పాటు చేశారు. అది కాస్త శిథిలావస్థకు చేరుకుంది. దీంతో ప్రజలు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పారిశుధ్యం కూడా అధ్వానంగా మారింది. పచ్చదనం, పరిశుభ్రత పేరుతో పాలక వర్గం, అధికారులు ఊదరగొట్టే ఉపన్యాసాలు చేయడం తప్ప నిత్యం ఉండే కార్యాలయాన్ని శుభ్రం చేయాలన్న ధ్యాస వారిలో కనిపించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కార్యాలయంలో గోడల పక్కన చెత్తాచెదారం పేరుకుపోయి అపరిశుభ్ర వాతావరణం నెలకొంది.

భవన నిర్మాణంలో పాలకవర్గం నిర్లక్ష్యం

నగర పంచాయతీ కార్యాలయాన్ని విస్తరించే లక్ష్యంలో ఇటీవల ప్రభుత్వం అదనపు గదుల నిర్మాణం కోసం 35 లక్షల రూపాయల నిధులు కేటాయించింది. కార్యాలయానికి పక్కన సుమారు 20సెంట్ల ఖాళీ స్థలం ఉంది. అందులో ఐదు సెంట్లలో రెండంతస్థుల భవనం నిర్మించాలని ప్రభుత్వ ఆదేశించింది. దానికి సంబంధించి టెండర్ల ప్రక్రియ పూర్తయి ఆరు నెలలవుతున్నా కాంట్రాక్టర్‌కు స్థలాన్ని అప్పగిండంలో పాలకవర్గం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఉన్న స్థలాన్ని కాదని జడ్పీ స్థలం కేటాయించాలంటూ పాలకవర్గం జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధకు వినతి పత్రం అందజేశారు. ఇంత వరకూ ఎటువంటి నిర్ణయం వెలువడలేదు.

తక్షణమే పాలకవర్గం స్పందించి అదనపు గదుల నిర్మాణానికి స్థలం కేటాయించడంతోపాటు కార్యాలయ ఆవరణలో అదనంగా మరుగుదొడ్లు నిర్మించాలని, కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.


ఎమ్మెల్యేకు అర్జీలు అందజేస్తున్న రైతులు

సమస్యలు పరిష్కరించుకోండి

మీ ఇంటికి, మీభూమిలో రైతులకు ఎమ్మెల్యే సౌమ్య సూచన

నందిగామరూరల్: మీ ఇంటికి, మీభూమి ద్వారా రైతులు సమస్యలను పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కోరారు. అడవిరావులపాడు, తక్కెళ్లపాడు గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా నేరుగా అధికారులను గ్రామాల్లో పంపి సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. 25 మంది రైతులు దరఖాస్తులు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీరామకృష్ణ, సర్పంచ్‌లు తోట కొండలు, మార్కపూడి వీరాస్వామి, ఎంపీటీసీ సభ్యుడు దాములూరి రామచంద్రరావు, మండల టీడీపీ అధ్యక్షుడు చిరుమామిళ్ల శ్రీనివాసరావు తదితరులు పాలొన్నారు.

కొత్తపేట, కునికినపాడు గ్రామాల్లో...

కంచికచర్లరూరల్: అధికారులు గ్రామాలకే వస్తున్నందున భూ సమస్యలను పరిష్కరించుకోవాలని జడ్‌పీటీసీ సభ్యుడు కోగంటి బాబు విజ్ఞప్తిచేశారు. కొత్తపేట, కునికినపాడు గ్రామాల్లో గురువారం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించారు. కొత్తపేట గ్రామంలో 17 ఆర్జీలు, కునికినపాడులో ఆరు ఆర్జీలు వచ్చాయి. రైతులకు పట్టాదారు పుస్తకాలు అందజేశారు. కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ, తహసీల్దార్ విజయకుమార్, ఎంపీడీవో వై.పి.రెడ్డి, సర్పంచ్‌లు గంధం రామ్మూర్తి, చలంచర్ల మరియమ్మ, ఎంపీటీసీ సభ్యుడు స్వామి, ఉపసర్పంచ్ బండారుపల్లి రామారావు పాల్గొన్నారు.


భవిత కేర్ సెంటర్‌లో టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

విద్యార్థులకు ఎంఆర్ టీకాలు

నందిగామ: పట్టణంలోని పలు పాఠశాలలో గురువారం ఎంఆర్ టీకాలు అందజేశారు. వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సంయుక్తంగా విద్యార్థులకు టీకాలు వేశారు. కార్యక్రమాలలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తొర్లికొండ సీతారామయ్య, కార్యదర్శి కె.లక్ష్మీకాంత్, మార సత్యనారాయణ, చల్లా గాంధీ, ఎం.ఎస్.ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

ఐతవరంలో..

ఐతవరం జిల్లా పరిషత్ పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆఫ్ భవ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎంఆర్ టీకాలు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు రాయిడి లక్ష్మీనరసింహారావు, బి.రఘురామిరెడ్డి, సీతారామయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


చెవిటికల్లులో గర్భిణులకు సీమంతం

శిశువులకు తల్లిపాలు శ్రేష్ఠం

● సీడీపీవో రత్నకుమారి

కంచికచర్లరూరల్: శిశువులకు తల్లి పాలు ఎంతో శ్రేష్ఠమని సీడీపీవో రత్నకుమారి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గురువారం కొత్తపేట, చెవిటికల్లు, పేరకలపాడు, బత్తినపాడు, కునికినపాడు గ్రామాల్లో అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ తల్లిపాలు ఇవ్వటం వల్ల బిడ్డలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. చెవిటికల్లులో గర్భిణులకు సీమంతం చేశారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు గంధం శ్రీరామ్మూర్తి, బి.శ్రీనివాసరావు, మధు, జంగా తిరుమలదేవి, చలంచర్ల మరియమ్మ, ఉప సర్పంచ్ బండారుపల్లి రామారావు, ఎంపీటీసీ సభ్యురాలు మాదాసు కాంతమ్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు డి. ప్రభావతి, జోజి కాటాక్షం. కార్యదర్శి రాజారావు పాల్గొన్నారు.


రుణాలు అందజేస్తున్న కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ రవిశంకర్

డ్వాక్రా మహిళలకు కేడీసీసీ బ్యాంకు రుణాలు

నందిగామరూరల్: కేడీసీసీ బ్యాంక్ ద్వారా డ్వాక్రా మహిళలకు పెద్దయెత్తున రుణాలు అందజేస్తున్నట్లు డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్ తెలిపారు. మాగల్లు పీఏసీఎస్‌లో గురువారం 120 మంది డ్వాక్రా మహిళలకు ముప్పై లక్షల రూపాయల రుణాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ రుణాలు పొందినవారు సకాలంలో చెల్లించి బ్యాంక్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు పెరుమాళ్ల వెంకట్రామయ్య, కార్యదర్శి ఎం.పూర్ణచంద్రరావు, సహాయ కార్యదర్శి మన్నెం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ విలేజ్‌లో భాగంగా మండల ప్రత్యేకాధికారి పెంటోజీరావు మండలంలోని తుర్రగుడిపాడులో పర్యటించారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చెరుకూరి హైమారావు, ఎంపీడీవో సుమమాలిని తదితరులు పాల్గొన్నారు.

నందిగామలో సినిమాలు

లక్ష్మీప్రసన్న : నిన్నుకోరి
విజయ : గౌతమ్‌నంద
మయూరి : ఫిదా

● కంచికచర్ల..
పీవీఆర్ సినీప్లెక్స్ : వాసుకీ
శ్రీనివాస ఏసీ : ఫిదా

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్ నెం.
హెచ్‌పీ గ్యాస్ (కంచికచర్ల)	2 వరకు	273234	9666023456
ఇండేన్ గ్యాస్(నందిగామ)	2 వరకు	275238	9848824365


అంబారుపేటలో కట్టెల పొయ్యి మీద వంట, ఆరుబయట భోజనం

అష్టకష్టాలతో మధ్యాహ్న భోజనం

నందిగామరూరల్ : మధ్యాహ్న భోజన పథకాన్ని వంట ఏజెన్సీలు ఎన్నో సమస్యల నడుమ అమలుచేస్తున్నారు. నందిగామ మండలంలో 72 ప్రాథమిక, ప్రాథమికోన్నత జిల్లాపరిషత్‌పాఠశాలలు ఉన్నాయి. ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఒకొక్కరికి 5.13 రూపాయలు, ఆరు నుంచి పదో తరగతి విద్యార్థులకు 7.17 రూపాయల వంతున ప్రభుత్వం వంట ఏజెన్సీ నిర్వాహకులకు చెల్లిస్తోంది. ప్రభుత్వం నుంచి అందజేసే బియ్యం మినహా, మిగిలిన కోడిగుడ్లు, పప్పు దినుసులు, చింతపండు , తదితర సరుకులన్ని వంట ఏజెన్సీ నిర్వాహకులే కొనుగోలు చేసుకుని విద్యార్థులకు భోజనం పెట్టాల్సి ఉంది. ఏజెన్సీ నిర్వాహకులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బిల్లులు నెలల తరబడి ఆలస్యం అవ్వడం వల్ల అప్పులు చేసి పథకాన్ని కొనసాగిస్తున్నారు. మండలంలో ఇంకా కొన్ని పాఠశాలల్లో కట్టె పొయ్యి మీద వంటలు చేస్తున్నారు. పలు పాఠశాలల్లో భోజనం వండేందుకు సరైన స్థలాలు లేకపోవడం, ఇరుకు, గాలడని గదులతోపాటు నీటి వసతి కూడా సరిగ్గా ఉండటం లేదు. తమ కష్టాన్ని ప్రభుత్వం గుర్తించడం లేదని వంట ఏజెన్సీ నిర్వాహకులు వాపోతున్నారు. దశాబ్దాలుగా తాము పిల్లలకు భోజనం పెట్టి వారి మదిలో మంచి స్థానాన్ని పొందామన్న తృప్తే మిగిలిందని పలువురు వంట ఏజెన్సీ నిర్వాహకులు ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు.



శ్రమకు తగిన వేతనం అందడం లేదు

దశాబ్ద కాలంగావేతనం వెయ్యి రూపాయలే ఇస్తున్నారు. తమ కష్టానికి గుర్తింపు లేదు. అనేక ఇబ్బందుల నడుమ మెనూ ప్రకారం పిల్లలకు భోజనం పెడుతున్నాం. వేతనాన్ని పెంచి ఆదుకోవాలి. **-అద్దూరి సుశీల, నందిగామ మండల వంట ఏజెన్సీ అధ్యక్షురాలు**



అప్పుతెచ్చి పెట్టి ఇబ్బందులు పడుతున్నాం

నిత్యావసర వస్తువుల ధరలు మిన్నంటుతున్నాయి. ప్రభుత్వం ఏజెన్సీ నిర్వాహకులకు ఇచ్చే సొమ్ము ఏ మాత్రం చాలదు. బిల్లులు నెలల తరబడి రావడం లేదు. అప్పులు తెచ్చి ఇబ్బందులకు గురవుతున్నాం. **-నాగమణి**



గ్యాస్‌పొయ్యిలు అందజేస్తాం

మండలంలో 60 శాతానికిపైగా దీపం పథకం గ్యాస్ పొయ్యిలు అందజేశాం. త్వరలో మిగిలిన పాఠశాలలకు కూడా గ్యాస్ పొయ్యిలు అందిస్తాం. ఒకొక్కసారి బిల్లులు ట్రెజరీలో ఆలస్యం అయి చెల్లింపులో జాప్యం జరుగుతోంది .**-బాలాజీనాయక్, ఎంఈవో**

గ్రామాల అభివృద్ధే లక్ష్యం


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సౌమ్య

వీరులపాడు : అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. మండలంలోని కొణతాలపల్లి, వీరులపాడు, జయంతి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనతోపాటు జయంతిలో రూ.6.5లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని గురువారం ఆమె ప్రారం భించారు. ఎంపీపీ జయపాల్, ఏఎంసీ డైరెక్టర్ కొండ్ర గుంట శ్రీనివాస కుమార్, నీటి సంఘం అధ్యక్షుడు శర్మ, అజయ్‌కుమార్, సర్పంచ్ సత్య నారాయణ, మాజీ ఎంపీపీ నాగవరపు రాజు, డీసీ వైస్ చైర్మన్ కాపా రాంబాబు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు గంగాధర్, సర్పంచ్ కోటేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షుడు కుటుంబరావు, శివారెడ్డి, టీడీపీ నాయకులు భరత్‌రెడ్డి, వైస్ ఎంపీపీ వీరబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అంగన్‌వాడి సిబ్బంది, గ్రామంలో మహిళలతో కలసి తల్లిపాల విశిష్టతపై జయంతిలో ర్యాలీ నిర్వహించారు.


రుణ మంజూరు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే సౌమ్య

కాపుల అభ్యున్నతికి కృషి

వీరులపాడు : రాష్ట్రంలో కాపుల అభ్యున్నతికి టీడీపీ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. దాచవరంలో కాపు కార్పోరేషన్ కింద రుణాలు మంజూరైన లబ్ధిదారులకు సర్పంచ్ మల్నీడి రాణితో కలసి మంజూరు పత్రం అందజేశారు. ఎంపీపీ జయపాల్, మండల పార్టీ అధ్యక్షుడు నాగవరపురాజు, మల్నీడి మధు, మద్దినేని లక్ష్మణరావు, మల్లెల మాధవరావు, యర్రంరెడ్డి వెంకటేశ్వరరావుతోపాటు పలువురు పాల్గొన్నారు.

సాయి సిద్ధార్థలో ఎంఆర్ వ్యాక్సినేషన్



కంచికచర్లరూరల్ : ప్రతి చిన్నారి ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంఆర్ టీకా వేస్తున్నట్టు జడ్‌పీటీసీ సభ్యుడు కోగంటి బాబు పేర్కొన్నారు. శ్రీసాయి సిద్ధార్థ సంస్థలలో గురువారం విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేశారు. ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేమా వెంకట్రావు, మండల ప్రత్యేకాధి కారి సుజాత, హెల్త్‌సూపర్‌వైజర్ భిక్షాలు, విద్యా సంస్థల అధినేత డాక్టర్ కందుల వెంకట్రావు, ప్రిన్సిపాల్ శాంతిశ్రీ పాల్గొన్నారు.

కేతవీరునిపాడులో



నందిగామరూరల్: ప్రాణాంతక వ్యాధులు పిల్లలకు సోక కుండా ఎంఆర్ టీకా వేయించే బాధ్యతను తల్లిదండ్రులు తీసు కోవాలని సర్పంచ్ నెలకుదిటి శిరిషా పేర్కొన్నారు. కేతవీరుని పాడు గ్రామంలో పాఠశాలల విద్యార్థులకు ఎంఆర్‌టీ కాలను ఏఎన్‌ఎంలు వేశారు. హెల్త్ సూపర్‌వైజర్‌లు, ఏఎన్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


తాటిగుమ్మిలో సమస్యలపై తహసీల్దార్‌కు అర్జీలు అందజేస్తున్నరైతులు

మీ ఇంటికి మీ భూమి సద్వినియోగం చేసుకోవాలి

వీరులపాడు : భూసమస్యలను పరిష్కరించేందుకు మీ ఇంటికి మీ భూమి కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తహసీల్దార్ రాజకుమారి అన్నారు. మండలంలో నందలూరు, తాటిగుమ్మి గ్రామాల్లో మీ ఇంటికి మీ భూమి కార్యకమ్రం గురువారం నిర్వహించారు. తప్పుల సవరణ కోరుతూ పలువురు రైతులు తహసీల్దార్‌కు వినతిపత్రాలను అందజేశారు. సర్పంచ్‌లు పల్లెకంటి రోశయ్య, జూపూడి వెంకట్రావమ్మ, టీడీపీ నాయకులు గుత్తా నరసింహారావు, రైతులు ఏలూరి నాగేశ్వరరావుతో పాటు పలు వురు పాల్గొన్నారు.


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

బదిలీ అయిన ఉపాధ్యాయులకు సత్కారం

వీరులపాడు: విద్యాబుద్ధులు నేర్పిన గురువులను విద్యార్థులు ఎన్నటికీ మరచిపోరని ఉపాధ్యాయురాలు అమర్లపూడి బేబి అన్నారు. జుజ్జూరు ఎస్సీ కాలనీలో పాఠశాల నుంచి బదిలీ అయిన పలువురు ఉపాధ్యాయులను విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు గురువారం ఘనంగా సన్మానించారు. బేబి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత స్థితికి చేరుకోవాలన్నదే ఉపాధ్యాయుల అకాంక్ష అన్నారు. గ్రామపెద్దలు, మందా స్వామి, మంగళపూడి నానితోపాటు పలువురు పాల్గొన్నారు.

బస్సుల్లో పరిమితికి మించి పిల్లలను ఎక్కించొద్దు

నందిగామ : పాఠశాలల బస్సులు, ఆటోలలో పరిమితికి మించి విద్యార్థులను, ప్రయాణికులను ఎక్కిస్తే సహించేది లేదని సీఐ పి.వి. రమణ సూచించారు. పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఆటో యజమానులతో గురువారం ఆయన సమావేశం నిర్వహించారు. పాఠశాలల బస్సుల్లో విద్యార్థులను కుక్కి తీసుకువస్తున్నారని అన్నారు. పాఠశాలల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్ ఆటో యజమానులు, ఎస్సైలు తులసీ రామకృష్ణ, ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

రైతుబజార్ల ధరలు

	నందిగామ	కంచికచర్ల
టమాటో	33	33
వంగ	30	20
బెండ	18	18
పచ్చిమిర్చి	25	25
బజ్జీ మిర్చి	18	18
కాకర	16	16
బీర	10	10
కాలిఫ్లవర్	16	15
క్యాబేజి	16	16
క్యారెట్	49	50
దొండ	15	15
బంగాళ దుంప	14	14
ఉల్లిపాయలు	17	17
గోరు చిక్కుళ్లు	22	22
దోస	16	15
సొరకాయ	10	10
అరటికాయ	8	8
చామ దుంప	26	26
మునగకాయ	5	4
కంద	26	26
బీట్‌రూట్	26	26
కీరదోస	22	24
బీన్స్	50	50
కాప్సికం	46	46
చిలకడ దుంప	22	22

సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

1. ఉప్పులో కరిగి ఉన్న మలినాలను తొలగించడానికి ఉపయోగపడేది?
ఎ) $CaCO_3$ బి) NaOH
సి) $Ca(OH)_2$ డి) $2nCO_3$
2. పరిశుద్ధమైన ఉప్పును పొందడానికి ఉప్పు ద్రావణంలోకి ఏ వాయువును పంపుతారు?
ఎ) Cl_2 బి) H_2 సి) HCl డి) N_2
3. బ్రైన్ ద్రావణం అంటే ....
ఎ) HCl ద్రావణం బి) క్లోరిన్ జలం
సి) బ్లీచింగ్ పౌడర్ డి) Nacl జల ద్రావణం
4. దూది, కాగితం, సిల్కు మొదలైన వాటిని విరంజనం చేయడానికి ఉపయోగించేది?
ఎ) SO_2 బి) Cl_2 సి) $CaOCl_2$ డి) $COCl_2$
5. టియర్ గ్యాస్ రసాయన ఫార్ములా?
ఎ) $COCl_2$ బి) $CHCl_3$ సి) $CaOCl_2$ డి) Cl_3CCNO_2
6. పాస్‌జీన్ రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కార్బోనైల్ క్లోరైడ్
సి) కార్బన్ మోనాక్సైడ్ డి) ఏదీకాదు
7. తడిసిన రంగు పూలను క్లోరిన్ జాడీలో వేస్తే పూలు రంగును కోల్పోతాయి. దానికి కారణం? కోర్లిన్ ఏవిధంగా పనిచేస్తుంది?
ఎ) క్షయకరణి బి) విరంజనకారి
సి) ఉత్ప్రేరకం డి) ఏదీకాదు
8. ఆకుపచ్చ రంగు గల వాయువు?
ఎ) ఫ్లోరిన్ బి) క్లోరిన్ సి) బ్రోమిన్ డి) అయోడిన్
9. ఎముకల్లో ఉండేది?
ఎ) కాల్షియం పాస్ఫేట్ బి) కాల్షియం పాస్ఫైట్
సి) కాల్షియం హైడ్రాక్సైడ్
డి) కాల్షియం హైపో క్లోరేట్
10. పాస్ఫారికామ్లాన్ని దేనిలో కలిపి మట్టి పాత్రలో స్వేదనం చెందిస్తే పాస్పరస్ లభిస్తుంది?
ఎ) O_2 బి) C సి) H_2 డి) సల్ఫర్
11. పాస్పరస్ ఏ వాసనను కలిగి ఉంటుంది?
ఎ) కుళ్లిన కోడిగుడ్డు బి) ఘాటైన
సి) వెల్లుల్లి డి) అమ్మోనియం
12. ఆకాశంలో మెరుపులు ఏర్పడినప్పుడు వాతావరణంలో విడుదలయ్యే వాయువు?
ఎ) O_2 బి) CO_2 సి) N_2O డి) NO
13. గాలిలో నైట్రోజన్ భారశాతం, ఘన పరిమాణాత్మకత శాతాలు?
ఎ) 3/4, 4/5 బి) 1/5, 1/3
సి) 3/2, 4/3 డి) 1/2, 1/3
14. నైట్రోజన్ ఘనీభవన స్థానం?
ఎ) -210.5°C బి) -33°C
సి) 0°C డి) -330°C
15. జింక్, సల్ఫర్‌లను చీకటిలో నెమ్మదిగా వేడి చేసినప్పుడు ఏ రంగు మంట ఇస్తుంది?
ఎ) పసుపు బి) ఆరెంజ్
సి) ఆకుపచ్చ డి) బంగారు రంగు
16. సల్ఫర్ డై ఆక్సైడ్ గాలి కంటే ఎన్ని రెట్లు బరువైనది?
ఎ) 2 1/2 బి) 1 1/2 సి) 1 డి) 2
17. పెట్రోల్ హైడ్రోజనీకరణ ప్రక్రియను కనుగొన్న శాస్త్రవేత్త?
ఎ) హేబర్ బి) బెర్జిలియస్
సి) కావెండిష్ డి) డాల్టన్
18. ప్రయోగశాలలో సులువుగా ఆక్సిజన్ తయారు చేయడానికి వాడే రసాయనం?
ఎ) KCl బి) KNO_3 సి) $Kmno_4$ డి) $K_2Cr_2o_7$
19. సోడియం లోహాన్ని ఆక్సిజన్‌తో మండిస్తే ఏర్పడే జ్వాల వర్ణం?
ఎ) ఎరుపు బి) ఆకుపచ్చ సి) నీలం డి) బంగారం
20. జుట్టును విరంజనం చేయడానికి వాడే ద్రవం?
ఎ) $Kmno_4$ బి) H_2O సి) H_2O_2 డి) D_2O
21. ఉప్పునీటి ద్రావణాన్ని ఏమని అంటారు?
ఎ) బ్రైన్ ద్రావణం బి) కఠిన జలం
సి) భారజలం డి) ఏదీకాదు
22. నీటిని విద్యుత్ విశ్లేషణం చేస్తే వెలువడే ఆక్సిజన్, హైడ్రోజన్ వాయువుల ఘన పరిమాణాల నిష్పత్తి?
ఎ) 1:2 బి) 1:3 సి) 1:1 డి) 2:3
23. కాస్టిక్ సోడా అంటే?
ఎ) సోడియం కార్బోనేట్ బి) సోడియం బైకార్బోనేట్
సి) సోడియం హైడ్రాక్సైడ్ డి) సోడియం క్లోరైడ్
24. లెడ్ పెన్సిల్‌లో ఉండే నల్లని భాగం?
ఎ) లెడ్ బి) గ్రాఫైట్ సి) సీసం డి) జింక్
25. కింది వాటిలో ద్రవరూపంలో ఉండే లోహం?
ఎ) వెండి బి) బంగారం సి) ప్లాటినం డి) పాదరసం
26. కింది వాటిలో వాయువు కానిది?
ఎ) CO_2 బి) SO_2 సి) O_2 డి) Br_2
27. ఉప్పు, కర్పూరంల మిశ్రమాన్ని ఏ పద్ధతి ద్వారా వేరు చేస్తారు?
ఎ) భాష్పీభవనం బి) ద్రవీభవనం
సి) ఉత్పతనం డి) సంఘననం
28. ఘన పరిమాణాత్మకంగా గాలిలో ఎంత ఆక్సిజన్ ఉంటుంది?
ఎ) ఒకటో వంతు బి) రెండో వంతు
సి) ఐదో వంతు డి) నాలుగో వంతు
29. దుక్క ఇనుము లేదా పోత ఇనుములో కార్బన్ శాతం ఎంత?
ఎ) 3.4% బి) 2.0% సి) 8.0% డి) 1.2%
30. పోటాషియం లాటిన్ పేరు?
ఎ) నేట్రియం బి) కాలియం
సి) భాస్వరం డి) గంధకం
31. రుణ ధృవ కిరణాలను కనిపెట్టింది?
ఎ) జె.జె.థామ్సన్ బి) న్యూటన్
సి) జె.చాడ్విక్ డి) సోమర్‌ఫీల్డ్
32. అత్యధికంగా చొచ్చుకొని పోయే కిరణాలు?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) ఏదీకాదు
33. ఆహార పదార్థాలను నిల్వ చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) ఎసిటికామ్లం బి) సిట్రికామ్లం
సి) బోరికామ్లం డి) బెంజొయికామ్లం
34. కింది వాటిలో అత్యంత చల్లబరిచిన పదార్థం?
ఎ) పాదరసం బి) ఐస్‌క్రీం సి) టెఫ్లాన్ డి) గ్లాస్
35. సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?
ఎ) సున్నపురాయి బి) కాల్షియం
సి) మెగ్నీషియం డి) అల్యూమినియం
36. మరకతం సాధారణ రంగు?
ఎ) పసుపుపచ్చ బి) ముదురు ఆకుపచ్చ
సి) ప్రష్యన్ నీలం డి) ఊదా రంగు
37. రేడియోథెరపీ పద్ధతిలో కోబాల్ట్-60 ఏ కిరణాలను విడుదల చేస్తుంది?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) X - కిరణాలు
38. తెల్ల స్పిరిట్ రసాయన నామం?
ఎ) పెట్రోలియం హైడ్రోకార్బన్‌ల మిశ్రమం
బి) శుభ్రపరచిన ఈథనాల్
సి) సంపూర్ణ ఈథైల్ ఆల్కహాల్
డి) డినేచర్డ్ ఆల్కహాల్
39. భారతదేశంలో ఏ రాష్ట్రం నికోటిన్, పొగాకు కలిగి ఉన్న పదార్థాలను పూర్తిగా నిషేధించింది?
ఎ) హర్యానా బి) ఉత్తరప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్
40. చల్లని నీటితో తీవ్రంగా ప్రతి చర్య జరిపే లోహం ?
ఎ) కాల్షియం బి) సోడియం
సి) మెగ్నీషియం డి) పోటాషియం
41. మానవ మూత్రపిండాల్లోని రాళ్లలో కనిపించే ప్రధానమైన రసాయన సమ్మేళనం?
ఎ) యూరికామ్లం బి) కాల్షియం ఆక్సలేట్
సి) కాల్షియం ఆక్సైడ్ డి) కాల్షియం క్లోరైడ్
42. జాతీయ పోషకాహార సంస్థ ఎక్కడుంది?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) హైదరాబాద్ డి) ఢిల్లీ
43. అంటుకోని వంటపాత్రలను దేనితో పూత పూస్తారు?
ఎ) సిలికాన్ బి) పి.వి.సి సి) గ్రాఫైట్ డి) టెఫ్లాన్
44. కింది వాటిలో సులభంగా లభించని లోహం?
ఎ) రేడియం బి) వెండి సి) స్ట్రాన్షియం డి) పాదరసం
45. సున్నపు నీరు రసాయనిక పేరు?
ఎ) కాల్షియం సల్ఫేట్ బి) కాల్షియం హైడ్రాక్సైడ్
సి) కాల్షియం కార్బోనేట్ డి) కాల్షియం ఆక్సైడ్
46. వేసవి ద్రవం అని ఏ మూలకానికి పేరు?
ఎ) గాలియం బి) థాలియం
సి) రేడియం డి) పోలోనియం
47. పెట్రోల్‌కు ప్రతి విస్ఫోటనకారిగా కలిపే పదార్థం?
ఎ) కార్బన్ మోనాక్సైడ్ బి) టెట్రా ఈథైల్‌లెడ్
సి) ఆల్కహాల్ డి) ఏదీకాదు
48. ఎల్‌పిజి లీకేజిని గుర్తించడానికి కలిపే పదార్థం?
ఎ) మిథైల్ లెడ్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథైల్ మెర్కప్టాన్ డి) క్లోరాల్ హైడ్రేట్
49. కింది వాటిలో అత్యధిక కఠినమైన లోహం?
ఎ) టంగ్‌స్టన్ బి) వెండి సి) ఇత్తడి డి) ఉక్కు

సమాధానాలు

1) సి	8) బి	15) సి	24) బి	33) డి	42) సి
2) బి	9) ఎ	16) ఎ	25) డి	34) డి	43) డి
3) డి	10) బి	17) బి	26) డి	35) డి	44) ఎ
4) సి	11) సి	18) సి	27) సి	36) బి	45) బి
5) డి	12) డి	19) డి	28) సి	37) సి	46) ఎ
6) బి	13) ఎ	20) సి	29) ఎ	38) ఎ	47) బి
7) బి	14) ఎ	21) ఎ	30) బి	39) ఎ	48) సి
		22) సి	31) ఎ	40) బి	49) ఎ
		23) సి	32) సి	41) బి	

ఉద్యోగాలు

టిఎంఆర్‌బి

తమిళనాడు మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్- తాత్కాలిక ప్రాతిపదికన కింది విభాగాల్లో **అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 106**

విభాగం: హోమియోపతి **ఖాళీలు:** 4

అర్హత: ఆగస్టు 2 నాటికి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా (ఎఫ్.ఎఫ్/ ఎంఎఫ్/ డిఎఫ్ - హోమియోపతి) లేదా వెస్ట్ బెంగాల్‌లోని ప్రముఖ సంస్థల నుంచి డిప్లొమా లేదా హైదరాబాద్‌లోని బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ వారి డిప్లొమా ఇన్ ఇంటిగ్రేటెడ్ మెడిసిన్(హోమియోపతి) లేదా డిగ్రీ + డిప్లొమా లైసెన్స్ సర్టిఫికెట్ (ఆంధ్రా బోర్డ్ ఫర్ ఆయుర్వేద అండ్ హోమియోపతి, హైద్రాబాద్ తదితర సంస్థల నుంచి) లేదా డిప్లొమా(హోమియోపతి మెడిసిన్ అండ్ సర్జరీ) లేదా బిహెచ్‌ఎంఎస్/ ఎంబిఎస్ తదితర కోర్సులు పూర్తిచేసి ఉండాలి.

విభాగం: ఆయుర్వేద **ఖాళీలు:** 1

ఆర్హత: హెచ్‌పిఐఎం(ఆయుర్వేద)/జిసిఐఎం (ఆయుర్వేద) / ఎల్‌ఐఎం/ బిఎఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.

విభాగం: సిద్ధ **ఖాళీలు:** 101

అర్హత: (హెచ్‌పిఐఎం/ జిసిఐఎం/ ఎండి/ బిఐఎం/ ఎల్‌ఐఎం)(సిద్ధ) లేదా బిఎస్‌ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.

వయసు: 35 ఏళ్లలోపుండాలి
ఎంపిక: అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్ ద్వారా
అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్: అక్టోబరు 8న
పరీక్ష కేంద్రం: చెన్నై **పరీక్ష ఫీజు:** రూ.750
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
ఆఫ్‌లైన్ ఫీ పేమెంట్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24
వెబ్‌సైట్: www.mrb.tn.gov.in

మద్రాస్ ఫెర్టిలైజర్స్

మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ & డిప్లొమా అప్రెంటిస్‌ల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 89


గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ అప్రెంటిసెస్‌లు
ఖాళీలు: 6
విభాగాలు - ఖాళీలు: కెమికల్ ఇంజనీరింగ్ 5, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ 1 **స్టయిపెండ్:** నెలకు రూ.10,000
అర్హత: బిఇ/ బిటెక్(కెమికల్/ ఎలక్ట్రికల్& ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.

టెక్నీషియన్(డిప్లొమా) అప్రెంటీసెస్ ఖాళీలు: 45
విభాగాలు - ఖాళీలు: కెమికల్ 13, మెకానికల్ 20, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ 5, సివిల్ 2, ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఇంజనీరింగ్ 5
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా(కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ సివిల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్& కంట్రోల్ ఇంజనీరింగ్) పూర్తిచేసి ఉండాలి.

డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్ అప్రెంటిసెస్
ఖాళీలు: 18
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్

ట్రేడ్ అప్రెంటీస్‌లు **ఖాళీలు:** 20
ట్రేడ్స్ - ఖాళీలు: ఫిట్టర్ 6, టర్నర్ 1, వెల్డర్ 1, ఎలక్ట్రీషియన్ 4, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 4, రిఫ్రిజిరేటర్ & ఎసి మెకానిక్ 1, మెకానిక్ మోటార్ వెహికిల్ 1, మెకానికల్ డీజిల్ 1, డ్రాఫ్ట్స్‌మన్ మెకానిక్ 1
అర్హత: సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.8630 (డీజిల్ మెకానిక్ ట్రేడ్‌కు మొదటి ఏడాది రూ.7,666) **ట్రైనింగ్:** ఏడాది
అభ్యర్థులు తప్పనిసరిగా www.mhrdnats.gov.in వెబ్‌సైట్లో రిజిస్టరై ఉండాలి. డిగ్రీ/ డిప్లొమా పూర్తిచేసి మూడేళ్లు నిండకూడదు
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 9
దరఖాస్తు హార్డు కాపీ పంపాల్సిన చిరునామా:
The General Manager - P&A, Madras Fertilizers Limited, Post Bag No - 2, Manali, Chennai- 600068
వెబ్‌సైట్: www.madrasfert.nic.in

ప్రవేశాలు



ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మే షన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: విఎల్ఎస్ఐ& ఎంబెడెడ్ హార్డ్‌వేర్ డిజైన్, ఎలక్ట్రానిక్ సిస్టం డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్
కోర్సు వ్యవధి: 24 వారాలు
అర్హత: బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ
కోర్సు ప్రారంభం: ఆగస్టు 21
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

ఎన్ఎల్ఎస్ఐయు

బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ దూరవిద్యా విభాగం- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్), ఏడాది పీజీ డిప్లొమా(హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంటెలెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా / కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా & సైబర్ ఫోరెన్సిక్స్)
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nis.ac.in

సినిమాలు

కమల	: నక్షత్రం
నటరాజ్ ఏసీ	: ఫిదా
సాయికృప	: నిన్నుకోరి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం	: రూ. 29,530 (24 క్యారెట్లు-10గ్రా)
	: రూ. 27,160 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి	: రూ.39,100 (కేజీ)



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే తాతయ్య

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

జగ్గయ్యపేట: జగ్గయ్యపేట, వత్సవాయి మండలాలకు చెందిన ముగ్గురికి వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య గురువారం తన స్వగృహంలో పంపిణీ చేశారు. దబ్బాకుపల్లి గ్రామానికి చెందిన బట్టు నాగమణికి రూ.25వేలు, సత్యవతికి రూ.31 వేలు, షేర్‌మహ్మద్‌పేట గ్రామానికి చెందిన సయ్యద్ జుబేర్‌కు రూ.లక్ష రూపాయలు మంజూరు కాగా తాతయ్య పంపిణీ చేశారు. శ్రీరాం చినబాబు, ఎం.ఫ్రాన్సిస్, రావూరి విశ్వనాథం, నూకల బాలకృష్ణ, కె.నరసింహారావు, శౌరి, వై.గోపి తదితరులు పాల్గొన్నారు.



ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీ

పెనుగంచిప్రోలులోని పలు ఎరువుల దుకాణాలను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ షేక్ అబ్దుల్ నబీ, ఎస్సై సత్యనారాయణలు గురువారం తనిఖీ చేశారు. ఎరువుల స్టాక్ వివరాలను సీఐ నబీ క్షుణ్ణంగా పరిశీలించి షాపుల యజమానుల నుంచి వివరాలను తెలుసుకున్నారు. - పెనుగంచిప్రోలు



ముండ్లపాడు ఎంపీపీ పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్థులు

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

పెనుగంచిప్రోలు : మండలంలోని ముండ్లపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న బదిలీ అయిన ఉపాధ్యాయులు హెచ్‌ఎం కుమారి, పద్మ, జీనత్ అమన్, దళితవాడ హెచ్‌డబ్ల్యు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ప్రకాష్‌లను గ్రామస్థులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థాన ధర్మకర్త చంద్రుపట్ల లక్ష్మీనరసింహారావు, మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీనివాసరావు, సర్పంచ్ మందా సుజాత, నీటి సంఘాల అధ్యక్షులు నలజాల రాము, కాసరగడ్డ రామకృష్ణ, విద్యా కమిటీ ఛైర్మన్లు కృష్ణారెడ్డి, కూచి మోహనరావు, నీటి సంఘ మాజీ అధ్యక్షుడు గుంటుపల్లి వాసు, మాజీ సర్పంచ్ ఏలూరి గోపాలరావు, హెచ్‌ఎంలు రాజేశ్వరి, శ్యాంబాబు, అంగన్‌వాడీ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కళాకారులను ప్రోత్సహించాలి

● ఛైర్మన్ తన్నీరు

జగ్గయ్యపేట: కళాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రజలదేనని పుర పాలక సంఘ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక సామినేని బాబ్జీనాయుడు కల్యాణ మండపంలో మైజిక్ ఇంద్రజాల ప్రదర్శనను వైస్ ఛైర్మన్ అక్బర్‌తో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ జగ్గయ్యపేటకు చెందిన మిమిక్రీ కళాకారుడు వై.రమేష్ తన ఇంద్రజాల ప్రదర్శనలతో ప్రసిద్ధ కళాకారుడిగా గుర్తింపు పొందటం పట్టణానికి గర్వకారణమన్నారు. మిమిక్రీ, ఇంద్రజాలంపై మక్కువతో ఉద్యోగాన్ని వదులుకుని ప్రదర్శనలు ఇవ్వటం ముదావహమన్నారు. వైస్‌ఛైర్మన్ అక్బర్ మాట్లాడుతూ రమేష్ ఇంద్రజాల ప్రదర్శనను జగ్గయ్యపేట ప్రాంత వాసులు జయప్రదం చేయాలని కోరారు. పట్టణ వైసీపీ అధ్యక్షుడు చౌడవరపు జగదీష్, ఆర్గనైజర్ ఆర్వీ, సుప్రసిద్ధ గాయకుడు మీసాల బాబ్జీ, వి.మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



ఇంద్రజాల ప్రదర్శనలో జ్యోతిని వెలిగిస్తున్న ఛైర్మన్ తన్నీరు, వైస్‌ఛైర్మన్ అక్బర్ తదితరులు

జగ్గయ్యపేట ట్రాన్స్‌కో ఏఈకి అదనపు బాధ్యతలు

జగ్గయ్యపేట: జగ్గయ్యపేట రూరల్ మండలం చిల్లకల్లు ట్రాన్స్‌కో ఇన్‌చార్జి ఏఈగా జగ్గయ్యపేట ఏఈ కొర్రపాటి బాబురావుకు అదనపు బాధ్యతలు అప్పగించారు. గత నాలుగు నెలలుగా సస్పెండైన ఏఈ వాసుదేవరావు స్థానంలో ఇన్‌చార్జిగా బాబురావు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సాధారణ బదిలీల్లో చిల్లకల్లు ఏఈ తారాచంద్ చందర్లపాడు వెళ్లిపోవటంతో ఆ బాధ్యతలను బాబురావు తాత్కాలికంగా నిర్వహిస్తున్నారు. త్వరలో జగ్గయ్యపేట పట్టణం, రూరల్ గ్రామాలకు సంబంధించి ఆపరే షన్స్ ఏఈగా బాబురావు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు రానున్నట్టు తెలుస్తుంది.



కొర్రపాటి బాబురావు

దేవీ ఆలయాల్లో సామూహిక కుంకుమార్చనలు నేడు

జగ్గయ్యపేట: శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా పట్టణంలో పలు దేవీ ఆలయాల్లో సామూహిక కుంకుమ పూజలు ఏర్పాటుచేశారు. శ్రీమహాలక్ష్మీ అమ్మవారి వెండి ఆలయంలో అమ్మవారికి శాకాంబరి ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. అనంతరం అమ్మవారికి సామూహిక కుంకుమార్చనలు ఏర్పాటుచేసినట్టు ప్రైవేట్ ఇంప్రూవ్‌మెంట్ కమిటీ ఛైర్మన్ అత్తులూరి వెంకటేశ్వర్లు చెప్పారు. ధర్మశాస్త అయ్యప్పస్వామి దేవస్థానంలో ఉన్న అష్టలక్ష్మీ సహిత శ్రీవైభవలక్ష్మీ అమ్మ వార్ల ఉపాలయంలో సామూహిక కుంకుమార్చనలు నిర్వహిస్తున్నట్టు అర్చకులు భరద్వాజశర్మ చెప్పారు. శనివారం శనిత్రయోదశి సందర్భంగా శనీశ్వరుడికి ప్రత్యేక తైలాభిషేకాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.



ఎన్ఎస్ఎస్ విద్యార్థుల శ్రమదానం

ఎస్జీఎస్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గురువారం కళాశాల ఆవరణలో విద్యార్థినిలు శ్రమదానం చేసి శుభ్రం చేశారు. పెరిగిన పిచ్చిమొక్కలు, చెట్లను తొలగించారు. ఈకార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రవి పర్యవేక్షించారు. - జగ్గయ్యపేట



శ్రీ చైతన్య టెక్నోస్కూల్‌లో విద్యార్థులకు టీకాలు

పెనుగంచిప్రోలు శ్రీ చైతన్య టెక్నోస్కూల్‌లో పీహెచ్‌సీ వైద్యాధికారి ఎన్.అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం రెండు వ్యాధులను నివారించే ఒకే టీకా కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 900 మందికి పైగా విద్యార్థులకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరావు, సిబ్బంది పాల్గొన్నారు. పలు పాఠశాలలో టీకా కార్యక్రమాన్ని నిర్వహించారు. - పెనుగంచిప్రోలు



విద్యార్థులతో మాట్లాడుతున్న చిల్లకల్లు ఎస్సై షణ్ముఖసాయి

సమాజంపై అవగాహన పెంచుకోవాలి

జగ్గయ్యపేటరూరల్ : విద్యార్థి దశ నుంచే సమాజంపై అవగాహన పెంచుకుని ఒకరికొకరు అండదండగా ఉండాలని, ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని చిల్లకల్లు ఎస్ఐ షణ్ముఖసాయి సూచించారు. గురువారం షేర్‌మహమ్మద్‌పేట జిల్లా పరిషత్ పాఠశాలలో ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రమణ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

పెనుగంచిప్రోలు: పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని కోరుతూ సీపీఐయం మండల కార్యదర్శి దారా నాగేశ్వరరావు కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేయడంలో ఘోరంగా విఫలమయ్యాయని ఆరోపించారు. పెంచిన వంటగ్యాస్ ధరలను తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కందుకూరి శ్రీనివాసరావు, కంచేటి నాగేశ్వరరావు, పెనుగొండ నరసింహారావు, కుంచం నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

లక్ష్మిగ్యాస్ ఏజన్సీ: 3వ తేదీ వరకు గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ అందిస్తారు.

వైష్ణవి గ్యాస్ ఏజన్సీ: 3వ తేదీవరకు గ్యాస్ బుక్‌చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ ఇస్తారు.

సినిమాలు

ద్వారకా - ఫిదా
తిరుమల -గౌతమ్‌నంద
సత్యనారాయణ - వాసుకి
మినీసత్యనారాయణ -మాయామాల్

వలసపల్లి వంతెన నిర్మాణంలో నిర్లక్ష్యం

- ఆరేళ్లయినా తమ్మిలేరుపై పూర్తికాని పనులు
- కోట్ల రూపాయిల ప్రజాధనం దుర్వినియోగం
- స్పందించని పాలకులు, అధికారులు
- కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల ప్రజలకు తీరని అవస్థలు

(ముసునూరు)

రెండుజిల్లాలను కలిపే ప్రధానరహదారిపై వంతెన ఇది. దాదాపు ఆరుసంవత్సరాలుగా ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉండటంతో ఇరుజిల్లాల వాసులకు వర్షాకాలంలో కష్టాలు తప్పడం లేదు. కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల మధ్య సరిహద్దుగావున్న తమ్మిలేరువాగుపై ముసునూరు మండలం వలసపల్లి వద్దబ్రిటీష్‌కాలంలో వంతెన నిర్మించారు. దాదాపు 15 సంవత్సరాల క్రితం ఈ వంతెన తమ్మిలేరు ఉగ్రరూపానికి కొట్టుకుపోగా తాత్కాలిక అప్రోచ్‌ను నిర్మించి, ఇరుజిల్లాల మధ్య రాకపోకలను సాగిస్తున్నారు. అయితే 2011 తమ్మిలేరుపై సుమారు రూ.9కోట్ల వ్యయంతో వంతెన నిర్మాణాన్ని చేపట్టారు. అయితే పశ్చిమగోదావరిజిల్లా వైపు నిర్మించాల్సిన కొద్దిప్రదేశంపై అక్కడిరైతులు అభ్యంతరం చెప్పడంతో వంతెననిర్మాణం దాదాపు ఆరేళ్లుగా నిలిచిపోయింది. అయితే సంబంధిత రైతులకు నష్టపరిహారాన్ని చెల్లించి, రెండుసంవత్సరాలు గడుస్తున్నా వంతెన నిర్మాణం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది.

వరద వస్తే స్తంభిస్తున్న రాకపోకలు

కృష్ణా, పశ్చిమగోదావరిజిల్లాల నడుమ కృష్ణా, గోదావరినదుల స్థాయిలో కాకున్నా ఇరుజిల్లాల్లోనూ చెప్పుకోదగ్గ నదిగా పేరున్న తమ్మిలేరు వర్షాకాలంలో ఉగ్రరూపం దాల్చుతోంది. వరదలు వచ్చినప్పుడు చాట్రాయి, ముసునూరు, పెదవేగిమండలాల్లోని పలుగ్రామాలు సైతం ముంపుబారిన పడతాయి.ఈ పరిస్థితుల్లో పలుసహాయకార్యక్రమాలు చేపట్టేందుకు ఈ వంతెనే ఆధారం. అయితే గత ఆరుసంవత్సరాలుగా వంతెన నిర్మాణం నిలిచిపోవడంతో ఇరుప్రాంతాల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.


అర్ధాంతరంగా ఆగిన వంతెన నిర్మాణం

ఈ ఏడాది అయినా పూర్తిఅయ్యేనా

ప్రధానవంతెన నిర్మాణాన్ని మరిచిన కాంట్రాక్టర్ పనులను జరుపుతున్నట్లుగా చూపేందుకు ప్రస్తుతం వంతెన సైడ్‌వాల్స్ నిర్మాణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అయితే తిరిగి వర్షాకాలం ప్రారంభమైన దృష్ట్యా భారీవర్షాలు పడితే యథాతథస్థితి కొనసాగే పరిస్థితి నెలకొంటోంది. అలాకాక అధికారులు పనులను వేగవంతం చేస్తేనే ప్రస్తుత సంవత్సరంలో వంతెన నిర్మాణం పూర్తయి ఇరుజిల్లాల వారికి ఉపయుక్తంగా ఉంటుందని ప్రజలు కోరుతున్నారు.


సీఎం సహాయనిధి చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్

ప్రభుత్వ పథకాలు పేదలకు అందాలి

నూజివీడు: నిరుపేదలకు ప్రభుత్వపథకాలను చేరువ చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మేకా వెంకటప్రతాప్‌అప్పారావు అన్నారు. గురువారం తన కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి వర్గాలకు వైద్యసేవలు చేరువచేసేందుకు మరింత కృషి అవసరమన్నారు. ఈ సందర్భంగా రేగుంట గ్రామానికి చెందిన మట్టా చంద్రబాబుకు రూ.1,50,000, కొమరవరపు విజయ్‌కు మార్‌కు రూ.30వేల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు బాణావతు రాజు, వైసీపీ నాయకులు రవీంద్రరెడ్డి, చల్లారి రాఘవ తదితరులు పాల్గొన్నారు.



అధ్యాపకులను నియమించాలని ధర్నా

నూజివీడు టౌన్: నూజివీడు మడుపల్లితాతయ్య ప్రభుత్వజూనియర్ కళాశాలలో పూర్తిస్థాయిలో అధ్యాపకులను నియమించాలని, కాంట్రాక్ట్‌అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా నిర్వహించారు. నూజివీడు ఎమ్టీ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగినా, ప్రస్తుతం 15మంది అధ్యాపకులు మాత్రమే ఉన్నారని, అధ్యాపకుల సంఖ్యను పెంచాలని ఎస్‌ఎఫ్‌ఐ నూజివీడు డివిజన్ అధ్యక్షుడు ఏ.కృష్ణంరాజు డిమాండ్ చేశారు. కళాశాలచుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలన్నారు. ఈ సందర్భంగా నూజివీడు సబ్‌కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి రాజకుమారికి ఈ సందర్భంగా వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ కార్యదర్శి కె.లెనిన్‌కుమార్, సహాయకార్యదర్శి ఎం. నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు టి.రాజేష్, కె.వెంకటేష్, ఎం.మధు పాల్గొన్నారు.



ప్లేట్లు, క్రీడా సామగ్రి అందజేత

నూజివీడు రూరల్: మండలంలోని 94ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం భోజన పథకానికి అవసరమైనభోజనం ప్లేట్లను, స్పోర్ట్స్‌కిట్‌లను గురువారం ఎంపీడీవో పి.అనురాధ, ఎంపీపీ తొమ్మండ్రు శ్రీనివాసరావు, మండల ప్రత్యేకఅధికారి కె.వి.వి సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఆర్.ఎస్.వి ప్రసాద్ సర్పంచ్ యనమదల ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు, పారిశుధ్యంపై దృష్టి సారించాలి

నూజివీడు రూరల్: మండలంలోని అన్నిగ్రామాల్లో తాగునీరు, పారిశుధ్యంపై ఆయాగ్రామాల ప్రత్యేకఅధికారులు దృష్టిసారించాలని నూజివీడు మండల ప్రత్యేక అధికారి కె.వి.వి సత్యనారాయణ అన్నారు. గురువారం స్థానికఎంపీడీవో కార్యాలయంలో గ్రామప్రత్యేక అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని ఆధునిక పద్ధతుల ద్వారా ఒకేచోట పంటలు పండించే విధానంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. నూజివీడు మండలాన్ని సమస్యల్లేని గ్రామంగా తీర్చిదిద్దేందుకు అన్నిగ్రామాల ప్రత్యేక అధికారులు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.అనురాధ, ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ రవికుమార్, ఎంఈవో ఆర్.ఎస్.వి ప్రసాద్, పాల్గొన్నారు.

కోళ్ల ఫారాల నిర్వాహకులకు నోటీసులు

కోళ్లఫారాల్లో నిల్వఉంటున్న వ్యర్థాలతో రామన్నగూడెం గ్రామప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, వాటి నిర్వాహకులు ప్రతిరోజూ పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించాలని ఎంపీడీవో పి.అనురాధ అన్నారు. గురువారం రామన్నగూడెం చుట్టుపక్కలవున్న కోళ్ల ఫారాల నిర్వాహకులతో ఎంపీడీవో పి.అనురాధ, మండల ప్రత్యేక అధికారి కె.వి.వి సత్యనారాయణలు మాట్లాడారు. పౌల్ట్రీయజమానులకు నోటీసులు జారీచేసినట్లు ఎంపీడీవో తెలిపారు.


కోళ్లఫారం నిర్వాహకులతో మాట్లాడుతున్న ఎంపీడీవో, మండల ప్రత్యేక అధికారి

ఇచ్చిన స్థలాలు లాక్కోవడం దారుణం

ఎమ్మార్ అప్పారావు కాలనీ లబ్ధిదారుల నిరసన

నూజివీడు టౌన్: నూజివీడు ఎమ్మార్‌అప్పారావు కాలనీలో నివేశనాగృహాలను నిర్మించుకోవద్దనటం దారుణమని, కాలనీలో నివేశనాస్థలాలను పొందిన వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ 3వఫేజ్‌లో నివేశనాస్థలాలను ఇచ్చినా నాడు సంబంధిత భూమిలో భారీగోతులు ఉండటంతో గృహాలను నిర్మించుకోలేకపోయామన్నారు. దీనికితోడు పట్టాలు మంజూరుచేసినా హౌసింగ్‌రుణాలు మంజూరుకాకపోవడం, కనీసం సంబంధితప్లాట్ ఎక్కడుందో కూడా చూపకపోవడం కారణాలని, ఇప్పుడు ఇచ్చినస్థలాలను లాక్కుని జిప్లస్3 విధానంలో అపార్ట్‌మెంట్‌లు నిర్మించి ఇస్తామనడం సహేతుకమైన చర్య కాదని వారు వాపోతున్నారు. మరోవైపు సంబంధిత భూమి గతంలో చెరువుగా వినియోగంలో ఉన్నదని, అక్కడ జిప్లస్3 విధానంలో అపార్ట్‌మెంట్‌ల నిర్మాణానికి సంబంధిత భూమి పనికి రాదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షేకమస్తాన్‌వలీ, శోభనాచలపతిరావు తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న కాలనీవాసులు

ఇంటర్వ్యూ

ప్రణాళికాబద్ధంగా పంటకుంటల పనులు

ఏపీవో కె.వి.ఆర్ సురేష్



(ముసునూరు)

ప్రశ్న: పంటకుంటల నిర్మాణం ఏ దశలో ఉంది? మండలంలో ఎన్నిపూర్తి అయ్యాయి? ఇంకెన్ని చేపట్టాల్సి ఉంది?

జ: పంటకుంటల నిర్మాణాలపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, ఒకనెలకు ఒక గ్రామంలో ఐదుపంటకుంటల నిర్మాణాలు పూర్తిచేసేవిధంగా ప్రణాళిక రూపొందించాం.ప్రస్తుతం 115 పంటకుంటలు వివిధ దశల్లో ఉండగా, 500 పంటగుంతలకు 145 పూర్తి అయ్యాయి.

ప్రశ్న: జిల్లాపరిషత్ పాఠశాలలో క్రీడాస్థలాల అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జ: ఉపాధిహామీ పథకం ద్వారా 23.51 లక్షల నిధులతో మండలంలోని ఆరు జడ్పీ ఉన్నత పాఠశాలల క్రీడాస్థలాల అభివృద్ధికి పనులు ప్రారంభించాం. ఇప్పటికే ఎర్త్‌వర్క్ పూర్తిఅవ్వగా గ్రావెల్‌ప్యాకింగ్, రోలింగ్ పనులు ప్రారంభించాల్సి ఉంది.

ప్రశ్న: మండలంలో చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలు ఎన్ని పూర్తి అయ్యాయి?

జ: వివిధ గ్రామాల్లో చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలకు రూ.30లక్షల నిధులు మంజూరు అయ్యాయి. రమణక్కపేటలో రెండుచెక్‌డ్యామ్‌ల నిర్మాణాలు పూర్తికాగామరో మూడు వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్నాయి. మిగిలినచెక్‌డ్యామ్‌నిర్మాణాలను త్వరలో ప్రారంభించి, త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి
నూజివీడు
5
కృష్ణా, శుక్రవారం 4 ఆగస్టు 2017
నూజివీడు । ముసునూరు । ఆగిరిపల్లి । చాట్రాయి ।

పేద విద్యార్థుల బస్‌పాస్‌లకు వితరణ

నూజివీడు టౌన్: పేదవిద్యార్థుల సౌకర్యార్థం పలువురు దాతలు బస్‌పాస్‌లను వితరణగా అందజేశారు. నూజివీడు మాజీమున్సిపల్ చైర్మన్ బసవాభాస్కర్‌రావు 100మంది విద్యార్థినీ విద్యార్థులకు, ముక్కపాటి వెంకటేశ్వరరావు 50మందికి, బాలాజీస్వీట్స్ అధినేత ఎం.చెన్నారావు 50మందికి, మల్లిశెట్టిఫణికుమార్ 50మందికి, సాయికోమల, కోమల జ్యూయలర్స్ తరఫున 50మందికి ఉచితబస్సుపాస్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బస్‌పాస్‌లను అందించేందుకు ముందుకు వచ్చిన దాతలకు నూజివీడు డిపోమేనేజరు కె.ప్రవీణ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

మా స్టేషన్‌కు ఎస్సై కావలెను!



చాట్రాయి పోలీస్‌స్టేషన్ ఇదే (ఫైల్ ఫొటో)

- స్టేషన్ పరిధిలో 18 పంచాయతీలు
- ఎస్సై లేక సిబ్బందిలో సమన్వయ లోపం
- పనితీరులో మందగమనం
- పట్టించుకోని ఉన్నతాధికారులు
- చాట్రాయి మండలంలో ప్రజల ఆవేదన

(చాట్రాయి)

ఆరునెలల నుంచి ఖాళీగావున్న చాట్రాయి పోలీస్‌స్టేషన్‌కు ఎస్సైని నియమించాలని ప్రజలు కోరుతున్నారు. ఫిబ్రవరి 22న ఇక్కడ ఎస్సైగా పనిచేస్తున్న పరమేశ్వర్‌ను బదిలీచేశారు కాని, ఇప్పటివరకు ఎస్సైని నియమించలేదు. కొంతకాలం హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసరావు ఇన్‌చార్జ్ బాధ్యతలు నిర్వహించగా, ప్రస్తుతం ఏఎస్సై కృష్ణారావు ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో 18 గ్రామపంచాయతీలు ఉన్నాయి. పోలీస్‌స్టేషన్‌లో పదిమంది కానిస్టేబుళ్లు, ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లు, ఒక హెడ్‌కానిస్టేబుల్, ఒక ఏఎస్సై ఉన్నారు. ఇంకా ఒక హెడ్‌కానిస్టేబుల్, ఒక ఏఎస్సైని నియమించవలసి ఉంది. ఒక కానిస్టేబుల్ రైల్వే, మరో కానిస్టేబుల్ సబ్‌జైలు డ్యూటీలకు వెళుతుండగా ఏదైనాబందోబస్తు వస్తే స్టేషన్‌లోఇద్దరులేక ముగ్గురుమాత్రమే ఉంటున్నారు. చాట్రాయి మండలానికి సరిహద్దులుగా ఓ పక్కతెలంగాణ రాష్ట్రం, మరోపక్క పశ్చిమగోదావరిజిల్లా ఉన్నాయి. కేసులు నమోదు, దర్యాప్తులు సక్రమంగానే జరుగుతున్నా ఎస్సై లేక పోవడం వల్ల పనితీరులో మందగమనం, సిబ్బందిలో సమన్వయలోపం కనిపిస్తున్నది. ఎస్సై లేకపోవడం వల్ల ఇన్‌చార్జ్‌లు పరిపాలనలో పట్టుసాధించలేకపోతున్నారు. జిల్లాలో మారుమూలనవున్న చాట్రాయి పోలీస్‌స్టేషన్‌కు ఉన్నతాధికారులు రావడం చాలా అరుదు. కొత్తగా ఎస్సైని నియమిస్తారని, గత ఆరునెలల నుంచి ప్రజలు ఎదురుచూస్తున్నా జిల్లాఅధికారులు ఏ కారణం చేతనో స్పందించటం లేదు. జిల్లాకు కొత్తగావచ్చిన ఎస్పీసర్వశ్రేష్ఠత్రిపాఠి బాధ్యతలు స్వీకరించగానే చాట్రాయికి కొత్త ఎస్సై వస్తారని అందరూ ఆశించారు కాని జరగలేదు. జిల్లా పోలీస్‌ఉన్నతాధికారులు స్పందించి చాట్రాయి పోలీస్‌స్టేషన్‌కు వెంటనే ఎస్సైని నియమించాలని ప్రజలు కోరుతున్నారు.


మధ్యాహ్నం భోజన పథకాన్ని పరిశీలిస్తున్న ఈవోపీఆర్డీ

పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

ముసునూరు: ప్రభుత్వపాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాల అమల్లో ఎటువంటి అవకతవకలు జరిగినా సహించేదిలేదని, ఈవోపీఆర్డీ శంకర్‌రావు అన్నారు. గురువారం స్మార్ట్‌విలేజ్‌లో భాగంగా కాట్రేనిపాడులోని ఎంపీయూపీ పాఠశాల, పలు అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం పథకం ద్వారా విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని రుచికరంగా ఉండేవిధంగా చూడాలన్నారు. అదేవిధంగా అంగన్‌వాడీకేంద్రాల్లో గర్భవతులకు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలని సూచించారు. ఎంపీడీవో కె.పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

మీ ఇంటికి మీభూమి సభలో 82 అర్జీలు

ముసునూరు: మీ ఇంటికిమీభూమి గ్రామసభల్లో రైతుల భూసమస్యలను శాశ్వతంగా పరిష్కరించుకోవచ్చని డీసీ చైర్మన్ తుమ్మలనాగేశ్వరరావు అన్నారు. గురువారం వేల్పుచర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మేరుగుతేరేజమ్మ అధ్యక్షతన మీ ఇంటికి మీభూమి గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులనుండి పలు భూసమస్యల పై 82 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ కె.బీసీతారామ్ తెలిపారు.


వేల్పుచర్లలో పట్టాదార్‌పాస్‌పుస్తకాలు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

సగ్గూరు, కృష్ణవరం గ్రామాల్లో



ఆగిరిపల్లి: సగ్గూరు, కృష్ణవరం గ్రామాల్లో గురువారం మీ ఇంటికిమీభూమి గ్రామసభలు నిర్వహించారు. తహసీల్దార్ సి.హెచ్.ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో రెవెన్యూ, దేవాదాయశాఖ సిబ్బంది ఈ రెండుగ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి, రెవెన్యూ సమస్యల పై రైతుల సందేహాలను నివృత్తి చేశారు. సగ్గూరుగ్రామంలో ఇద్దరు రైతులకు గ్రామసర్పంచ్ లాము విజయశ్రీ చేతులమీదుగా రుణఅర్హతపత్రాలను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ఆగిరిపల్లి దేవస్థాన ఈవో జోగిరాంబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సగ్గూరు, సూరవరం గ్రామాల్లో పాఠశాలలను కూడా తహసీల్దార్ తనిఖీచేసి మధ్యాహ్నం భోజన పథకం పనితీరును పరిశీలించారు.

నూజివీడు మండలంలో



హనుమంతులగూడెం, ముక్కొల్లుపాడు గ్రామాల్లో తహసీల్దార్ డి.వనజాక్షి ఆధ్వర్యంలో మీ ఇంటికి మీభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయాగ్రామాల నుంచి పట్టాదార్‌పాస్‌పుస్తకాలు మంజూరుకు, అడంగల్ సవరణకు పలు అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో మండలప్రత్యేక అధికారి కె.వి.వి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నరసాపురంలో

విస్సన్నపేట: నరసాపురం పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం జరిగిన మీ ఇంటికి మీభూమి కార్యక్రమంలో 40 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ రాజ్యలక్ష్మి తెలిపారు. గ్రామసర్పంచ్ గొడవర్తి బేబి, ఉపసర్పంచ్ గోటేటిసుబ్రహ్మణ్యేశ్వరరావు పాల్గొన్నారు.

పట్టాలున్నాయి భూములు చూపించండి



చాట్రాయి: తమవద్దవున్న అసైన్‌మెంట్ పట్టాప్రకారం సర్వేజరిపించి భూములు ఇప్పించాలని వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రజలు తహసీల్దార్ షాకీర్‌ఉన్నీసాబేగం ను డిమాండ్ చేశారు. ఆరుగొలనుపేట గ్రామంలో గురువారం మీ ఇంటికి మీభూమి గ్రామసభ జరిగింది.అసైన్‌మెంట్ పట్టాదారులు గ్రామసభకు వచ్చి 1970లో ఆరుగొలనుపేట గ్రామంలో 125 ఎకరాలు భూమిని వెనుకబడిన వర్గాలకు చెందిన పేదలకు ప్రభుత్వం అసైన్‌మెంట్ పట్టాలు ఇచ్చిందని, కాని అప్పటి కరణం దురుద్దేశ్యంతో పట్టాలు లబ్దిదారులకు అందకుండా చేశారని, ఫలితంగా ఆ భూమిని స్థానికేతర భూస్వాములుఆక్రమించి అనుభవిస్తున్నారన్నారు. కరణం చనిపోయిన తరువాత కొన్నికాగితాలు బయటపడవేయడంతో తమ పట్టాలు దొరికాయన్నారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామని తహసీల్దార్ హామీ ఇచ్చారు.

1200 మందికి ఎమ్మార్ వ్యాక్సిన్

నూజివీడు రూరల్: మిట్టగూడెం, హనుమంతులగూడెం, ముక్కొల్లుపాడు, జంగంగూడెం గ్రామాల్లో దిగవల్లి పీహెచ్‌సీ వైద్యబృందం తట్టు, పొంగు, వ్యాధుల నివారణకు ఎం.ఆర్ వ్యాక్సిన్‌ను వేసే కార్యక్రమాన్ని రెండోరోజు కొనసాగించారు. ఈ సందర్భంగా దిగవల్లి పిహెచ్‌సి వైద్య అధికారిణి డాక్టర్ కె.అరుణశ్రీ మాట్లాడుతూ,ఈ గ్రామాలపరిధిలో 1200మంది పిల్లలకు ఎం.ఆర్ వ్యాక్సిన్ వేశామన్నారు.

చిత్తపూరులో

చాట్రాయి: చిత్తపూరులో గురువారం అన్నిపాఠశాలల్లో 724మంది విద్యార్థులకు వైద్యఆరోగ్య సిబ్బంది ఎం.ఆర్ వ్యాక్సిన్ వేశారు. సర్పంచ్ కొత్తపల్లి రామదాసు తదితరులు పాల్గొన్నారు.

చెక్కపల్లిలో

ముసునూరు: రమణక్కపేట పీహెచ్‌సీ పరిధిలోవున్న చెక్కపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు వైద్యఅధికారిణి డాక్టర్ అనూష, సిబ్బంది ఆధ్వర్యంలోగురువారం ఎమ్మార్ వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లిపెద్ది విజయమధుసూదన్‌రావు, జడ్పీటీసీ సభ్యుడు చిలుకూరి వెంకటేశ్వరరావు, సర్పంచ్ దోలాలక్ష్మీకాంతమ్మ పాల్గొన్నారు.

వైభవంగా పవిత్రములకు ప్రోక్షణ

ఆగిరిపల్లి: ఆగిరిపల్లి శ్రీశోభనాచల వ్యాఘ్రలక్ష్మీనరసింహస్వామివారి ఆలయపవిత్రోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివార్ల పవిత్రముల ప్రోక్షణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. వైఖానస ఆగమాచార్యులు, వేదాంగంగోపాలకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో ఆలయఅర్చకులు వేదాంతం శేషబాబు ఉదయం ఆలయంలో వాస్తుహోమం, అకల్మషహోమాలను వైభవంగా నిర్వహించారు.

లెక్చరర్ కుటుంబానికి ఆర్థిక సాయం

విస్సన్నపేట: విస్సన్నపేట కె.ఎం.ఆర్ అండ్ ఎం.ఎస్.ఆర్ ప్రభుత్వజూనియర్ కళాశాలలో కాంట్రాక్ట్ లెక్చరర్‌గా పనిచేస్తూ మరణించిన మాదుప్రసాద్ కుటుంబానికి ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం ఆర్థిక సాయం అందజేసి తమదాతృత్వాన్ని చాటుకున్నారు. ప్రిన్సిపాల్ పి.మల్లయ్యస్వామి, అధ్యాపక బృందమైన ఈడే రాధా, జక్కంవరప్రసాద్, కోటగిరి వెంకటరవిశంకర్, చాట్లరవి, దుర్గాప్రసాద్, లాలయ్య తదితరులు రూ.2,32,750లు అందజేశారు.


ఆర్థిక సాయం అందిస్తున్న ప్రిన్సిపాల్ మల్లయ్యస్వామి, సిబ్బంది

ఈదరలో


ఈదరలో ఎమ్మార్ వ్యాక్సినేషన్‌ను తనిఖీచేస్తున్న ఎంపీడీవో గౌసియాబేగం

ఆగిరిపల్లి: స్మార్ట్‌విలేజ్ కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామప్రత్యేక అధికారులు, ఆయాగ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాలను తనిఖీచేశారు. ఇందులో భాగంగా ఈదర గ్రామంలో ఎంపీడీవో గౌసియాబేగం, ఎం.ఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోపింఛన్ పంపిణీతీరును వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాన్ని పాఠశాలలు, అంగన్‌వాడీల పనితీరును కూడా సమీక్షించారు.ఈ కార్యక్రమంలో ఈదర పిహెచ్‌సి వైద్యఅధికారి కె.బికె మదన్‌మోహన్, పంచాయతీ కార్యదర్శి ఎస్.రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.


గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీపీ విజయమధుసూదన్‌రావు

పక్కాగృహాల మంజూరుకు గ్రామ సభలు

ముసునూరు: బడుగు,బలహీనవర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషిచేస్తుందని ఎంపీపీ మల్లిపెద్దివిజయమధుసూదన్‌రావు అన్నారు. గురువారం చెక్కపల్లి పంచాయతీ కార్యాలయంలో హౌసింగ్ గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరికి పక్కాగృహాలను మంజూరుచేసేందుకు ప్రభుత్వం గృహనిర్మాణగ్రామసభలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. స్మార్ట్‌సర్వే ఆధారంగా 659మంది గృహాలులేని వారిని గుర్తించామన్నారు. వీరిలో అర్హులైన వారి జాబితా తయారుచేయనున్నట్లు హౌసింగ్ ఏఈ రమణయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దోలాలక్ష్మీకాంతమ్మ, కార్యదర్శి ఏ.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

1. ఉప్పులో కరిగి ఉన్న మలినాలను తొలగించడానికి ఉపయోగపడేది?
ఎ) $CaCO_3$ బి) NaOH
సి) $Ca(OH)_2$ డి) $2nCO_3$

2. పరిశుద్ధమైన ఉప్పును పొందడానికి ఉప్పు ద్రావణంలోకి ఏ వాయువును పంపుతారు?
ఎ) Cl_2 బి) H_2 సి) HCl డి) N_2

3. బ్రైన్ ద్రావణం అంటే ....
ఎ) HCl ద్రావణం బి) క్లోరిన్ జలం
సి) బ్లీచింగ్ పౌడర్ డి) Nacl జల ద్రావణం

4. దూది, కాగితం, సిల్కు మొదలైన వాటిని వివర్ణం చేయడానికి ఉపయోగించేది?
ఎ) SO_2 బి) Cl_2 సి) $CaOCl_2$ డి) $COCl_2$

5. టియర్ గ్యాస్ రసాయన ఫార్ములా?
ఎ) $COCl_2$ బి) $CHCl_3$ సి) $CaOCl_2$ డి) Cl_3CCNO_2

6. పాస్‌జీన్ రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కార్బోనైల్ క్లోరైడ్
సి) కార్బన్ మోనాక్సైడ్ డి) ఏదీకాదు

7. తడిసిన రంగు పూలను క్లోరిన్ జాడీలో వేస్తే పూలు రంగును కోల్పోతాయి. దానికి కారణం? క్లోరిన్ ఏవిధంగా పనిచేస్తుంది?
ఎ) క్షయకరిణి బి) వివర్ణజనకారి
సి) ఉత్ప్రేరకం డి) ఏదీకాదు

8. ఆకుపచ్చ రంగు గల వాయువు?
ఎ) ఫ్లోరిన్ బి) క్లోరిన్ సి) బ్రోమిన్ డి) అయోడిన్

9. ఎముకల్లో ఉండేది?
ఎ) కాల్షియం ఫాస్ఫేట్ బి) కాల్షియం ఫాస్ఫైట్
సి) కాల్షియం హైడ్రాక్సైడ్
డి) కాల్షియం హైపో క్లోరేట్

10. ఫాస్ఫారికామ్లాన్ని దేనితో కలిపి మట్టి పాత్రలో స్వేదనం చెందిస్తే ఫాస్ఫరస్ లభిస్తుంది?
ఎ) O_2 బి) C సి) H_2 డి) సల్ఫర్

11. ఫాస్ఫరస్ ఏ వాసనను కలిగి ఉంటుంది?
ఎ) కుళ్లిన కోడిగుడ్డు బి) హాలైన
సి) వెల్లుల్లి డి) అమ్మోనియం

12. ఆకాశంలో మెరుపులు ఏర్పడినప్పుడు వాతావరణంలో విడుదలయ్యే వాయువు?
ఎ) O_2 బి) CO_2 సి) N_2O డి) NO

13. గాలిలో నైట్రోజన్ భారశాతం, ఘన పరిమాణాత్మకత శాతాలు?
ఎ) 3/4, 4/5 బి) 1/5, 1/3
సి) 3/2, 4/3 డి) 1/2, 1/3

14. నైట్రోజన్ ఘనీభవన స్థానం?
ఎ) -210.5°C బి) -33°C
సి) 0°C డి) -330°C

15. జింక్, సల్ఫర్‌లను చీకటిలో నెమ్మదిగా వేడి చేసినప్పుడు ఏ రంగు మంట ఇస్తుంది?
ఎ) పసుపు బి) ఆరెంజ్
సి) ఆకుపచ్చ డి) బంగారు రంగు

16. సల్ఫర్ డై ఆక్సైడ్ గాలి కంటే ఎన్ని రెట్లు బరువైనది?
ఎ) 2 1/2 బి) 1 1/2 సి) 1 డి) 2

17. పెట్రోల్ హైడ్రోజనీకరణ ప్రక్రియను కనుగొన్న శాస్త్రవేత్త?
ఎ) హేబర్ బి) బెర్జిలియస్
సి) కావెండిష్ డి) డాల్టన్

18. ప్రయోగశాలలో సులువుగా ఆక్సిజన్ తయారు చేయడానికి వాడే రసాయనం?
ఎ) KCl బి) KNO_3 సి) $Kmno_4$ డి) $K_2Cr_2o_7$

19. సోడియం లోహాన్ని ఆక్సిజన్‌తో మండిస్తే ఏర్పడే జ్వాల వర్ణం?
ఎ) ఎరుపు బి) ఆకుపచ్చ సి) నీలం డి) బంగారం

20. జుట్టును వివర్ణం చేయడానికి వాడే ద్రవం?
ఎ) $Kmno_4$ బి) H_2O సి) H_2O_2 డి) D_2O

21. ఉప్పునీటి ద్రావణాన్ని ఏమని అంటారు?
ఎ) బ్రైన్ ద్రావణం బి) కఠిన జలం
సి) భారజలం డి) ఏదీకాదు

22. నీటిని విద్యుత్ విశ్లేషణం చేస్తే వెలువడే ఆక్సిజన్, హైడ్రోజన్ వాయువుల ఘన పరిమాణాల నిష్పత్తి?
ఎ) 1:2 బి) 1:3 సి) 1:1 డి) 2:3

23. కాస్టిక్ సోడా అంటే?
ఎ) సోడియం కార్బోనేట్ బి) సోడియం బైకార్బోనేట్
సి) సోడియం హైడ్రాక్సైడ్ డి) సోడియం క్లోరైడ్

24. లెడ్ పెన్సిల్‌లో ఉండే నల్లని భాగం?
ఎ) లెడ్ బి) గ్రాఫైట్ సి) సీసం డి) జింక్

25. కింది వాటిలో ద్రవరూపంలో ఉండే లోహం?
ఎ) వెండి బి) బంగారం సి) ప్లాటినం డి) పాదరసం

26. కింది వాటిలో వాయువు కానిది?
ఎ) CO_2 బి) SO_2 సి) O_2 డి) Br_2

27. ఉప్పు, కర్పూరంల మిశ్రమాన్ని ఏ పద్ధతి ద్వారా వేరు చేస్తారు?
ఎ) బాష్పీభవనం బి) ద్రవీభవనం
సి) ఉత్పతనం డి) సంఘననం

28. ఘన పరిమాణాత్మకంగా గాలిలో ఎంత ఆక్సిజన్ ఉంటుంది?
ఎ) ఒకటో వంతు బి) రెండో వంతు
సి) ఐదో వంతు డి) నాలుగో వంతు

29. దుక్క ఇనుము లేదా పోత ఇనుములో కార్బన్ శాతం ఎంత?
ఎ) 3.4% బి) 2.0% సి) 8.0% డి) 1.2%

30. పొటాషియం లాటిన్ పేరు?
ఎ) నేట్రియం బి) కాలియం
సి) భాస్వరం డి) గంధకం

31. ఋణ ధృవ కిరణాలను కనిపెట్టింది?
ఎ) జె.జె.థామ్సన్ బి) న్యూటన్
సి) జె.చాడ్విక్ డి) సోమర్‌ఫీల్డ్

32. అత్యధికంగా చొచ్చుకొని పోయే కిరణాలు?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) ఏదీకాదు

33. ఆహార పదార్థాలను నిల్వ చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) ఎసిటికామ్లం బి) సిట్రికామ్లం
సి) బోరికామ్లం డి) బెంజోయికామ్లం

34. కింది వాటిలో అత్యంత చల్లబరిచిన పదార్థం?
ఎ) పాదరసం బి) ఐస్‌క్రీం సి) టెఫ్లాన్ డి) గ్లాస్

35. సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?
ఎ) సున్నపురాయి బి) కాల్షియం
సి) మెగ్నీషియం డి) అల్యూమినియం

36. మరకతం సాధారణ రంగు?
ఎ) పసుపుపచ్చ బి) ముదురు ఆకుపచ్చ
సి) ప్రష్యన్ నీలం డి) ఊదా రంగు

37. రేడియోథెరపీ పద్ధతిలో కోబాల్ట్-60 ఏ కిరణాలను విడుదల చేస్తుంది?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) X - కిరణాలు

38. తెల్ల స్పిరిట్ రసాయన నామం?
ఎ) పెట్రోలియం హైడ్రోకార్బన్‌ల మిశ్రమం
బి) శుభ్రపరచిన ఈథనాల్
సి) సంపూర్ణ ఈథైల్ ఆల్కహాల్
డి) డినేచర్డ్ ఆల్కహాల్

39. భారతదేశంలో ఏ రాష్ట్రం నికోటిన్, పొగాకు కలిగి ఉన్న పదార్థాలను పూర్తిగా నిషేధించింది?
ఎ) హర్యానా బి) ఉత్తరప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్

40. చల్లని నీటితో తీవ్రంగా ప్రతి చర్య జరిపే లోహం ?
ఎ) కాల్షియం బి) సోడియం
సి) మెగ్నీషియం డి) పొటాషియం

41. మానవ మూత్రపిండాల్లోని రాళ్లలో కనిపించే ప్రధానమైన రసాయన సమ్మేళనం?
ఎ) యూరికామ్లం బి) కాల్షియం ఆక్సలేట్
సి) కాల్షియం ఆక్సైడ్ డి) కాల్షియం క్లోరైడ్

42. జాతీయ పోషకాహార సంస్థ ఎక్కడుంది?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) హైదరాబాద్ డి) ఢిల్లీ

43. అంటుకోని వంటపాత్రలను దేనితో పూత పూస్తారు?
ఎ) సిలికాన్ బి) పి.వి.సి సి) గ్రాఫైట్ డి) టెఫ్లాన్

44. కింది వాటిలో సులభంగా లభించని లోహం?
ఎ) రేడియం బి) వెండి సి) స్టానియం డి) పాదరసం

45. సున్నపు నీరు రసాయనిక పేరు?
ఎ) కాల్షియం సల్ఫేట్ బి) కాల్షియం హైడ్రాక్సైడ్
సి) కాల్షియం కార్బోనేట్ డి) కాల్షియం ఆక్సైడ్

46. వేసవి ద్రవం అని ఏ మూలకానికి పేరు?
ఎ) గాలియం బి) థాలియం
సి) రేడియం డి) పోలోనియం

47. పెట్రోల్‌కు ప్రతి విస్ఫోటనకారిగా కలిపే పదార్థం?
ఎ) కార్బన్ మోనాక్సైడ్ బి) టెట్రా ఈథైల్‌లెడ్
సి) ఆల్కహాల్ డి) ఏదీకాదు

48. ఎల్‌పిజీ లీకేజిని గుర్తించడానికి కలిపే పదార్థం?
ఎ) మిథైల్ లెడ్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథైల్ మెర్కప్టాన్ డి) క్లోరాల్ హైడ్రేట్

49. కింది వాటిలో అత్యధిక కఠినమైన లోహం?
ఎ) టంగ్‌స్టన్ బి) వెండి సి) ఇత్తడి డి) ఉక్కు

సమాధానాలు

1) సి 2) బి 3) డి 4) సి 5) డి 6) బి 7) బి
8) బి 9) ఎ 10) బి 11) సి 12) డి 13) ఎ 14) ఎ
15) సి 16) ఎ 17) బి 18) సి 19) డి 20) సి 21) ఎ 22) సి 23) సి
24) బి 25) డి 26) డి 27) సి 28) సి 29) ఎ 30) బి 31) ఎ 32) సి
33) డి 34) డి 35) డి 36) బి 37) సి 38) ఎ 39) ఎ 40) బి 41) బి
42) సి 43) డి 44) ఎ 45) బి 46) ఎ 47) బి 48) సి 49) ఎ

ఉద్యోగాలు

టిఎంఆర్‌బి

తమిళనాడు మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్- తాత్కాలిక ప్రాతిపదికన కింది విభాగాల్లో **అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 106**

విభాగం: హోమియోపతి **ఖాళీలు:** 4
అర్హత: ఆగస్టు 2 నాటికి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా (ఎఫ్.ఎఫ్/ ఎంఎఫ్/ డిఎఫ్ - హోమియోపతి) లేదా వెస్ట్ బెంగాల్‌లోని ప్రముఖ సంస్థల నుంచి డిప్లొమా లేదా హైదరాబాద్‌లోని బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ వారి డిప్లొమా ఇన్ ఇంటిగ్రేటెడ్ మెడిసిన్(హోమియోపతి) లేదా డిగ్రీ + డిప్లొమా లైసెన్స్ సర్టిఫికెట్ (ఆంధ్రా బోర్డ్ ఫర్ ఆయుర్వేద అండ్ హోమియోపతి, హైదరాబాద్ తదితర సంస్థల నుంచి) లేదా డిప్లొమా(హోమియోపతి మెడిసిన్ అండ్ సర్జరీ) లేదా బిహెచ్ఎంఎస్/ ఎంబిఎస్ తదితర కోర్సులు పూర్తిచేసి ఉండాలి.

విభాగం: ఆయుర్వేద **ఖాళీలు:** 1
అర్హత:హెచ్‌పిఐఎం(ఆయుర్వేద)/జిసిఐఎం (ఆయుర్వేద) / ఎల్ఐఎం/ బిఏఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.

విభాగం: సిద్ధ **ఖాళీలు:** 101
అర్హత: (హెచ్‌పిఐఎం/ జిసిఐఎం/ ఎండి/ బిఐఎం/ ఎల్ఐఎం)(సిద్ధ) లేదా బిఎస్ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.

వయసు: 35 ఏళ్లలోపుండాలి
ఎంపిక: అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్ ద్వారా
అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్: అక్టోబరు 8న
పరీక్ష కేంద్రం: చెన్నై **పరీక్ష ఫీజు:** రూ.750
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
ఆఫ్‌లైన్ ఫీ పేమెంట్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24
వెబ్‌సైట్: www.mrb.tn.gov.in

మద్రాస్ ఫెర్టిలైజర్స్

మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ & డిప్లొమా అప్రెంటిస్‌ల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 89
గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ అప్రెంటిస్‌లు
ఖాళీలు: 6
విభాగాలు - ఖాళీలు: కెమికల్ ఇంజనీరింగ్ 5, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ 1 **స్టయిపెండ్:** నెలకు రూ.10,000
అర్హత: బిఇ/ బిటెక్(కెమికల్/ ఎలక్ట్రికల్& ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
టెక్నీషియన్(డిప్లొమా) అప్రెంటిస్‌లు ఖాళీలు: 45
విభాగాలు - ఖాళీలు: కెమికల్ 13, మెకానికల్ 20, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ 5, సివిల్ 2, ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఇంజనీరింగ్ 5
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా(కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ సివిల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్& కంట్రోల్ ఇంజనీరింగ్) పూర్తిచేసి ఉండాలి.
డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్ అప్రెంటిస్‌లు
ఖాళీలు: 18
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్
ట్రేడ్ అప్రెంటిస్‌లు ఖాళీలు: 20
ట్రేడ్స్ - ఖాళీలు: ఫిట్టర్ 6, టర్నర్ 1, వెల్డర్ 1, ఎలక్ట్రీషియన్ 4, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 4, రిఫ్రిజిరేటర్ & ఏసి మెకానిక్ 1, మెకానిక్ మోటార్ వెహికిల్ 1, మెకానికల్ డీజిల్ 1, డ్రాఫ్ట్స్‌మన్ మెకానిక్ 1
అర్హత: సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.8630 (డీజిల్ మెకానిక్ ట్రేడ్‌కు మొదటి ఏడాది రూ.7,666) **ట్రైనింగ్:** ఏడాది
అభ్యర్థులు తప్పనిసరిగా www.mhrdnats.gov.in వెబ్‌సైట్లో రిజిస్టర్ ఉండాలి. డిగ్రీ/ డిప్లొమా పూర్తిచేసి మూడేళ్లు నిండకూడదు
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 9
దరఖాస్తు హార్డు కాపీ పంపాల్సిన చిరునామా: The General Manager - P&A, Madras Fertilizers Limited, Post Bag No - 2, Manali, Chennai- 600068
వెబ్‌సైట్: www.madrasfert.nic.in

ప్రవేశాలు

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: విఎల్ఎస్ఐ& ఎంబెడెడ్ హార్డ్‌వేర్ డిజైన్, ఎలక్ట్రానిక్ సిస్టం డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్
కోర్సు వ్యవధి: 24 వారాలు
అర్హత: బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ
కోర్సు ప్రారంభం: ఆగస్టు 21
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

ఎన్ఎల్ఎస్ఐయు

బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ దూరవిద్యా విభాగం- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్), ఏడాది పీజీ డిప్లొమా(హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా / కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా & సైబర్ ఫోరెన్సిక్స్)
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nls.ac.in

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
శ్రీ రఘు గ్యాస్ ఏజెన్సీ	ఏరోజుకారోజు	252208	9848824365
శ్రీసాయి వెంకరాఘవ ఏజెన్సీ	ఏరోజుకారోజు	251644	9966552447

(నూతన గ్యాస్ కనెక్షన్ల మంజూరు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు)

సినిమాలు

వెంకటేశ్వర- నక్షత్రం
న్యూప్యాలెస్ - దండుపాళ్యం-2
శ్రీకృష్ణ - గౌతమ్‌నంద
వెంకట్రామా - ఫిదా

రూ.23 కోట్లతో అభివృద్ధి పనులు



విలేకరుల సమావేశంలో చైర్‌పర్సన్ కృష్ణకుమారి తదితరులు

చైర్‌పర్సన్ కృష్ణకుమారి

తిరువూరు: పట్టణంలో తమ పాలకవర్గం ఏర్పడిన నాటినుంచి ఇప్పటి వరకు వివిధ పథకాల ద్వారా రూ.23 కోట్లమేరకు అభివృద్ధి పనులు నిర్వహించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ మరకాల కృష్ణకుమారి తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పలువురు పార్టీ కౌన్సిలర్లతో కలిసి ఆమె మాట్లాడుతూ ప్రతిపక్ష సభ్యులు మున్సిపల్ సమావేశాల్లో అభివృద్ధి, సమావేశపు అజెండాలోని అంశాలపై చర్చించకుండా పాలకవర్గంపై తప్పుడు ఆరోపణలు, వ్యక్తిగత దూషణలకు దిగటం, పోడియం వద్దకు దూసుకు వచ్చి సభలో గందరగోళం సృష్టించడం లక్ష్యంగా వారి ప్రవర్తన ఉందన్నారు. పలు పర్యాయాలు హెచ్చరికలు చేసినా తమ పద్ధతి మార్చుకోకుండా ఇటీవల జరిగిన సమావేశంలో పోడియం వద్దకు వచ్చి వ్యక్తిగత దూషణలకు దిగటంతో పాటు మహిళా చైర్‌పర్సన్ అనే స్పృహలేకుండా పోడియం వద్దకు వచ్చి ఏకవచనంతో వ్యాఖ్యానించడం, సభలో గందరగోళం సృష్టించి సభను అడ్డుకోవడంతో ప్రతిపక్షానికి చెందిన కొందరు కౌన్సిలర్లను నిబంధనల ప్రకారం సస్పెండ్ చేశామని అన్నారు. సమావేశంలో వైస్‌చైర్మన్ మాట్లాడటంపై విమర్శ చేస్తున్న ప్రతిపక్ష నాయకుడు సభలో తన అనుమతి తీసుకొనే వైస్ చైర్మన్ మాట్లాడుతున్నారనే విషయం తెలుసుకోవాలని అన్నారు. టీడీపీ ఇన్‌చార్జి నల్లగట్ల స్వామిదాసుతో పట్టణంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడం తప్పుకాదన్నారు. రాజకీయ అనుభవం గల ఆయన చొరవ తీసుకొని వివిధ శాఖల మంత్రులకు సమస్యలు వివరించి మున్సిపాలిటికి గ్రాంట్స్ తెచ్చారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే పట్టణ ప్రజలకు సేవలు అందించటం ప్రతిపక్ష ఎమ్మెల్యేకు తప్పుగా కనిపిస్తోందా అని సభ్యులు ప్రశ్నించారు. తెలుగుదేశం హయాంలోనే పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలని పలు మార్లు ప్రతిపక్ష కౌన్సిలర్లకు విజ్ఞప్తిచేసినా వారి పద్ధతిలో మార్పు రాలేదని, తప్పుడు ఆరోపణలు, సభలో గలాట సృష్టించడం ప్రతిపక్ష వైసీపీ సభ్యుల సంస్కృతిగా ఉందని విమర్శించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ సోమవరపు నరసింహారావు, కౌన్సిలర్లు నిమ్మనపూడి విజయకుమార్, షేక్ అబ్దుల్ హుస్సేన్, నాళ్ళ లక్ష్మి, కోఆప్షన్ సభ్యులు అబ్దుల్‌కరీమ్, గుడిమెట్ల మురళి, టీడీపీ నాయకులు మోదుగు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రూ.10లక్షల సామగ్రి పదివేలకు ధారాదత్తం

ఎంపీడీవోపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం: ఎమ్మెల్యే రక్షణనిధి



పడగొట్టిన ఎన్‌ఎస్పీ క్వార్టర్స్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి, తదితరులు

గంపలగూడెం: ఎన్‌ఎస్పీ క్వార్టర్స్‌కు సంబంధించిన రూ.10లక్షలు విలువ చేసే ఐరన్ షట్టర్స్, రేకులు, తదితర మెటీరియల్‌ను రూ.10వేలకు అప్పగించిన ఎంపీడీఓపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. గురువారం గంపలగూడెంలో పడగొట్టిన ఎన్‌ఎస్పీ క్వార్టర్స్ స్థలాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా రక్షణనిధి మాట్లాడుతూ ముందుగా ఎస్టిమేషన్ వేయించి, వేలంపాట పెట్టించి వచ్చిన నగదును ప్రభుత్వ ఖాజానాకు జమచేయాల్సి ఉండగా దీనికి భిన్నంగా ఒక చిన్న తలుపు చెక్క కూడా రాని రూ.10వేలకు ఇచ్చివేయడం అత్యంత ఘోరమైన విషయమన్నారు. అధికారులు ఈవిధంగా ప్రభుత్వ ఆస్తులను అడ్డగోలుగా తరలిస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఎన్‌ఎస్పీ క్వార్టర్స్‌లో పేద కుటుంబాల వారు జీవిస్తున్నారని, అర్ధాంతరంగా వాటిని పడగొట్టి అందులో జీవిస్తున్న కుటుంబాలను వీధిపాలు చేశారన్నారు. ఈనెల 2న తనకు ఎటువంటి సమాచారం లేకుండానే జడ్పీ చైర్‌పర్సన్ కనుమూరు, పెదకొమిర, గంపలగూడెం, సత్యాలపాడు హైస్కూల్స్ అదనపు తరగతి గదులను ప్రారంభించారని, ప్రొటోకాల్ పాటించలేదన్నారు. ఎంఈఓ ప్రభుత్వ విద్యాశాఖాధికారిగా కాకుండా అధికారపార్టీ కార్యకర్తలా పనిచేస్తున్నారన్నారు. ఈవ్యవహారంపై కలెక్టర్‌కు, డీఓకు ఫిర్యాదుచేస్తానన్నారు. చర్యలు తీసుకోకపోతే ప్రివిలేజ్ కమిటీకి కూడా ఫిర్యాదు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు చావా వెంకటేశ్వరరావు, కావూరి వినయ్‌కుమార్, గౌరసాని శ్రీనివాసరెడ్డి, చెన్నుపాటి శేషగిరిరావు, కరుణాకర్, వైకుంఠరావు పాల్గొన్నారు.

అమరావతిలో అమరజీవి విగ్రహం ఏర్పాటు చేయాలి



గంపలగూడెంలో ర్యాలీ చేస్తున్న ఆర్యవైశ్యులు

గంపలగూడెం: నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో 58 అడుగుల అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహం, ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ గంపలగూడెంలో ఆర్యవైశ్యులు గురువారం ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు గంపలగూడెం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి విగ్రహ నిర్మాణం, కార్పొరేషన్ ఏర్పాటుపై తీర్మానాలు గావించారు. అనంతరం ఎంపీడీఓ కుర్రా ప్రభాకరరావు, తహసీల్దార్ వై.వి ప్రసన్నలక్ష్మికి సంతకాలతో కూడిన వినతిపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘ నాయకులు ఆంజనేయులు, విశ్వేశ్వరరావు, బొడ్డు మురళీకృష్ణ, చిన్న సత్యంబాబు, నరసింహారావు, కాజా రవికుమార్, చారుగుండ్ల హనుమంతురావు, హరిప్రసాద్, సత్యనారాయణ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

మీఇంటికి మీభూమి సభలో 63 అర్జీలు

తిరువూరు: మల్లేల గ్రామంలో గురువారం నిర్వహించిన మీఇంటికి మీభూమి గ్రామ సభలో వివిధ సమస్యలపై 63 అర్జీలు అందాయి. రైతులు తమ సాగుభూములు ఆన్‌లైన్ చెయ్యాలని కోరుతూ 39, పట్టాదారు పాస్‌పుస్తకాలు కోరుతూ 23, భూమి సర్వే కోరుతూ ఒకరు తహసీల్దార్ జి.బాలకృష్ణారెడ్డికి అర్జీలు అందించారు.

కంభంపాడులో

ఎ.కొండూరు: దీర్ఘకాలికంగా ఉన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించడం కోసమే ప్రభుత్వం మీ ఇంటికి మీ భూమి అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఎ.కొండూరు ఎంపీపీ వాసం మునియ్య అన్నారు. కంభంపాడుపంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీ ఇంటికి మీభూమి కార్యక్రమంలో ఎంపీపీ, ఎంపీడీఓ నాంచారరావు, తహసీల్దార్ సురేష్‌కుమార్, ఎంపీటీసీ సభ్యుడు మురళీకృష్ణ పాల్గొన్నారు.

బీజేపీ గిరిజన మోర్చా కార్యదర్శిగా 'సేకు'

తిరువూరు: జిల్లా బీజేపీ గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన సేకు నాగేశ్వరరావును ఎంపిక చేశారు. గురువారం గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు చలమచర్ల పద్మరాజు సేకు నియామక పత్రం జారీ చెయ్యగా నియామక ఉత్తర్వును జిల్లా పార్టీ అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి ఆయనకు అందించారు. ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన నాగేశ్వరరావును పార్టీ నాయకులు దేవిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి,షేక్‌బాజీ, రెబ్బురాము అభినందించారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయోదాయకం

తిరువూరు: బిడ్డపుట్టిన వెంటనే తల్లి పాలు పట్టడం వల్ల బిడ్డలో రోగనిరోధక శక్తి పెరుగుతుందని, తల్లిపాలు బిడ్డకు శ్రేయోదాయకమని సీడీపీవో లలితకుమారి అన్నారు. గురువారం ఎరుకోపాడులో తల్లిపాల వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కొంగల జనార్దన్ ఈ ర్యాలీని ప్రారంభించారు.

మొక్కల పెంపకంలో విశ్రాంత ఉద్యోగి

తిరువూరు: స్థానిక బైపాస్ రోడ్డు మార్జిన్‌లో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగి, ఆయన కుటుంబ సభ్యులు గురువారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. స్వచ్ఛభారత్, వనం-మనం కార్యక్రమాల స్ఫూర్తిగా ఎన్‌ఎస్పీ రిటైర్డ్ ఉద్యోగి వడ్లపూడి సింహాచలం బైపాస్ రోడ్డు మార్జిన్‌లో పండ్లు, నీడను ఇచ్చే చెట్లు నాటడంతో పాటు నాటిన చెట్లకు రక్షణగా కంప ఏర్పాటు చేశారు.



విద్యాసంస్థల బంద్ పోస్టర్ ఆవిష్కరణ

తిరువూరు: రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఈనెల 10న విద్యాసంస్థల బంద్ పాటిస్తున్నట్లు ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఎం.సోమేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక సుందరయ్య భవనంలో ఎస్‌ఎఫ్‌ఐ తలపెట్టిన బంద్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తోందని, చదువును పేద విద్యార్థులకు దూరంచేసే కుట్ర పన్నుతుందని విమర్శించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారంకోసం తలపెట్టిన బంద్‌లో విద్యార్థినీ విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొని మన సమస్యల్ని ప్రభుత్వానికి వినిపించేలా నినదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు సి.హెచ్, సత్యనారాయణ, మోహనకృష్ణ, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన విద్యార్థులు



ఎ.కొండూరు: మండలంలోని కృష్ణారావుపాలెం గురుకుల పాఠశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ విద్యార్థులు రామచంద్రాపురం గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 100 మంది విద్యార్థులు గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా ప్రభుత్వ స్థలాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చీమలపాడు పీఏసీఎస్ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న వనం మనం స్ఫూర్తితో ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ విద్యార్థులు గ్రామాల్లో స్వచ్ఛందంగా మొక్కలు నాటడం మంచి సేవా కార్యక్రమమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాసం మునియ్య, ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్సై కన్నప్పరాజు

నిబంధనలు అతిక్రమిస్తే వాహనాలు సీజ్

ఎ.కొండూరు: జాతీయ రహదారిపై తిరిగే ప్రతి వాహనానికి అన్ని అర్హత పత్రాలు ఉండాలని, నిబంధనలకు విరుద్ధంగా తిరిగే వాహనాలను సీజ్ చేస్తామని ఎ.కొండూరు ఎస్సై ఎం. కన్నప్పరాజు తెలిపారు. మండలంలోని చీమలపాడు మెయిన్ సెంటర్లో ఆటో వర్కర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ముఖ్యంగా ఆటో డ్రైవర్లు అన్ని కాగితాలు ఉండాలని, లైసెన్స్ లేని డ్రైవర్లకు ఆటోలు ఇవ్వొద్దని సూచించారు. ద్విచక్ర వాహనం నడిపే వారికి లైసెన్స్ ఉండాలని, చిన్నపిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆటో డ్రైవర్లు కూలీలను, విద్యార్థులను అధికలోడుతో తీసుకువెళుతున్నారని తనిఖీలు చేసి నిబంధనలకు విరుర్ధంగా తిరుగుతున్న ప్రతి ఆటోను సీజ్ చేస్తామని ఆటో డ్రైవర్లకు హెచ్చరికలు జారీ చేశారు.